Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

आधुनिक तेलुगु साहित्य

నవ్యాంధ్ర

సాహిత్య వీధులు

31337

తృతీయ భాగము

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.
పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు, ఎం. ఏ

హైదరాబా దాంధ్ర సాహిత్య పరిషత్తు
:: హై ద రా బా దు ::

Rs. 3/-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వస్వామ్యములు గ్రంథకర్తలవి

తృతీయ ముద్రణము 1000

చంద్రికా ప్రెస్ : గుంటూరు

: ప్రతులకు :

కురుగంటి సీతారామ భట్టాచార్యులు, ఎం. ఏ.,
89. బి. నాంపల్లి, హైదరాబాదు, దక్కన్.

లేక

పిల్లలమఱ్ఱి వేంకట హనుమంతరావు, ఎం., ఏ.,
ఆంధ్రోపన్యాసకులు, హిందూకళాశాల, గుంటూరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయసూచిక

ప్రకరణము	పుట
1. నవ్యసాహిత్య విస్తరణము	
జాతీయోద్యమము : వాఙ్మయము	381
కొందరు సేవకులు	
బలిజేపల్లి లక్ష్మీకాంతం	382
గరిమెళ్ళ సత్యనారాయణ	383
మాధవపెద్ది కవి	386
కొందరు త్యాగజీవులు	
దామరాజు పుండరీకాక్షుడు	393
ఆంధ్రరత్నం	397
శనివారపు సుబ్బారావు	402
ముదిగంటి జగ్గన్నశాస్త్రి	402
2. రెండు సంస్థలు	
ఆంధ్ర విశ్వ విద్యాలయము : స్థాపన	404
ఆంధ్ర నాటక కళాపరిషత్తు	408
వనారస గోవిందరావు	408
నాట్యకళ : సినిమాకళ	410
బెజవాడ రామచంద్రారెడ్డి	417
ఉయ్యూరు కుమారరాజా	418
3. నవ్య సాహిత్యము : పత్రికలు	
కథానిక (ప్రథమస్థితి)	419
"చలం"	421
శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి	432
"శారద" — సాహిత్యానువృత్తి	433
సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి	438
నాళం కృష్ణరావు	439

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నడింపల్లి వేంకట లక్ష్మీనరసింహారావు 441
"భారతి" – సాహిత్యసాధన 441
స్త్రీలు 454
సెట్టి లక్ష్మీనరసింహం 456
నాటకం 457
జయంతి, సుజాతలు – సాహిత్యసాధన 459
పురాణం సూరిశాస్త్రి 462
వ్యాసము 464

4. 1931 తర్వాత సాహిత్యసాధన
కాలపరివర్తనము : స్వభావము 466
సాహిత్యస్థితి 473
సాహిత్యవ్యాప్తి – అనువృత్తి, అనుకరణము 476
గ్రంథరచనము 478
శాస్త్రములు – పరిశోధన – చరిత్ర 480
జొన్నలగడ్డ సత్యనారాయణ మూర్తి 481
భమిడిపాటి కామేశ్వరరావు 482
బాలవిజ్ఞానము 483
కూచిమంచి గోపాలకృష్ణమ్మ 483
కాళీపట్నం కొండయ్య 484
ఆత్మకూరి గోవిందాచార్యులు 485
కావ్యము – రాజకవులు 486
నవ్యకవులు 489
కొందరి విశిష్టత
మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రి 495
విశ్వనాథ సత్యనారాయణ – వరలక్ష్మీత్రిశతి 496
విశ్వనాథ – రాయప్రోలుల తారతమ్యము 499
మరికొందరు 500
గృహలక్ష్మి – స్త్రీలు 502

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథావీథి 506
గిరి, పిశుపాటి వేంకటరమణయ్య 507
భాష 508

5. నవ్య సాహిత్య పరిషత్తు
స్థాపన 510
"ప్రతిభ" - సారస్వతము 515
బౌద్ధ ప్రభావము 519
కొన్ని నవ్యసాహిత్య గ్రంథాలు 520
మనవి 525
శ్రీరంగం శ్రీనివాసరావు 525

6. కొన్ని నవీనుల సిద్ధాంతములు : విమర్శ
కళకు కళయే ప్రయోజనము 531
జీవము : శిల్పము 544
కవితావస్తువు : దేశభక్తి 549
భాషాసిద్ధాంతాలు 552
సింహావలోకనము 560

7. నవ్యసాహిత్యము : గుణదోష విచారము 564
దువ్వూరి 565
నోరి 570
కొమాండూరు 571
భాష 572
భావనవ్యత 578
ప్రకృతి 580
ప్రణయము : సామగ్రి 585
పదజాలము 590
కవిసమయాలు : అలంకారాలు 594
గ్రథనము 597

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పర్యవసానము	599
భావగద్య	600
రచనలో చేసిన కొన్ని మార్పులు	603
కొన్ని గుణదోషాలు	
గూఢత (మర్మకవిత)	610
క్లిష్టత	617
స్వేచ్ఛ	620
వాచ్యము	621
వ్యంగ్యము	623
సాదృశ్య బాహుళ్యము	627
ముగింపు	628

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

॥ ऋते ज्ञानान्न मुक्तिः ॥
पुस्तक सं० 875
आगत सं० 31337
तिथि०.....................
गुरुकुल ग्रन्थालय काँगड़ी.

తృతీయ భాగము

(నవ్య సాహిత్య విస్తరణము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

(నవ్య సాహిత్య విస్తరణము)

1

జాతీయోద్యమము: వాఙ్మయము

"కవులు కొందరు దేశభక్తినే విషయముగా చేసుకొని కావ్యాలను రచించిరి. కొందరు గాయకులు దేశభక్తినే గానము చేసినారు. చిత్రకారులు దేశభక్తి పూరకాలైన చిత్రాలే చిత్రించినారు" అని యీ శతాబ్దపు ప్రథమ సంవత్సరాలనుగూర్చి వ్రాస్తూ మనవిచేసినాను. యూరోపు దేశములో కవికుమారులు సాక్షాత్తుగా కొంత మంది యుద్ధములో స్వయముగా పాల్గొన్నారు. అవసరము వచ్చినప్పుడు యుద్ధముచేస్తూ గుంటలలో అవకాశము దొరికినప్పుడు కావ్యాలు రచించినారు. తుదకు అక్కడే ప్రాణాలుకూడా వదలినారు. విల్ ఫ్రెడ్ ఓవెన్ అనే కవి 1918 సంవత్సరములో ఫ్రాన్సులో యుద్ధములోపాల్గొంటూ పరమపదించినాడు. అట్లాగే ఫ్రాన్జుమార్కు అనే జర్మన్ లలితకళోపాసకుడు 1916 సంవత్సరములో యుద్ధము చేస్తూ వీరస్వర్గాన్ని చూరగొన్నాడు. ఈయన ఒక లలితకళాసూత్ర భాష్యము రచించినాడు. గుంటలలో తీరిక దొరికినప్పుడు గొప్పలలిత కళాభావాలను అత్యుదాత్తముగా వివరించినాడు. ఈవిధముగా అనేక కవులున్నారు. వీరి కావ్యాలు చూస్తూఉంటే కొన్నివిషయాలు కనపడతవి. మొదటిదినాలలో ఉత్సాహము ధైర్యము పురికొల్పడము; తర్వాత యుద్ధము ముగియక ఆలస్యమైనప్పుడు నిరుత్సాహము, ఎప్పుడు చావువస్తుందో అనే అనిశ్చయము, చూస్తున్న నాశనానికి జుగుప్స; తుదిదినాలలో యుద్ధము చాలు అనేభావము, అప్పటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యింగ్లాండు రాజకీయవేత్తల కార్యాలు చూస్తూ అసంతృప్తి, మళ్ళీ యుద్ధము వస్తుందనే సూచన; ఈవిధముగా మూడంతస్తులున్నై ఆకాలపు సారస్వతములో!* మన అప్పటి నవ్యసారస్వతములో అనగా యుద్ధవాఙ్మయములో వీనిలో యేదీ కనపడదు! ఎందుకు కనపడుతుంది? ఆ అనుభవాలు మనవారికేవీ ఆలక్షణాలు కనపడ్డానికి? కాని ఆకాలములో మరిఒక విధముగా కవుల హృదయాలు ప్రవర్తించినవి! ఆ హృదయ పరివర్తనమే మన కవుల భావనవ్యతగా పరిణమించినది! తర్వాత వత్సరాలలో అనగా 1920 సంవత్సరానంతరము మన రాజకీయాందోళనా దినాలలో వెనుకటి ఆంగ్లకవిత్వ యుద్ధలక్షణాలు కొన్ని ఉన్నవి! మొదటి సత్యాగ్రహదినాలలో ధైర్యమూ, ఉత్సాహమూ కనపడుతుంది! తర్వాత త్వరలో రాజకీయసమస్య పరిష్కారము కాకపోయేటప్పటికి అసంతృప్తీ ఆందోళనా కనపడుతుంది! కాని ఆందోళనను పట్టుదలతో అనుసరించటముకూడా కనపడుతుంది! కాబట్టి యుద్ధకాలములో ఆంగ్లకవిత్వగుణాలు సహాయనిరాకరణ దినాలలో వెలువడ్డ కొంత మనసారస్వతములో కనపడతవి! దీనిలో నవ్యులనుకొనువాళ్ళుమాత్రము బహుళముగా పాల్గొనలేదు!

కొందరు సేవకులు ♦

ఈ కాలములో గేయాలనూ, కావ్యాలనూ వ్రాసినవారిలో బలిజేపల్లి లక్ష్మీకాంతకవి, గరిమెళ్ళ సత్యనారాయణ, బుచ్చిసుందర రామశాస్త్రి వగైరా వార్లను పేర్కొనవలె. లక్ష్మీకాంత కవిగారు

* "The men who came home from the war with decorations rubbed shoulders with the mutilated and the dead." "It (Dadaism) expressed protest and resignation, disgust and fury."
(Modern German Art)

♦ ఈ భాగాన్నిగూర్చి వ్రాసేటప్పుడు నామనస్సుసంకోచిస్తున్నది. సారస్వతసేవే ఆశయముగాని మరొకటి కాకపోవడముచేతనూ, ఈసారస్వతాన్ని వదలడానికి వీలు లేదు కాబట్టినీన్నీ, విషయకథనము అత్యవసరము కాబట్టినీన్నీ, తదాకారమూ, తత్ స్థానమూ తెలపడము నావిధి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"స్వరాజ్యరథము","స్వరాజ్యసమస్య" అనేఅత్యంత దేశభక్తిపూరితాలైన ఖండకావ్యాలను రచించి ప్రకటించినారు. ఇవి చాలా హృదయాకర్షకముగా ఉంటవి. వీనిలో స్వరాజ్యోద్యమమూ, తదాకారమూ, తత్ప్రచారమూ, తద్వివరణమూ, తిలక్ మహాశయుడు చేసిన సేవా, ఆయన తర్వాత నాయకత్వము గాంధీమహాత్ముడి హస్తగతమవడము, ప్రజల కర్తవ్యము, మిక్కిలి ఉత్సాహకరముగానూ హృదయంగమముగానూ చిత్రించినాడు. సరసమై నిర్దుష్టమై వాక్యచిత్రాలతో కూడిన యీ ఖండకావ్యాలు తత్కాలములో ప్రచారానికివచ్చిన కావ్యాలన్నిటిలోను సారస్వతదృష్టితో చూస్తే గొప్పవి. ఒక్క పద్య మనువదిస్తాను:

"తరి గాంధీయుగ మేగుదెంచె నిక నే తద్భారతీయ స్వరా
జ్యరథం బాతని సారథిత్వమున వే సాగింపు డంచుజ్ జగ
ద్గురు డేగెన్ దివి లోకమాన్యు డవె యుద్ఘోషించె తూర్యధ్వనుల్
ఉరు తద్దివ్యరథంబు లాగుటకు రండో భారతీయప్రజల్ !"

--స్వరాజ్యరథము

ఇట్టి ఉద్బోధలతో నిండిఉన్న దేశభక్తిపూరితమైన కావ్యాలివి.

తర్వాత గరిమెళ్ళ సత్యనారాయణగారి* పే రాంధ్రదేశములో అన్నిమూలలా వ్యాపించిఉన్నది. ఈయన చాలా ఉత్సాహవంతుడు. 1920 డిసెంబరులో తనచదువు మానివేసి స్వదేశోద్యమములో చేరిపోయినాడు. మనిషి యెంతమాత్రము స్ఫురద్రూపిగాడు. బట్ట, కట్టు, జుట్లలో చాలా అశ్రద్ధ! ఎంత చూడటానికి ఆకర్షణ లేదో వాక్కులో అంత రస మున్నది. ఈయన గేయకవి. ఈయన వ్రాసిన గీతాలలోకల్లా ఒక్కటిమాత్రము సర్వాంధ్రదేశ మెన్నటికీ మరవనిదై ఉన్నది. దాని మొదటి పాదాన్ని మాత్రము సూచిస్తాను.

---

*ఈయన నాకు యల్. టి. క్లాసులో సహాధ్యాయి. ఈయన చేయితగిలిన ప్రతి విషయమూ సరసమేననీ చెప్పడములో ఎట్టి అతిశయోక్తి లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మాకొద్దీ తెల్లదొరతనమూ..." అనేపాటను 1921, 22, 23 వత్సరాలలో పాడని యువకుడు లేడు! యావదాంధ్రదేశమూ పాకిపోయిన పాటయొక్క కర్త జాతి కెంత ప్రియుడో వేరేచెప్ప పనిలేదు! ఆంధ్రుల హృదయక్షేత్రాలలో శాశ్వతస్థానమూ, ఆంధ్రసారస్వతములో మృతికరహితమైన పేరూ సంపాదించుకున్నాడు. కాని యీయన పేదతన మనుభవిస్తున్నాడు. దేశభక్తులంతా దారిద్ర్యాన్ననుభవించడానికి వెనకాడకూడదు. వాళ్ళను భరించవలెననే బాధ్యత దేశము వహించడము లేదు. పైపెచ్చు వీరిని నిందించడమే. "ఎవ రుద్యోగం వదలమన్నా రీయన్ని?" అని ఒకప్రశ్న! వారి స్వార్థత్యాగమువల్లనే తాను సుఖజీవనము చెయ్యడము సంభవిస్తున్నదని యీసుఖజీవికిఅనిపించదు! ప్రపంచధర్మము! వెనుకటి సహాయ నిరాకరణోద్యమములో సత్యనారాయణగారివలె కష్టపడ్డవారు వేలకువేలున్నారు. తుదకు కాంగ్రెసువా రధికారానికి వచ్చినప్పుడుకూడా వీళ్ళకు మోక్షము కలుగలేదు. ఒకమారు 1921 సంవత్సరములో ఒక సన్నివేశము కలిగినది. ఆంధ్రదేశములో నాయకులంతా జైళ్ళకువెళ్ళారు. జాతీయవిద్యోద్యమములో పనిచేస్తున్నవాళ్ళము మిగిలిఉన్నాము. మాకు రెండుపూటలా కడుపునిండా తిండిలేదు, ఆ సరస్వతిని నమ్ముకునిఉన్నాము. తిలకు స్వరాజ్యనిధి ఉండే దప్పుడు. దానికి గాంధీగారు సర్వాధికారి. ఆంధ్రదేశములో ఉండే జాతీయ పాఠశాలోపాధ్యాయులము చాలామందిమి కలిసి గాంధీగారికి మహాజరొకటి పంపుకున్నాము. అందులో మాకు శరీరపోషణ చేసుకోడానికి అవసరమని తమకెంత తోస్తుందో అంత వేతనా న్నియ్యమని విన్నవించినాము! "ఆంధ్రజాతీయవిద్యాపరిషత్తు"ని ఒక కాంగ్రెసు పోషణలోఉన్న సంస్థ ఉండేది. తత్పక్షాన వెళ్ళింది మహజరు. గాంధిగారి దగ్గర్నించి ఉత్తరం వస్తుందని అనుకుంటున్నాము. అప్పుడాయన "యంగు ఇండియా" అనే ఒకపత్రిక ఆంగ్లభాషలో ప్రకటిస్తూఉండేవాడు. అందులో ఒక వారములో వ్రాసినాడు ఈసంగతి. దాని అర్థమిది: "ఇటువంటి మహజ రొకటి నాకువచ్చింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నా సానుభూతంతా వాళ్ళదే! కాని ప్రతిఫలము కోరి వీళ్ళు త్యాగము చెయ్యలేదు. త్యాగానికి సేవే ప్రతిఫలము కాబట్టి వాళ్ళంతా చావవలసిన అవసరం వస్తే చావవలసినదే!" ఇది అమానుషమైన ప్రత్యుత్తరం. తమవలె సర్వావస్థలలో సర్వకాలము త్యాగము చెయ్యగల వాళ్ళుఅందరూ అయితే భారతదేశానికి స్వరాజ్యమే అక్కరలేదు. అందర రక్తమాంసాలూ తనంత స్వార్థత్యాగము కలవి కావు. ఇప్పటికీ అసలుసూత్రము యిట్లాగే ఉంది. ఒక్క జవహర్లాలుమాత్రం సంయుక్త రాష్ట్రాల్లో కాంగ్రెసుసేవ చేసేవాళ్ళకు వేతనాల ఏర్పాటు చేయటానికి ప్రణాళిక వేసి కొంత అమల్లో పెట్టినాడు. గొప్ప గొప్ప నాయకులకు కావలసిన సౌకర్యాలన్నీ లభిస్తూనే ఉంటవి! ఇతరులు తమకు సమస్త సౌకర్యాలు చేస్తారని తెలిసీ, చాటుగా లక్షలు దాచుకుని పైకి పేదవాడని కనపడుతూ సేవ చెయ్యడము సులువే! వీరిలో కొందరికి సామాన్యవాలంటీరు అనుభవించే కష్టాలు ఎంతమాత్రము తెలియవు. మళ్లీ వీరుసాధించిన అన్ని కార్యాలూ వాలంటీర్లు సాధించి పెట్టినవే! అటువంటి వాలంటీరు సత్యనారాయణగారు. చిత్రకారుడీయనపటాన్ని చిత్రించ లేదు! ఈయన గొప్ప ఉపన్యాసకుడు కాడు. ఎక్కువగా శబ్దం చేసే మనిషి కాడు! ప్రాతినిధ్యానికి ఏస్థానిక సంస్థకూ నిలవ లేదు! తుదకు సహకారోద్యమములోకూడా పాల్గొనలేదు. స్థానిక కాంగ్రెసులలోకూడా అధికారములేదు. ఇక ఎవ్వరుచూస్తారీయన్ని? కాని యివ్వేవీ లక్ష్యముచెయ్యకుండా, మాబోటివాళ్ళవలె మెత్తబడి వెనక్కు వెళ్ళకుండా, ఇప్పటికీ యథాశక్తిగా దేశసేవ చేస్తూ నేడున్న దేశభక్తాగ్రేసరుడు! అర్థాన్నం తింటూ దేశసేవచేస్తున్న వాళ్ళు నిజమైన దేశభక్తాగ్రేసరులు! పైనున్న వాళ్ళకుసమయమువచ్చినప్పు డేదో అవకాశం లభిస్తుంది! అటువంటి స్వార్థవిరహితుడు సత్యనారాయణగారు. ధన్యజీవి! సమస్తాంధ్రుల జిహ్వాగ్రాలలోఉన్న గీతానికి నిర్మాత! భావిఆంధ్రులు గీతగోవిందకర్తనువలె నిరంతరగానం చేస్తూఉంటారు. ఈమధ్య హిందూపుర ఆజాద్ పఠనమందిము వారన్నమాటలు పరికించండి:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సుప్రసిద్ధ జాతీయ గీతారచయిత శ్రీగరిమెళ్ళ సత్యనారాయణగారి పేరు నెరుగని వారాంధ్రదేశమున లేరు - వారు రచించిన "మాకొద్దీ తెల్లదొరతనము" మొదలగు పాటలవలన వారు దీర్ఘ కారాగారవాసశిక్ష ననుభవించుటయేగాక, వేలకొలది ఆంధ్రులు ప్రతి జాతీయోద్యమమునందును వారిపాటలనుపాడి సంవత్సరమునకు తక్కువకాని కఠినశిక్షల ననుభవించినారు. ఆంధ్రదేశములో గత మూడు దశాబ్దములాయన ప్రజాసామాన్యముతో జరుగుచున్న రాజకీయ ప్రబోధమునకు వేలకొలది నాయకులిచ్చిన ఉపన్యాసములకంటె వారిపాటలే ఎక్కువ కారణములనుట నిర్వివాదమైన అంశము."

మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారుకూడా ఆ దినాలలో గొప్ప పాటలు వ్రాసి దేశాభిమానము కలుగజేసినవారిలో ఒకడు. ఈయన చూడటానికి ఆహ్లాదకరుడుగా కనబడడు గాని నోరు విప్పేటప్పటికి సమత్తూన్ని వదలలేరు ఎదుటఉన్నవాళ్ళు. పద్యపఠనములో ఈయనతో సమానులిప్పు డున్నవాళ్ళలో ఎక్కువగా లేరు. ఈయన వ్రాసిన దేశీయ గీతాలకు ఈయన "సమ్మానం" కూడా పొందినాడు. ఈయన పాటలు అతి మనోహరముగా రచించి స్వయముగా పాడేవాడు. ఒక్కపాద మనువదిస్తాను:

"అంటరానివా రెవరో కారు మా
వెంటరానివారె."

ఈయనను గూర్చి మళ్ళీ తర్వాత చెప్పుకునే అవకాశము వస్తుంది. ఇట్లాగే యీ కాలములో అనేక గేయాలు రచింపబడ్డవి. అప్పటి పరిస్థితులు వీనిలో ప్రతిబింబిస్తవి! భారతదేశాని కెప్పుడైతే కోపమువచ్చినట్లు ఆంగ్లేయు లనుకున్నారో, భారత ప్రజలకు "నా విష్ణుః పృథివీపతిః" అనే నమ్మక మున్నది కాబట్టి యువరాజును పంపితే దేశమంతా రాజభక్తిపూరితమైపోతుందని, యిప్పుడు రాజ్యత్యాగము చేసిన విండ్సరుప్రభువుగారిని (అప్పుడు యువరాజుగారు) యిక్కడికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంపినారు. కాని భారతీయులు ఈ సంచారాన్ని ఉదాసీనముగా చూచినారు. ఈ క్రిందిగేయ మందుకు తార్కాణము:-

"ఏమయ్యో! యువరాజ!
ఎందుకొచ్చావయ్యా! ఏమయ్యో!"

ఆకాలములో విఠల్ భాయి పటేలుగారు ఎసెంబ్లీ ప్రెసిడెంటుగా ఉండేవాడు. ఆయన ఏవిధముగానైనా యీ భారత సమస్యను ఉభయపక్షాల అనుకూల్యముతో పరిష్కరింప జేదామని రీడింగు ప్రభువును, గాంధీగారితో మాట్లాడటానికి సమ్మతింప జేసి ఒక సంభాషణ ఏర్పాటు చేసినాడు. అప్పుడీ సమస్యఅంతా యిద్దరూ చర్చించినారు! తర్వాత నే ప్రయోజన మేమీలేక సహాయనిరాకరణము ప్రారంభించినాడు గాంధీగారు.

"రీడింగు గాంధీప్రభువు
మేడ మీద కూరుచుండి
ఆడినట్టి మాటలకు,
అర్థమేమి తెలుపరోరన్నా! చిన్నన్న!

ఇది ఒక సంభావణరూపముగా ఉన్నది. గాంధీగారిమీద దేశప్రజలకు నమ్మకము కలగజెయ్యవలె! ఎట్లా కలుగుతుంది ఆ నమ్మకము? ఆయన్ను ఆంధ్ర దేశ మెరగదు! ఆయన సేవ నుగ్గడించవలె!

"మమ్ముబ్రోవ, మహిని వెలసితివీ
మహాత్మ గాంధీ"
క్రూరులైన బోయరుల
ఘోర కష్టముల బడిన
భారతీయుల బాము లుడిపితివీ
వారందర మొరవిని
భారతీయుల బాము లుడిపితివీ

ఇది దక్షిణాఫ్రికా సత్యాగ్రహాద్యమోదంతము,

పంటలన్నీ మంటగలియగ,
పన్నులియ్యగలేని రైతుల,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విన్నపమాలించి బ్రోచితివీ
ఆ కైరా ప్రజల
విన్నపమాలించి బ్రోచితివీ!

ఇది కైరా రైతు సత్యాగ్రహోదంతము.

సహాయ నిరాకరణ దీక్ష
సాధనముగాని నీవు
హానిసత్వము బాప నెంచితివీ
మా భారతీయుల
హానిసత్వము బాప నెంచితివీ!

ఇది తత్కాలములో జరుగుతున్న పని. చూచినారా మూడు చరణాలలో గాంధీగారు చేసిన ముఖ్యసేవ నుగ్గడించి, రెంటిలోనూ ఆయన జయము పొందినాడనీ, కాబట్టి తప్పక జయము పొందుతా డనీ, ఉద్యమములో పాల్గొనటానికి సంకోచించవలదనీ ఉద్బోధము!

మరిఒక కవికుమారుడు భారతీయులకు బ్రిటిషు సామ్రాజ్యము లోనే గౌరవము తక్కువనీ, కాబట్టి యీఉద్యమములో చేరి త్యాగము చేసి పోయిన కీర్తిని నిలవబెట్టుకోమనీ, తప్పక అప్పట్లో ఉద్యమములో ముఖ్యాంశమైన నిర్మాణ కార్యక్రమములో పాల్గొన మనీ ఉద్బోధము చేసినాడు, చూడండి—

"దేశమాత సేవ చేయండీ
జనులార మీరలు
దేశదాస్యము తొలగ ద్రోయండీ"
దేశవస్త్రంబులనె దాల్చండీ
జనులార మీరు వి
దేశవస్త్రము లంటబోకండీ,
దేశనాశనకరములగు నీ
వేషభావల రోసి మోహ
వేశమును బరిమార్చి గాంధ్యుప
దేశమును మీ మది దలంచుచు॥

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇందులో స్వదేశవస్త్రాలనే వాడమనీ, విదేశవస్త్రాలను బహిష్కరించమనీ, నిరాడంబర జీవనము చేయమనీ ఉద్బోధ మున్నది. ఇది ఖద్ద రుద్యమము.

మనకు గౌరవ లేనె లేదండీ
పాశ్చాత్య మోహ
మ్మునను మునిగియు తెలియలేమండీ ॥
కానడా మరి ఆఫ్రికాది
ఖండములలో నుండు వారలు
మనల బానిసలని దలంచుచు
మదిని చాలగ సేవగింతురు॥

బ్రిటిషు సామ్రాజ్యములో మనకు గౌరవము తక్కువనీ దానిని మనము గుర్తించడము లేదనీ దీని భావము.

అంటరాని తనమె లేదండీ
మన దేశవాసుల
నందరిని నొక రీతి చూడండీ
కంటి కగపడు నిమ్నజాతుల
నంటుకున్నను దోష మనుచును
కంటగింపక వారి మీ
నంటివారలవలె దలంచుచు ॥

ఇది అస్పృశ్యతా నిరసనము; హరిజనసమస్య దీనిలో ఉద్బోధింపబడినది. ఈ విధముగా ఉద్యమాన్ని ప్రచారము చేసినాడీ కవికుమారుడు.

ఒక కవికుమారుడు భరతపుత్రుని మేలుకోమని యీవిధముగా ప్రబోధించినాడు:

"మేలుకొనుమీ! భరతపుత్రుడ!
మేలుకొనుమీ! సుజనమిత్రుడ!
మేలుకొనుమీ! సచ్చరిత్రుడ!
మేలుకొనవయ్యా! వత్సా! మేలుకో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇటువంటి పాటలతో తెల్లవారుజామున స్వచ్ఛంద సేవకులు వీథులలో తిరిగి నిద్రమేల్కొలిపేవారు. వీనినే "ప్రభాతభేరీ" లనే వారు. భూపాళరాగములో పాడుతూఉంటే చాలాఉత్సాహము కల్పించేవిఈపాటలు. ఆ సంవత్సరాలలో కాంగ్రెసు సమావేశాలకు వెళ్ళడ మొకయాత్ర.

ఈ కాలములో కొన్ని పదాలుకూడా పుట్టినవి. ఒకదానిలో పుట్టు పూర్వోత్తరాల దగ్గరనుంచి చరిత్రవిషయాలన్నీ చాలామట్టుకు మంచి చమత్కారముగా రసవంతముగా చెప్పినాడు. భరతమాతకు నమస్కరించి తమ గోడవ చెప్పుకుంటున్నాడు భారతీయ కుమారుడు.

"దండాలు దండాలు భరతమాతా
అవి,
అందుకొని దీవించు ,,
రెండు వంద లేండ్లకింద ,,
అల్ల,
కుంపినోడు దిగినాడె ,,
దిగి యూరకున్నాడ ,,
మాకు,
చిప్పచేతికిచ్చాడె ,,
కట్టెలైన కొట్టకుండ ,,
చిన్న,
కత్తి కూడ లాగినాడె ,,
* * * *
తాటిచెట్లు వాడివంట భరతమాతా
వాడి
తాళవచ్చి పాతినాడో ,,

ఈవిధముగా తెనుగు నుడికారాలుగల చక్కని రసవచ్ఛైలిలో వ్రాసినాడీ కవికుమారుడు. ఇందులో ఆయుధశాసనం, మద్యపాన సమస్య, దేశాన్ని ఆర్థికముగా బలహీనము చెయ్యడము మొదలైన చారిత్రికార్థిక విషయాలు చక్కగా వర్ణింపబడ్డవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మరో కవికుమారుడు భారతమాతృ సమాశ్వాసమని కొన్ని చక్కని గేయాలను రచించినాడు. ఈవిధముగా అనేకు లీ వీధిలో సాధన చేసినారు. ఒక సాధకు డిట్లా తల్లిని ఓదార్చినాడు:—

"భరతమాతరో బాయుము, నీదుఃఖము,
కొరతేమీ, కొరతేమీ,
మనకింక గలుగు సౌఖ్యము"

కొన్నిటిలో నాయకు లొక్కొక్కరిని ఉల్లేఖించి వారు చేసిన సేవకూడా చెప్పినారు కొందరు. మరిఒక సాధకుడు భారతవర్షములో ఉన్న పన్నులు చమత్కారముగా పేర్కొన్నాడు చూడండి:—

"దండాలండోయ్, మే ముండలేమండోయ్ బాబు ||దండా||
ఉప్పుకును, పన్ను బాబు
పప్పుకును, పన్ను బాబు
కొప్పు కాస్త, దేవుడికి
వొప్పునుంటె, పన్ను బాబు ||దండా||"

ఈ గేయాలలో కొన్ని భాగాలు వెనకటి యిప్పటి పరిస్థితులలో ఉండే భేదాన్ని తెల్పుతవి! రాజకీయములలో చూస్తే ఒక కాలములో రాజద్రోహము మరొకతరములో కాదు. 1907 సంవత్సరములో స్వరాజ్య పదమంటే రాజద్రోహము! తర్వాత అది పరిపాటి పదమై పోయినది. అట్లాగే ఉప్పుసంగతీని. గాంధీగారు ఉప్పు సత్యాగ్రహము చేసిన తర్వాత ఉప్పు పండే స్థలాలదగ్గర ఉన్నవారు ఉప్పును తమ స్వంత ఉపయోగానికీ, స్వయముగా నెత్తిమీద మోసుకొని పోయి వర్తకము చేసుకోటానికీ సర్కారువారు ఒప్పుకున్నారు.

"పన్నెండు దేశాలు పండుతున్నాగాని
పట్టె డన్నమె లోపమండీ
ఉప్పు ముట్టుకుంటె దోష మండీ"

మన భారతదేశములో 12 రాష్ట్రాలున్నవి! బాగా పండుతున్నవి. కాని కరువు పరిస్థితులే! ఉప్పు ముట్టుకోకూడదు! ఆకాలములో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉప్పుముట్టుకుంటే తప్పే! అందుచేతనే గాంధీగారు ఉప్పుమీద సత్యాగ్రహము చేసినాడు! మరొకటి. ఆరోజులలో గాంధిటోపి పెట్టుకో కూడదని ఒక కలెక్టరుగా రు త్తరువిచ్చినారు. ఈ సంగతి పార్లమెంటు దాకా పోయినది! యెవరైనా రాట్నపరిశ్రమ* బళ్ళో పెడితే అది తప్పు!

"గాంధిటోపీ పెట్టి, పాఠశాలల్లోకి
రావద్దు రావద్దంటాడు,
రాట్నం బళ్ళో పెట్టవద్దంటాడు,
రాజద్రోహమంతా, రాట్నములో వున్నదట"

ఇది చరిత్ర విషయమైపోయినది. తుదకా కాలములో గాంధి నొక దేవుడిగా భావించి ఆయనకు దేవుడికి పాడినట్టు హారతులు కూడా పాడేవారు.

"జయ గాంధిదేవా మంగళం
జయ మంగళంబు నీకు
సత్యాగ్రహా శ్రమతాపసా
శాంతస్వభావ మానసా
అరవిందసంస్తుతిపాత్రమా
వర షౌకతాలిమిత్రమా
పాంచాలపరిభవఖేదనా
నవ్యభారతీయుపాలనా
స్వారాజ్యమంత్రవ్యాపనా
కస్తూరిసాధ్వీవల్లభా"

ఇందులోకూడా అప్పట్లో ఉండి యిప్పుడు అంతరించిన సత్యాగ్రహాశ్రమముసంగతి, అప్పుడు గాంధీగారికీ షౌకతాలీగారికీ మిక్కిలి స్నేహ ముండేదని ద్యోతకమవుతున్నది. ✝ మరిన్నీ అరవిందఘోషు గారుకూడా గాంధీగారిని వారొనర్చే సేవకై కొనియాడినట్టుకూడా తెలుస్తున్నది. ఈవిధముగా ఆ కాలములో తాత్కాలికపరిస్థితులను గూర్చి, చారిత్రకరాజకీయార్థికవిషయాలనుగూర్చి, శాలోచితము గానూ, ఉత్సాహజనకముగానూ, రసవంతముగానూ పాడి యితరుల

*ఇప్పుడు గృహపరిశ్రమ క్రింద సర్కారువారే దాన్ని ఒప్పుకున్నారు! ఈ విధముగా మారిపై పరిస్థితులు.

✝"మహాత్మాగాంధికిని, మౌలానాషౌకతల్లి మహమ్మదాలికి జై జై జై!"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేత పాడించినారు కొందరు కవులు. నాయకులు చెప్పే ఉపన్యాసాల కంటె యీ పాటలూ పద్యాలూ చాలా ప్రచారము చేసినవి. బసవ రాజు అప్పారావుకూడా ఆకాలములో యీ ఉద్యమప్రచారము చేసిన మనిషి.

"కొల్లాయి గట్టితే నేమి
మాగాంధి
కోమటై పుట్టితే నేమి?"

మొదలైన గేయాలు లప్పటివే! అత డీఉద్యమములో మునిగిపోయి వృత్తినికూడా వదిలివేసి తిరిగినాడు! భావోన్మాది కాబట్టి యీ ఉద్యమ మాతనిని ఆకర్షించినది! ఈవిధముగానే కొందరు మద్యపాననిషేధాన్ని గూర్చి గేయాలనే రచించినారు. మరికొందరు పాఠశాలాబహిష్కారాన్నిగూర్చిన్నీ యింకా కొందరు ఇతర విషయాలనుగూర్చి చాలా హృదయంగమముగా పాడినారు. వీరీ పాటలను పాడుతూ ఒక ఊరునించీ మరిఒక ఊరికి పోతూఉండేవారు. ఎక్కడనైనా పెద్ద సభ జరిగేటప్పు డీ పాటలను పాడుతూ ద్వారముదగ్గర కొందరు త్యాగ జీవులు వాలంటీర్లు నిల్చునిఉంటే ఉపన్యాసవేదికదగ్గరకంటె యీ గేయాలనువింటూ అధికసంఖ్యాకు లుండేవారు. అట్లా ఆకర్షించిన వీ గేయాలు!

కొందరు త్యాగజీవులు

జాతీయోద్యమములో ఎన్నదగిన కృషీ, త్యాగము, ప్రబోధము కల్గించిన వారిలో దామరాజు పుండరీకాక్షుడు గారు ఒకరు. (జననము 6-7-1898), ఈయనది గుంటూరు. శ్రీ గురులింగలీల మొదలైన కథల వ్రాసి పేరుగన్న కీ. శే. పాటిబండ్ల వెంకటప్పయ్యగారు వీరి మాతామహులు. చెన్నపట్టణములో బి.ఏ చదువుతూ లోకమాన్యుని నిర్యాణానంతరము గాంధీ పిలుపువిని జాతీయోద్యమములోకి ఉరికిన దేశభక్తుడు పుండరీకాక్షుడుగారు. 1920-24 లలో అనే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కములైన జాతీయ రచనలు సలిపి దేశీయులలో దేశభక్తినీ, త్యాగ గరిమనూ, పురికొల్పినాడు. అసహాయోద్యమములో పాల్గొని కృషి చేసినాడు; 1925లో న్యాయవాద వృత్తిని స్వీకరించినా లోపలఉన్న కాంక్షకొద్దీ జాతీయ ప్రబోధకాలైన నాటకాలను రచించి, నటసమాజాలచేత వాటిని ఆడించి, దేశాన్ని ఉఱ్ఱూతలూగించిన వ్యక్తి.



దాసరాజు పుండరీకాక్షుడు

స్వరాజ్యసోపాన నిలయమనీ పేరుపెట్టి దానితరఫున ఆనాటకాలను ప్రచురిస్తూ ప్రచారము గావించినాడు. అప్పుడు ప్రభుత్వము వీటినిఆడ రాదని ఆంక్షకూడ వేసినది. "స్వరాజ్యసోపానము" (1920), గాంధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహోదయము' "గాంధివిజయము" (ఇది అసహాయోద్యమము, కలకత్తా కాంగ్రెస్‌కు సంబంధించినది), 'పాంచాల పరాభవము' (1921) లేక పంజాబు దురంతములు అనేనాటకములు 'కలియుగ ప్రహ్లాద' అనే హరికథ, "స్వరాజ్య మహాసభ", 'గుంటూరిగొప్ప', (పన్నుల నిరాకరణము), "కెమాల్ పాషాచరిత్ర", "సంస్కారిణి", 'కలియుగ భారతము', మొదలైన గ్రంథాలనురచించి ఎంతో ఉద్బోధము ప్రజలలో కల్పించినాడు. ఈయన నాటకాలు నాటి రాజకీయ పరిస్థితులను ప్రతిబింబింప జేయుడమేగాక, తీవ్రమైన ఉద్రేకమును కల్పించునవియై కవిగారి నిశితమైన రచనాపద్ధతినికూడ వెలిబుచ్చుతూ ఉన్నవంటె అతిశయోక్తి కాదు. ఈయన వ్రాసిన నాటకాలలోనుంచి కొన్ని పద్యాలను అనువదిస్తాను:-

కత్తులు లేవు శూలమును గాండివమున్ మొదలే హుళక్కి, నో
రెత్తి ప్రచండ వాక్పటిమ నేనియుఁ జాటడు, వైరిమీద దం
డెత్తగ సేనలేదు, బలహీనము కాయము, కోపతాపముల్
బొత్తుగ సున్న, అట్టి పరమూర్తి మనోబలశాలి గాంధిఁ జే
యెత్తి నమస్కరించి స్మరించెద మెప్డు స్వరాజ్య సిద్ధికై

మీ తాత ముత్తాతలా తాతలకుగూడ నాగరికత నేర్పినాము మేము
......దేహీయటంచు మా దేశంబు జేర రానిచ్చి వర్తకహక్కు లిచ్చినాము,
బలపరాక్రమ పౌరుషంబులను మీకు దీసిపోలే ది కెన్నడు తీసిపోము.

శ్రీ గాంధీనామం మరువాం మరువాం
సిద్ధము జైలుకి వెరువాం వెరువాం
కూడి భరతమాత గొలుతాం గొలుతాం
భూదేవి గుణముల దలతాం దలతాం
దేశచరిత చెవుల విందాం విందాం
వేరే కథలు చెవుల మందాం మందాం
దేశభక్తులు మాకు సారాం సారాం
దేశద్రోహులు మాకు దూరాం దూరాం
మా గాంధినే మేము నమ్మేం నమ్మేం
మరి యితరులను మేము నమ్మాం నమ్మాం।

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భరతమాతనెపుడు మరువాం మరువాం
ప్రభువుల శిక్షను వెరువాం వెరువాం
అవని జనని సేవను మానాం మానాం
మరియొక జోలంటే మానాం మానాం।
స్వరాజ్య ప్రాప్తిని కందాం కందాం
స్వాతంత్ర్యమున మన ముందా ముందాం॥

ఈ కీర్తనను పాడని ఆంధ్రుడా కాలంలో లేడంటే ఇది ఎంతగా ప్రాచుర్యము పొందినదో గ్రహింపవచ్చు.

ప్రజలలో జాతీయ భావమును పురికొల్పినకవులు ఇంకా లేక పోలేదు. వారిలో సోమరాజు రామానుజారావు, శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి, మారేపల్లి రామచంద్రశాస్త్రి, మాగంటి అన్నపూర్ణ, అడివి బాపిరాజు, శివశంకరశాస్త్రి, అబ్బూరి రామకృష్ణరావు, వేదుల సత్యనారాయణశాస్త్రి, మొదలైనవారున్నారు.

కేవలము రచన వలననేకాక ఉపన్యాసములద్వారా, ఉద్యమ కర్తలుగా ప్రఖ్యాతి వడసిన మహానుభావు లనేకులున్నారు. దుగ్గిరాల గోపాలకృష్ణయ్య, పట్టాభి సీతారామయ్య, కొండ వెంకటప్పయ్య, టంగుటూరి ప్రకాశం, బ్రహ్మజోశ్యుల సుబ్రహ్మణ్యం, ఉన్నవ లక్ష్మీనారాయణ, బులుసు సాంబమూర్తి, వేదాంతం లక్ష్మీకాంతం, చెరుకువాడ వెంకటనరసింహం, గొల్లపూడి సీతారామశాస్త్రి, దువ్వూరి సుబ్బమ్మ, వేదాంతం కమలమ్మ, నడింపల్లి నరసింహారావుగారలూ ఇంకా పలువురు త్యాగమూర్తులు జాతీయోద్యమమును బహుముఖములుగా వ్యాప్తి నొందించిన మహామహులు. వీరి వక్తృత్వ మసాధారణమైనది. ఒకవిధముగా ఆంధ్రులలో మహావక్తలున్నారనీ, ఆంధ్రభాష వక్తృత్వానికి చాలా ఉపకరిస్తుందని చాటిన వారైనారు వీరంతా. వీరిలో కొందరినిగూర్చి పూర్వమే ఉల్లేఖించినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రరత్నం:

ఇక్కడ ఆంధ్రరత్నాన్నిగూర్చి ముచ్చటించకొని తీరవలె. ఆంధ్రులలో ఈయన విశిష్టమైన వ్యక్తి; వక్తృత్వానికి పెట్టింది పేరు; ఈకాలములో వక్తృత్వమునకు వచ్చిన ప్రశస్తి ఇంతంత గాదని మరువరాదు.

వక్తృత్వవీథిమాత్రమీ కాలాంతానికి మిక్కిలి ఉత్తేజకరముగానుండి ఆకర్షిస్తున్నది. సాధకుల సంఖ్య హెచ్చై పోయినది. సంచరించే ప్రజాసంఖ్యకు మితి లేదు. సాధకులు వీరికి సంపూర్ణ సౌకర్యాలు చెయ్యటానికి చాలా శ్రమ పడుతున్నారు. వెనుకట 1907—8 నాటికంటె సాధకుల సంఖ్య 3, 4 రెట్లై పోయినది. 1920 సంవత్సరములో రాజకీయ ప్రచారము ప్రాముఖ్యానికి వచ్చినది. ఈప్రచారానికి యువకజనమంతా నడుములు బిగించి బైటికి వచ్చినారు. పెద్దవారంతా వీరికి కావలసిన విజ్ఞానసామగ్రి సేకరించి పెట్టి ధైర్యాన్నిచ్చి పంపినారు. ఈ సాధకులలో కొందరెన్నటికి మరవడానికి వీలులేని వారున్నారు. ముఖ్యుడు ఆంధ్రరత్నం. ఈయన ప్రజలలో "వజ్రం"; "మణి" వంటివాడు. నాయకులంతా యీయనను చూస్తే వణికేవారు. ఈయనతో సమానమైనవాడు భారతదేశములో లేడు. ఇతనిని ఆంధ్రరత్న మనటంకంటె "భారతరత్న" మనవలె.

ఇతను ఇంగ్లాండుపోయి విద్య నభ్యసించినాడు. ఎందరు అభ్యసించలేదు? వారిపేర్లన్నీ మనకు జ్ఞాపకమున్నాయా? పోయివచ్చి గొప్పఉద్యోగాలు చేస్తున్నవాళ్ళ పేర్లే యెన్నో మన మెరగము! కాని వాళ్ళవలె ఉద్యోగమూ ద్రవ్యార్జనమూ పరమావధిగా కలిగి, "బ్రతికాడు, చచ్చాడు" అనిపించుకోకుండా, తన పేరు శాశ్వతముగా చేసుకున్నాడు. ఇంగ్లాండు పోయివచ్చిన మనవారిలో ప్రతీవాణ్ణీ పరీక్షిస్తే వీరిలో దేశాభిమానాలు మృగ్యాలుగా ఉన్నవి! ఎక్కడో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సి. ఆర్. రెడ్డిగారివంటివారు నూరు కాకులలో ఒక్క కోయిలలాగ కనపడతారు. ఈవిషయాన్నిగూర్చి వెనక కొంచెము మనవి చేసినాను. ఇప్పుడు విపులము చెయ్యనక్కరలేదు. ఈయన పేదవాడు. అయినా నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావుగారు మొదలైన స్నేహితుల సహవాసంతోనూ, సహాయంతోనూ అక్కడవిద్యార్జనకై కాలం గడిపినాడు. ఈయన కళోపాసకుడు. స్వతః నాట్య సంగీత శాస్త్రజ్ఞానము కలవాడు. ఈ కళోపాసకత్వ మీయన జీవితములో ప్రతికార్యములోనూ వ్యక్తమాతూ ఉండేది. ఇంగ్లాండులో విద్యార్థి దశలోనే అక్కడి లలిత కళాభిజ్ఞులతో ఈయనకు స్నేహ ముండేది. ఈయన అష్టపదులు పాడుతూ ఉంటే నిద్రాహారాలక్కరలేదు.

ఇంగ్లాండులో డాక్టరు ఆనంద కుమారస్వామిగారనే గొప్ప దేశభక్తు డుండేవాడు. ఆయన గొప్ప లలితకళావిమర్శకుడు. ఆంధ్ర రత్నం కళోపాసన ఆయన్నాకర్షించింది. ఆయన గీతగోవింద గానము విని ముగ్ధుడైపోయినాడు. వీరిద్దరికీ మంచి సఖ్యము కలిగినది. ఇద్దరూ కలిసి అభినయశాస్త్రము పరిష్కరించి అచ్చువేయించినారు. మంచి చిత్రాలతోకూడా నిండిఉన్నది. చాలా ముఖ్యమైన గ్రంథమది. ఈ ప్రకారముగా విద్యార్థి దశలోనే తన ప్రతిభచూపినవ్యక్తి. ఈయన ఎడింబరో విశ్వవిద్యాలయములో ఎం. ఏ. ప్యాసై రాగానే సర్కారు వా రీయనను విద్యాశాఖలో గజెటెడు ఉద్యోగానికి నియమించినారు. ఈయన యిమిడి ఒకరికింద ఉండగల వ్యక్తి కాదు. అక్కడ చోటు ఆయనకు వేడైనది. అక్కడ రాజీనామా యిచ్చివచ్చినాడు. విద్యాశాఖ కైన నష్టము దేశానికి లాభకరమైనది. సహాయ నిరాకరణోద్యమములో అమాంతము దూకినాడు. విద్యాలయ బహిష్కార కార్య మాంధ్రదేశములో ఈయనపైన బడ్డది. అప్పుడీయనచూపిన వక్తృత్వ సామర్థ్యము చెప్పటానికి వీలులేనిది. ఈయన గొప్ప

అట్లా రాత్రులు రాత్రులు వినే అదృష్టం అనేకమార్లు నాకు కలిగింది. వ. సీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిభాశాలియేగాక సమస్త పురాణేతిహాసవేత్త. అఖండరామ భక్తుడు. ఒక్కొక్కప్పుడు సమాధిలోనికి వెళ్ళి రాముడితో సంభాషించి వచ్చేవాడు. ఈయన "రామదండు" అనే పేరుతో ఒక వాలంటీరుదళాన్ని ఏర్పాటు చేసినాడు. రామదండంటే దేశములో మ్రోగిపోయినది. దానికి కావలసిన ప్రణాళికఅంతా యేర్పాటు చేసినాడు. ఇంగ్లీషులోనూ తెనుగులోనూ యీయన మాట్లాడుతూ ఉంటే, వెనక గోపాలకృష్ణమురళికి గోవులూ, గోవత్సాలూ, చేతనాచేతన ప్రపంచమంతా యెట్లా ముగ్ధమై పొయ్యేది వేలకు వేలకు శ్రోతృజనము. అది ఉపన్యాసము కాదు! హరికథ కాదు! ఏదో ఒక విధమైన దేవగానము! అది ఒక్క మారువింటే గోపాలకృష్ణగీతలు "గంగాజల లవణికల"వలె పావనాలూ, తాపశాంతికరాలూ. తుదకు ముక్తిమార్గదర్శకాలూను! ఆధోరణి అనిర్వాచ్యము. ఆంధ్ర దేశములో ఇట్టి వ్యక్తి నభూతో నభవిష్యతి! యువకజనానికి నాయకత్వము వహించి పాఠశాలా బహిష్కార కార్యము సంపూర్తిగా

ఈయనవ్రాసిన గ్రంథాలన్నీ బెజవాడలో గుమ్మడిదల వెంకటసుబ్బారావుగారచ్చువేసినారు. ఈయన గోపాలకృష్ణయ్య భక్తుడు. దేశసేవ జీవితపరమావధిగా పెట్టుకున్నవాడు. చాలా ప్రజ్ఞగలవాడు. 'గోష్ఠి' అనే పత్రిక పెట్టి గోపాలకృష్ణమతం ప్రచారం చేస్తున్నాడు. చాలా కొనియాడదగిన పని చేస్తున్నాడు.

చూ: 'మా గోపాలకృష్ణుడు'

"కాలచక్రము గతిగడచి తెనుంగు
భావి భాగ్యమెల్ల పండినవెనుక
ఆనాటికెవరైన నడుగకపోరు
గోపాలకృష్ణుడే గోష్ఠివాడంచు"

భాగ్యవశమ్మున భావికాలాన
అమృతతుల్యమ్ములు నతిభావభరిత
ములునైన నాగీతముల వినినంత
గోపాలకృష్ణుని గొప్ప దీపించు.

బసవరాజు అప్పారావు [భారతి]

ఆంధ్రరత్న—

గొంతూ కత్తీ పాడేగీతం
గోపాలకృష్ణయ్యా మధురం
మధురాలన్నీ మాయంచేసే
మాయాదారీ బ్రతుకూరక్కసీ

గంగాధారే కంఠశ్రుతులూ
నింగీనేలా కురిసే అమృతం
నీవిచ్చిన మా చైతన్యానికి
నీకేహంగూ మాకే పొంగూ!

అడవి బాపిరాజు [ఆంధ్ర రిపబ్లిక్]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిర్వర్తించినాడు. ఈయన యెంత గొప్పవక్తో అంత గొప్పకవి. జైలు నించి బయటకు వచ్చినప్పుడు శ్రీరంగంలో రంగనాథుడు మీద చెప్పిన శ్లోకాలు చిరస్థాయిగా ఉండవలసినవి! ఇతని తెనుగు పద్య రచన హాస్యరసపూరితముగా ఉండేది! మనిషిలో చాలావంతు హాస్య రస మని చెప్పవలె! అంతమాత్రముచేత కార్యదీక్ష లేదని చెప్పటా నికి వీలు లేదు. చీరాల పేరాల మ్యునిసిపాలిటీ సత్యాగ్రహ సందర్భ ములో ఈయన పేరు భారత దేశమంతా మ్రోగిపోయినది. ఇంగ్లీ షులో ఒక పుస్తకముకూడా వెలువడ్డది. మ్యునిసిపాలిటీ వదిలి పట్టణప్రజనందరిని పాకలలో ఉండేటట్టు చేసిన స్థలములో రామ నగర మనేపేర పట్టణము నిర్మించి, అక్కడ రామాలయము కట్టి పుణ్యక్షేత్రాన్ని చెయ్యవలెనని సంకల్పించి కొంత నిర్మాణము చేసి నాడు. అక్కడ తుదిస్థావర మేర్పరుచుకొని, తాను స్థావరము స్థిర పరచుకున్న చోటే భౌతిక దేహము వదిలినాడు.

ఆంధ్రరత్న చాటుధారలు మిక్కిలి హృదయంగమాలు! ఈయన ఆంధ్రదేశములో నాయకులనే వారిని గూర్చి వ్రాసిన చాటుధారలు అన్నీ అన్ని వాక్చిత్రాలు! సారస్వత ప్రియులకు జిహ్వాగ్రాలమీద ఉంటవి, ఈయన గొప్ప రాజకీయవేత్తకూడాను. ఈయన యిచ్చిన స్వరాజ్య నిర్వచన మెవ్వరూ యివ్వలేదు. దాన్ని అనువదిస్తాను:—

"Swaraj therefore means the preservation of Hindu Dharma, Muslim Dharma, Christian Dharma, Parsi Dharma, Sikh Dharma, in short the Swadharma of all, a Co-ordinated federation of all, which are now threatened with distruction, by godless philosophy, industrial anarchy, and spiritual famine that beset the world at the present moment."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



దుగ్గిరాల గోపాల కృష్ణయ్య

ఇతడు గొడరుద్రాక్షులు వేసుకొని పెద్ద అర్ధణా అంత కుంకుమ బొట్టుపెట్టి, బ్రహ్మ వర్చస్సు తాండవమాడుతూ ఉండగా సుందరకాండం పారాయణచేస్తూ ఉంటే, మహర్షివలె తేజోరాసిగా కనపడేవాడు. బయట యే వేషంవేస్తే దానికి అచ్చుగుద్దినట్టుండేది లేవి. ఒకనాడు అకాలీ సిక్కువలె నేపథ్యము ధరించేటప్పటికి నేను కనుక్కోలేక పోయినాను. ఇతని "బ్రాహ్మణోద్యమం" వ్యాపించివుంటైతే హరిజనసమస్య ఉండేది కాదు! ఒక్కమారు కాంగ్రెసు కార్యదర్శి అయినాడు. అదే అర్ధ శతాబ్దానికిగాను కాంగ్రెసు ఆంధ్రుల చేతులలోకి వచ్చిన అదను! నాయకమ్మన్యులు అంతశ్శైత్యాలతో, గోపాలకృష్ణయ్య అవుతాడేమో అని కడుపుబ్బరములో, దాన్ని కాస్తా పోగొట్టుకొన్నారు. కాకినాడ కాంగ్రెసు మన ఆంధ్రదేశములో జరిగిన తుదికాంగ్రెసు. ఇప్పుడాంధ్రులంటె కాంగ్రెసులో న్యూనత! ఆంధ్రరత్నం కాలంలో పోగొట్టుకొన్న అవకాశము యిప్పటికి 23 యేండ్లైనది., కాంగ్రెసు దృష్టిలో దక్షిణభారత దేశము లేనేలేదు. 1921 సంవత్సరములో ఆంధ్రరత్నం ఆధిపత్యము క్రింద బెజవాడలో ఏనాడు అఖిలభారత కాంగ్రెసు సంఘ సభ జరిగినదో! మరిచిగూడా పోయినారు! వల్లభాయి పటేలుగారు ఆంధ్రులను చేసిన హేళనము ఆంధ్రుల చరిత్రనిలోకెక్కినది! ఆంధ్రరాష్ట్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మంటే పటేలుగారు చేసిన హేళనను చూస్తే కాంగ్రెసంటే ఆంధ్రులు వైముఖ్యము చూపవలసినది! కాని వీరంత సంకుచిత దృష్టి కలవాళ్ళు కారుకాబట్టి యింకా పెనుగులాడుతున్నారు! మన వాళ్ళ ఉదంతమిది. అటువంటి ఆంధ్రరత్నమంటే కర్మదీక్ష లేదనీ, అంతా నవ్వులాటేననీ, ఆఖరుకు పిచ్చివాడనీ. మన ప్రముఖుల అభిప్రాయము! ఆయనకున్న ప్రతిభలో వీళ్లకొక్కరికికూడా—యెవరో ఒకరిద్దరుతప్ప—శతాంశము లేదు! ఆయనతో అంతస్సంబంధము కలవారికాయన హృదయమార్దవము, మానవత్వము, ఉదాత్తతా తెలుస్తుంది! కాంగ్రెసు ద్రవ్యము లెక్క చెప్పలేదనే ఒక అపోహ ఆయనమీద ఉన్నది!* "తప్పులెన్నువారు తమతప్పు లెరుగరు." అటువంటి "రత్నాన్ని" కోల్పోయిన ఆంధ్రదేశానికి యిప్పట్లో ముక్తి ఉండదని నమ్మకమే!

అక్కడక్కడా కొందరు త్యాగజీవులు శనివారపు సుబ్బారావు, ముదిగంటి జగ్గన్నశాస్త్రిగారివంటివాళ్ళు దేశభక్తిని పురికొల్పే గ్రంథాలను ప్రచురించడానికి పూనినారు. వీరిలో శనివారపు సుబ్బారావుగారు వయోజనవిద్యను తరిచి దాన్ని ప్రచారములోనికి తెచ్చినాడు. దేశానికి సంబంధించిన అనేక ఆర్థికవిద్యావిషయక లెక్కలను యెత్తి చూపినాడు. చాలా ఉత్సాహమూ పట్టుదలా కల మనిషి. జీవించి ఉంటే యెంతో దేశసేవ చేసిఉండేవాడు.

జగ్గన్నశాస్త్రిగారు తణుకులో పల్లెటూరు గ్రంథమాల స్థాపించినాడు. కాని ఆదరణ తక్కువైపోయినది. "1925 లగాయతు 1931

---

*ఆయన సేవచేసినాడు. జీవితకాలంలో ఆయనను గౌరవించలేని ఆంధ్రదేశము శిలావిగ్రహము స్థాపించిగౌరవించినది. కోడితాడిపర్రు గ్రామము ధన్యము, ఆ ప్రతిష్ఠ ఆయన ప్రియమిత్రుడు నడింపల్లి చేతులమీదుగా జరగడము గొప్పవిషయమే. "ఏకో నివాపసలిలం పిబసీత్యయుక్తం"—అనే భవభూతివాక్యాలు తలుపునకు వస్తున్నవి.

ఈయనకు తుదిదినాలలో సేవచేసిన లక్ష్మీనరసింహారావుగారూ, డాక్టరు చలపతిరావుగారూ ధన్యులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరకు పల్లెటూరు గ్రంథమండలి పేరిట షుమారు 15 పుస్తకములను వ్రాసి ఆంధ్ర భాషామతల్లిని సేవించితిని.'' వేలూరి శివరామశాస్త్రి గారు విశ్వదాత ప్రేరణవల్ల గాంధీగారి "ఆత్మకథ" ను భాషాంతరీకరించినాడు. జగ్గన్న శాస్త్రిగారుస్వయముగా నేజవహర్లాలు నెహ్రూగారి "ఆత్మకథ'' నుఅనువదించినాడు. ఇది మొదటిదానికంటే సాఫీగాఉంది, ఈ రెండో గ్రంథము. శైలినిగూర్చి డాక్టరు పట్టాభిగారిట్లాఅన్నారు. ''ఆంగ్లగ్రంథములను తెనిగించునప్పుడు, తెనుగు తర్జుమా వలెనుండక మూలమే తెనుగా అనిపించవలెను.'' జగ్గన్నశాస్త్రిగారు అనేక మార్లు శ్రీకృష్ణజన్మస్థానానికి పోయినవాడు!

ఈ విధముగా ఆంధ్రదేశములో అనేకులు జాతీయోద్యమాన్ని పురస్కరించుకొని వాఙ్మయాన్ని సృజించినారు. త్యాగము చేసినారు. అందరిలోను ఆంధ్రరత్నము* అగ్రగణ్యుడైనాడు, ఆయన కనేకులు శిష్యులై గాంధీ స్వరాజ్యోద్యమాన్ని సాగించి ధన్యులైనారు. నవ్యాంధ్ర సాహిత్యములో రాజకీయ పరముగా వెలుపడిన వాఙ్మయము ప్రత్యేకస్థానాన్ని పొందుతున్నదని గమనించినాము. దీనికి తోడ్పడిన త్యాగజీవులకూ కవులకూ దేశము ఎంతో ఋణపడి యున్నదనే చెప్పవలె!

---

* 'మనగోపాలకృష్ణుడు' అనే పేర వివిధాంధ్రకవులు ఆంధ్రరత్నాన్ని గూర్చి వ్రాసిన పద్యాలు ఒకగ్రంథముగా వచ్చినవి. 'గోపాలకృష్ణుని చాటువుల'ను శ్రీ వేపా సుబ్రహ్మణ్యముగారు భద్రపరచగా వాటినీ ప్రచురించినారు.

'గోత్రమేరు కవిగాళ్ళ గతుల రోమమయములై నన్ను పీడని బెట్ట వెన్నుచుండె' 'శంకరుడె మహానందిని సుంకరకొండాయ యాయె జోద్యంబేలా' 'దామెర్లరాముణ్ణి సీమలో మెచ్చారు వెంకిపాటలు నింగికెక్కుచుండె' 'ఆంధ్రపత్రికతోడ నమృతాంజనం బిచ్చి తలనొప్పి బాపెను గన్యుడెవడు' 'కొండెంకటప్పయ్య కొండంత కోపాన చిట్టు బుట్టాడుచు చిందులేసె' 'ఎంకిపిల్లనైచ్చి సంకకెక్కించావు' మొదలైన చాటు పద్య పదాలు మరువరానివే గదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

రెండు సంస్థలు

2

ఆంధ్ర విశ్వ విద్యాలయము: స్థాపనము

ఈ కాలములో ఆంధ్రులకు చాలా ఉత్సాహజనకమైన అంశము జరిగినది. ఏనాడు ఆంధ్రమహాసభ స్థాపించి ఆంధ్ర విశ్వ విద్యాలయమూ ఆంధ్రరాష్ట్రమూ కోరామో, అప్పటినించీ చాలా దినాలు ఆందోళన చేసినాము తుదకు 1921 సంవత్సర జాతీయోద్యమములో లీనమై పోయినదీ రాష్ట్రోద్యమము. ఈ కాలానికి దగ్గరగా "జస్టిసుపక్షం" ఎన్నికలలో గెలుపొంది శాసనసభలో అధికసంఖ్యాకమైనది. అప్పట్లో యింగ్లాండు ఇండియాకు ప్రసాదించిన రాజ్యాంగ సంస్కరణల ప్రకారము కొన్ని మంత్రిపదవులు మనవాళ్ళ కిచ్చినారు. ఈ జస్టిసు పక్షనాయకుల కీ మంత్రిపదవులు లభించినవి. మొదట 1921 సంవత్సరములో శాసన సభలను బహిష్కరించిన కాంగ్రెసువారు తమ అభిప్రాయాన్ని మార్చుకుని స్వరాజ్యపక్షమనే పేరుతో ఎన్నికలలో నిలిచి మళ్ళీ శాసనసభలలో ప్రవేశించినారు. ప్రభుత్వానికి ఈ స్వరాజ్యపక్షము ప్రతికక్షిగా ఉండేదిమద్రాసు శాసనసభలోఅందులోనున్న వాళ్లలోఒక నాయకుడుగా ఉండేవాడు రామలింగారెడ్డిగారు. 1925 ప్రాంతములో సర్. ఎ. పి. పాత్రోగారు విద్యాశాఖమంత్రిగా ఉండేవాడు. ఆయనకూ ఇంకా ప్రభుత్వ వర్గములో అందరికీకూడా రెడ్డిగారు పక్కలో బల్లెమైపోయినాడు. ఈయన చర్చలో చూపే కౌశలము, ప్రతికక్షులను వేసే

28-4-26 నాటినుంచి విశ్వవిద్యాలయ కార్యక్రమము ప్రారంభమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రశ్నలూ, వాళ్ళను చాలా కష్టపెడుతూ ఉండేవి. ఎట్లాగని పెట్టారో కనిపెట్టినారు. ఈయన కుద్యోగ మొకటిఇస్తే యీ శ్రమ తప్పించుకో వచ్చునని! ఇది కనిపెట్టడములో వాళ్ళ పరేంగిత జ్ఞానాన్ని మెచ్చుకో వచ్చు. ఆలోచించి "ఆంధ్రవిశ్వవిద్యాలయము" స్థాపించడానికి నిశ్చయించినారు. అప్పట్లో పానుగల్లు రాజాగారు ముఖ్య మంత్రిగా ఉండటము చేత దృష్టి కొంచము ఆంధ్రులమీదికి తిరిగినది. ఈ పానుగల్లు రాజాగారే తిరుపతి దేవస్థానాదాయము విద్యకు వినియోగించడానికి మొదట అంచనా వేసిన దూరదర్శి. ఆయన చనిపోకపోతే తిరుపతి దేవస్థానము ఆంధ్ర దేశములో ఆంధ్రుల చేతిలో ఉండేది. సి. రాజగోపాలాచారిగారి హయాములో అక్కడ ప్రాచ్య విద్యాలయ నిర్మాణము జరిగినది. పరిశోధన చేయిస్తున్నారు. ప్రాచ్యవిద్యా పాఠశాల స్థాపించినారు. దానిలో తెనుగు విద్వాన్ పెట్టడానికి మనవారు ఆందోళనచేసి పెట్టించేటప్పటికి కృత్యాద్యవస్థ అయినది! ఇప్పుడు ఆంధ్ర దేశములో కొంతభాగము ఇతరరాష్ట్రాలు కలుపుకోనీ, ఆంధ్రభాషకు విశ్వవిద్యాలయములో ప్రాముఖ్యమియ్యకపోనీ, తుదకు ఆంధ్రులకు గొప్పనష్టము రానీ, యావద్భారతోద్యమములోపడి వీటిని లెక్కచేసే స్థితిలో లేము! ఈ విశ్వవిద్యాలయముకూడా మనవాళ్ళు కోరితే వచ్చినది కాదు సర్కారువారు స్వయముగా ప్రసాదించినది. పానుగల్లు రాజాగారి దానము! కాని యిందుకు పురికొల్పినది, రెడ్డిగారి బారినించి శాసనసభలో తప్పించుకోవలెననే ఉద్దేశము. అప్పట్లో మన మహానాయకులకు విశ్వవిద్యాలయముమీద దృష్టే లేదు. చిల్లరవారు పోట్లాడుకోవటము మొదలు పెట్టినారు. మా ఊరంటే మా ఊరని తగవులు ప్రారంభించినవి. గుంటూరువారూ బెజవాడవారూ ఒకటై బెజవాడకు ఓటిచ్చినారు. రాజమండ్రివారికి బెజవాడ ఎంతమాత్రము గిట్టదు. మొత్తము మీద ఈ పోట్లాటకు ఫలముగా విశ్వవిద్యాలయము విశాఖపట్నము వెళ్ళిపోయినది. దత్తమండలాలు బయటికి వెళ్ళిపోయినవి! రాష్ట్ర సమస్య వెనుకటికంటె క్లిష్టతరమైనది. రెడ్డిగారు వైస్ ఛాన్సెలరై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాడు. ఆ పదవి పోయ్యేకాలములో కాంగ్రెసులో చేరినాడు. మళ్ళీ విశ్వ విద్యాలయోపాధ్యక్షపదవి ఖాళీ అయ్యేటప్పటికి మళ్ళీ కాంగ్రెసును వదిలివేసినాడు. విశ్వవిద్యాలయము రావడము, దానికి విద్యాధికుడైన రెడ్డిగారుపాధ్యక్షుడు కావడముచూసి జాత్యభ్యున్నతికి చాలా యీ సంస్థ తోడుపడుతుందని మాబోటివాళ్లము ఆశించినాము కాని యీ పదిహేడు సంవత్సరాలనుంచీ చాలా నిరుత్సాహము కలిగినది. అదివరలో విశ్వవిద్యాలయముయొక్క ఆశయాలనుకున్నవి ఒక్కటయినా సఫలము కాలేదు*. ఎన్ని సంవత్సరాలనుంచీ మన నాయకులంతా ఉన్నత విద్యను దేశభాషలలో గరపవలెనని ఆందోళన చేస్తున్నారు. ఉస్మానియా విశ్వ విద్యాలయము యీ విషయములో కృషిచేసినది. ఇంకొక విశేషము. ఈ విశ్వవిద్యాలయాన్ని స్థాపించేటప్పుడు విద్యాధికుడైన రెడ్డిగారి సలహా తీసుకున్నా

---

* రెడ్డిగారు 7-12-40 (ఆంధ్రపత్రిక) తేదీన యిచ్చిన ఉపన్యాసములో ఈ క్రిందివిధముగా చెప్పినాడు.

"ఈ విశ్వవిద్యాలయము "సైన్సు, అప్లైడుసైన్సు"కు ప్రాముఖ్యము నొసంగునదై యున్నది. వాఙ్మయము, సారస్వతము, మున్నగునవి అంత ప్రాముఖ్యముగా నెంచబడుటలేదు."

ఆంధ్రదేశమంతా యీయనకూ, విశ్వవిద్యాలయానికీ కృతజ్ఞము. ఇక ఆంధ్రులు బాధపడవలసిన అవసరములేదు. "మీ సంస్కృతికోసము కాదీసంస్థ" అన్నప్పుడు ఇక దుఃఖ మెందుకు? "ఈ విశ్వవిద్యాలయము ఒక్కపార్టీది కాదనియు, ఒక్క కులమువారిది కాదనియు, ఒక్కజిల్లాది కాదనియు ప్రజలు తలచుచున్నట్లు ఈ విగాశములు స్పష్టము చేయుచున్నవి." ఆంధ్రప్రజలది కాదన్నప్పుడు ఈ మాటల కర్థము లేదు. ఈ పైమాటలు చేతలతో నిదర్శనముగా చూపవలె! ఈక్రింది వాక్యాలుచూడండి

,, We must introduce our students to the great basic intellectual and social achievement of our race, and to forces shaping contemporary Society " (Dr. Nelson, O. Meab, President to City College, New York.)

ఖండాంతరాలలో ఇట్లా ఉంటే మన సంస్కృతికి స్థానము లేదంటునా రు మన విశ్వవిద్యాలయాధికారులు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రట ! అటువంటివాడు ఉపాధ్యాయుడయ్యేటప్పటికి మాకందరికి తెనుగుకు అభ్యున్నతికలుగుతుందనే ఆశకలిగింది. ఈమార్పు త్వరలో వచ్చే సూచనేలేదు. వెనుక ఒకమారు విశ్వవిద్యాలయపు కనీసకర్తవ్యము మనవిచేసినాను. మొదట ఉపాధ్యాయులు ఇద్దరూ గొప్ప అంతర్జాతీయ విఖ్యాతికులు! రెండవవారు రాధాకృష్ణ పండితులు. వీరెక్కువకాలము ఆంధ్రవిశ్వవిద్యాలయానికి ఉపాధ్యాయులుగా ఉండలేకపోయినారు మనదురదృష్టమే అది. ఇటువంటివాళ్ల హయాలలోనే అవసరమైన మార్పులురాకపోతే నిరుత్సాహముకాకయింకేమున్నది ? తెనుగుకు ఆనర్సుక్లాసు పెట్టడముతప్ప చేసిన ఉపకారములేదు. సంస్కృతముమీదనవతితల్లి ప్రేమే! మద్రాసువిశ్వవిద్యాలయము చేసినమాత్రము కూడా తెలుగుకు ఆంధ్రవిశ్వవిద్యాలయము చెయ్యలేదు. తంజావూరు లైబ్రరీలోఉన్న తెలుగుగ్రంథాల పట్టిక తయారుచెయ్యడము

సర్వేపల్లి రాధాకృష్ణ పండితుడు

ఈయన ఆంధ్రరాష్ట్రాన్నిగూర్చి యిప్పుడు చెప్పేమాటలు ఆబాలగోపాలము కోపకారణాలుగా ఉన్నాయి. ఈయన కాకినాడలో నాట్యకళాపరిషత్తులోనూ అంతకు పూర్వము తన షష్టిపూర్తి మహోత్సవసందర్భములోనూ చెప్పిన మాటలు చాలా నిరుత్సాహముగా ఉన్నవి! మచ్చునకు రెండువాక్యాలనిస్తాను. " The question of formimg a separate province has gone to rocks. There will be no use of salvaging it, " (21-1-41 Speech at Madras) ఈ అర్థాన్నే విచారములో చెబితే కొంచెము నయమే! "ప్రజామిత్ర" యీయనకు ఒక బహిరంగ లేఖ వ్రాసినది!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరుచేసిన ఒక గొప్పపని. ఒక ఉత్తమ నవలకు బహుమతి ఇస్తామని ప్రకటిస్తే "నారాయణరావు", "వేయిపడగలు" బయటికి వచ్చినవి. ఇటీవల "ఆంధ్ర సాహిత్య చరిత్రను" కూడా యిట్లాగే పారితోషిక మిచ్చి వ్రాయించవలెననుకున్నారు,* విశ్వవిద్యాలయము వారు. ఇట్లాగున్నది ఈచరిత్ర! చేసేపనికంతకూ ఓట్లూ ఉద్యోగాలూ ప్రతిఫలముగా చూడడమైతే యిక యితరానికిచోటేలేదు. నిజమైన ఆంధ్రాభ్యుదయము కోరేవాళ్ళకు చాలాఉత్సాహ భంగమైనదనీ, ఆంధ్రుల భావ్యభివృద్ధికి వలయు ఒక్కపనైనా జరగ లేదని చెప్పి యీప్రశంసనాపివేస్తాను.

ఆంధ్రనాటక కళాపరిషత్తు

వనారస గోవిందరావు

వెనక కొన్నిసంవత్సరాలుగా నాటకకళకు కొంచెం దోహదము కలిగినదని చెప్పినాను. మన ప్రముఖులంతా నాటకకళోద్ధరణము విషయమై అభిప్రాయాలు మార్చుకోటానికీ, అవసరమైన కొన్నివిషయాలు నిర్ధారణ చేసుకోటానికీ, సంఘమొకటి అవసరమని తలచినారు. అటువంటి పరిషత్తునొకదానిని స్థాపించినారు. ఇందులో బళ్ళారి రాఘవాచార్యులుగారూ, వనారస

---

*1941 సంవత్సరము నవంబరు నెలలో సర్ విజయగారి యాజమాన్యముక్రింద జరిగిన ఆంధ్రమహాసభలో సరియైన ఆంధ్రచరిత్ర వ్రాయటానికి గట్టి ఉపసంఘము ఒకటి స్థాపించబడినదని తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గోవిందరావుగారూ చేసిన కృషి చాలా గొప్పది. ఒక ఆదర్శక నాట్యశాల నిర్మించవలెననీ, ఆదర్శక నటకులను తయ్యారు చెయ్యవలెననీ, చక్కని నాటకాలను వ్రాయించ వలెననీ, యువకులకు నాట్యములో తర్ఫీతునియ్యవలెననీ మొదలైన ఉన్నతాదర్శాలు వీళ్ళకు మొదట ఉండేవి! వీటిఅన్నిటికంటే పూర్వము స్త్రీలు నాట్యరంగ మెక్కవలెననే ప్రశ్న పరిషత్తు నాకర్షించినది. విశ్వదాతవంటి వాడుకూడా ప్రవేశించవలెననే అభిప్రాయము పొందినాడు. పత్రికలలో వాదోపవాదాలు జరిగినవి. ఈ విషయములో చాలాగొప్పవ్యక్తులు పాల్గొన్నారు. సంసారులైన పురుషులలో ఇది మొదటచాలాకలవరము కలుగచేసినది! ఈ పని చెయ్యడములో కొద్దిమంది సంసారస్త్రీలు కొంచె ముత్సాహము చూపినారు. కాని మొత్తముమీద చాలామంది మాత్రముదీనిని అనుసరించలేదు. తెనాలిలో (19?9) లో జరిగిన ప్రథమ పరిషత్సభకు ఆచంట వెంకట్రాయ సాంఖ్యాయన శర్మగారు అధ్యక్షత వహించినారు. విశ్వదాతగారు కూడా వచ్చి యీపాత్రధారణాన్నిగూర్చి గంభీరోపన్యాసమిచ్చినారు. పింగళి లక్ష్మీకాంతంగారు 1937లో జరిగిన వార్షికానికి అధ్యక్షోపన్యాసము ఇచ్చినారు. ఇది నాటకకళమీదమంచి వ్యాసము. ఈపరిషత్తు చాలా ఉత్సాహముతో పనిచేసినది. ప్రతిసంవత్సరము కాకపోయినా అప్పుడప్పుడుకలవడము కొంతచర్చ చేయడము కొన్నినాటకాలను ప్రదర్శించడము యెవళ్ళ పనిమీద వాళ్ళు పోవడము కలుగుతున్నది! సినిమా•వచ్చి యీఉద్యమానికి దెబ్బకొట్టినది.

•సినిమా విమర్శ లెక్కువైనాయి. నవ్యలలో సినిమా విమర్శ 'ఫాషన్' అయిపోయినది. కొన్నాళ్ళు కృష్ణాపత్రికలో 'సినీఫాన్' అనే ప్రచ్ఛన్న నామముతో సినిమా విమర్శ వస్తూ ఉండేది. ఇంటూరు వెంకటేశ్వరరావు అనే అతను 'తెలుగు సినిమా వెలుగులు' అనే పుస్తకము వ్రాసినాడు. 'సినిమాకళ' మీద పద్మరాజు భారతిలో (1938 Feb) వ్యాసము వ్రాసినాడు.

'నాటకకళ' అనే పత్రిక ఒకటుండేది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేషము వేయతగిన స్త్రీలంతా సినీమాలలో నటీత్వములో ఉండటముచేత, సమర్థులైన పురుషులుకూడా సినిమారంగాన్నే ఆశ్రయించవలసి వచ్చినది.

ఇటీవల "నాట్యకళ, సినిమాకళ" అని పెద్దలొక ఉపన్యాస మిచ్చినారు (ఆంధ్రపత్రిక 23-1-41). అందులో కొన్ని అభిప్రాయాల నిక్కడ యిస్తాను: గిడుగు సీతాపతిగారన్నారు: "నాటకంలో సంగతులూ, నవలలో ఉన్న వర్ణనలూ, రెంటినీ చూపవచ్చునట చలన చిత్రంలో! ప్రేక్షకుడి ఊహకు విడిచిపెట్టే కొన్ని విషయాలనుకూడా చూపవచ్చునట?" ఇది కళాస్వభావము కాదు; అన్ని లలితకళలలోనూ ఊహఅనండి, వ్యంగ్యమనండి, ధ్వననండి, రసమనండి ప్రధానం! అది లేకపోవడమే సినిమాలో గొప్పలోపము! సీతాపతిగారుకూడా "కొన్ని శబ్దములో, కొన్ని విషయాలింకా చూపకూడనివని ఒప్పుకుంటున్నారు* అంతేగాక సినిమాలో ప్రేక్షకుడేడీ? అదిగూడా ఒక గొప్పలోపము! ప్రేక్షకుడున్నప్పుడు నటులులేరు! నటులు నటించేటప్పుడు ప్రేక్షకులు లేరు. చూపవచ్చునంటారే! ఫోటోగ్రఫీలో తీయడానికి వీలేలేని విషయాలుంటాయా? అట్లా అన్నివిషయాలూ చూపటముచేత సినిమాకళ కళకాక సంసారమై పోతున్నది: "నటకుడి భావప్రకటనము బాగుండే వరకు డైరెక్టరు చెప్పి చేయించగలడట? " ఈ మాటల్లో డైరెక్టరే సర్వసామాజక స్థానములో ఉన్నాడని ఒప్పుకుంటున్నారు. 'స్వగతంలో నాటకంలో మల్లే నటుడు గొంతుచించుకొని అరవక్కర్లే"దట! ఇటు

*డైరెక్టరు గోపాలరావుగారు ఈక్రింది మాటలతో సీతాపతిగారి వాదాన్ని ఖండించినారు. "సినిమాలో డైరెక్టరు కొన్నిసంగతులు చెప్పకుండా ప్రేక్షకుల ఊహకు వదిలి పెడతాడు. నవలగా స్ఫుటముగా వ్రాసిచూపస్తాడు. కావున నవలకన్న సినిమా ఉత్తమ శ్రేణికి చెందినది." అంతకంటె చాలా ముఖ్యమైన విషయాలను ప్రేక్షకుడి ఊహకు వదిలే నాటకము ఇంతకంటె ఉత్తమశ్రేణికి చెందినదని యీవాదమే ధృవపరుస్తుంది! దీన్నే నాటకములో సూచ్యార్థ సూచనమన్నారు. "It is generally forgotten that on the screen as on the stage, what is left out is as important, and often even more important than what is let in"
(Indian Express 6-8-41)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంటి స్వగతాలు సినిమాకళలో ఉండవా? ఉంటే ప్రేక్షకులకు వినపడ నక్కర్లేదా? ‘ ఇంతవరకు తమ శీలాన్ని కాపాడుకోగల’ పవిత్రులు ఈపరిశ్రమలోచేరితే యిందులోకూడ కాపాడుకోగలరు. ఈవాక్యము చాలా భావగుంభితముగాఉన్నది. నేనుకూడా దాన్ని అట్లాగే వదులు తున్నాను. డైరెక్టరు గోపాలరావుగారి ఈక్రిందిప్రసంగమువిచిత్రముగా ఉన్నది. “మానవుడిదృష్టి దేవుడిమీదనించీ తగ్గి, తనమీదకే మరలు తున్నదట! దేవుడిమీదనించీ దృష్టిమరలించి ఎలా బాగుపడాలనే సమస్య ఉదయించిందట! అది పరిష్కరించుటకు కళ తోడ్పడాలట!” దేవుడిని మానవజీవితములోనించీ వెళ్లగొడుతున్నాడీయన! అంత సుల భముగా గోపాలరావుగారి ఆజ్ఞానువర్తియై వెళ్లిపోడు దేవుడు! గోపాలరావుగారికంటె చాలాకాలముక్రిందటినించీమానవజీవితములో తిష్ఠవేసుకుని కూచున్నాడు దేవుడు! యుద్ధాలు, విప్లవాలు, మొద లైనవి దేవుణ్ణి తాత్కాలికముగా మరపించినా, మానవజాతి మళ్లీ దైవసన్నిధిలో ఓనమాలు చదువుకుంటూంటే, సినిమాకళా గోపాల రావుగారూనా ఆయన్ను మానవజీవితములోనించీ వెళ్ళగొట్టడము!

సినిమాకు కావలసిన టెక్నిక్ వేరు? అది ఒకప్పుడు నాటకము కంటె చాలా భిన్నము. ఒక్క ఉదాహరణ మిస్తాను. నాటకములలో సభ్యులనుచూస్తూ మాట్లాడవలె, ప్రతిభ ఉపయోగించి నాట్యము చెయ్యవలె! ఒక్కొక్కప్పుడు నటుడు సభను చూచి ఉత్సాహము పొందడమో భయకంపితుడు కావడమో తటస్థిస్తుంది. కాని సినిమాలో నటుడి ప్రతిభ అక్కర్లేదు. డైరక్టరుంటాడు. వారు చెప్పి నట్లు చెయ్యవలె! ఎదురుగా ఎవ్వరూ ఉండరు కూడాను. ఎదట మనిషి లేకుండా, వాతావరణము లేకుండా నటించడము. వినీ, చూసీ, బాగాఉండలేదనికాని, బాగా ఉందనికానీ, చెప్పేవాళ్ళు ఫిలిం తయారుచేస్తున్నవాళ్ళేగాని సభాసదులు కాదు. సభాసదులుంటూ ఉండి, వాళ్ళ ఆమోదమో, వైముఖ్యమో చూపిస్తుంటే పాత్ర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధారికి నేర్చుకునే విషయాలుంటవి!* ఇక్కడ డైరక్టరు సర్వజ్ఞుడు! ఎప్పుడూ వై. వి. రావు గూడవల్లివంటి డైరక్టర్లు దొరుకుతారా? కాబట్టి మన తెనుగు ఫిల్ము లిట్లాఉన్నై! సినిమా కళలో ఉన్న అసలు లోపమే యిది! రసము కొంతవరకు చంపివేసినది ♦ ప్రజలను ఎందుకూపనికిరాని దద్దమ్మలీల, మనంయెట్లాచేసినా పర్వాలేదు, ప్రజ మెచ్చుతారు, హాళ్లు నిండుతారనీ, కొన్ని సన్నివేశాలూ, కొంత

---

*డాక్టరు సీతాపతిగారు సినిమాకళలో నాటకం కంటె కొన్ని విశేషా లున్నై అన్నా,యీ విషయంలో మాత్రం యేకీభవించినారు. (ఆంధ్రపత్రిక 13.1.41)

♦ప్రథమదర్శనమేగాని పునర్దర్శనము రసోత్పత్తి చెయ్యదు. అంటే "క్షణేక్షణే యన్నవతా ముపైతి" అనేగుణములేదు. రమణీయతలేనిది రసమెక్కడిది? గ్రామఫోను వంటిదే నన్నమాట. జీవమూ, ప్రాణమూ లేని కళకు స్థాయిత్వం యిచ్చిం దీపరిశ్రమ "మ్యూజియంలో చచ్చిన జంతువుల శవాలవంటిదని" ఒక విమర్శకుడన్నాడు అంత క్రూరముగా చెప్పడము నావల్లకాదు. ప్రతిభా తత్పరిణామమైన క్షణక్షణ నవ్యతా లేదని మాత్రం గట్టిమాట. గ్రామఫోనుమూలపడ్డట్టు సినిమాకళకూడా యెప్పుడన్నా మూలపడవచ్చు.. రాఘవాచార్లుగారేమన్నారో చూడండి :-

'గాంధిగారు చెప్పినట్లు దేవుడు, సత్యం, సౌందర్యం, కలిసివుంటాయి. కాని 'ఆజ్ కల్' దినాలలో దేవునిబదులు దురాశయు, సౌందర్యము బదులు రూపాయి అణా పైసలు, సత్య బదులు అడ్వర్టైజుమెంటు స్థావరమేర్పడ్చు కున్నవి. ఎంత ఎక్కువ ప్రకటనచేస్తే అంత పెద్ద స్టారులు, లేదా ప్లానెట్లు అవుతారు. సినీమాలలో ప్రదర్శింపబడునవి బూటకపు సౌందర్యం. భారత సంఘముయొక్క మర్యాదయు గొప్పతనము యీ సినిమాలవలన, నాశనం చేయబడుచున్నది. మన స్త్రీజనంయొక్క సభ్యత నశింపబడి వికృతాకారముతో ప్రదర్శింపబడుచున్నది. కనుక మీరెవ్వరూ సినిమాలకు పోరాదనియే నా సలహా.' (ఆంధ్ర పత్రిక 24.1.41) ఎంతగట్టిగాచెప్పారు!

పద్మావతీదేవిగారివి యీ మాటలు : 'ఆంధ్రులలో అనుకరణం యెక్కువ' 'సోజావో రాజకుమారి' అని సైగల్ పాడినపట్టుతెచ్చి 'చాలు యీసరసాలు చాలు' అని మన సినిమాల్లో యెక్కిస్తే, అదేమిసరసంరా అని దిగులేస్తుంది."

(ఆంధ్ర పత్రిక 24.1.41)

(2.5.41 ఆంధ్ర పత్రికలో జమ్ములమడక మాధవరామశర్మగారి వ్యాసాన్నికూడా చదవమని కోరిక.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంగీతమూ, కొన్ని స్త్రీ పురుషసమా వేశాలూ, కొంత భావప్రకటనము కొంత శరీర స్పర్శా, కొంత చుంబనాదికమూ, కొంత విలక్షణ నేపథ్యయుక్తనాట్యమూ, చూపి తేచాలనుకోడం!* అవ్వే ప్రతిఫిలింలోనూ, అవసరమున్నా లేకపోయినా పడవేయడం! ఇట్లా సినీమాకళ వచ్చి నాటకానికీ, రంగానికీ, దెబ్బకొట్టింది! ఈపీడ ఎప్పుడు వదలుతుందో తెలియదు. ఇందులో కళ యేముంది? సూచ్యార్థ సూచనము దృశ్యార్థ దర్శనమంటూ లేదు! ప్రతిదీ దర్శనీయమే! కర్మంజాలక చాపువస్తే, వాకిట్లో కూచోబెట్టి నీళ్లుపొయ్యడం దగ్గరనుంచీ, కాటిలో దహనంచేసి. యింటికొచ్చిందాకా— యేడ్పులు పెడబొబ్బలూ సహా—చూపవలసినదే! ఎంత జుగుప్స! నేను కొంచెము అతిశయోక్తిగా చెప్పానేమో! మళ్లీ నాటక కళకు ఎప్పటికి గౌరవ మొస్తుందో తెలియదు.* స్త్రీలు నాటక

దీనిపేరే 'Mob' (మాబ్) సీన్లు అన్నాడు కొడవటిగంటి.

'...మాబ్ సీన్లు! అనికావాలె?'

"ప్రతీ నటుడూ ఆమాటే అన్నాడు.

కవి ఆమాటే అన్నాడు.

మ్యూజిక్ డైరెక్టరు

పెట్టుబడిదార్లు ......

ఆర్టిస్టు......

(ఆంధ్ర పత్రిక 20-9-40)

" In England and America the stage today has assumed greater importance than before the coming of the films. In India it has been said that the films had killed the stage. But such a view did not appear to be correct. He thought that the films over-took the stage here, before the stage grew to maturity."

(Noel Coward)

నాటకాలమీద ప్రజలకు అభిరుచికలుగుతున్నట్లు అగుపిస్తుంది. సినిమాలువినూగత్తిస్తున్నై అందుకు తార్కాణముగా పాదుకాపట్టాభిషేకము అనేఫిల్ములో నాటకము సినిమా కలగాపులగంగా కనిపిస్తుంది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రంగాని కెక్కడమనే సమస్య యిప్పుడు ఎక్కువగా చర్చించటము లేదు ఈవిషయములో తెలుసుకోగోరినవాళ్లు రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారి 'నాటకోపన్యాసాలు' చదవమని మనవి. ఇక యీ సినిమాసారస్వతాన్నిగూర్చి యెంతతక్కువ చెబితే అంతమంచిది. అది సారస్వతం కాదు. గాలి! దీన్నే పొగుచేసి కుప్పలు వేసినారు మా లక్ష్మీ కాంతం అన్నగారూ, మొదలైనవాళ్ళు! నవ్యుల్లో త్రిపురారిభొట్ల వంటివాళ్ల కూడా యీగాలి తగిలింది! అనుసరిస్తూన్న సంగీతంతీసివేస్తే, భావము కల సంగీతముగాని, పద్యముగాని, పాటగాని, నాకు కనపడలేదనటములో నామనస్సులోఉన్నదాన్ని మనవిచేస్తున్నాను! గ్రామ్వేపాటవచ్చి తెనుగు సినిమారంగాన్ని ముట్టడేసింది!* ఆపాడేది తెనుగో, ఉర్దూవో, హిందీవో,

---

'ప్రామ్యాసర్సు దీనిని (ప్రజల సినిమా సక్తతను) అవకాశముగాతీసుకొని చిత్ర ఫిలుములు వారి తలమీద రుద్దరాదు.

(జాన్ అలెగ్జాండర్, ఆంధ్రపత్రిక 31.1.41)

*"టాకీయంత్రముల మూలమున మానవ కంఠస్వరమును విపరీతముగా అతిశయింపజేసి పెద్దగా విన్పింపజేయుటవల్ల సహజ కంఠస్వరములోని మార్దవమున్నూ హెచ్చుతగ్గుల వొదుగులున్నూ అంతర్ధానమైనా, నాట్యాభినయములలో అర్థసంభరితమై అవయవ విన్యాసములు సందర్భశుద్ధిగా చూపబడును. కాని టాకీలలో కొన్ని విన్యాసములను మాత్రము చూపగల్గుచున్నారు. ఏదోఒక్క విన్యాసమునే ఒక్కొక్క సందర్భములో ప్రధానముగా పెద్ద బొమ్మగాజేసి చూపుచున్నారు...... ఇటువంటి యంత్ర చమత్కార ప్రభావములవల్ల మానవులకుండెడి సహజ రస గ్రహణశక్తికూడ నశించి, సహజభావప్రకటనా సామర్థ్యముకూడ జనులకు నశింపగలదు"

డాక్టరు కజిన్సుగారు-ఆంధ్రపత్రిక. 25-10-40

"ఫిల్ములు మూలంగా సంస్కారం జరగగలదని నేననుకోను"

వై. వి. నిత్యానంద, ఆంధ్రపత్రిక, 27-12-40

కొమ్మూరి పద్మావతీదేవిగారు పట్నంలో ఉపన్యాసమిస్తూ నాటకాన్ని నీతి బోధచేస్తుందని ఉగ్గడిస్తూ చెప్పిన రీతి చూడండి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలియటానికి వీల్లేకుండా ఉన్నది! సంగీత స్వరాలలో మాటలు మునిగి పోతున్నై! మిగిలింది నిర్భావహాసం! పక్కలు కదులుతై! కంఠములో నించీ లయతో కూడా శబ్దము వస్తుంది! కాని అది నవ్వుగా ముఖములో కనపడదు! ఇది భావ ప్రకటనకు మచ్చు! ఈదినాలలో నాట్యకళా పరిషత్తు జరపడానికి ప్రయత్నించటమంత వెర్రిలేదు! సినిమా కళాపరిషత్తు వచ్చింది! వాళ్లే నాట్యకళాపోషకులు! నాట్యరంగము మూలబడ్డది.

"ఇలాగే (పైనచెప్పినట్టు) నాటకాలద్వారాకూడా ప్రబోధం చేయవచ్చును. ఇలా ప్రచారంచేసే నాటకాలు ప్రస్తుతం లేవనే అనాలి. తగిన సహాయంలేక యింతవరకూ ప్రచారం చేసేవి ఏవీ మనదేశంలో రాలేదనే చెప్పాలిసివస్తుంది." పద్యాలద్వారా పాటలద్వారా, నీతిని బోధించటముకంటె నాటకాలద్వారా సినిమాలద్వారా యెక్కువగా బోధించవచ్చునని యీ మెఆశయము. అట్లా బోధించే నాటకాలు లేవన్నప్పుడు, సావిత్రి, హరిశ్చంద్ర, వేణీసంహారం, పాదుక, మొదలైన నాటకాలు జ్ఞప్తికి రాలేదు కాబోలు దేవిగారికి! హరిశ్చంద్ర నాటకమువల్ల ప్రపంచములో సత్యం యెంత బోధ అయిందో, సావిత్రివల్ల యెంత పాతివ్రత్యము బోధ అయిందో దేవిగారికి తెలియని విషయం కాదు! చెప్పేమాటలకూ, వినే కావ్యానికీ, చూచే నాటకానికీ, నడిచే నడవడికీ, సంబంధం ఉండటం చాలా అరుదు! అట్లా సంబంధం ఉంటే అది "Art for art's sake" కాదు.

""ఆంధ్ర గాయకులు హిందూస్థానీ సంగీతాన్ని అనుసరించి కర్నాటక సంగీతాన్ని యీసడిస్తున్నారు."
(త. శి. శా. ఆంధ్రపత్రిక 22_1_41

"మద్రాసులో తెలుగు, తమిళ, చిత్రాలు చాలా ప్రాథమికస్థితిలో నున్నందున ప్రజల కింకా సన్నిహితంగా ఉన్నవని చెప్పచ్చు వాటిలో బ్రాహ్మణద్వేషంకూడా మిక్కుటంగా కనిపిస్తుంది. అయితే వాటిలో బొంబాయి కలకత్తా ఫిల్ముల్లోవుండే శిల్పసౌందర్యం లోపిస్తుంది......ద్రవ్యాపేక్ష ఉండనేఉంది..."
(జాన్ అలెగ్జాండరు. ఆంధ్రపత్రిక 31—1—41.)

సినిమా అడ్వర్ టైజుమెంటు ఎటువంటి నిరర్థక, అసభ్య, ద్వేషపూరిత, సంప్రదాయ నిరసనపూరిత, చివరకు—మాటలతో నిండుతై! మచ్చుకి—

"ముడుపులు, నిలువుదోపిళ్ళు, పదహారు బాహువులెత్తి నిలబెట్టినారే, వారి విలాసాలకు ఏర్పాటుచేసుకున్నవి! డబ్బులేకపోతే వారికి మకరకుండలాలు, సింహకోలాటాలు, ఛత్రచామరాలు, బహుపరాకులు, పవళింపుసేవలు ఎలావస్తాయి?"
(ఆంధ్రపత్రిక 31—1—41

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సినిమా ద్రవ్యము లభింపజేస్తున్నది! ఇక వీళ్లకు నాట్యరంగముమీద శ్రద్ధ ఉండమంటే యెలా ఉంటుంది? ఆంధ్ర పత్రికలో 'రాజు' కూడా వాపోయినాడు, "ఆదర్శ నాట్యమందిర నిర్మాణము, ఆధునిక నాటకరచనా ప్రయత్నం, ఉత్తమ నాట్యశిక్షణాలయము, ఈ మొదలైన పరిషత్తాశయాలు ఈడేరలేదు. కొంతకాలము నడచి పరిషత్పత్రిక కూడా మధ్యనే నిల్చిపోయింది." 'క్షీణిస్తూ ఉన్న నాటకరంగాన్ని (కంట్రాక్టు నాటకాలవల్ల) టాకీలు వచ్చి ఒక్కతన్ను తన్నాయి. అంతటితో ఆంధ్ర నాటకరంగానికి వెన్నెముక విరిగినట్టు అయింది.' 'టాకీలు మన దేశానికి కొత్తగా వచ్చిన విజ్ఞానసాధనాలవటంచేత మొదటిరోజులలో ప్రజలమీద మచ్చుమందు చల్లగలిగాయి. ఇప్పుడిప్పుడే ప్రజలా మైకం నించీ తేరుకుంటున్నారు.' ఈయన యిలా అన్నాడు గాని నాకింకా నమ్మకం లేదు. కాని మద్రాసులో కొత్తపల్లి లక్ష్మయ్య (1899-) గారి సంపాదకత్వం క్రింద మళ్లీ 'నాట్యకళ' పత్రిక ప్రచురణ కొన్నాళ్ళు సాగడము సంతోషం.

ఇట్లా వ్రాయకపోతేనూ, ప్రజలను మోసంచేసే చిత్రాలనూ, సంభాషణలనూ కల్పించకపోతేనూ, సినిమా డైరక్టర్లకు భవనాలూ, మోటార్లూ, యితర ప్రాపంచికానందాలూ యెట్లావస్తాయి? సినిమాలు రాజకీయ, సాంఘిక, నైతిక సమస్యలను తీరుస్తాయని ప్రకటనలు! ఒక్కటిమాత్రం నిశ్చయం. కొందరి ఆర్థికసమస్యలను మాత్రం తీర్చినై! తీరుస్తున్నై! ప్రచారం, అడ్వర్టైజుమెంటు, నాగరకతా ప్రారబ్ధాల్లో కొన్ని.

1941 October "Torch" పత్రికలో సినిమాకళయొక్క ప్రస్తుత అపాయ స్థితినిగూర్చి సంపాదకుడు ఇట్లా వ్రాసినాడు.

"A new terrorist type of vile opportunists have come into existence in our land, and their power to delude and exploit the masses is growing day by day. They are the educated malcontents They take particular pride in parading their morbid modernism, and pose themselves as the leaders and liberators, philosophers, and guides of a new India. They are a greater danger to our culture and country than the old-fashioned and but-disappearing priests and plutocrats."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



బెజవాడ రామచంద్రా రెడ్డి

బెజవాడ రామచంద్రారెడ్డిగారి వంటివారు తలుచుకుంటే తప్ప ఈ ఉద్యమము* అవిచ్ఛిన్నముగా జరగదు. సంపాదకులు, వ్రాయసగాండ్లు దొరుకుతారు. కాని "తండులాలు" సమకూర్చే లక్ష్మీపుత్రులవసరము! సి. ఆర్. రెడ్డి ప్రభృతులు సందేశాల సంపారనడము యేమీ ప్రయోజనకారి కాదు. ఇటువంటివారి, ఆశీర్వాదాలు పొందిన చాలాసంస్థలు అంతరించినై. తుదకు పత్రిక ఊరికే పంపవలసినదే గాని కొననుకూడా కొనరు వీళ్ళు పునరుద్ధరించడము చాలా సంతోషము. ఇక అంతరించకుండా ఉండటము సాహిత్యసేవకుల ఆశయము! టాకీ యుగములో యీ నాటక కళోద్యమము యేటి కెదురీత! సినీమాకళనూ నాటకకళనూ, సమ్మేళనముచేసి ఒక నూతనకళను సృష్టించట మవసరమనినీలంరాజు శేషయ్యగారు చెప్పినాడు. అన్నిమార్గాలలో నూతనత్వం

---

* 23-11-40 తేది కృష్ణాపత్రిక, 20-11-40 తేది ఆంధ్రపత్రిక, 27-12-40 తేది ఆంధ్రపత్రిక, చూడండి. ఈ సందర్భంలో పరిషత్తు కర్తవ్యాన్ని గూర్చి 24-1-41 తేది ఆంధ్రపత్రికలో ఓగిరాల వెంకట సుబ్బారావు, మల్లాది వెంకటేశ్వర్ల గార్ల వ్యాసాలు చూడండి.

హైదరాబాదులో ఇటీవల భాస్కరభొట్ల కృష్ణారావు మొదలైన యువకులు కొందరు ఆంధ్రనాట్య కళాపరిషత్తని స్థాపించినారు.

కూర్మా వేణుగోపాల స్వామిగారిటీవల ఆంధ్రనాటకరంగముపై ఉపన్యాసాలిస్తూ నాటకాలు వేయిస్తూ, గుంటూరులో నాట్యసమితిని నడుపుతూ, ఈ కళకు అంజలిఘటిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావాలనే యువకులు చేయవలసిన పని అది! నాటకకళ యొక్క సంపూర్ణ నాశనము కావచ్చు దీనివల్ల! ఈ పరిషత్తూ, పత్రికా, మళ్ళీవాద ప్రతివాదాలలోకి వచ్చింది.

కాకినాడలో కట్టమంచి వారి, పిఠాపురం ఉయ్యూరు యువరాజుగారా యాజమాన్యముక్రింద ఆంధ్రనాట్య కళా పరిషత్తు జరిగింది.



ఉయ్యూరు కుమారరాజా

ఉయ్యూరు కుమారరాజాగారూ, యర్రోజు మాధవాచార్యులుగారూ అనేక నాట్యకళోపాసకుల అండతోను, ఆదరముతోను, ఈ నాట్యకళాపరిషత్తును మళ్ళీ పునరుజ్జీవింప జేయడానికని సర్వవిధాల ప్రయత్నిస్తున్నారు. ముదావహము. అక్కడక్కడ దేశములో ఉన్న నాటక సమాజాల నన్నిటినీ నాట్యకళాపరిషత్తులో చేర్చడానికీ, నాట్యకళోద్ధరణము సమగ్రముగ కొనసాగించడానికీ ప్రయత్నాలు జరగటము, నటులకు, రచయితలకు ప్రోత్సాహమీయడము అభినందింపతగిన అంశము!

కనుక ఆంధ్రులకున్న విశ్వవిద్యాలయమూ, నాటక కళా పరిషత్తూ ఎలా ఏర్పడి జాతి జీవితాన్ని మలచుచున్నాయో పరిశీలించినాము. వీటిని పురస్కరించుకొని వచ్చిన వాఙ్మయాన్నీ, వాదోపవాదాల్నీ కూడా గ్రహించడం కొంతవరకు జరిగినది!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీథులు

3

నవ్య సాహిత్యము: పత్రికలు

కథానిక* — (ప్రథమ స్థితి)

ఈ వీథిలో సాధకులు చాలా సిద్ధిపొందినారు. ఈ కథానికా రచనములో సాధకులు అధికసంఖ్యాకులు వ్యావహారికాన్నే ఉపయోగించినారని అనటము భావ్యమే.† చ్యుతసంస్కారముకాని గ్రాంథికము వాడిన వాళ్లుకూడా ఉన్నారు. ఇటువంటివారిలో ఈవిషయములో గిడుగువారి శిష్యులుకూడా ఉండడము ఆశ్చర్యకరము. వెనక చింతా శంకరదీక్షితులుగారిని గూర్చి, ఆయన రచించిన ఖండకావ్యాలను గూర్చి, వాటిలో సాధ్యమైనంతవరకు ఆయన లక్షణమైన భాషనే వాడటాన్నిగూర్చి, మనవిచేసినాను. మచ్చుకు ఆయన కొన్నికథలలో ఉపయోగించిన భాషనుగూర్చి చెబుతాను. 'సాహితి' మొదటి సంచికలో ఈయన "స్వేచ్ఛ" అని ఒక కథ వ్రాసినాడు. దానిలో సంభాషణలో వాడిన భాషను వదలి, కథావస్తువును కవి చెప్పేటప్పు డుపయోగించిన భాషను ఉల్లేఖిస్తాను.

---

* కథకు కావ్యభాషవల్ల జీవకళ చెదరి పోతుంది. వాడుకభాష వాడితేనే వర్చస్సు ....గు. అప్పారావు పంతులుగారువాడుకభాషలో చెప్పిన "దిద్దుబాటు" అనే కథవల్ల తెలుగులో తెలుగు బయలుదేరింది" — శివశంకరశాస్త్రి.

సభాపతిగారు 1915లోనే "ఆఖ్యాయిక" అనే పేరుతో సచిత్ర మాసపత్రిక ప్రకటించడానికి యత్నించినట్టూ అది సాగకపోయినట్టూచెప్పినాడు. కథాస్వరూపాన్ని అందులో నిర్వచించినాడు

(భారతి-ప్రమాది-భాద్రపదం)

† శేషాద్రి రమణకవులు కూడా సాహితిలో తాము వ్రాసిన 'ఇల్లాలుమాట తప్పుతుందా' అనేకథలో వ్యావహారికాన్ని వ్రాసినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"జాగరూకతతో క్రిందకు దిగిన దొంగరాముడు, జవానుల ప్రతిబంధకమైన గాలిదుమారము సావంతయు లక్ష్యము జేయక, దుబ్బుచాటున లేడివలె పరుగెత్తుకొని పోజొచ్చెను. జవాను క్రింద కురుకునప్పటి కాతడప్పుడే సుమారొక ఫర్లాంగు దూరము పోయెను. అతని జాడగనుగొనునప్పటికి జవానుల కైదునిముసములు పట్టెను. అప్పటికైటిన నయ్యది జవానుల చాకచక్యమువలన గాదు. జైలుగోడ కరమైలు దూరములోనున్న గుట్టపై నాతడు నిల్చి వెనుకకు దిరిగి తన్నెవరైన (అ)నుసరించి వచ్చుచున్నారేమోన (అ)ని చూచుటచే జవానులతడేగిన మార్గమును గనుగొన గలిగిరి."

చూచినారా యీ వచనము! ఇందులో చక్కని సలక్షణ భాష ఉపయోగించినాడు కర్త. "క్రిందకు" "అయ్యది" అనే పదముల నుపయోగించట మాశ్చర్యమే! "కిందికి" అనవలసినది "అది" అనవలసినది. ఇది నవ్యుల మార్గము. పైనచూస్తే నిత్య సంధులు పాటించినట్లూ, ద్రుతసంధులు చేసినట్లూ, సరళాదేశాలు చేసినట్టూ కనబడుతుంది. అరసున్నలు మాత్రము ఉపయోగించ లేదు. రెండు స్థలాలలో బ్రాకెట్లు ఉంచినచోట విసంధిఉంది. * చూచినారా అప్పటికింకా కథలలోకూడా వెనుకటి పద్ధతినే నవ్యులు కొందరు అప్పుడప్పుడూ ఉపయోగిస్తున్నారు!♦ పూర్తిగా గ్రాంథికాన్ని ఉపయోగించినవాళ్ళుకూడా ఉన్నారు. త్రిపురారిభొట్ల వీరరాఘవస్వామిగారూ, వాసుదేవరావుగారూ, మంచి భాషను వ్రాసినారు. విశ్వనాథకూడా సలక్షణభాషనే చాలావరకు వ్రాసినాడు. ఒక్కటి మాత్రము స్పష్టము! సౌలభ్యము కొరకు ప్రయత్నించినారు. అవసరమైన స్థలాలలో వైశద్యము కోసము విసంధి చెయ్యటానికి వెనుదీయలేదు. ఈ పద్ధతిని కొందరే అవలంబించినారుగాని బహుళముగా

---

* వెనుకటి "స్వీయచరిత్ర" "గాలిపాట" అనే కథలలో భాష యింతకంటె ఎక్కువ వ్యావహారికము

♦ వ్యావహారికము సంపూర్ణముగా యిట్టిదని యిప్పటికి స్థిరపడలేదు. మునిమాణిక్యం వారికి ఒకవిధమైన గృహవ్యావహారికము పట్టుబడ్డది. కథలలో కొందటి నుంచీ ఆయన వ్యావహారికాన్నే వాడినట్లు కనపడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యావహారికాన్నే పూర్తిగా వ్రాసినారు. అటువంటివాళ్ళ సంఖ్య ఎక్కువగా ఉంది కాబట్టి పేర్లుచెప్పట మనవసరము.

ఈ కథకులు కొందరు ఇంగ్లీషులో ఉన్నవాటిని అనుకరణాలు చెయ్యటము మొదలుపెట్టినారు. ఈకథానికామార్గము మనకు క్రొత్తది కాబట్టి ఇంగ్లీషులో వాటి ననుకరించటము సమంజసమే! కొందరు ఆ వాతావరణము తీసుకుని కథలను కల్పించినారు! కొందరు కథలనే గ్రహించినారు! మరి కొందరు "ఎవ్వరు చూడవస్తారు" అని వాటినే ఉన్నవాటి నున్నట్టు స్వభావసిద్ధమైన మన భాషలో రచించి, స్వతంత్రాలా అన్నట్టు చేసినారు!

"చలంగా"రి శైలీ భాషాకూడా మిక్కిలి స్వాభావిక సిద్ధము, సహజము; వ్యావహారికము వ్రాసే వాళ్ళలో ఈయన ప్రవీణులలో ఒకడు!* ఈయనకథలను చదువుతూ ఉంటే స్వతంత్రాలుగా కనిపిస్తవి. కాని చాలా ఇతర భాషలోనించీ గ్రహించినవే! మొపాసా (Mopassant) మిాటర్‌లింక్, అనటోల్ ఫ్రాన్సు, హెచ్. జి. వెల్సు మొదలైన కొందరి కథలు యింగ్లీషులోవి తర్జుమా చేసి ఉన్నవి! ఫ్రాంసు యూరపుఖండాని కెల్లాజ్ఞానా

---

*ప్రకృతి తత్వవివేచనమూ, స్వాభావోన్మీలనమూ చిత్తవృత్తి పరిశోధనమూ ఈయనవలె తెనుగు కథానికా రచయితలలో చేయగలవాడు లేడు.

* "వీరి కథలు కొన్ని పూర్తిగా మొపాసాయొక్క కవుల అనువాదాలే. పూర్తిగా అనువాదాలు కాకపోయినా అక్కడక్కడ వీరు కవులకు నచ్చేచమత్కారమైన భావాలూ సొంపులూ వీరికి మొపాసాయొక్క కథలు చదటంవల్లనే పట్టుబడ్డాయని మొపాసాయొక్క కథల గురించి ఏమాత్రం తెలిసినవాళ్ళకైనా బోధపడుతున్నది. అప్పుడప్పుడు వీరు తమ కథలు కొన్ని అనువాదాలు మాత్రమే అన్నవిషయం తెలియపరచకుండా ఊరకుండరు.................

ఏదేశభాషలలోనో ఉన్న కథలు తెచ్చి మనదేశంలోనూ మన భాషలోనూ ఇరికించడానికి ప్రయత్నించినట్టుగా కనిపిస్తుంది"

(భారతి శార్వర శ్రావణం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్నిచ్చినదో, అట్లాగే స్త్రీ పురుషుల స్వచ్ఛంద ప్రవర్తనాన్ని ప్రసాదించినది.♦ ఈ రెండూకూడా క్రమక్రమముగా వ్యాపిస్తూ మన దగ్గరకూ్కడా వచ్చినవి. దాన్ని ఒక గొప్ప మతమువలె మనవాండ్లు కొంతమంది గ్రహించినారు! దీనికి కొందరు దాసులైపోయి, ఆ విధమైన వాఙ్మయాన్ని మన సారస్వతములోనికి తెచ్చి దాన్ని ఫలవంతము చెయ్యడానికి పూనినారు. అట్లా వాళ్ళ కథలను చాలా వాటిని మార్చో, కొంతకలిపో, కొంత తీసివేసో చాలా కథలనీ "చలం"గారు రచించినాడు. తర్వాత తర్వాత స్వతంత్రాలుకూడా వ్రాసినాడు. ఒక్క భారతి—అదీ తర్వాతదినాలలో— తప్ప ఈయన కథలు ప్రచురించని తెలుగుపత్రిక లేదు. కొన్ని కథలు "పాపం" అనే పేరిట ప్రకటించినాడుకూడాను, ఈయన "శశిరేఖ" 'చిత్రాంగి' మొదలైన నాటకాలుకూడా వ్రాసినాడు. వాటిలోకూడా ఆయన మామూలు మార్గాన్నే వెళ్ళినాడు. ఉదాత్త తంటూ లేదు. అశ్లీలమూ, పూర్వ సంప్రదాయ నిరసనమూ, యీరెండు యెక్కడచూచినా కనబడుతూ ఉంటై యీయనకృతులలో! చిన్ననాటికలుకొన్నికలిపి నమ్మాళ్వార్ను 'పాశి పాగుచ్చ' మని ప్రకటించినారు. సారస్వతములో అన్నిరకాలు ఉండవలసినదే! సారస్వతము జాతి యావజ్జీవితానికీ ప్రతిబింబము! కాబట్టి యిటువంటి జీవితానికికూడా ప్రతిబింబముగా ఉండవలసినదే. అందుకనే తారాశశాంకవిజయ రాధికాస్వాంతనాది గ్రంథాలు పాఠకుల నాకర్షిస్తున్నై! ఇటువంటివాటని, అధమకావ్యాలన్నా, మొత్తం మీద కావ్యాలే! ఆవిధముగా ఇటువంటి కథానికా వాఙ్మయాన్ని మన దానిలోకి కష్టపడి తెచ్చినవారిలో "చలం"గారొకడు! ఆయన్ను మనము ఒకవిధమైన సారస్వతానికి బ్రహ్మగా అంగీకరించవలసినదే. నేకులయువకులూ, యువతులూ, బాలవితంతువులు...చాలా శిష్టకుటుంబాల్లో వాళ్లూ—యీయన కథలను, 'వినోదిని'లోనో మరో పత్రికలోనో రహస్యముగానైనా తెప్పించుకుని చదువుతూ ఉంటారు!

♦ మొపాసాం కథలలో చాలా చమత్కారం మొదలైనవి ఉన్నా కొంచెమైనా గొప్పో "అశ్లీలం" లేని కథ ఉండదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూచినారా యిటువంటి సాధకుడిని—సంఘములో ఒకభాగముపైన యింత పలుకుబడిఉన్న సాధకుడిని మనము ఎంతమాత్రము నిరాదరణ చెయ్యకూడదు.

మానవుడిలో పశుత్వము, మనుష్యత్వము, దేవత్వము, అనే మూడంశములు ఉన్నై! వీటిలో మొదటివి రెండూ సహజాలు! మూడవదిమాత్రముగూఢముగా ఉన్నది. దాన్ని అభివృద్ధిచేసుకోడానికిచాలా ప్రయత్నము కావలె? మానవత్వము బాహిరము! పశుత్వముకూడా గాఢమే గాని దాన్ని ఊరికే తాకితేచాలు అది ప్రజ్వరిల్లుతుంది. జ్ఞానము లేని పశువులకూ, మానవుడికీ, సమానమీ అంశ! ఈఅంశాన్ని ఉపయోగించటములో జాగ్రత్తకు దారిచూపేది మానవత్వము, అటువంటి మానవత్వము జ్ఞానముతో పశుత్వాన్ని దాని సరిహద్దులలో ఉంచకపోతే, అది వ్యక్తికిచేసే అపకారము యింతని చెప్పటానికి వీలు లేదు. ఆ అంశను యెక్కువగా విడిస్తే అధఃపతితుడై పోతాడు మానవుడు. పైస్థితికి వెళ్ళడము మంచిదో నీచత్వములోకి పోవడము మంచిదో ఆలోచించండి: ఈ అంశము బొత్తుగా విడవడానికి వీలు లేదు. ధర్మ సంతానానికి మూలసూత్రమిదే! కాని ఇది ధర్మబద్ధముగా ఉండడము సాంప్రదాయసిద్ధము! పొరపడడముకూడా మానవుడికి సహజమే! అక్కడ నేఉన్నది సంఘాన్ని అభివృద్ధికి తేవలసిన కవికృత్యమూ వ్యక్తి ప్రయత్నమూను. పొరపాటును ప్రోత్సహించకపోవటం కవిపని! దాన్ని సాధ్యమైనంతవరకు తప్పించుకోవడము వ్యక్తి పని! సంఘముకూడా ఒకప్పుడు పొరపడవచ్చు! దాన్నికూడా దిద్దటానికీ ప్రయత్నించడము "కవిబ్రహ్మ" పని! ఎన్ని చెప్పినా మంచిచెడ్డలు ఏక కాలావచ్ఛేదకముగా యెప్పుడూ ఉంటై! అట్లాగే ఈ పశుత్వముకూడానవి మనస్సు సరిపెట్టుకుంటే వెళ్ళిపోతుంది! కాని, అట్లాకాకుండా, సంఘములోఉన్న యీకుళ్ళు సహజమని, ఉన్న భిన్నరూపాల నన్నిటిని ప్రచారంచేసి, ఉత్సాహకల్పనముమూలంగా యువతీ యువకుల చిత్త వృత్తులను మాత్రము కలచడము కవిఅయి జ్ఞానవంతుడైనవాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెయ్యవలసిన పని కాదు. ♦ఈ ధర్మోపన్యాసము అంతా అప్రస్తుతము. కవి మనము చెప్పినట్లు వింటాడా! అందులో తాను ఇటువంటి సారస్వతానికి కర్తై, సంఘాన్ని ఉద్ధరిస్తున్నాననే 'అహం' ప్రత్యయముతో వ్రాస్తూంటే అతణ్ణి ఆపడం యెవరికిసాధ్యం? శిష్యగణంకూడా దేశంలో పోగైన తర్వాత మరీకష్టము! కాని యిట్టిఅవస్థలో మునిగిపోయి కొట్టుకుంటున్న వాళ్లకు వైరాగ్యముచాలా త్వరగా పట్టుబడుతుంది. "లీలాశుకుడిని" చూడండి. అట్లాగే ఈవిధమైనవ్రాతలు అనేకము వ్రాసిన "చలం"గారు రమణ మహర్షి గారి శిష్యులై చిత్తశాంతి పొందటానికి యత్నిస్తున్నారు బహుశః లీలాశుకుడివలె ఈయన ముక్తిపొందుతాడని నానమ్మకము!*

'తెలుగుదేశములో గు. వెంకటచలంగారు ప్రసిద్ధులు. వీరి కథలు నాటకములు ఆంధ్రదేశములో పాఠకులు, కొత్తసిద్ధాంతాలవారు పాతసిద్ధాంతాలవారు, ఆతురతతో చదువుతారు—. వెంకటచలంగారికి పాత్రల సంభాషణవ్రాయుటయందు మంచి నేర్పు కలదు....... ఈకథలు వయసువస్తూఉన్న స్త్రీ పురుషులు చదువతగినవి కావు. వీటిని చదువుటవల్ల, స్వచ్ఛమై సరళమై పవిత్రమైన ప్రేమాంకురములుపుట్టి విజృంభించి పెరుగవలసిన మనసులలో, తుచ్ఛమై హేయమై నీచాతినీచమైన విషవృక్షాంకురము ఉదయించి ప్రబలును........ అసభ్యవర్ణనకు యింతకంటె పరమావధి ఉండదు."

వాళ్లవాళ్లే అనగా ఆయనతో సమానమైన నవ్యులే ఆయనకథలను గురించి ఇట్లా వ్రాయడముకంటె ఆశ్చర్యమేమైనా ఉందా? †

♦"ఆయన సిద్ధాంతాలు నామనస్సుకు వేరుగా ఉంటై" అన్నాడు విశ్వనాథ. అంతేగాక స్త్రీకి యెక్కడలేని గౌరవమిచ్చాడని చెప్పుకుంటూ ఉంటారు నవ్యులు. అటువంటి దానికి ఈయన వ్రాతలు విపరీతాలుగా ఉంటై! ఈయన వ్రాతలుచూస్తే ప్రపంచంలో శీలమంటూ ఉందా అనేగాక, శీలం అవసరమా అనికూడా అనుమానం కలుగుతుంది. :—

†"చలం గారి కలం" అని కొన్నికథలు ప్రచురించినారు బందరునించీ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటి మొదటి కథకులలో పరీక్షించినట్లైతే తర్వాతఉత్తమ కక్ష్యకు చెందబోతారనే సూచనలను చూపినవాళ్లున్నారు. వాళ్లలో మునిమాణిక్యము, చింతా, మొక్కపాటి, విశ్వనాథగార్లు ముఖ్యులు.♦ మునిమాణిక్యంవారి కాంతం 1921-22సంవత్సరము నాటికే పుట్టి పెరిగి పెనిమిటితో సంసారముచేస్తూ, ఆయనచేత 'టీ'ని మాన్పించి నగలు చేయించుకున్నది. ఇంకా తర్వాత యెన్నెన్నిపనులుచేసినదో, యెంత పతిప్రేమగలదో, పాఠకు లెరుగుదురు. కాతం ప్రతిబింబాలు యింటింటా ఉన్నవి! యిటువంటి కుటుంబకథలు చాలా అరుదుగాఉన్నవి. తాగుడు, వ్యభిచారం, బీదల కష్టనిష్ఠురాలు, యింకా యితర విషయాలు కథావస్తువులుగా వ్రాసినవాళ్ళుచాలామందిఉన్నారుగాని, ప్రతి సంసారంలో ఉన్న చిల్లర కల్లలూ, వాటివల్ల కలిగే తాత్కాలిక మనస్తాపాలూ మళ్ళీ అతుకోవడాలూ, మొత్తంమీద సంసార శకటం సాగుతూఉండి సుఖమిస్తూనేఉండటమూ, ఒకరి చిత్తవృత్తి నొకరు కనిపెట్టి నడుస్తూఉండటమూ, మొదలైనవాటినిగూర్చి రచించినవారు చాలా తక్కువ ఈవిషయములో మునిమాణిక్యాన్ని చెప్పి మరొకరిని చెప్పవలె. కాంతంకథలు 'క్లాసికల్' అయిపోయినై!♦ ఎటువంటి

* 30—7—40 ఆంధ్రపత్రికలో ఇట్లాఉంది.

"కథానికా రచనలలో చింతావారి మునిమాణిక్యంవారివి స్వతంత్రరచనలు కావనియు" రామానుజరావు నాయుడుగారు

"చింతా మునిమాణిక్యంవారి రచనలు స్వతంత్రమైనవని తాము రుజువుచేయగలమనిన్నీ" సభాపతిగారు

♦ "కాంతం కథలు", "నేనూ, మాకాంతం", "కాంతం కైఫీయతు", "మునిమాణిక్యం కథలు" మొదలైనవి ఈయన కథాసంపుటాలు. ఇతర నాటకాలు వ్రాసినాడు గాని ఈయన ప్రత్యేకస్థానం కథానికలోనే! యువదంపతుల దగ్గరనించీ ప్రారంభించి, వృద్ధదంపతులదాకా, దంపతుల ప్రేమయొక్క క్రమపరిణామం చిత్రించాలనే ఆశించినాడు గాని భార్యమృతి నిరుత్సాహం కల్గించినట్లు తెలుస్తుంది. కాని తిరుమాళిగవచ్చి అతని ఉత్సాహాన్ని రేకెత్తించినట్లు తెలుస్తుంది. 'దొరబాబు' నే కథాసంపుటి ఒకటి వచ్చింది. 'మేరీకహానీ' అని ఒకటి వచ్చింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాస్యరసం! మొత్తనిహృదయంగమమైనది. పానుగంటివారి దానివలె నవ్వించే పద్ధతికీ దీనికీ చాలా భేదమున్నది. ఇంద్రగంటివారిలక్షణము, యీాయన కథలకు వర్తింపచేస్తే అచ్చముగా అందులో చెప్పినట్టే ఉంటవి. అందుకనే అంత హృదయంగమాలైనవి! కొందరు "కర్తగారి స్వానుభవాలా యివి" అని భ్రమపడేటంత నిజముగా కనిపిస్తై! పాఠకుడి అనుభవానికి సరిపోయినప్పుడూ, కవిహృదయము ప్రవేశంచేసి రసమాస్వాదించినప్పుడూ, వచ్చే ఆనందమే నిజమైన కావ్యానందము!♦

ఈ మార్గములో, లోకవృత్తంలో జరిగే సామాన్య విషయాలను యథాసంభవముగా చిత్రించడములో మొనగాడు మొక్కపాటి నరసింహశాస్త్రిగారు. 1892* ఈయన కూడా హాస్యానికి పెట్టింది పేరు. ఆ హాస్యంలోనూ అతిసూక్ష్మమైనది సుమా! ఈ కాలములోనే బారిష్టరు పార్వతీశానికి పునాదులు పడుతున్నై! ప్రథమసాహితీ దినాలలో యీాయన వ్రాసిన "పిలక" అనే కథ చదివితే నవ్వు వద్దనుకున్నా వస్తుంది. ఈయన ప్రకృతే హాస్యప్రకృతి.† సామాన్యంగా మాట్లాడుతూ ఉంటేనే చాలా సంతోషముగా ఉంటుం దాయనతో!

♦ఈ రెండోది మళ్ళీ రెండు మెట్లకింద ఉందని ముందు తెలుసుకుంటాము.

* మేమిద్దరం ఒకమారు యేలూరులో జరిగిన ఒక కాంగ్రెసు కమిటీమీటింగుకు వెళ్ళాము. మధ్య ఇంటర్వెల్ లో కాఫీ హోటలుకెళ్ళి కాఫీతాగి బయటకొచ్చేటప్పటికి ఇద్దరు జట్కావాళ్ళకు పోటీతగిలి, అందులో ఒకతడు "శనివారప్పేట ఎవరైనా రండి! ఊరికే తీసుకుపోతా" నంటున్నాడు. రెండోవాడు "నేను అరటిపండ్లు ఇస్తానుకూడాను" అంటున్నాడు అప్పుడు మిత్రుడు నరసింహశాస్త్రి "సీతారామయ్య గారూ! శనివారప్పేట వెళదాంరండి ఊరికే తీసుకుపోతాడట!" అన్నాడు. "మనకక్కడేం పనుంది? అనవసరంగా ఎందుకు" అన్నాను. అప్పుడు 'ఇలాంటి బేరం మళ్ళీ వస్తుందా? రండి పోదాం నామాటవిని. అని బలవంతం చేయడం సాగించినాడు. పొట్టచెక్కలయ్యేటట్లు నవ్వొచ్చింది!

† ఈయన 'విముక్తి' అనే వారపత్రికను 1932 లో మొదలుపెట్టి కొన్నాళ్ళు సాహితీ సేవ చేసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'రియలిజం ఐడియలిజం' లనుబట్టి పరీక్షిస్తే మననవ్యకవులలో ముప్పాతిక మూడు వంతులు మొదటి మెట్టులో వాళ్ళు; కొద్దిమంది రెండో మెట్టుదాకా వచ్చారేకాని దాన్ని దాటినవాళ్ళు చాలా అరుదు. వాస్తవ జగత్తులోనించీ కాల్పనిక జగత్తుద్వారా అపరోక్షానుభూతిని పొంది పాఠకుని రసానుభవములో ముంచడము ఉత్తమ కవి కృత్యము! వాస్తవానుభవ చిత్రమువల్ల కూడా ఒకవిధమైన ఆనందము కలుగుతుంది. కాని అది క్రిందిమెట్టు. కథకులలో మునిమాణిక్యం మొక్కపాట్యాదులు కలిగించిన ఆనందము ఇట్టిది! సంపూర్ణ రసానుభవము మన ప్రత్యక్షాన్ని దాటిపోయి, కాల్పనిక జగత్తునుకూడా దాటిపోవలె! మనము వెనుక గమనించిన నవ్యత అంతా పాశ్చాత్య వాసనాఫలముగాబట్టి దానిలో సాధకులంతా పాశ్చాత్యులు పోగలిగిన రెండో మెట్టు దగ్గిరికి మాత్రమే పోగలిగినారు. వెనుక మనవిచేసిన బసవరాజు, నండూరు, దేవులపల్లి వేదుల, దువ్వూరిత్యాదు లంతా యిటువంటి చిత్తపరిణతి పొంది, "రస భావ స్ఫూర్తిచే బుద్ధియం దంకురించి వ్యక్తిగత సంస్కార విశేషము"ను పొందిన సాధకులు. వీరు రెండో మెట్టును చేరినారు. ఇది వాళ్ళ చిత్త పరివర్తనముచేత వాళ్లు కల్పించిన జగత్తు. మనను తీసికొనివెళ్ళి వాళ్ళ కాల్పనికజగత్తులో సంచరింపచేసినారీ మహామహులు. ఇంత మాత్రము చిత్తసంస్కారము మనలో కలగచేసినందుకు వారికి మనవందనాలు! ఖండకావ్య కర్తల్లో, ఇప్పటికి నేను ఉల్లేఖించిన వాళ్ళలో తృతీయ సోపానానికి మార్గము చూపడములో ఎక్కువగా దారిచూపినవాడు రాయప్రోలు! గట్టిపోలికలు కనిపిస్తవి నాయనిలో! సఖ్యము మననవ్యుల కందరికీ ఉపాదేయమే అయినా, చాలా మంది యీసఖ్యాన్ని ప్రేయసిద్వారా చూసేవాళ్ళేగాని, ప్రేయసి కంటె భిన్నముగా దీన్ని గమనించేవాళ్ళు కారు.* కాబట్టి వాళ్ళకు

---

*"మగడు వేల్పన పాతమాటది
ప్రాణమిత్రుడ నీకు............" (గురజాడ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కేవల సఖ్యము పరమావధికాదు. ప్రేయసీ ప్రణయమే ప్రాప్యము! కాని రాయప్రోలు అట్లాగాక సంయోగ వియోగాత్మక ప్రణయము కంటె సఖ్యాన్ని ప్రణయానికి పరమావధిగా చేసినాడు. చూడండీ విమర్శక వాక్యం!

"సంసారమున నీసఖ్య వాత్సల్యాది సంబంధములున్నను రసానుభవము మాత్రము దుర్లభము. ఈసంబంధములకు రెండు విశేషములుకలవు. (1) తరళత (2) ఆనందము. తరళతయనగా సర్వత్ర సంచారము చేయునది, అందరిలోను ప్రవేశించునది. ఆనందము సంచరించుచోట సుఖము ఉత్ఫుల్లమగును. సర్వసంచార శీలము, సర్వానందదానము, రసముయొక్క ముఖ్యధర్మములు' ఈధర్మములించుక సంసారమునందు గలవు......
......కాని వానికి వికాసము లేదు. ఆ సంబంధములు దేహ ప్రాణ మనఃపర్యంతమైనను పూర్తిగ వ్యాపింపలేకున్నవి. ఇక నతిక్రమింపజాలవని వేరుగ చెప్పనేల! దేహప్రాణమనముల నాక్రమించి, వాని నతిక్రమింప నంతవరకు, వానిని రసములనియనుటకు వీలులేదు.♦ సఖ్యరసమును చూడుడు!......పంచేంద్రియములును సఖుని బొందుటకు వ్యాకుల పడుచుండును! మనస్సు అవిరాగముగ సఖునిరూపమును ధ్యానించు చుండును! రెండు దేహములలోను ఒక్క ప్రాణమే స్పందించును! సుఖ దుఃఖములందు ఐక్యత యేర్పడును!.........ఇంద్రియములకును, అతీంద్రియములకును గల భేదము సమసిపోవును! ఆత్మ దేహధర్మమును బొందును! ...... ఎవడు సఖ్య రసము నొక్క క్షణమునైనను ఆస్వాదించునో వాని కిది కల్పన కాదు!"♦

ఈ విధముగా ఈయన సఖ్యాన్ని పరమావధిగా దానినే మూడో మెట్టుగా పేర్కొన్నాడు. ఈ ఆనందము వ్యక్తిగత సంస్కారము (Subjective) కాదు! ప్రపంచమంత విశాలము! ఇదే నిజమైన ఉత్తమకవి గ్రహించి మన కందచేసేరసము! రాయప్రోలు పద్యము చూడండి:—

సభాపతిగారి "అజ్ఞాతమిత్రం" ఒకటి ఉన్నది.

♦ఇదియే కవిసృష్టిలో విలక్షణత. సంసారములకు అనగా బ్రహ్మసృష్టికి సుఖ దుఃఖాత్మకమైన అనుభవమే కాని ఆనందరూపమైన రసానుభవము లేదు. కవిసృష్టి యట్టిది కాదు. అందు సుఖదుఃఖములు లేవు.

♦సమీక్ష

CC-0, In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కలశుభాంగీ వయోధీర కుసుమమందు
మోహమధువె గవేషించె మున్ను సుకవి,
సాత్త్విక ప్రేమ కోశ పేశలములైన
వత్సలామృత రుచులను వలచె నేడు!"

రెండురకాల ఆనందాన్ని ఉల్లేఖించి వాటిలో తనది రెండవ దని చెప్పినాడీ కవికుమారుడు. ఇది పరిణతమార్గము!

దీన్నిబట్టి కథానికను పరీక్షిస్తే యీ యుద్ధానంతరదశ వర్ష కాలములో వెనక మనవిచేసిన మునిమాణిక్యం, మొక్కపాటి గాక చింతా విశ్వనాథలలో, ఈ తృతీయ సోపానానికి బీజాలు కనపడతవి. ఇద్దరూకూడా మధ్యమెట్టుదగ్గిరకు ఈ కాలములోనే వెళ్ళినవాళ్ళన టానికి కావలసిన తార్కాణా లున్నవి! చింతా దీక్షితులుగారు "శ్యామల" అనే కథలో ఈక్రింది వాక్యాలను వ్రాసినాడు:

"బ్రహ్మసృజించిన వస్తువులందు ప్రణయమే లేకున్న సృష్టి కెంతలోపము వచ్చి యుండునో?........ఆమె విగ్రహము చూడడమే నాకు తృప్తిగా వుండేది. ఆమెతో మాటాడటం సహితం లేదు————ఆమె విగహమును వీక్షించుటకై ఎప్పుడును నేను ఉవ్విళ్ళూరుచూ వుండువాడను"

అంతేకాక శ్రీధరరావు శ్యామలకు వ్రాసిన ఉత్తరములో "ఈ యాదరము స్నేహముగా పరిణమించుటకు నేనాశించుచున్నాను" అనిఉంది. ఇదంతా వెనకచెప్పిన సఖ్యముయొక్క ఛాయే! అంతే కాకుండ' ఆ కథయొక్క పరిణామము అనగా ఆమె చనిపోయిన తర్వాత శ్రీధరరావు అవివాహితుడుగా ఉండి తన సఖ్యాన్ని జీవిత మంతా జ్ఞాపకముంచుకోడముకూడా సఖ్యాన్ని పోషించడమే! కాబట్టి యీయన వ్రాతలో సఖ్యముయొక్క బీజాలున్నవి! ఇక విశ్వనాథను గనుక తలిస్తే ఆయన 1923 నాటికి వ్రాసిన "పరిపూర్తి" అనే కథలో నాయకుడు ఈ సఖ్యవాత్సల్యాలను తన ప్రవర్తనలో చూపిం చిన ఆదర్శక స్నేహితుడు! నా కొకప్పుడు ఆకథ అసంభవముగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా తోచినది. కాని ఆలోచించగా చంద్రశేఖరుడిపాత్ర అలౌకికముగా ఈ ప్రపంచములో కాకుండా యెక్కడనో ఉన్నట్టు గోచరిస్తుంది! అతని బుద్ధిపరిణతి, స్వార్థరాహిత్యమూ, తోడివారికి ఆనందము కలగజేయవలెననేఆదర్శమూ, అందులో దైవముచేతవంచించబడిన మందభాగ్యుల యెడల ఆచరణ పూర్వకముగా చూపే అనుకంపా చూస్తేనూ; ఆయన భార్యయొక్క అమాయకత్వమూ, స్వచ్ఛప్రకృతీ, భర్త తా నందకత్తె అని చెప్పినప్పుడు వచ్చే సంతోషమూ, మొదలైనవీ చూస్తేనూ; ఒకటి దైవికపాత్రగానూ, రెండవది పసిపిల్ల పాత్రగానూ విజ్ఞాన వైధర్మ్యము కనపడుతుందిగాని, సమన్వయించుకునేటప్పటికి, కల్గే రసానుభూతి మూడోమెట్టుకు దగ్గరగా ఉన్నట్టు స్పష్టమౌతుంది. నల్లని దేహమూ, యేమాత్రము సౌష్టవములేని అవయవ విన్యాసమూ, తుదకు గుడ్డితనమూ, కలిగిన స్త్రీని పరిణయము కావడములోనే చంద్రశేఖరుడి వైశిష్ట్యమూ, చిత్త పరిణామమూ కనపడుతుంది. పెద్దఆస్తి వస్తుందనిగానీ మరే ప్రతిఫలాశ లేదు! కేవలము దైవోపహతురాలికి సంతోషము కలిగించటమే ఆశయము! సంతోషము కలిగించటమేగాక హృదయపూర్వకముగా ప్రేమించడము అతని పాత్రకు ఎక్కడలేని ఔన్నత్యము కలిగించినది.* ఈ విధముగా మొదలు పెట్టినది ఈయన భావౌన్నత్యము:

ఈ సఖ్యము ఎక్కడిదా అని భ్రమపడవద్దు! ఈ నవ్యులు నూతనముగా దీన్ని కనిపెట్టలేదని వెనకటి విమర్శకుడి వ్రాతలే సాక్ష్యము, కాని ఈ నవ్యులు దానికి ప్రాముఖ్య మిచ్చినారు. మన

---

* ఇక్కడ చంద్రశేఖరుడియొక్క భోగము కేవల మానుషంగికమే గనక అప్రధానము. ఇతరులకు ఆనంద ప్రదానము చేయవలెననే ఇచ్ఛ స్వసుఖాన్ని అతిక్రమించినది! తర్వాత యీాయన "ఏకవీర" అనేపేరుతో వ్రాసిన భావపూర్ణమైన నవలలో ప్రణయము సఖ్యముగా మారడము ఒకవైపూ, దానినించీ చ్యుతమైనందుకు పాపాన్ని కడిగివేయడానికి జలార్పణము చేసుకోడము మరోవైపూ చిత్రించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లాక్షణికులు రససంఖ్యా నిర్వచనములో పూడు తెగలుగా ఉన్నారు. అష్టరస వాదులు, నవరసవాదులు, దశరసవాదులు. భరతుడు అష్ట రసవాది. తర్వాత కొందరు లాక్షణికులు శాంతము ఒకటి చేర్చి తొమ్మిది రసాలని అన్నారు. తర్వాత కొందరు ఆధునిక లాక్షణికులు తొమ్మిదికి మరిఒక భక్తిని కలిపి పదిరసాలు చేసినారు. ఈ భక్తికి వాత్సల్యాన్ని స్థాయిభావము చేసినారు. ఇదే, రూపాంతరములో సఖ్యమైనది. దీన్నే పోతనమహాకవి "తనుహృద్భాషల సఖ్యముక్" అన్నాడు ప్రహ్లాదుడి విషయములో! అందుచేత "సఖ్యం" పదోరసమైనది. దీనిని నవ్యులు గ్రహించినారు. దీనికిటీవల చాలా గొప్పదనము వచ్చినది! చైతన్యమతములో భక్తీ, విశిష్టాద్వైతములో శేష శేషీభావమూ, క్రైస్తవబ్రహ్మసమాజమతాలలో "Doctrine of Divine Spouse" అనేదీ, యీ సిద్ధాంతము యొక్క రూపాంతరాలే! వెనకటితరములో ఈ విధమైన భక్తివాత్సల్యాలకు పానుగంటివారి "రాధాకృష్ణ" ప్రసిద్ధి చెందినది. అక్కడ భక్తి రూపముగా ఉన్నది యిప్పుడు "సఖ్య" మైనది. స్థాయీభావ మొక్కటే "వాత్సల్యము" వీటి రెండిటికీ! ఇది రసానుభవానికి తుదిమెట్టు. సంయోగముకంటె విప్రలంభము గొప్పది! దాన్ని మన నవ్యులు చాలామంది గ్రహించినారు. అంతకంటె గొప్పది సఖ్యము! వెనక నేనుల్లేఖించిన అమలిన శృంగారము ఇటువంటిదే! ఈ అమలిన శృంగారాన్నే (స్త్రీపురుషుల మధ్యైనప్పటికీ కామవివర్జితమైతే) సఖ్య మనవచ్చు. ఇటువంటి సఖ్యమే వెనకటి విమర్శక వాక్యములో ఉల్లేఖించినది. * కాబట్టి సారాంశ మేమిటంటే, అమలిన శృంగార

---

*భక్తుడి యెడల పరమేశ్వరుడు సఖ్యాన్ని చూపుతాడు. కుచేలుడే దీనికి తార్కాణము. పరమేశ్వరసాన్నిధ్యమెట్లా భక్తుడు విడువలేడో, భక్తసాన్నిధ్యము పరమేశ్వరుడూ వదలలేడు.

"నాహంవసామి వైకుంఠేనయోగి హృదయేరవౌ,

మద్భక్తాయత్ర గాయంతి తత్ర తిష్ఠామి నారద!"

చూసినావా పరమేశ్వరుడు భక్తప్రియుడు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మన్నా, సఖ్యమన్నా, భక్తి అన్నా, పాత్రభేదమేగాని, అనుభవించే రస మొక్కటేనని సమన్వయము! ఈ రసానుభూతిలో, గ్రంథము పఠించే సహృదయుడికేగాక, పాత్రలకుకూడా సుఖమేగాని దుఃఖ స్పర్శే లేదు! ఆ సుఖముకూడా శాశ్వత సుఖమువంటిదే! సృష్టి, పాత్రలు, సహృదయులు అందరికీ ఆనందానుభూతే! ఇంతకంటె కవి సృష్టికి వైలక్షణ్యము ఉన్నదా? "హ్లాదైకమయీం" అనే లాక్షణికుడి వాక్యానికి దే అర్థము! ఇది కావ్యానికి పరమపరీక్ష! చలముగారి రచన అంతా విమర్శక వాక్యము ప్రకారము 'అర్యధర్మచ్యుతము' కాని అక్కడక్కడా రసానుభవముయొక్క మెట్లలో యేదైనా తగులుతున్నందున దానికికూడా కావ్యత్వసిద్ధి ఉన్నది. మొదటిమెట్టు తగుచు తగులుతూఉంటుంది.

'సాహితీ' ప్రథమసంచికలలో 'శతావధాని శివరామకవి' అనే పేరుతో కొన్ని గీతాలున్నవి. ఈరచయిత వేలూరి శివరామశాస్త్రి ♦గారని నాఊహ. అయితే ఈనవ్యమార్గములోకి యీ కాలానికి యీయన కూడా వస్తున్నారని తేలుతుంది. తర్వాత యీయన కథానికలను గ్రహించి సాధనచేసినట్లు మనకు తెలుసు. ఈప్రథమ గీతాలలో ఈయన ద్విపదను గ్రహించినాడు.

'సాహితి' లో వ్రాయని ఒక కథకుడిని ప్రశంసించవలె. ఇక్కడ ఈయన శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు: కథాకథనములో సిద్ధహస్తుడు. *ప్రబుద్ధాంధ్రపత్రికకూ ఈయనకూ అవినాభావ సంబం

ఈయన కలాభివర్ధనీ పరిషత్తు తరఫున తన కలంపోటు, వారకాంత, వీరపూజ తల్లిప్రాణం, చిన్నికవులు ఇత్యాది పుస్తకాల్ని అచ్చువేసినాడు.

'చిన్నికథలు' అనేపేరుతో కొన్నిప్రచురించినాడు. ఇందులోనివి పెద్దకథలే 'ఆత్మబలి' అనే నవలఒకటి 'వడ్లగింజలు' అనే నవల ఆంధ్రవారపత్రికలో కథల సంపుటి ఒకటి వచ్చింది.

*చూ మార్చి 47 భారతిలో ముద్దా విశ్వనాథం గారి వ్యాసం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

థము. ఈయన "ఆంధ్రోద్యమము"లో మునిగిపోయిన వ్యక్తి. భారత స్వరాజ్యము రాకపోయినా ఆంధ్రరాష్ట్రము వస్తే చాలనేవారు. ఈయనకథలు ఆంధ్రదేశములో అభిరుచికలిగించినవి. 1921 నాటికే "శ్మశానవాటికా"ది నవలలూ, అనేక పూర్వరాజుల కథలూ వ్రాసి ప్రశస్తిని పొందినాడు. తర్వాతతరములో "పూలదండ" మొదలైనవి వ్రాసి కీర్తిగడించినాడు. కథా కథనములో శాస్త్రసమ్మతమైన పద్ధతిలో, భావపూర్ణముగా, ఉత్సాహము కలుగచేసేటట్లూ, పూర్తిగా చదివినతర్వాత వెంటనే మరవకుండా కొంతకాలం మననంచేసేటట్లూ వ్రాయగలసమర్థుడు. ఈయన ఆంధ్రరాజుల అనేక సన్నివేశాలను కథలుగా అల్లి ఆంధ్రాభిమానము కలగజేసినాడు. "(వీరి) సంఘసంస్కారమూ, ఆంధ్రరాష్ట్రమూ, ఈ రెంటినీకలిపి వ్రాసినకథలూ వ్యాసాలూ భాషాదృష్టితోచూస్తే వాడుకభాషకు క్రొత్త అలంకారాలు." అన్నాడు విశ్వనాథ. ఈయన "వారకాంత" వంటి సాంఘిక నాటకాలూ, "వీరపూజ" అనే స్తోత్రములతోనిండిన సంపుటి వంటి గద్యగ్రంథాలూ రచించినాడు. ఈయన "ప్రబుద్ధాంధ్ర" అనేకజన్మల సత్తినది. దేశములో ఆంధ్రాభిమానము కలగజేసిన పత్రిక!

"శారద" సాహిత్యానువృత్తి :

పూర్తిగా సాహితీ పత్రిక అంతరించకపూర్వమూ కొంతవరకు తర్వాతా కూడా "శారద" వీళ్ళకు స్థానమిచ్చినది. వెనుకటివారు కొందరూ, కొందరు కొత్తవాళ్ళుకూడా యీ మార్గానుయాయులు కనపడతారు ఇందులో. వెనకటి వాళ్ళలో ప్రథమవింశతి వర్షాలలో వ్రాసి, తర్వాత ఆగిన అబ్బూరి మళ్ళీ కొంచెము గొణిగినాడు. "ఎర్రగన్నేరు" అనే పేరుతో పద్యావళి వ్రాసినాడు. విశ్వనాథ, అడివి, బాగా తేలుతున్నారు. "శారద"లో అడివిగారి 'హిమబిందు' అనే నవల ప్రచురణం కావడము మొదలెట్టినది. విశ్వనాథ పత్రికలలో క్వాచిత్కముగా కనపడ్డా "ఆంధ్రప్రశస్తి" "కిన్నరసానీ"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యింకా యితర కావ్యాలు వ్రాసినకాలమిదే!♦ విశ్వనాథ మొదటి కావ్యము నేను చదివినది, ముత్తరాజు సుబ్బారావుగారి నిర్యాణమైన తర్వాత ఆయనపైన వ్రాసిన "బాష్పాంజలి".* ముత్తరాజు సుబ్బారావుగారీయన గురువులలో ఒకడు. ఈయనకేగాక అనేకులకు ఆయన సహృదయత్వమూ, నాట్యకళాభినివేశమూ మొదలైనవి కలగజేసినాడు. పింగళివారు, మొదలైనవారు చాలామంది కాస్తో

♦ఒకమారు తెనాలిలో తమ కావ్యగానము జరిపినారు. అప్పుడు నేను తెనాలిలో వృత్తిలో ఉన్నాను. నేనాసభకు అగ్రాసనాధిపత్యము వహించినాను. తమ కావ్యాలలోనుంచి అనేక భాగాలు చదివినారు. అప్పటికింకా యీ నవీనమార్గములో నాకు పూర్తి అభినివేశము కలగకపోవడము చేతా, ఆయన వ్రాసిన కొన్ని కృతులు సంకేతాలలో నిండి ఉండటముచేతా వాటిలో ఉండేరసాన్ని నేను అస్వాదించ లేకపోయినాను. అది నాలోపమే కాని కవిది ఎంతమాత్రము కాదు. సంపూర్ణ సహృదయత్వము సంపాదించుకుని మరొకమారు తత్కావ్య పఠనముచేసి ఆనందిస్తానని నా ఉపన్యాసములో మనవిచేసినాను. అట్లాగే తర్వాత గ్రంథ పఠనము చేత నిజమైన సహృదయత్వము కొంచెముగా అలవడ్డప్పుడు ఆయన కావ్యాలు చదివి చాలా ఆనందాన్ని పొందినాను. (కు.సీ)

"ఆధునికాంధ్ర సారస్వతములో కృష్ణశాస్త్రి, నాయని, రాయప్రోలు, విశ్వనాథ ఆదిగా అరుదుగా వున్నారు కవులు. కాకిబంగారం మెరుపుతో కూర్చిన పద్యసంపుటమును కావ్యం అనమంటే అనలేం!" (హనుమదింద్రగంటి)

*ఇంతకు చాలా పూర్వమే 1912-13 సంవత్సరము నాటినించే కవిత చెబుతూ చక్కని ఖండకావ్యాలను వ్రాసినట్లు విన్నాను. సాహితి సం. 5 సం. 1లో 'నాపాట' అని ఒక గీతమున్నది. అది విశ్వనాథ సత్యనారాయణశాస్త్రి అని పేరుతో ఉన్నది. నానప్మక మాయనదేనని. అపాట చదివితే అప్పటికింకాగా విరివి కావ్యగానము చేయనట్లు కనపడుతున్నది. గీతి ఉత్పన్నమై తన్నే వరించినదట! ప్రకృతిలో నిలవలేకపోయినదట! బహుశః బయటికి రానాలెనని శ్రమపడే రోజులని తోస్తుంది. "ఉపసంహృతమైన యస్త్రమట్లు" అనే బింబ ప్రతిబింబ భావముతో కూడిన పూర్ణోపమ సత్యనారాయణగారిదే యీగీతమని కొంతవరకు ధృవపరుస్తున్నది. వైదికోపమలూ, మొదలైనవి యీయనలో విశిష్టాలు! ముత్తరాజు సుబ్బారావుగారిమీద వ్రాసినదీ యిదీ ఒక్కకాలానివే! అప్పటికే యీయన కవిత్వానికి సహజగుణమైన క్లిష్టత పొడగట్టుతున్నది. "ముషితబుద్ధి" అనే గీతము చూడండి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూస్తో ఆయన ప్రోద్బలముకలవాళ్ళే! ఈ సుబ్బారావుగారు స్వయముగా కవి. శ్రీకృష్ణ తులాభారేత్యాది నాటకాలు వ్రాసినాడు. ఈయన తులాభారం" యిప్పుడు చాలా ప్రశస్తిలో ఉన్నది. "రాజ్యశ్రీ" అనే నాటకముకూడా బందరులో ప్రదర్శిస్తే చూచినాను. ఈయన నవ్యులలో కొంతమందికి చిత్తవికాసము కలగజేసినవాడు. విశ్వనాథ తన కృతజ్ఞతను, గురుఋణాన్ని "బాష్పాంజలి"ని సమర్పించి తీర్చుకున్నాడు. ఈ కాలములో దువ్వూరి పెనుమర్తులు యింకా వ్రాస్తూనేఉన్నారు. ఈ పేర్లిచ్చినవాళ్ళేగాక కొందరు నూతనులున్నారు. తర్వాత వాళ్ళనుకూడా ఆంధ్రదేశము కొందరినిబాగా ఎరుగును. సన్నిధానం, కవికొండల, పంచాగ్నుల, నాళం మొదలైనవారు ఆంధ్రదేశములో ప్రశస్తిపొందినవారే! వీరిలో పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారిని గూర్చి వెనక మనవి చేసినాను. వీరు తమ వ్యాసరచనచేతా, తమసాన్నిధ్యసహకారాల చేతా, నవ్యకవితకు గౌరవమిచ్చిన రసావేశము గల వ్యక్తి. పండితులు నవ్యసాహిత్యానికి నైచ్యాపాదనచేసే రోజులలో తానీ నవ్యులకు బాసటై నిలిచి, తమ శాస్త్రజ్ఞానాన్ని తద్రక్షణకొరకై వినియోగించిన సహృదయులు. వీరా కాలములో చేసిన పనికొక్కటే ఉదాహరణము చాలు! వీరు వాత్స్యాయన కామసూత్రాలను సవ్యాఖ్యానముగా సోదాహరణముగా, అనేక నూతన విషయాలతో వ్రాసి అచ్చు ప్రారంభించినారు.♦ ఈసంగతి తెలిసి అనేకులు వీరి కార్యభంగము చెయ్యడానికి ప్రయత్నించినారు. వారిలో ఎవ్వరెవ్వరున్నారో మన కప్రస్తుతము. ఆదినాలలో శృంగారము పచ్చిగా ఉన్న గ్రంథాలు ప్రకటించకూడదనీ, అమ్మకూడదనీ ఒకవేళ అట్లా చెయ్యవలసివస్తే, అటువంటి భాగాలు లేకుండా చెయ్యవలెననీ కొందరు మహామహులు ప్రభుత్వానికి పురికొల్పి సర్కారుచేత ఉత్తరు

♦ "ఆర్యభారతీ గ్రంథమాలిక"ని ఒకటి స్థాపించినారు. దీనిలో రాజశేఖర కవిరాజ విరచితమైన గ్రంథాన్ని "కావ్య మీమాంస"నే పేరుతో అనువదించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వులను ప్యాసుచేయించినారు.* దీనిక్రింద తారాశశాంకవిజయమూ, రాధికాసాంత్వనమూ, శుకసప్తతికథలూ, వైజయంతీ విలాసమూ- తుదకు తిరుపతి వెంకటేశ్వరుల శ్రవణానందమూకూడా - నిషిద్ధములైనవి! చూచినారా మనవాళ్ళ తెలివీ, భాషాసేవా! ఇందుక్రిందికిదిగినది. ఉద్గ్రంథాలన్నీ ఉటంకులతో ప్రచురణము కావలసివచ్చినది. పూర్వకవులమీద కూడా చెలాయించారీమహామహులు అధికారాన్ని! వాత్స్యాయనకామసూత్రాలచ్చౌతున్నవని, ఆగ్రంథము ప్రచురణముకాగానే నిషేధించటానికి ఉత్తర్వువ్రాసి సిద్ధముచేయించినారు అనికార్లచేత! శాస్త్రిగారు చాలారహస్యముగా తనపనిని నిర్వర్తించినారు. తమరు స్వయముగా అచ్చుకూర్పుచేసి దాన్ని ఒక మిషన్ మీద అచ్చేయించుకుని ఈవిధముగా పుస్తకము పూర్తిచేసినారు. చాలా ఖర్చైనది. దానికి 10 రూపాయలు విలువఉంచి, ప్రకటించడానికిపూర్వమే కొన్ని ప్రతులు స్నేహితులకు విక్రయించి, కొంత ధనము సేకరించుకున్నారు. ఇప్పటికీ చాలా ప్రతులు మిగిలిపోయినై! వీరు శ్రమపడకపోతే ఈగ్రంథము బయటకు వచ్చేదికాదని నేను గట్టిగా చెప్పగలను! ఇప్పుడు ఆ నిషేధమంతా తొలిగిపోయినది. ఒక్క. మారా గ్రంథము చదివితే, అనేక నూతనాంశాలతో కూడినదని ప్రతివాళ్ళకూ తెలుస్తుంది. ఆ గ్రంథము ప్రచురించినందులకు ఆంధ్ర దేశము వారికి కృతజ్ఞమై ఉండవలె! ఇదే గాక గౌతమధర్మ

---

* "About 30 years ago there was a Government Telugu translator who in consequence of an unhappy domestic occurance, resorted to an instensive drive against obscenity. Classical works in Telugu became forbidden literature. Their Publishers were faced with prosecutions. In one instance the magestrate below acquitted the publisher Government appealed to the High Court and secured a conviction. Another publisher who made profits out of obscenite had his wings clipped by an undertaking to publish expurgated dyitions only. There was trouble over the undertaking. Telugu authors and petrons went on a deputation to Governor. Zeal to demolish literature in the interst of morals proved a passing phase.

(Indian Express. 8—5—1941)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూత్రాలను సర్వమంగళవ్యాఖ్యతో ప్రచురించినారు. ఆ గ్రంథానికి శాస్త్రిగారు వ్రాసినపీఠికను చదివితే నూతనవిషయా లనేకాలను నేర్చుకోవచ్చు. శాస్త్రిగారి పాండిత్యము అపారము. ఇది ఆయన్ను నవ్యమార్గమునుంచి విముఖుడిని చెయ్యలేకపోవడము చాలా ప్రశంసకు తగిన విషయము. ఇది వారి హృదయ పరిణతిని తెలియచేస్తుంది. వీరినిగూర్చి విశ్వనాథ అన్న మాటల నిక్కడ అనువదిస్తున్నాను:

"ఆదినారాయణశాస్త్రిగారు పండితులు. వాడుకభాషావాదులు. తెలుగుకవులనుగురించి ఒక మెచ్చుకునే గీతం వ్రాశారు. ధృతరాష్ట్రుని పశ్చాత్తాపమని ఒక గేయం వ్రాశారు. కాని జైనులమఠ కథలు అని వ్రాశారు. ఆ కథలలో ఉన్న వాడుకభాష దానికదేసాటి! అవి ఇంకా వ్రాసి పుస్తకరూపముగా ప్రకటిస్తే సంస్కృతములో అచార్యదండి కేస్థానముందో, వాడుకభాషలో ఆదినారాయణశాస్త్రిగారి కాస్థానం ఉంటుంది."

కవికొండలవారు• (1892) జననం ప్రథమ సాహితీసంచికలలో ఎక్కువగా వ్రాసినట్టు కనపడదు.* కాని ఈయన మొదటినుంచీ ఈనవ్య సారస్వతముతో ఉఱ్ఱూతలూగినవాడే! ఈయన గీతం, కథ, ఖండకావ్యం, అన్నీ సాధించినవాడే! విశ్వనాథ ఇట్లా అన్నాడీయన్నుగూర్చి.

"ఈయన వ్రాయని పద్ధతిలేదు. ఆయన కవిత్వములో గొప్పప్రకృతి పరిశీలన ఉంటుంది. గోదావరిజిల్లా పాటకజనం 'యాస' ఉంటుంది. సూక్ష్మతమమై గ్రహించరాని భావుకత్వం ఉంటుంది."

ఈయనలోకూడా వెనక నేను మనవిచేసిన గూఢత కనపడుతుంది. ఈయనకూడా దాదాపు ముప్పైసంవత్సరాలనించీ తనవృత్తిలోఉంటూ, తమ సాహిత్యముతో ఆంధ్రదేశాన్ని రసాస్వాదము చేయిస్తూఉన్న వ్యక్తి!

•'ఈయన బొబ్బిలిపాట' బాగాపాడతాడు. జనపదములు, మాతృదేశసంకీర్తనము, కలరుతము, కుమారకంఠము, చదువులదుత్త, కోనేరు, చిట్టికైత, ఆగడపలు, త్రయిఃప్రకృతిచందనము, ఆత్మవ్యక్తి-నెలబాలుడు,జంటలు-పాట్టికైత;వివిధకుసుమావళి; విప్రసందేశను. మొదలైనవెన్నో రచించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సన్నిధానం పండితుడు. ఈయనకూడా దాదాపు ఇరవై సంవత్సరాలనించీ వ్రాస్తున్నవాడే!♦ కొన్ని ఖండకావ్యాలు వ్రాసినాడు. తాను నవ్యుడనుకోకుండా, నవ్యులలోఉండే నవ్యతకు నవ్వుతూ, తన్మార్గములో ప్రవర్తించిన వ్యక్తి! ఈయన పాండిత్యము నవ్యతను గ్రహించడానికొక ప్రతిబంధకమైనది. మిగిలినవాళ్ళలో దేన్ని నవ్యత అన్నారో అది ఈయన ఖండకావ్యాలలో ఉన్నది కాని దాన్ని తెలుసుకోలేకుండా ఉన్నాడు.‡ "ముండ్లకొమ్మ"మీద ఒక ఖండకావ్యము రచించడములో దాని స్వగతము కొంచెమున్నది. అవి ముండ్లకంప భావాలా, తనవా? ఈవిధముగా తాను పరోక్షుడి ననుకుంటూ వ్రాసిన భావాలన్నీ తనవి కావని భ్రమపడుతున్న వ్యక్తి! ఈయనకు కూడా కొన్ని సన్నివేశాలలో చిత్తవికారముకలిగి ఖండకావ్యముగా వెలువడ్డట్టుస్పష్టము. "పువ్వులతోట" "కావ్యమంజరి" చదివితే ఈ సంగతి స్పష్టమాతుంది. ఈయన గోవర్ధనాచార్య సప్తశతిని తెనుగులోకి పరివర్తనము చేసినాడు. చక్కని గ్రాంధిక భాషవ్రాస్తాడు. ఈయన నవ్యతను గ్రహించకపోవడానికీయన తృణకంకణంమీద

కవికొండల ఇప్పటికీ వినోదినినుంచి భారతిదాకా అన్నిపత్రికలకూ రచనలు పంపుతూనే ఉంటాడు. చాలనిస్సారముగా కూడా పరిణమిస్తున్నవి. ఇదిశోచనీయము.

10.9.40 తేది ఆంధ్రపత్రికలో కవికొండలవారు తమనుగూర్చి ఇట్లా చెప్పుకొన్నట్టుంది. "ఆంధ్రోద్యమము, బీసెంటుగారిచే నడపబడిన హోంరూలుద్యమము, తమలో స్వాతంత్ర్యబీజములను నాటినవనియు, తమ భావములను గీతములద్వారా లోకమునకు తెలియబరచుకొంటిననియు నుడివిరి."

♦సాహితిలో "బాల్యస్మృతి" అనేపేరుతో ఒక ఖండకావ్యము వ్రాసినాడు. పరమేశ్వరసాన్నిధ్యాన్ని కోరుతున్నాడీయన ఈ గీతములో!

‡జూలై 1927 భారతిలో 'సినిమాప్రదర్శనము'ని వ్రాసినాడు. ఒక పున్నమరేయి మేడమీదకూర్చుండ కండ్లాకసమువంక, చంద్రుడును, వచ్చుచు పోవుమేఘము అను చక్కని ఉపమానములతో నెవరో తెరమీద మంత్రగానివలె చూచినానని యానందించితినని చెప్పినాడు. ఇదే భావకవిత్వము:

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాసిన విమర్శనమే సాక్ష్యము. అది చదివితే యీయన శుష్క వైయాకరణిలాగా కనిపిస్తాడు. కాని చిత్తసంస్కారమున్నట్టు తనకు తెలియనివ్యక్తి. ఈయన భాషకుచేసిన వేరేసేవ చెప్పకోడానికి మళ్లా తావున్నుంది! "నడుమంత్రపుసిరి"అనే ఖండకావ్యాన్ని యెవరినో ఉద్దేశించి అన్యాపదేశముగా వ్రాసినాడని ఒకప్రతీతిఉన్నది. ఈయన నవ్య కవిత్వానికి ప్రత్యర్థిగా వ్రాసేవాళ్ళల్లో ఒకడు. ప్రాచీనములోఉన్న రసాన్ని గ్రహించగలడని యీయన వ్యాసాలేసాక్షి. ఈయన నవ్య సాహిత్యంలోఉన్న రసాన్ని గ్రహించలేకపోయినట్టు కనపడతాడు.*

నాళం కృష్ణారావుగారు నిష్ణాతుడైన కవి. ఈయన కావ్యాలు దాదాపు 30 సంవత్సరాలనించీ ఆంధ్రదేశములో ప్రచారములో ఉన్నవి. చక్కని రసవంతమైన భాష. నాచిన్నతనములో"ఆంధ్రమే" అనే మకుటముతో ఆంధ్రదేశముయొక్క గొప్పదనము తెల్పుతూ వ్రాసిన పద్యాలు పునః పునః పఠించేవాడిని. ఈయన వైశ్యజాతికి మకుటాయమానుడు. లక్ష్మీపుత్రుడు, సారస్వతవేది. తర్వాత నవ్య పథసంచారముచేసి సిద్ధిపొందినవాడు రాజమహేంద్రవరములో ప్రతి సారస్వతోద్యమములో ఈయన తప్పక పాల్గొంటూ ఉంటాడు.

---

*"రసము, రసజ్ఞత, తెలిస్తే శబ్దంచేత వాచ్యమైనాఅవాచ్యమైనా, అలంకారములు హెచ్చుగాఉన్నా తగ్గుగాఉన్నా కవిత్వములోఉండే అందాన్నీ ఆనందాన్ని గ్రోలగల్గుతాడు. రసమనేది హృదయంలోకాక కవిత్వం కంటుగా ఉందనటం సరికాదు" అన్నాడు విశ్వనాథ ఒకమారు. (ఆంధ్రపత్రిక 22.9-40) ఈమాటలు సన్నిధానం వారికి వర్తించవు. ఈయన తప్పక సహృదయుడే! కాని తాకట్టిన కుంటేటికి మూడేకాళ్ళని బుద్ధిపూర్వకముగా హృదయము విముఖము చేసుకున్నట్టు ఒకప్పడు తోస్తుంది!

" A book that a person of education and good taste does not care to read more than once is very probably not worth much. But we cannot consider the judgment of a single individual infallible........ For ever the gratest critics are apt to have a certain dulnesses certain inappreciations" (Lafcadis Hearn)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాళం కృష్ణారావు

ఈయన చేసిన సారస్వతసేవలో "గౌతమీ గ్రంథాలయ" సేవ చాలాగొప్పది. దానికొరకాయన తన ధనాన్నీ, కాలాన్ని పలుకుబడినీ వినియోగించి దాన్ని చిరస్థాయి చేసినాడు! అదే ఈయన భావిశరీరం! ఈయన గొప్ప సంఘసంస్కర్త. "దేశమాత పరిదేవనము" "భక్తసంజీవని" మొదలైన గ్రంథాల ననేకాలను రచించినాడు. ఈయనన్యాయముగా ప్రాచీన మార్గములో ఉండదగినవాడు. కాని కొమాండూరివలె నవ్యతను చూపినాడు. ఖండకావ్యాన్ని సాధించినాడు.*

ఈయనకు దేశము "మధురకవి" అనేబిరుదిచ్చినది. ఇదిచాలా నిజము. మధుర గీతికలక్రింద యీయన కావ్యాలన్నీ గోరుముద్దలు, వెన్నబుడగలు, తేనెచినుకులు, దీపావళి, ముద్దు, విరిదండ కొన్ని సంపుటాలుగా ప్రచురింపబడ్డై! ఈయనకు షష్ఠిపూర్తిమహోత్సవము

* ఈయన నిరాడంబరజీవి. చూడండి "చిన్నిపువ్వు" అనే ఖండకావ్యములో

"వన్నెచిన్నెలుగల పువ్వులెన్నియున్న
నిన్నె ప్రేమింతు మనసార చిన్నిపువ్వ!
నీ నిరాడంబరవివిక్త నిష్కళంక
జీవనంబును నలవడజేసికొనగ" అన్నాడు.

ఇంతేగాక 'తెలుగు సామెతలు' అని సామెతలకు తెలుగు కావ్యాలలోనుంచి ప్రయోగాలతో సంపాదించి భాషాసేవ చేసినాడు.

'కృష్ణకుమారి' అనే పేరుతో ఈయన కుమార్తె కూడా ఉభయభాషాప్రవీణ యైనై సారస్వతసేవ చేస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జరిపి చరితార్థమైనది ఆంధ్రదేశము! చక్కని గద్యపద్య వ్యాససంపుటి "కృష్ణరాయాభ్యుదయ సంచిక" అనే పేరుతో ప్రచురించి యీాయన్ను బహూకరించినారు! కూచిభొట్ల ప్రభాకరశాస్త్రి సోదరులు "కృష్ణ మహస్సు" అనే పేరుతో ఒక కావ్యాన్ని నాళంవారికి అంకితం ఇచ్చినారు.♦

నే నెన్న డెరుగని విషయము ఒకటి కనపడ్డది "శారద" పాత సంచికలను తిరగేస్తూంటే! నడింపల్లి వెంకట లక్ష్మీనరసింహారావు గారు ఖండకావ్యాన్ని సాధించడము ఆశ్చర్యకరము! సముద్రాన్ను ద్దోభదిస్తూ, "సంద్రమా! తెల్పు నీ ఘోషసారమంత" అనే మకుటముతో ఒక ఖండకావ్యము వ్రాసినాడు. ఇంకా "మంగళగిరి లక్ష్మీ నృసింహస్తోత్రమని ఒక స్తోత్రాన్నికూడా రచించినాడు. "పూని గోవిందుభజించు మూఢమనస" అనే మకుటముతో శంకరాచార్యుల వారి "భజగోవిందా"న్ని భాషాంతరీకరించినాడు.§ పద్యాలు చక్కగానే ఉన్నాయి. ఆంధ్రరత్నంగాలి ఊరికేపోలేదు. కవిత్వము చెప్పించిన దీయనచేత. ఈవిధముగా "శారద" ఈసాహిత్యానికి చోటిచ్చినది.

భారతి - సాహిత్యసాధన

1924 సంత్సరము జనవరి నెలసించీ విశ్వదాతగారు "భారతి"ని స్థాపించినారు. ఈభారతీ స్థాపనం ఈ నవ్యసాహిత్యానికి ఒక గొప్ప

♦ నాళంవారి కవిత్వంమీద పిల్లలమర్రి వేంకట హనుమంతరావు, శ్రీపాదగోపాలకృష్ణ మూర్తి, కొమరవోలు వెంకటసుబ్బారావుగారలు ఈసంచికలో వ్యాసాలువ్రాసినారు

§ రాయప్రోలువారు 1925 లో తన పినతండ్రిగారికై భజగోవింద శ్లోకాలు కొన్ని అనువదించినాడు. దివ్యవాణి విజయసంచికలో అచ్చైనవి. వావిలాలవాసుదేవ శాస్త్రి 'ముముక్షు తారక' మను పేర భజగోవిందశ్లోకాల్ని 1874 లో తెన్గించినాడు. ఈ కాలానికే వడ్డాదికవియు ఆంధ్రీకరించినాడు. సూరాబత్తుల సూర్యనారాయణ అనే అతను గీతగోవిందాన్ని తెన్గించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్సవము. కృష్ణాపత్రికకూడా ఇంతకాలమూ ఈ నవ్యకవితకు ప్రోత్సాహమిస్తూనే ఉన్నది. ఈ 25 సంవత్సరాలనించీ ఈ పత్రిక ముట్నూరికృష్ణారావుగారి పోషకత్వముక్రింద ఈనూతనకవిత కిచ్చిన దోహదానికి విలువలేదు. ఆయన స్వయముగా గొప్ప విమర్శకుడు. ఆయన అప్పుడప్పుడు వ్రాసిన విమర్శక వ్యాసాలు కొన్ని 1937 సంవత్సరములో "సమీక్ష" అనే పేరుతో ఒక సంపుటిగా ప్రకటించినాడు. భారతసారస్వత విశిష్టత "సమీక్ష"లో చిత్రించినట్లు ఎవ్వరూ చెప్పలేదు. ప్రాచ్య పాశ్చాత్య ప్రణయసిద్ధాంతాలూ, రససిద్ధాంతాలూ, తారతమ్యచర్చచేసి, ఉదాహరణ పూర్వకముగా వ్రాసి భాషకు మహోపకారముచేసినాడు. ఇప్పుడు భాషలోఉండే గొప్ప విమర్శన గ్రంథాలలో యిదిఒకటి. యీాయన ప్రాపున చాలామంది నవ్యకవులు తమ రచనలనుసాగించినారు. ఈకృష్ణాపత్రికకు బాసటగా సాహితీ, శారదలు పనిచేసి అస్తమించినవి. భారతి బయలుదేరినది. మొదటినించీకూడా యీ పత్రిక నడకే గాక అచ్చు, మొదలైనవి కూడా చక్కని పోలికలతో ఉన్నవి! కాకినాడలో దేశీయమహాసభ జరుగుతుండగా భారతి ప్రథమసంచిక వచ్చింది.♦ ఇప్పటినించీ యీ భారతీపత్రికద్వారా బయటికి వచ్చిన సాధకులను గూర్చి ముచ్చటించుకుందాము.

"భారతి" పత్రిక తీసి అప్పటిసంచికలు అనగా 1924-30లకు సంబంధించినవి గనుక చూస్తే యీ ఖండకావ్యమనే "అంటు జాడ్యం" పెద్దలకూకూడా తగిలినట్లు కనపడుతుంది. ప్రభవ ఆశ్వయుజమాస సంచికలో కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారొక ఖండకావ్యం "కోకిల" మీాద రచించినట్లుంది. ఈపద్ధతిని వారామోదించినట్టే యిది తార్కాణము. ఇది యేమీా ఆశ్చర్యములేదు. సలక్షణ భాషలో కావ్యము "మహా" గానీ "ఖండం" గానీ రచిస్తే యెవ్వరికేమి అభ్యంతరమున్నది? వెనకటి భాషాప్రధానుల కసలేఉండదు.

♦అందులో "వాఙ్మయచక్రం"అని ఈ గ్రంథకర్తదొక వ్యాసమున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెద్దలలో కొందరు ఈ పత్రికాసంచికలలో కొన్ని గ్రంథాలు పూర్తి చేసుకున్న వాళ్ళున్నారు. వేటూరి ప్రభాకరశాస్త్రిగారు తమ "భగవదజ్జుక" "ప్రతిమానాటకాది" కావ్యాలూ ఇంకా ఇతర "చిన్ననాటిముచ్చట్లు" అనే కొన్ని పూర్తిచేసుకున్నారు. వీరిని గూర్చి వెనక మనవి చేసినాను.

మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారు ఆంధ్ర దేశములో ఇప్పుడున్న వైయాకరణులలో సహృదయత్వము మెక్కువగా ఉన్న మనీషి. శుష్కవైయాకరణులకు మనకు లోటులేదు. కాని సూర్యనారాయణశాస్త్రిగారికి సామాన్యభాషాతత్వముల నెరిగిన వాడవటము చేత మన భాషలో తత్తత్కాలాలలో కలిగిన మార్పులను చారిత్రక దృష్టితో చూడగల చిత్తస్వాస్థ్యమున్నది. ఆయన శుష్కవైయాకరణి కాదనటానికి ఆయన వ్రాసిన కావ్యాలేసాక్షి. ఈరెండుశక్తులు కలిసి. ఉండటము చాలఅరుదు. ఈసంచికలు తిరగవేస్తే ఆయన వ్రాసిన 'ప్రేమతత్వము' అనేకావ్యముక్రమముగా పూర్తయినట్టుకనబడుతుంది.

పురాణము సూర్యనారాయణ తీర్థులు ఆంధ్ర దేశానికి చిరపరిచితులేకూడాను. ఈయనయీభారతి సంచికలలో "కుమారుడు" అనే నీతికావ్యము పూర్తిచేసుకున్నాడు.

కూచి నరసింహముగారిని (1866 – 1940) గూర్చి వెనక ఒకమారు మనవి చేసినాను. ఆయన "రామచంద్రప్రభో" శతకాన్నొకదాన్ని పూర్తిచేసుకున్నాడు. ఈ సంపూర్ణకావ్యాలు గాక అనేక ఖండకావ్యాలున్నై, ఈపూరాతన మార్గావలంబులవి. ఉమర్ ఆలీషాగారు "లేఖిని" అనే గీతమాలికనూ, త్రిపురాన వెంకట సూర్యప్రసాదరావు దొరవారు "రతివిలాపము" అనే ద్విపదఖండ కావ్యాన్నీ, నల్లాన్ చక్రవర్తులవారు "వేమనతారావళి" అనే ప్రశంసా ఖండకావ్యాన్నీ, యీవిధముగా అనేకులు రచించినారు. ఈరచించినవారిలో నడకుదుటి వీర్రాజు, చింతలపూడి సీతారామయ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెమ్మరాజు లక్ష్మీపతి*, శ్రీపతి త్ర్యంబకరావు, మక్కపాటి వెంకటరత్నం, జనమంచి సీతారామస్వామి, తురగా వెంకట్రామయ్య, దీపాల పిచ్చయ్య శాస్త్రి♦, దంటు సుబ్బావధాని, సన్నిధానం సూర్యనారాయణశాస్త్రిగార్లు మొదలైనవారున్నారు. మొసలికంటి హనుమంతరావు గారు "స్వర్భంగము" అనే పేరుతో ఇంగ్లీషులో మిల్టన్ మహాకవి వ్రాసిన "పారడైస్ లాస్ట్" (Paradise Lost) అనే కావ్యాన్ని భాషాంతరీకరించినాడు తూములూరి శివరామయ్యగారు "తిక్కనకవి ప్రశంస" అని ఒకఖండకావ్యములో ఆమహాకవిని ప్రశంసించినాడు. మంగిపూడి వెంకటశర్మగారు తమ లేఖినిని సాగిస్తూనే ఉన్నారు†, శేషాద్రిరమణకవులుకూడా తమ కవితావినోదాలు సల్పుతూనేఉన్నారు. వాటిలో కొన్ని భాషాదేశాభిమానాలు పురికొల్పే "ప్రతాపరుద్రచక్రవర్తి" మొదలైనవి ఉన్నవి!

సన్నిధానం సూర్యనారాయణశాస్త్రి

కంఠోక్తిగా నవ్యులమని అనుకునేవాళ్లు కొందరు కొన్ని సంఘాలుగా చేరినట్టు కనపడుతున్నది.

---

* ఈయన "నేను, నీవు" అనే ఖండకావ్యములో వ్రాసిన ఒక్కవాక్య మను వదిస్తాను.

"నేను నీవను భేదమేలేని స్నేహ
మున ప్రవర్తిల్లి........"

ఇదికూడా సఖ్యచిహ్నమే!

♦ ఈయన మేఘదూతము తెనుగు పరివర్తనము చేసినాడు. ఈయనేగాక, గుఱ్ఱం వెంకట సుబ్రహ్మణ్యం, భీమరాజు సత్యనారాయణ, మాడభూషి వరంవెంకటాచార్యులు గారలుకూడా చేసినారు. చూ. ప్రతిభ

† "గోవిలాపము"నే చక్కని ఖండకావ్యము రచించినాడు. ఈయన గోప్రీతీ, సంఘసేవా, సారస్వతసాధనా, అనితరతుల్యాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొత్తముమీద భాషాసేవ యీవిధముగా చాలా జరిగినది. ఇక యీసాధకులు దాదాపు అన్నివిషయాలలో ప్రథమ నవ్యసాహిత్య సాధకుల మార్గాలే అనుసరించినారు. వాళ్ళ ప్రకృతిప్రణయాలే ముఖ్య కావ్యవస్తువులు. కవితాసామగ్రి మొదలైనవి కూడా అవ్వే. కొందరు కొన్ని వైశిష్ట్యాలు చూపినారు. నండూరు వెంకటసుబ్బారావుగారి యెంకివలె, అధికార్ల సూర్యనారాయణగారికి "జానకి" నాయిక. "యెంకిపాట"ల ఉపోద్ఘాతములో సుబ్బారావుగారు ఈయనను "జానకీపతి"అని నిర్వచించినాడుకూడాను. ఈసాధకులలో వెనకటి పేర్ల వారుగాక నూతనులు చాలామంది ఉన్నారు. వెనకటివాళ్ళు అనగా వేదుల మొదలైనవారు క్వాచిత్కముగా వ్రాసినట్టు కనబడుతుంది. శివశంకరశాస్త్రిగారి లేఖిని చలాయిస్తూనేఉన్నది. కృష్ణశాస్త్రిగారుకూడా క్వాచిత్కముగానే వ్రాస్తూవచ్చినాడు. కవికొండలవారు కూడా అప్పుడప్పుడూ గానముచేస్తూనే ఉన్నాడు. విశ్వనాథ గానము వెనుకటికంటె తరుచైనది! దానికి వెనకటికంటె పటిమ అభివృద్ధిఅయిన కొద్దీ భావ భాషాక్లిష్టతలు అలవడుతున్నట్టు కనపడుతున్నది. కాని చాల లోతుకుదిగి వ్రాస్తున్నట్టూ, నీత్యాదర్శాల్ని వదలలేదనీ కనపడుతున్నది.

ఈ కాలములోనే కోలవెన్ను రామకోటేశ్వరరావుగారూ ఈయనా కలిసి ఒక ఆంగ్లమాసపత్రిక,ఒక తెనుగుమాసపత్రిక,స్థాపించి నడిపినారు. రామకోటేశ్వరరావుగారు "త్రివేణి"కిన్ని సత్యనారాయణగారు "జయంతి" కిన్ని సంపాదకత్వము వహించినారు. "త్రివేణి" మాత్రమిప్పటికీ దేశభాషాసేవలు చేస్తూనేఉంది. "జయంతి" శారదతోకలిసి స్వర్గరాజ్యములో ఆంధ్రభాషాప్రచారము చేస్తున్నది. విశ్వనాథవారి"కిన్నరసాని"నడక ఆంధ్రులకందరికీ ముద్దులు మూటకట్టుతున్నది. సందర్భోచితాలైన ఆ నడకలకు ఆంధ్రదేశమంతా జోహారు చేస్తున్నది.ఇతరులు చాలామంది కిన్నరసానిని నడకలో అనుకరించవలెననుకొని బోర్లపడుతున్నారు. దీనికి "శాపిబావ" చిత్రాలు చాల దోహదమిచ్చినై! ఇంతలోనే కోకిలమ్మ పెళ్ళికూడా చేయించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రప్రశస్తికూడా ఈకాలందే ననుకుంటాను. రామకోటేశ్వరరావు గారు ఆంధ్రభాషకు పరభాషాకుమారుల మెప్పును తీసుకురావాలని ప్రయత్నించినవారిలో ముఖ్యుడు. ఈయన సంపాదిస్తున్న 'త్రివేణి' పత్రికలో ఆంధ్రాభ్యుదయాన్ని గూర్చి, ఆంధ్రుల సాహిత్యచిత్రకళా కౌశలాన్ని గూర్చి, ప్రచురించిన వ్యాసాలవల్ల తెనుగంటేనూ, తెనుగు జాతిఅంటేనూ, తెనుగుసాహిత్య శిల్పాలంటేనూ, తెలియనివాళ్ళనేకులు కళ్ళుతెరచినారు. ఈయనకూడా "కేవరుప్రధాని" మొదలైన ఉత్సాహకల్పకాలైన పుస్తకాలను రచించినాడు. జాత్యున్నతికి చాలా పాటుపడ్డధన్యుడు. పట్టిన కార్యముకోసము అనగా "త్రివేణీ" పత్రికా నిర్వాహణముకోసము సర్వస్వము అర్పించిన స్వార్థత్యాగి ఎన్ని కష్టాలువచ్చినా వెనుకంజవెయ్యని ధీరుడు!

అప్పుడప్పుడు విశ్వనాథ ఆంధ్రులచరిత్రలోనించి కొన్ని సన్నివేశాలు తీసుకుని చిత్రమైన సంభాషణలను కల్పించినట్లుకూడా కనపడుతుంది. "ప్రోలరాజని" ఒక కల్పనఉన్నది కాకతీయ శౌర్యాన్ని తెలియచేస్తున్నది. ఇటువంటివే కొన్ని కల్పనలను ఇతరులు కొందరు కూడా వ్రెత్తుకున్నారు. మద్దిపట్ల వెంకటరమణయ్యగారు "స్థానేశ్వర యుద్ధమనీ" "ఝురీతరుణమనీ" కొన్ని వీరకృత్యాల నుగ్గడించినాడు. రెండోది చాల రసవంతముగా ఉన్నది. హల్దిఘాటు యుద్ధానంతరము రాణాప్రతాపసింగు ఒక నదిని దాటడమనే అతిసాహసకృత్యాన్ని తన గుఱ్ఱము సహాయముచేత చేయడము ఆ జంతువు ఆ పనిచేసి ఆయాసముచేత మృతిపొందటము అందుకు రాణా దుఃఖించడము చాలా హృదయరంజకముగా చిత్రించినాడు *కవి. కొత్తపల్లి జగ్గయ్య

* "చైతకా! చైతకా! యంచు ష్మాతలేశు
డనుగుమోముసు తన యొడియందు జేర్చి,
కనుల నీరొల్క పుల్కపుల్కమనివొరను
కాంచియా తేజి కడసారి కన్నుమూసె"

ఆచూపులలో "సఖ్యము" తాండవిస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చౌదరిఅనే ఆయన సంగ్రామసింహుని దాసి "పన్నా" అనే ఆమె రాజుయొక్క చిన్నకుమారుని కష్టాలకోర్చి రక్షించిన కథను చాలా రసవంతముగా రచించినాడు. జాషువా కోకిలకంఠము విడివడుతున్నది. ఈయన ఖండకావ్యాలనుగూర్చి వచ్చే దశవర్షవృత్తాంతము చెప్పేటప్పుడు ముచ్చటిస్తాను. నాళం కృష్ణారావుగారు "పాపాయి" మొదలైన కొన్ని లలిత కావ్యాలను రచించినాడు. తుమ్మల సీతారామమూర్తిచౌదరి సహజకవికుమారుడు "ఆత్మార్పణం" అనే కావ్యాన్ని రచించినాడు. దీనిలో భారతదేశముయొక్క వైలక్షణ్యానికి మూలభూతాలైన కొన్నిధర్మాలను చెప్పినాడు. చక్కని శైలిలో, భారతదేశానికి సహజముగా అతిథిపూజా, అపకారము చేసినవాళ్ళకు కూడ ఉపకారము చేయడమూ, మొదలైనవి అలంకారాలైన గుణాల రసవంతముగా ఒక కథ సృజించి చెప్పినాడు. ఒక వ్యాధుడికి ఒక కపోతము, తనయొక్క ప్రియురాలి నా వ్యాధుడు వలలో పట్టుకొని ఉండగా, గాలివానవల్ల చలితోనూ ఆకలితోనూ వాడు బాధపడుతూఉంటే, తన గూటిపుల్లలను చలిమంటగానూ, తన దేహాన్ని వాడి ఆకలితీర్చటానికి ఆహారముగానూ అర్పించిందట! శిబిచక్రవర్తి కథవలెఉన్నది. చక్కని రసవచ్ఛైలిలో రచించి ఆహ్లాదముకలగచేసినాడు. ఈయన యితర ఖండకావ్యాలుకూడా చాలా రసవంతాలుగా ఉంటై!* ఈయన నవ్యరచయితలలో పేర్కొన తగినవాడు! పింగళి కాటూర్లు యేనాడు "తొలకరి" రచించినారో మళ్ళీ వాళ్ళకు సరస్వతీకటాక్షము కలగక, ఆలస్యముగా కలిగినపుడు "నాటికి నేడు" అనే ఖండకావ్యాన్ని రచించినారు. అందులో ఇది

♦ ఈయన ఆత్మకథను కొంతభాగాన్ని పద్యకావ్యముగా రచించినాడు.

* వెంకటేశ్వరరావుగారు ఈమధ్యకాలములో విక్టరు హ్యూగో కవియొక్క "బగ్ జార్గల్"ను ఆంధ్రీకరించినాడు. "నల్లకలువ" అనే పేరుతో డ్యూమాసు (Dumas) "Black Tulip" అనే నవలను పరివర్తనము జేసినాడు. 'పాలస్త్యహృదయం' అనే ఖండకావ్యము వచ్చినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరకు కలగనందుకు వేదన, యిప్పుడు వచ్చినందుకు సంతోషము చక్కని వాక్చిత్రాలతో చిత్రించినారు. ఈ కాలమే "సౌందరనందానికి" పునాదిపడ్డకాలము. అనంతపంతుల రామలింగస్వామిగారి 'శుక్లపక్షం' తయారౌతున్నది. ఈయన శైలి చాలా అంతగార్ధము కలిగిఉంటుంది. ఒక్కొక్కచోట తాను భావకవి ననిపించుకుంటూ భావకవిత్వాన్ని నిందచెయ్యడము కనిపిస్తూఉంటుంది. శ్లేషప్రధానమైనదీ కావ్యము♦! జనమంచి వెంకటరామయ్యగారు ఒక అంతర్ముఖుడైన కవికుమారుడు. ఈయన వ్రాసిన 'నవకుసుమాంజలి' * అనే ఖండకావ్యసంపుటిని విమర్శిస్తూ విమర్శకుడు 'ఈయన మానసము సౌందర్యమునుండి సత్యపు దెస తిరుగుచున్నది' అన్నాడు. † శతావధాని వేలూరి శివరామశాస్త్రిగారు తమకు వచ్చిన ఐహికసన్ని వేశాల

♦ ప్రతిభలో ఈయనకవిత్వాన్నిగూర్చి విమర్శకుడు ఇట్లా అన్నాడు. "వ్యాజనింద వీరికి అభిమానపాత్రమని తోస్తుంది. వెనక "శుక్లపక్షము"లోనూ యీరీతి రచనే సాగించారనుకుంటాము."

"ఈగ్రంథమున ధ్వనులనేకములు గలవు. శ్లేషాద్యలంకారములకిది బరణి. హాస్యములకిక్క. విచిత్రకల్పనలకు తావు. ఇట్టి హేళన కావ్యములు తెనుగున నింతవరకులేవని చెప్పుట సత్యదూరముకాదు." (భారతిలో విద్వాన్ విశ్వనాథనరసింహం)

* ఈకావ్యాన్ని తనకుమారుడైన బ్రహ్మానందునికే అంకితం చేసినాడు.
ఈయనకుమారులు జనమంచి కామేశ్వరరావు, రామకృష్ణలుకూడా సారస్వత సాధకులు.

నవ్యకుసుమాంజలిపై.-

"వెంకటరామయ్యగారి ఆశయము వాఙ్మయసేవయై శివమూర్ధ్ని పరిఖేలదంబరధునీ దివ్యప్రవాహతుల్యజవాకాంక్షియై వనప్రియకంఠ హుంకృత్యనుకరణమై ప్రకృత్యలంకారమై, అంత్యమున జీవేశ్వరైక్యతానిరూపణమై ధన్యతగాంచినది"

—శ్రీపాద గోపాలకృష్ణమూర్తి భారతి 1929 మార్చి

† ఈయన 'కవులు గాథలు'నీ 'బిందుగారబ్బాయి'అని పుస్తకాలను ప్రకటించినాడు. "ఇబ్సెన్ హామేషానిషా"అని కృష్ణాపత్రిక యీయనకొకమారు బిరుదునిచ్చింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేత దేవుడిని తల్చుకునే చిత్తశాంతి లేదని అన్యాపదేశముగా 'నిష్కాసము' అనే ఒక ఖండకావ్యము వ్రాసినాడు! దేవుడిని వెళ్ళగొట్టాడు ప్రపంచములో ఎక్కడా చోటియ్యకుండా! † కొందరు వెనకటితరములోవలెనే మంచి అభివృద్ధికి వచ్చేదినాలలో దేవుడు సన్నిధికి లాక్కున్నాడు. వాళ్ళలో ముఖ్యులు మద్దిపట్ల వెంకటరమణయ్య, జంధ్యాల శివన్నశాస్త్రి, కొంపల్లె జనార్దనరావుగారులు ముఖ్యులు. వీరిలో శివన్నశాస్త్రిగారు "సంస్కృతాంధ్రాంగ్ల హిందీ బెంగాలీ భాషాకోవిదులు" కొంపల్లె జనార్ధనరావు మంచి పండితవంశములో పుట్టిన స్ఫురద్రూపైన యువకుడు. కొంతకాలము 'ఉదయిని' అనే పత్రికనుకూడా నడిపి భాషాసేవ చేసినాడు. కాని యితడు ఒక విధమైన సులభముగా అర్థముకాని భాషను అలవడచేసుకున్నాడు! 'స్వర్ణయోగి' 'వెలుగు' మొదలైన ఏకాంకికా నాటకకర్త కూడాను. జనార్దనరావు చాలా అభివృద్ధికి రాదగినవాడు! వీళ్ళుగాక ‡ మండపాక పార్వతీశ్వరశాస్త్రిగారు చక్కని రసవత్కవిత్వము వ్రాయగలిగి తన వంశానికి పేరుతెచ్చిన ప్రతిభాశాలి! శివసాయుజ్యము పొందినాడు! చాలా దుఃఖించినాము! మిగిలినవారిలో మల్లాది వెంకట విశ్వనాథశర్మ, శీగిపి ఆంజనేయులు, భమిడిపాటి రామసోమయాజులు, నిడుమోలు కనకసుందరం, కొప్పర్తి నారాయణమూర్తి, మల్లాది చంద్రశేఖరరావు, వెంకటకాళిదాసకవులు,

---

† ఈయనవ్రాతలను మొదటినించీ చదివితే ఒక్కటి కనపడుతుంది. ఆస్తిక్యములో నించీ క్రమముగా మెట్లుదిగి నాస్తిక్యములోకి దిగినట్టు నిదర్శనాలు కనపడతై! విశ్వనాథ తాము పుటకతో తెచ్చుకున్న ఆస్తిక్యమూ, ధర్మమూ, క్రమముగా బలమౌతూ వచ్చినై! ఈవైధర్మ్యము వీళ్ళవ్రాతలలో వ్యక్తమౌతూ ఉంటుంది.

‡ భావకవి. సుజనామోదిని, సావిత్రీ సత్యవంతము, ప్రేమము, దీనచింతామణి, వెంకటరావు, కౌముది, మోసము, ఉదంకుడు, పాలవెల్లి, తేనెపట్టు, విరిసెజ్జ, మున్నగునవి యితని రచనలు; వీరితాతగారి జీవితచరిత్రకూడా వ్రాసినాడు. వేమమళ్ళ కామేశ్వరరావుగారి కెక్కువ పరిచయమున్నట్లు తెలుస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విన్నకోట వెంకటరత్నశర్మ, వెలువోలు సీతారామయ్యచౌదరి, పూరిపండా అప్పలస్వామి, తన్నీరు కృష్ణమూర్తి, అన్నంరాజు శర్మ, చిత్రావూరి కామేశ్వరరావు, తాపీధర్మారావు, పాటిబండమాధవశర్మ, దివాకర్ల వెంకటావధాన్లు మొదలైన అనేకమంది చక్కని శైలిలో ఖండకావ్యాలు వ్రాసిన వాళ్ళున్నారు.

కొందరు రాజకవులున్నారు. ఇంకా శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవ వర్మ మహారాజులుంగారు, వెంకటాద్రి రామచంద్రఅప్పారావుగార్లు, వత్సవాయి వెంకట నీలాద్రిరాజుగార్లు మొదలైనవాళ్ళున్నారు. నీలాద్రిరాజుగారు కాళిదాసుని శాకుంతలాని కొక పరివర్తనము వ్రాసినాడు. చాలా రసవంతముగా ఉన్నది. రామచంద్రి అప్పారావు గారు నిరంతరసాధన చేస్తున్న రాజకవి. " సాహిత్య సమ్రాట్టు " గారి సంగతి వెనక మనవిచేయనేచేసినాను. వీరేగాక ఇంకా అనేక సాధకులున్నారు, పేర్కొనని వారు. వీరందరూ వెనకటి సాధకుల మార్గాలనే అనుసరించినారు.

ఇక గేయాలను సాధించినవాళ్ళలో వెనకటితరములో వారు గాక పైనచెప్పిన వారిలో కొవ్వర్తి నారాయణమూర్తి♦ విన్నకోట వెంకటరత్నశర్మ, పూడిపెద్ది వెంకటరమణయ్య, జనమంచి వెంకట్రామయ్య, త్రిపురాన దొరవారు మొదలైన వారున్నారు. వీళ్లలో దొరవారు "అజవిలాప" మనేపేరుతో మంచి గీతాన్ని ఒకదాన్నీ, వెంకట్రామయ్యగారొక చక్కని జానపద గీతాన్ని "బండిచక్రము" నే

♦ "మృత్యువు లో:

"మరలివచ్చితి నిదురలెమ్మిక
మరణ మెరుగదు జీవ మెన్నడు,
మదిని నమ్ముడు రాత్రి వెడలగ
నుదయ మరుదెంచున్."

చాలా బాగున్నది. "ఎరుగదు జీవియెన్నడు" అంటే యింకా బాగుండేదేమో! శాస్త్రపోలు పోకడ కనపడుతున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేరుతోనూ వ్రాసినారు. కొందరు మారుపేర్లతో రచించినారు. 'తిరుగుబోతు" అనేపేరుతో ఒకాయన "నీతరువాత" అనేది ఒకటి వ్యావహారికములో రచించినాడు.♦ఇదిబావకుమరదలికి సంవాదరూపముగా ఉన్నది. ఇక నరహరిశెట్టి వెంకటరత్నం, సోమంచి సూర్యనారాయణ, ఏనుగు తిమ్మరాజు, జయదేవారెడ్డిగార్లు మొదలైన వారనేకులున్నారు. జయదేవారెడ్డిగారి "లవంగతల' జాన్‌లిలీ (John Lily) అనే ఒక ఆంగ్లకవి కావ్యానుకరణము. తిమ్మరాజుగారు "శివపూజ"నుగూర్చి వ్రాసినారు. ముద్దుకృష్ణగారొకనూతన వ్యక్తి యీకాలములో వ్రాసినవాళ్లలో. † ఈయనకూ నాకు 1920 సంవత్సరములో కీ॥ శే॥ సముద్రాల అప్పలాచార్యులుగారి ద్వారా పరిచయమైనది. అప్పటికి యింకా విద్యార్థిదశలోఉన్నట్టు జ్ఞాపకము! నిగూఢముగా ఉండి యీ కవితాశక్తివిజృంభించటానికి ప్రారంభిస్తున్నది. ఈ విధముగా గేయసాధకులు సాధనచేస్తువచ్చినారు. వీళ్ళకు వెనకటివాళ్ళనుగూర్చి చెప్పిన మాట లేవర్తిస్తవి! కొందరు వీళ్ళలోసామాన్య ప్రపంచములో నించీ ఔపమ్యాలనూ రూపకాలనూ గ్రహించినాగు. వెనకటి వాళ్ళల్లేనే! కవిసామర్థ్యము సామగ్రి యేరుకోవడములోనే ఉన్నది అసలు! చంద్రుడితో మొగముపోల్చడము అనాదినించీ ఉన్నదని యిత్తడిశిబ్బితోనూ, జడను సర్పముత్రో పోల్చడము అనాదిసిద్ధమని యినపగరిటెత్రోనూ,

---

♦ ఇంకో ఆయన "హాలికుడనే" పేరుతో "ఏమో" అని ఒకటి రచించినాడు

† ఈయన గీతాలు సాహితిలోకూడా కొన్ని కనపడతై! "వానాలప్ప" ఒక బాలగీతము; ఇటువంటిదే "జోలపాట" కూడా. లయకనపడుతున్న దిందులో! కొన్ని కథలుకూడ ఉన్నై; "దయ్యాలున్నాయా" అనేది మెదలైనవి.

ముద్దుకృష్ణ, 'అశోకం, అనార్కలి, టీకప్పులో తుఫాను' అనే నాటికలను వ్రాసి ప్రచురించినాడు.

నవంబరు 1932లో స్థాపించి "జ్వాల" అనే పత్రిక నడిపినాడు కొన్నిదినాలు 'ఎక్కడికి?' అనే కథలసంపుటి వ్రాసినాడుకూడా ఆ కాలములోనే 'వైతాళికులు' అనేపేరుతో నవ్యకవుల పద్యగేయసంపుటిని వెలువరించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోల్చాడనుకోండి! ఇది నవ్యతా? విపరీతనవ్యత! హాస్యముకోసము వ్రాస్తే యిట్టి కల్పనలు కావ్యోపస్కారాలు కావచ్చు! గాడేపల్లి అనంతముగారు 'హృదయపటము' నిఒక గీతమురచించినాడు. అందులో,

"కాంత! నీకై దుఃఖోదకములలోన
తడిపియుంచితి హృదయవస్త్రమ్మురమ్మ,
నీట హృదయమ్ము బరువెక్కె నీదు మృదుక
రమ్ముల హృదయమ్ము పిడిచికొమ్మ, చివికి
చినిగిపోవకమున్నె, అశేషసౌఖ్య
వీచికల నారగట్టుమో ప్రియసఖుండ!"

(కాంత! ప్రియుడా!) అని వ్రాసినాడు. గుడ్డనానపెట్టడము, పిండటము ఇది చాలాజుగుప్సాకరము. రూపకము చాలానవ్యముగా ఉందనుకున్నాడు కాని కవికుమారుడు, "హృదయమ్ము పిడిచికొమ్మ" అన్నప్పుడు జుగుప్సాకరమైన అర్థమువస్తున్నదని యెంతమాత్రము దృష్టి లేకపోయినది.♦ అందుకనే కవితాసామాగ్రి యేరుకోడములో ఉన్నది. కవిప్రతిభ! లాక్షణికు డీ సందర్భములో చెబుతూ యీ క్రిందిది స్వభావోక్తి కాదన్నాడు.

"మాహిష్మతీ పురీమధ్యే ముహురాఘ్రాయ మేదినీం,
ఏకపాదం సముద్ధృత్య శ్వామూత్రం విసృజత్యహో!"

పైగీతముసరిగా ఇట్లాగే ఉన్నది. కవిత్వము సులభము కావచ్చును గాని భావోదాత్తతకొరవకూడదు! ఇటీవల వ్రాతలన్నిటిలో ఛందస్సాంకర్యాది వెనకచెప్పిన కొన్నిలక్షణాలున్నై. యస్. జి. ఆచార్యగారు తమ అసమచ్ఛందస్సులో వ్రాస్తూనేఉన్నాడు. మరిచినాను, ఈకాలములోకూడా పాపినేని వెంకటేశ్వర రావు గారనే ఆయన భావగద్యము వ్రాయటానికి యత్నించినాడు.

♦ ఎటువంటి జారిణీకూడా యిట్లా బహిరంగముగా మాట్లాడదు. క్రిందటి తరములో ఇంగ్లాండు ఆస్థానకవి ఆల్‌ఫ్రెడ్ ఆస్టిన్ (Alfred Austin):

"Poetry is the transfiguration of life, on imaginative representa ion of whatever men perceive, feel, think, or do."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

" కోయిలా! నన్ను పరిహసించెదవేల? తియ్యమామిడిచివురుజొంపములయందు గూరుచుంటివనియా! లాలిపాటలపై తేలిపోవుచుంటివనియా! విశ్వకుమారిని మేలు కొల్పుచుంటివనియా? పరిసిహించిన పరిహసింతువుగాక! నాకేమి యడుకు".

దీన్ని పరీక్షించుట చదువరులకే వదులుతున్నాను. "కోయిల" అనేకులకు—అనగా దాదాపు సగముమంది కవికుమారులకు—గానవస్తువైనది. ఏవో కొన్నితప్ప అన్నీ చాలా పేలవముగా ఉన్నై! కోయిల పేరెత్తగానే కవులమౌతామని కొందరు భ్రమపడ్డారు! చిత్త సంస్కారము లన్నిటికంటె ముఖ్యము. ఎరువుసొమ్మువలె దాన్ని తెచ్చి పెట్టుకుంటే వెంటనే స్వభావ విరుద్ధముగా కనపడుతుంది!

కథను ఎత్తుకుంటే చాలామంది సాధకులు కనిపిస్తారు. ఇక్కడ వెనకటితరములోవలెనే భాష బహుళముగా వ్యావహారికమే వ్రాసినారు. కొందరు, కొత్తపల్లి సూర్యారావుగారివంటి మడికట్టుకున్న వాళ్ళుకూడా లేకపోలేదు. వేలూరి వంటివాళ్ళు అటూయిటూకూడా ఉన్నారు. ఈయన కథలలో కొంచెము బిరుసుదనము కనపడుతుంది. కాని పండిత కథకులలో ఒకడు. ఈయన చిత్తపరిణామాన్ని అనుపూర్విగా పరీక్షించడం ఒక గొప్ప కార్యము! ఈకథకులలో కొందరు వెనకటివాళ్లు కనపడుతున్నారు. మునిమాణిక్యం మొక్కపాట్లతో సమానమైన ఒకవ్యక్తి యీకాలములో బయటపడ్డాడు. భమిడిపాటి కామేశ్వరరావుగారి కథాకథనం ఒక విశిష్టమార్గము. అందులో మంచిప్రకృతి పరిశీలన, చక్కని వ్యావహారికం, హృదయరంజకమైన హాస్యము ఉంటై. ఈయన కథలు భాషకు అలంకారాలు! వెనకటి వాళ్ళలో వేదుల "అనితమ్మ" అని ఒక చక్కని కథను వ్రాసినాడు. వీరేగాక విశ్వనాథ పద్యాలలో ఎట్లా విజృంభించినాడో కథలలోకూడా అట్లాగే విజృంభించినాడు. కొన్ని ప్రత్యేకతలు చూపినాడు. "తస్మాత్! నగలమీద ఆమె నిరాదరణ" అన్నాడొక్కచోట! ఈయనయెప్పుడూ భావ, శీల వైవిధ్యముగల పాత్రలను చిత్రించటములో చాలా సమర్థుడు. ఈకాలములోనే 'ఏకవీర' రచించినాడు. ఎల్లప్పుడూ నైతికాదర్శముముందు చుక్కాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వలెనడుస్తూఉంటుంది. "తిరోధాన"మనేఒక కథలో ఎంత ఐహికము లో దిగిపోతే అంత ఆముష్మికానికి దూరమౌతామనే నీతి చక్కగా పోషించినాడు. భమిడిపాటి రామసోమయాజులు, వెంపటి నాగభూషణం (1909), బులుసు వెంకటరమణయ్య, సోమయాజుల వెంకటరామమూర్తి, గోపరాజురాజన్న, మల్లాది రామకృష్ణశాస్త్రి (1906)గార్లు చక్కని శైలిలో ప్రకృతిసిద్ధముగా కథలను రచించినారు. మాడపాటి హనుమంతరావుగా†రీకాలములో 'ప్రేంచెందు' హిందీ కథలను కొన్నిటిని పరివర్తనము చేసినాడు. వాటిలో 'ఇక కావలసిన దేమి' అనేది ఒకటి. చింతా శంకరదీక్షితులనే పేరుతో కొన్నికథ లున్నై! చింతా భీమశంకరం, దీక్షితులుగార్లూ కలిసి యీ సమిష్టి నామం గ్రహించినారట! ఈ భీమశంకరంగారు*కూడా సారస్వతసేవ చేసినవాడే!

ఈ పై మార్గాలలో స్త్రీలుకూడా కొందరు సాధన చెయ్య డానికి పూనుకున్నారు. వారిలో 'అమల'అనే పేరుతో "విషాదగీతి" అని ఒక ఆమె గీతము వ్రాసింది! (అమల అంటే నేను స్త్రీ అను కున్నాను.)టి. సరస్వతిగారు 'సందేశమ' నీ, ద్రోణంరాజు లక్ష్మి బాయమ్మగారు అప్పట్లో చనిపోయిన మాగంటి అన్నపూర్ణాదేవి పైన 'స్మృతి' అనీ, కవితిలక కాంచనపల్లి కనకమ్మగారు "శ్రీరామ స్తవము''న్నూ, వాడ్రేవు రంగనాయకమ్మగారు 'వైరాగోద్యయమ'నీ రాజేశ్వరిగారు 'ధర్మపత్ని'అనీ, యీ విధ ముగా కొందరు చక్కని హృదయంగమమైన ఖండకావ్యాలను రచి యించినారు. ♦కథలు వ్రాసినవాళ్ళలో గుమ్మడిదల దుర్గాబా

---

† వీరు హైద్రాబాదు నివాసి! సాంఘికముగా, రాజకీయముగా, వైజ్ఞానిక ముగా, జాతి నభివృద్ధిలోకి తీసుకురావలె ననే ఆదర్శానికి జన్మ ధారపోసిన వ్యక్తి!

* స్కూళ్ళ యినస్పెక్టరుగా ఉండి 1940 లో కైలాసవాసి అయినాడట. మొందటిసాహిత్రీ సంచికలలో "మారుతి'' అనేపేరుతో, వ్రాసింది దీక్షితులుగారని సభా పతి అన్నారు.

♦ వెనకటి తరములో మొసలికంటి రామబాయమ్మగారు సాహితిలో 'హృదయ వీణ'నీ 'యేడ్వవలదమ్మ పసికూన యెల్లవేళ'అనీ కొన్నిఖండకావ్యాలు వ్రాసినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యమ్మగారు కూడా యెన్నదగింది! ఈమె 'పశ్చాత్తాపం' అనే ఒక నీతిదాయకమైన కథ వ్రాసింది. తుదకు కథలో నాయికకు పశ్చాత్తాపము కలిగి భర్త కాళ్ళమీదపడి క్షమించమని వేడుకుంటుంది! ఆధునిక యువకులకు కొందరికి చాలా నీతిదాయకము. ఈకాలములోనే మద్రాసులో ఉన్న కేసరి కుటీరం స్థాపకుడైన కె. యన్. కేసరిగారు 'గృహలక్ష్మి' అనే ఒక మాసపత్రిక స్త్రీలకోసము పెట్టి నడుపుతున్నాడు. యుద్ధకాలంలో ఇది ఆగిపోయింది. గుమ్మడిదల దుర్గాబాయమ్మగారు 'ఆంధ్రమహిళ' అనే పత్రిక పెట్టి స్త్రీలకై సేవ చేయడానికి పూనుకున్నది. నవ్యమార్గాలలో సాధనచేస్తున్న స్త్రీలు చాలామంది దానిలో వ్రాయడము మొదలుపెట్టినందుచేత భారతిలో వ్రాసే స్త్రీలసంఖ్య తక్కువైంది!

జూలూరి తులశమ్మగారు 'ఋతుమాల' ఆంధ్రసర్వస్వములో వ్రాసింది. కొందరు యువకులు గురజాడ అప్పారావుగారి కన్యాశుల్క మార్గాన్ని అవలంబించిన వాళ్ళున్నారు. వాళ్ళల్లో కొల్లూరు ధర్మారాయకవి "ప్రాక్టికల్ కవిత్వము"ని అప్పారావుగారి గిరీశాన్నే ఉల్లేఖిస్తూ వ్రాసినాడు! వెంపటి పురుషోత్తం "భాగ్యరేఖ" అనేదొకటి వ్రాసినారు. కాని అప్పారావుగారి పటిమ రాలేదనే చెప్పవలె! ఏవో మాటలను కలిపి నవ్వుపుట్టించడమా అప్పారావుగారి ఆదర్శం? పెమ్మరాజు లక్ష్మీపతి అనే ఆయన 'బార్డోలీ విజయ'మనే పేరుతో అప్పుడక్కడ జరిగే విజయవంతమైన ఒక సన్నివేశాన్నిగూర్చి పాడినాడు. 'వీరమ్మ పేరంటాలు' అనే ఒక వీరగాథను ఉన్నవ లక్ష్మీనారాయణగారు చక్కనిజానపద వ్యావహారికములో రచించినాడు. ఈయన పేరెత్తితే 'మాలపల్లి' జ్ఞాపకమొస్తుంది. ఈ "మాలపల్లి" అనేది ఒక అద్భుతమైన నవల. ఈ కాలానికి ఇదే ఉత్తమమైన నవల అని చెప్పవలె. దీన్ని ఈయన జైల్లో ఉండగా వ్రాసినాడు. బైటికొచ్చి ప్రచురించినాడు. ఇందులోసామ్యవాదంఉన్నదని వెంటనే సర్కారువారు దానిమీద ఆంక్ష పెట్టినారు. తర్వాత కొన్ని సంవత్సరాలకు పునర్ముద్రితమైనది. ఈయనవ్రాసిన యేగ్రంథములోనైనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రాభిమానము పొంగి పొర్లుతూఉంటుంది! ఈయన సారస్వతసేవే కాకుండా సాంఘిక, రాజకీయ, విద్యాసేవచేస్తున్న ధన్యజీవి. గుంటూరులో ఉన్న "శారదానికేతనము" నే సంస్థయీయన సేవకు సజీవోదాహరణము! ఈయనతో ఈయన ధర్మపత్ని లక్ష్మీబాయమ్మగారు కూడ సేవచేసి చిరస్మరణీయఅయింది! ఇద్దరూ అనేకమార్లు శ్రీ కృష్ణ జన్మస్థానానకి వెళ్ళివచ్చి పవిత్రులైనారు. ఒక కవికుమారుడు జస్టిసు పక్షాన్ని కవిత్వములోకి తెచ్చినాడు. బ్రాహ్మణులు మొదటినుంచి చేసిన, దుర్మార్గాల నన్నిటినీ గుదిగుచ్చి బుద్ధిచెప్పినాడు "అధిక్షేపం" అనే ఖండకావ్యములో. ఈయన పేరు వెలగపూడి దానయ్యచౌదరి. ఈయన కమ్మవారికి చెందినవాడు. బ్రాహ్మణనిరాస నీవిధముగా కావ్యరూపముగా వ్రాసిన కవికుమారుడు మరొకడు కానరాడు. ఈయన హృదయతాప మిందులో గోచరిస్తున్నది.

సెట్టి లక్ష్మీనరసింహంగారు గిడుగువారి శిష్యుడు. అప్పారావుగారి మార్గానుయాయి. అనేక ఖండకావ్యాలు వ్రాసినాడు. తర్వాత మానివేసినాడు. శ్రీశ్రీశ్రీ విక్రమదేవవర్మ మహారాజులుంగారికి ఆప్తమిత్రుడు. ఆయనను కృతిపతిని చేసినాడుకూడాను. ఈయున చేసినఒక గొప్పకార్యముంది. రవివర్మ చిత్రించిన సుప్రసిద్ధ చిత్రాలకు ఆంధ్రానువాదమును పద్యరూపముగా వ్రాసినాడు. "దమయంతి-హంస" 'విశ్వామిత్ర తపోభంగము' 'గంగావతరణం' మొదలైన చిత్రాలను సారస్వతములోకి తెచ్చినాడు. ఎవరైనా ఈయన



సెట్టి లక్ష్మీనరసింహం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యాలనూ, రవివర్మ చిత్రాలనూ, కలిపి అచ్చువేస్తే దేశభాషాసేవ చేసినవాళ్లౌతారు.

నాటకం:

నాటకము సంగతి రెండుముక్కలు చెప్పుకుందాము. చిన్నచిన్న నాటకాలు అనగా రెండుమూడు రంగాలుఉండేవి వదిలేస్తాను. నాటక కర్తలు సామాన్యముగా గ్రాంథికాన్నే వాడి, పాత్రోచితభాషకు ప్రాముఖ్య మిచ్చినారు. కొందరు ఇందులో బొత్తుగా పద్యాన్ని వాడనివాళ్ళున్నారు. వాడిన వాళ్ళుకూడా ఉన్నారు. సి. కామేశ్వర రావు గారనేఆయన "కుచేలుడ"ని ఒకనాటకములో గ్రాంథికాంధ్రాన్నే వాడినాడు. పింగళి నాగేంద్రరావుగారు † 'నారాజు" అనే నాటకము రసవంతముగానే రచించినాడు. అందులో అయన చ్యుతసంస్కారముకాని భాషనే ఉపయోగించినాడు * కాళ్లకూరి గోపాలరావుగారు కూడా చక్కని శైలిలో నాటకాలు వ్రాసినారు. 'వాల్మీకి" అని ఒకటీ, 'తిమ్మరుసు" అని ఒకటీ, యీరెండు చాలాబాగా ఉన్నవి! "వాల్మీకి, మన సత్త్వము ప్రధానముగాఉన్న నాటకము. వాల్మీకి యొక్క మొదటి వృత్తి, ఆయనకు నారదాదులు వచ్చి జ్ఞానము ప్రసాదించడం దానివల్ల వచ్చినమార్పు, అది వచ్చేటప్పుడు కలిగే చిత్తవికార వైవిధ్యము కుమార్తెయొక్క. పరివర్తనా, మొదలైనవి చాలా హృదయంగముగా రచించినాడు ఒక స్థలములో అనగా తండ్రియొక్క ఆకార దర్శనమైనప్పుడు చదువుతూఉంటే షేక్స్పియరు "హామ్లెట్" అనే నాటకములో దయ్యపురంగము చదువుతున్నట్టు అనుభవిస్తాము. వాల్మీకి ఆ రంగంతర్వాత పునర్జన్మను పొందినట్టుభావిస్తాడు. గోపాల

---

† ఈయన యిప్పటికీ రచనలు సాగిస్తూనే ఉన్నాడు. ఇటీవలనే 'వింధ్యరాణి' అనే ఒకటి వెలువడ్డది.

వావిలాల సోమయాజులు 'నాయకురాలు' అనే నాటకాన్నీ రామనాథం 'బిచ్చకత్తె'ను, కొండముది గోపాలరాయశర్మ 'ఎదురీత'ను రచించి ప్రదర్శింప జేస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావు గారుకూడా అనేక ఖండ కావ్యాలను రచించినాడు. 'సౌందర్యమంజరి కథ' విశ్వదాత ఆదరానికి చాలా సంవత్సరాలు పాత్రుడైనాడు. దివంగతుడైనాడు. 'తిమ్మరుసు' కూడా చక్కని శైలిలో నేడుంటుంది. పాత్రలయొక్క శీలపోషణములో ఈయన మిక్కిలిదిట్ట! అనేకులవలె ఎట్లాగో మొదలెట్టి నడపడము కాకుండా, ముందే నాటకావయవాలన్నిటినీ కూర్చుకుని రచించే దీర్ఘ దర్శి. చలమచర్ల రంగాచార్యుల 'హాలికుడు' నాటకం. 'అది ఒక విశిష్టతగల యుత్కృష్టనాటకము. కవిజీవితాన్ని చిత్రించడములో ప్రథమ గ్రంథ మని చెప్పిన చాలును.

'హరిశ్చంద్ర' 'సావిత్రి', అనే పేర్లతో ఆకథలలో భావపూర్ణ వస్తుయుతాలైన తుదిభాగాలను వ్యావహారికములో రచించినాడు. కాశీ సోమయాజుల సుందరరామమూర్తిగారు అనే ఆయన. ఈయన తన ఉపోద్ఘాతములో, గ్రాంథికాంధ్రముపట్ల తమకాదరము లేకపోలేదనీ; కాని, వ్యావహారికములో వ్రాస్తే రససిద్ధికాదా అనే పరీక్షకోసము తానీ నాటకాలను రచించాననీ, శ్రీశ్రీశ్రీ జయపురము మహారాజులంగారికి చదివి వినిపించాననీ; ఆయన చాలా మెచ్చు కున్నాడనీ, అందుచేత ప్రకటిస్తున్నాననీ. వ్రాసుకున్నాడు. సహృద యులను బలవంతపెడితే వాళ్ళేమంటారు? బాగుందంటారు! తొలి పలుకుకూడా వ్రాస్తారు! శిఫారసుకూడా యిస్తారు! ఈ నాటకాలు, ప్రచారములో ఉన్న లక్ష్మీకాంతకవిగారి 'హరిశ్చంద్రం'త రస స్ఫూర్తిగాని; సచ్చిదానందశాస్త్రిగారి 'సావిత్రి' అంత ఆహ్లాదము గాని, కల్గిఉన్నవో్యా లేవో తేల్చుకోవడము చదువరులకే వదులు తున్నాను. చాలా సాహసించా డీయన! ఒక్కసంగతి చెప్పదలచి నాను. గద్యములో సరససిద్ధికాదని నాఆశయముకాదు. అట్లాగైతే పానుగంటివారిని తోసి రాజనవలసి వస్తుంది! కాని భావపూర్ణముగా హృదయమున్నపుడు పద్యము వెలువడ్డంత సులభముగా గద్యము వెలువడదు. * పద్యము భావప్రధానము గద్యము వైశద్యప్రధానము

* 'భావోద్రేకాన్ని ప్రకటించడానికి గద్యముకంటె పద్యమే ఉత్తమము' సభాపతి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాల్మీకికి "శోకం శ్లోకరూపముగా వచ్చింది." ఏసారస్వతములో నైనా చూడండి. ప్రథమగ్రంథాలు పద్యరూపముగా ఉన్నై! ఋగ్వేదము పద్యరూపము! హృద్గతమైనభావాలు పైకొచ్చేటప్పుడు ఒకవిధమైన "లయ"లోవస్తై. ఎవరైనా చనిపోయినప్పుడు వాళ్ళఆప్తులు ఏడవడ మెప్పుడైనా యీగ్రంథకర్త విన్నాడో లేదో! వినేఉంటే అందులో ఉండే "లయ"ను ఆయన తెలుసుకోలేక పోవడము చాలా విచారము. అధునికులు చాలామంది గేయములో యతిప్రాసలు"లయ" నిస్తైయని వాటిని పాటిస్తున్నారు! ప్రకృతిలోనే ఒకవిధమైన లయ అంతర్భహిర్వ్యాప్తమై ఉన్నది! కాబట్టి అసామాన్యమైన వ్యక్తితప్ప అట్టి సందర్భాలలో పాడిమాటలతో రసస్ఫూర్తి చేయలేడు! ఈయన యీసాధన యీ రెండు నాటకభాగాలతో పూర్తైనది! ఇంకా యీవిధముగా వ్రాయలేదు! బహుశః ఈయనకే తెలిసినదేమో యీ సంగతి!

జయంతి, సుజాతలు - సాహిత్యసాధన

"జయంతి" పత్రిక చాలా గొప్పగా ఉండేది. దీనిలో వ్రాసే వాళ్ళను చూస్తే వెనకటి ఉన్నవ లక్ష్మీనారాయణగారివంటివేత్తలూ, నాయని సుబ్బారావు, కృష్ణశాస్త్రి, బూర్గుల రామకృష్ణరావు గార్ల వంటి నవ్యులూ, పంచాగ్నులవారివంటి పండితులూ, భావరాజు, మల్లంపల్లి వంటి పరిశోధకులూ, కనబడతారు. వాళ్ళనుగూర్చి వెనక మనము తెలుసుకునే ఉన్నాము. పోతే ఒక్కవిషయము మాత్రము ఎక్కువగా కనపడుతుంది! విశ్వనాథ భావస్వాతంత్ర్యానికి దారి యేర్పడిందని. ఈయనలో సహజముగాఉన్న "శక్తి"క్రమంగావికసిస్తూ పూర్ణముగా స్వతంత్రంకావడానికి దగ్గరకొస్తూఉన్నదని. ఈ ఆత్మ విశ్వాసబీజాలు వెనకనే కొంచెము మనవి చేసేఉన్నాను. ఇంతేగాక యీయన "పెంకెతనం"కూడా వికసిస్తూ ఉందని కూడా తెలుస్తుంది. ఈ గుణముగొప్పకవికి సహజముగా ఉంటుంది. శ్రీనాథుడి 'పెంకెతనం' పెద్దన "పెంకెతనం", యింతకుపూర్వం నన్నయ తిక్కన్నల "పెంకె

11

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తనం" గనక పరీక్షిస్తే అది తెనుగుసాహిత్యాని కెంత ఉపకారము చేసినదీ తెలుస్తుంది. గురజాడ గిడుగువార్ల "పెంకెతనమే" రాయప్రోలు, దేవులపల్లి, వేదుల, బసవరాజు, నండూర్ల "పెంకెతనమే" తుదకు సభాపతిగారి "కనపడని పెంకెతన"మే, నవ్యసాహిత్య దోహదమైన దని వెనకటి చరిత్రవల్ల తెలుసుకున్నాము. ఇటువంటి 'పెంకెతనమే' విశ్వనాథకు వస్తున్నట్లూ వెనకటి నవ్యులందరికంటె ఈ అంశ యీయన దగ్గర యెక్కువపాలుగా ఉన్నట్టూ కూడా తెలుస్తుంది. తుదకు "మారుమూల పదాల"నుపయోగించే పద్ధతిని సాధించుకోవడమంత పెంకెతనము కూడా అలవడుతున్నదని స్పష్టపడుతున్నది. ఈ

సుజాత పత్రికాధిపతులు

"పెంకెతనం" యీయనకు అనితర సులభస్థాన మిచ్చినది. ముఖ్యకారణ మేమిటా అని ఆలోచిస్తే యీయనలో ధర్మబీజ మున్నది! ఈ ధర్మబీజమే "పెంకెతనమ"నే దుకూలము ధరించి, చుట్టూ బహుళముగా కనపడుతున్న తిరుగుబాటనే నగ్నతనుంచీ, అర్ధవస్త్రధారణాన్నుంచీ, యీయన కవిత్వాన్ని విలక్షణము చేసినది. ఈ ధర్మబీజము ఉన్న రాయప్రోలు కృతులూ విశ్వనాథవీ వెనకటి దశవర్ష కాలానికీ ఈదశ వర్షకాలానికీ, మండనాయమానాలు. మిగిలినవి యెన్నైనా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వన్నెచిన్నెలు గలిగిన దివ్యాప్సరసల వంటివి. ఇవి స్వచ్ఛప్రకృతి రూపులైన "శ్రీవాణీగిరిజల" వంటివి. మూడో రకము సానలవంటివి అసంఖ్యాకాలు *

"సుజాత" సంగతికూడా కొంచెము తెలుసుకుందాము. ఇది నిజాంరాష్ట్రములో హైద్రాబాదులో పుట్టినది. ఈ రాష్ట్రభాగానికి తెలంగాణమని పేరు. ఆంధ్ర దేశములో పుట్టిన సాహిత్యపిపాస యిక్కడికికూడా యీ దశవర్షకాలములో ఆంధ్ర దేశ భాషాభిమానాలు తలెత్తినై! "గోలకొండ" వారపత్రిక స్థాపించబడింది. కె రామాచారి అనే చిత్రకారు డగుపిస్తున్నాడు.

"సుజాత"అని ఒక చక్కని మాసపత్రికేగాక "నీలగిరి"! మొదలైనవి మరికొన్ని పుట్టి అంతరించినై! 'సుజాత' 4 సంవత్సరాలు భాషాసేవ చేసింది. ఇందులోకూడా మనము వెనక తెలుసుకున్న పేర్లవారు కొందరూ కనపడుతూనే ఉన్నారు. వెనకటి మార్గాలకంటె చెప్పుకోదగ్గ యింకా నూతనమార్గాలేమీ యిందులో కనబడటములేదు. 'సుజాత'ను తలిచేటప్పటికి ఒక్క ఆంధ్రయువకుడి పేరు జ్ఞప్తికివస్తుంది. సిరిగూరి జయరావు చక్కని ఖండకావ్యాలు వ్రాస్తూ ఉండేవాడు. *

---

* సాహితిలో ప్రణయగీతాలువ్రానే గిరికుమారుడు జయంతిలోకివచ్చినాడు.

ఇది ఇప్పటికీ అవిచ్ఛిన్నముగా జరుగుతూ దేశభాషాసేవలు చేస్తూనే ఉన్నది. చాలా సంతోషం! దీర్ఘాయువై యితోధిక సేవచేయుగాక!

* ఇంగ్లాండుపోయి సివిల్ సర్వీసు పరీక్షలో ఉత్తీర్ణుడై మధ్యరాష్ట్రాలలో కలెక్టరుద్యోగము చేస్తూ మృత్యువాత పడినాడు. నిజాం కళాశాలలో చరిత్రాచార్యుడుగా పనిచేసి విశ్రాంతి తీసికొంటున్న సిరుగూరు హనుమంతరావుగారి జయరావుగారి అన్నగారే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈకాలములో విమర్శనముచాలా పెరుగుతున్నది. నాటక రచనా, ప్రదర్శనమూ కూడా విమర్శకుల పరీక్షకులోనైనై! కవిత్వ తత్వము కూడా చర్చకు పాలైనది. 1914సంవత్సరములో రామలింగా రెడ్డిగారి గ్రంథము తర్వాత అక్కడక్కడా వ్యాసరూపముగా విమర్శకులు వ్రాయడము మొదలెట్టినారు. కాని విరివిగా సమస్త విషయాలూ చర్చించిన సమగ్ర గ్రంథము వెలువడలేదు. పురాణం సూరిశాస్త్రిగారు చాలా చిత్తసంస్కారము గల వ్యక్తి. లలితకళా సూత్రాలను బాగా జీర్ణించుకున్న విమర్శకుడు. ఈయన తానొక గృహాన్ని నిర్మించదలచి దానికి పునాదినుంచీప్లానూ, కట్టడమూ. కూడా స్వయముగా నిర్వహించుకున్న వేత్త! ఈయన మూడు విమర్శన గ్రంథాలు రచించినాడు. నాట్యంమీదా, నాటకంమీదా, "నాట్యాంబుజ నాటోత్పలాలూ" విమర్శనముమీద "విమర్శక పారిజాత"మనీ. ఇవి ఉద్గ్రంథాలు! "సంఘ సంస్కరణోపన్యాసాల"తో నిండి ఉండక, విషయమే ప్రధానముగా వ్రాసినవి! పాశ్చాత్యకవిత్వ తత్వాన్ని ఉగ్గడిస్తూ, మన దానితో సాధ్యమైనంతవరకు సమన్వయిస్తూ పోయినాడు. కాని యీయనకూడా సంస్కృతములో ఉన్న రస శాస్త్రము కొంతవరకు అచుంబిత మవడంచేత పూర్తిగా చెయ్యలేక పోయినాడు. కాని "శేషంకోపేనపూరయేత్" అనేపనిమాత్రము చెయ్యలేదు. అప్పటికాలములో ఉండే నాటకకంపెనీలు, సుప్రసిద్ధ నటులు, వాళ్ళ విశిష్టతా, మొదలైనవన్నీ చాలాబాగా చర్చించి నటకులకూడా ఒకస్థానాన్నిచ్చినాడు. నాట్యకళకు ఈపుస్తకాలవల్ల ఒకవిధమైన గౌరవము వచ్చినది. ఇవిగాక యీయన పత్రికల్లో యీ విషయాలనుగూర్చి అనేకవ్యాసాలుకూడా వ్రాస్తూండేవాడు. ఇటీవల ఈయన కీర్తిశేషుడైనాడు. * కోరాడ రామకృష్ణయ్య, రంగస్వామి సరస్వతి, పరవస్తు రామానుజస్వామి మొదలగువారు భాషా

* ఆకాలములో పింగళి కాటూర్లూ, పసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రి, కోట ఆంజనేయులు, పారుపల్లి సుబ్బారావు మొదలైనవాళ్లు చాలామంది ఈయనకు కవి నట మిత్రులుండేవాళ్ళు. నాటకవిషయాలలో సంప్రదింపులు జరుగుతూ ఉండేవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తత్వవిమర్శనచేసినారు. బాలకవి భోగరాజు నారాయణమూర్తిగారు "ఆంధ్రకవిత్వచరిత్ర"ను వ్రాసినారు*. తేకుమళ్ళ అచ్యుతరావుగారొక వాఙ్మయ చరిత్రకు పునాది వేస్తున్నాడు♦ గొల్లపూడి శ్రీరామశాస్త్రిగారు తమ నాటకరంగ గ్రంథానికి దోహదముచేస్తూ అప్పుడప్పుడూ వ్యాసాలు రచిస్తున్నాడు. నాగలింగం వెంకటేశ్వర శాస్త్రి మొదలైనవాళ్ళు విమర్శనవ్యాసాలు వ్రాస్తూ ఉండేవాళ్ళు. డాక్టరు చిలుకూరి నారాయణరావుగారీకాలములోనే తను భావి భాషాసేవకు సాధన చేసుకుంటున్నాడు. ఆంగ్లములో ద్రావిడ భాషా తత్వాన్ని గూర్చి ఒకగ్రంథముకూడా వ్రాసినాడు. చాలా విమర్శనము తోకూడి ఉన్నది అది. కోరాడ రామకృష్ణయ్యగారు మద్రాసు విశ్వవిద్యాలయ పరిశోధకులుగా నియమింపబడి, పరిశోధనకు మంచి అవకాశముకలిగి, మహాభారత కవితా విమర్శనము మొదలైన అనేక పరిశోధన గ్రథాలను రచించినాడు. పెండ్యాల వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రిగారు ప్రాచీనవాఙ్మయ పరిశోధనముచేసి, తమ పరిశోధనా ఫలాలను దేశానికందచేస్తున్నాడు. మానవల్లి, వేటూర్లు తాము పరిశోధనలో చూచిన నూతన విషయాలను దేశానికి సమర్పిస్తూనే ఉన్నారు. మల్లంపల్లి భావరాజులు తమ శాసనపరిశోధనలను చరిత్రకు సహాయము ఇస్తూనేఉన్నారు. మామిడిపూడి వెంకటరంగయ్యగారు సంస్కృతములో ఉన్న "కామందకీయ రాజనీతి"ని తెలుగులోనికి పరివర్తనము చేసినాడు. చిలుకూరు వీరభద్ర రావుగారు భారతిపుటలను తమ పరిశోధనలతో అలంకరిస్తూనే ఉన్నాడు. డాక్టరు నేలటూరు వెంకటరమణయ్యగారు తమ చరిత్ర పరిశోధనలనుచేసి చరిత్రను సత్యకథనముగా చేయటము సాగించినాడు. మిగిలిన వానికేమిగాని పెండ్యాలవారి పరిశోధన చాలా చమత్కారముగా ఉంటుంది.

♦ "విజయనగర సామ్రాజ్యాంధ్ర సారస్వతము" మీద ఇంగ్లీషులో ఒక చరిత్ర తర్వాత ప్రచురించినాడు.

'విజయనగర సామ్రాజ్యమందలి ఆంధ్రవాఙ్మయ చరిత్రమ'ని తెలుగులోను, పింగళి సూరనార్యునిమీద ఇంగ్లీషులో ఒక గ్రంథాన్ని రచించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మామూలుత్రోవకు కొంచము భిన్నముగా ఉంటుంది. ఈయన గొప్ప మేధాశాలి. చాలా గ్రంథాలను రచించినాడు. నేత్రదృష్టి కొరవడినా పరిశోధనము మానలేదు. ఆపస్తంబుడినిగూర్చి చాలా శ్రమచేసి పరిశోధించినాడు. చెప్పదలచిన విషయము కుండబద్దలు కొట్టినట్టు చెప్పెయ్యటమే కాని ఒకరికి కోపముగాని తాపముగాని వస్తుందని ఆలోచించడములేదు. ఆయనంత పరిశోధకుడికి తప్ప అంత స్వాతంత్ర్యము ఉండటము కష్టము.

"వ్యాసము" కొంచము తలయెత్తుతున్నది ముట్నూరి కృష్ణారావు,* కొలవెన్ను రామకోటేశ్వరరావు, అడివి శంకరరావు, మానవల్లి రామకృష్ణయ్య, వేటూరు ప్రభాకరశాస్త్రి, దిగవల్లి వెంకటశివరావు, బెజవాడ గోపాలరెడ్డి. వల్లూరు సూర్యనారాయణరావు ♦ తణికెళ్ళ వీరభద్రుడు, మొదలైనవారు చక్కని వివిధలక్షణ

కొమర్రాజు లక్ష్మణరావు, గిడుగు పితృపుత్రులు, కోరాడ రామకృష్ణయ్య రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, దువ్వూరి రామిరెడ్డి, నండూరు బంగారయ్య, వావిలాల సోమయాజులు, నోరినరసింహశాస్త్రి, కురుగంటి సీతారామయ్య, దువ్వూరి వెంకటరమణశాస్త్రి, ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, నిడదవోలు వెంకట్రావు, పిలకా గణపతిశాస్త్రి, కొడవటిగంటి, జమ్మలమడక మాధవరామశర్మ, జి. వి. కృష్ణరావు, పిల్లలమర్రి వేంకటహనుమంతరావు, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి, దేవరపల్లి వెంకటకృష్ణరెడ్డి, మున్నగువారు వ్యాసరచనమునకై సాధనము చేసినారు. వీని పరిణామములే అనేక వ్యాసావళులు! గిడుగువారి షష్ఠిపూర్తి సందర్భాన 'వ్యాససంగ్రహము' వచ్చింది.

వీనిలో –

"సారస్వతము, విమర్శనము, చరిత్ర, శాస్త్రము, భాష, విద్య, సంస్కృతి" ఈ విభాగాలపై వివిధవ్యాసాలువచ్చినవి.వస్తున్నవి. ఇన్నివిధాలగా కృషిఅగుపిస్తున్నా ఒకటిమాత్రం చెప్పాలి. వ్యాసాన్ని ఒక సమగ్రమైన కాళాసిద్ధి మాత్రం ఆపాదించడానికి ప్రయత్నం జరగలేదు.

* 'నవ్యాంధ్ర సారస్వతంలో 'వ్యాసం' అనేదానికి వరవడి పెట్టింది కృష్ణరావుగారి ఎడిటోరియలు' — భారతి 1986 ఏప్రిల్.

♦ వల్లూరివారి గ్రంథాలు, వారితేదీ 1866—1933

'వర్ణాశ్రమధర్మపరిణామము' 'అంతర్జాతీయధర్మశాస్త్రము' 'నానాదేశరాజ్యాంగ విధానము' "మనస్స్వాతంత్ర్యము" "స్వీయచరిత్ర"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లక్షితాలైన వ్యాసాలను రచించి యీ విధమైన సాధనకు మార్గదర్శకులైనారు. ఇవిగాక యితర శాస్త్ర వాఙ్మయము కూడా విరివిగా పెరగడము సాగినది.

కొందరు యితరభాషల్లో వృద్ధిపొందుతున్న బాలవాఙ్మయము చూసి అటువంటిది మనభాషలో లేకపోవడమువల్ల చింతించి ఆలోటు తీర్చడానికి కృషిసల్పటము మొదలుపెట్టినారు. గురజాడ అప్పారావు గారే యీ విషయములో కూడా మార్గదర్శి. *ఈపథమును గ్రహించి అనేకులు చిన్నపిల్లలకొరకు గేయాదులను రచించినారు. చింతాదీక్షితులుగారీ విధమైన గేయాలుచాలా వ్రాసినాడు. గరిమెళ్ళసోమన్నగారీ విధమైన దసరాపద్యములు పిల్లలకు విజ్ఞానదాయకములుగా రచించినాడు ♦ కూచి నరసింహంగారీవిధమైనకృషి చేసినందుకు ప్రశంసనీయులు. ఈ విషయంగూర్చి మళ్లీ చెప్పటకునే అవకాశము వస్తుంది.

---

* పిల్లలకొరకు "మిణుగురుల" నేచక్కని చిన్నిచిన్ని గేయాలను రచించినాడు.

♦ శేషాచార్యులుగారనే ఆయన 1904, 5 ప్రాంతంలో బెజవాడస్కూలులో మేష్టరుగా ఉండి యిటువంటి బాలవాఙ్మయముకొంత రచించినట్టు జ్ఞాపకము.

చింతాదీక్షితులు, కవికొండల వెంకట్రావు ఓకుమళ్ళ కామేశ్వరావు మొదలైన వారు ఈవర్గానికి దోహదం చేసినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

1931 తర్వాత నవ్యసాహిత్యసాధన

4

కాలపరివర్తనము: స్వభావము

వెనకటి దశవర్ష కాలారంభములో ఎట్లాగైతే రాజకీయాందోళనతో ప్రారంభించామో అట్లాగే యిప్పుడుగూడా ప్రారంభించినాము. 1931 సంవత్సరములో రెండో సత్యాగ్రహ సమరము ప్రారంభమైనది. మళ్ళీ నాయకులంతా జైళ్ళలోకి వెళ్ళారు. దేశము గందరగోళముతో నిండిఉంది. ఈ కాలములో వెనుకటివలె ఉత్సాహము కల్గచెయ్యడము అవసరమంతగా లేకపోవటముచేత వెనకటి దేశీయగీతాలే వినియోగించినవి! కవుల కంఠము వినపడకపోవడానికిదొక కారణము. ఈ రెండో సమరము గట్టిగింజలనూ తాలునూ వేరుచేసింది. గట్టిగింజలు నిలిచినై! తాలు గాలికెగిరిపోయినది. నవ్యకవులలో చాలామంది తమ ప్రణయములోనూ, ప్రకృతివర్ణనలలోనూ యింకా యితరాంశాలలోనూ, మునిగిపోయి దేశాన్ని మరచిపోయినారు. కొద్దిమంది మాత్రము ఆంధ్రరాష్ట్రమంటే ఉద్రేకము కలగచెయ్యడానికి ప్రయత్నించటము మొదలుపెట్టినారు. శ్రీపాదసుబ్రహ్మణ్యశాస్త్రిగారి వంటి వాళ్ళు కాంగ్రెసునూ, దేశము గౌరవిస్తున్న నాయకులనూకూడా విమర్శిస్తూ, ఆంధ్రరాష్ట్రముమీద దృష్టిలేని ఆంధ్రనాయకులను దూషించడానికి వెనుదియ్యకుండా యిష్టము వచ్చినట్లు వ్రాయడము ప్రారంభించినారు. యువకులలో కొందరుకూడా యీ చిత్తవృత్తిని గ్రహించిన వాళ్ళున్నారు. ద్వితీయ సత్యాగ్రహ సమరానికి పరిణామముగా గాంధీ-ఇర్విను ఒడంబడిక జరిగి జైళ్ళలో ఉన్న వారంతా బయటికి వచ్చినారు. బయటికొచ్చిన వారిలో సారస్వతప్రియులు, పత్రికలకు రచయితలుగానో, చరిత్రగ్రంథకర్తలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గానో, ఇన్స్యూరెన్సు ఏజెంట్లగానో, వర్తకులుగానో పొట్టపోసుకోటము మొదలుపెట్టినారు. ఏమిచేస్తారు మరి? ‘శరీరమాద్యం ఖలు ధర్మసాధనం’ అని ఆర్యోక్తి! కొంతమంది వ్యక్తులకోసము కొన్ని యిన్సూరెన్సు కంపెనీలే స్థాపింపబడ్డవి. ధనమూ, పలుకుబడీ, అదృష్టమూ, ఉన్న వాళ్ళు నెగ్గుతునే ఉన్నారు. కొందఱు న్యాయవాదులుగా మళ్ళీ చదివి పరీక్షలై ప్రాక్టీసుచెయ్యటము మొదలు పెట్టినారు. రెండు సత్యాగ్రహసమరాల ఫలముగా దేశములో ఉత్సాహము క్షీణించినది. జైళ్ళలోకి వెళ్ళి వచ్చినవాళ్ళంతా విశ్రాంతిని కోరినారు. ఇంతలో మళ్ళీ శాసనసభలకు వెళ్ళాలనే పక్షము ప్రబలినది. అందరికీ మళ్ళీ చేతినిండా పని దొరికినది. బుద్ధి ప్రతిభగల వాళ్ళకు వానిని చూపించే అవకాశము వచ్చినది. దేశములో కాంగ్రెసుకే పలుకుబడి ఉండటంచేత ఓట్లు అధికముగా కాంగ్రెసు అభ్యర్థులకే వచ్చినవి. జిల్లాబోర్డ్లు, మ్యునిసిపాలిటీలు, శాసనసభలు ఖద్దరువాలాలతో నిండిపోయినవి! వెనకటి కులకక్షల కుళ్ళంతా ఖద్దరుచాటున ప్రబలటము మొదలుపెట్టినది. నిజమైన త్యాగము చేసినవాళ్ళు ఎక్కడైనా ఆశ్రమాలలోనో, జాతీయ స్కూళ్ళలోనో తలదాచుకోవలసి వచ్చినది. మళ్లీ అవే జస్టిసు సూత్రాలు, అవే బ్రాహ్మణ బ్రాహ్మణేతరకక్షలు! పాతసారాయే! సీసాలు మాత్రము క్రొత్తవి! ఈకాలములో కాంగ్రెసువారి పరిపాలనను గూర్చి యెంత తక్కువచెబితే అంత మంచిది. ఈప్రకారముగా యిప్పటికీ రాజకీయ వాతావరణ మిట్లాగేఉంది. కాంగ్రెసు అధికారము వల్ల వచ్చిన పరిణామము ఏమిటంటే దేశములో వెనకటికంటె కులకక్షలూ, పరస్పర వైరమూ ఎక్కువైనది. తుదకు కాంగ్రెసులోనే అంతఃకలహాలు ప్రబలినవి! వాటితోనే ఇప్పటికీ వాతావరణము నిండి ఉన్నది. ఇంతలో యుద్ధము వచ్చినది! కాంగ్రెసు మంత్రివర్గాలు రాజీనామా నిచ్చినై! కాంగ్రెసు ప్రభుత్వంవల్ల దేశములో గొప్పగా చెప్పుకోతగ్గ విశేషాలేమీ కలుగలేదు. విశ్వవిద్యాలయము మరొక కొందరు వ్యక్తులకు రంగస్థలమైనది. ఈమధ్య ఆర్థికదుస్థితి వచ్చి మళ్ళీకొంచెం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశం రెక్కొన్నది. ఇప్పుడు మళ్ళీ అంతరాత్మను నమ్ముకున్న వాళ్ళకు తావు చాలాతక్కువగా ఉన్నది. సినిమారంగము వచ్చి కొందరుకవులకూ, సంస్కర్తలకూ, పెద్దమనుష్యులకూ, పని కల్పించినది. ఖద్దరు కట్టుకునేవారూ, క్రాపింగు దువ్వుకునేవారూ, ధోవతిజుబ్బాలూ మాత్రమే తొడుక్కునేవారు, 35 వత్సరాలకు లోపలవయస్సుఉన్న వారిలో ప్రతి సినిమాచిత్రానికీ వెళ్ళనివాళ్ళు చాలా అరుదు. కాఫీ హోటళ్ళూ, చుట్ట బీడి సిగరెట్టు ఖిల్లీదుకాణాలూ, రైల్వేలూ, సినిమాలూ వీటికిమాత్రము నిత్యకల్యాణము పచ్చతోరణము. వినోదినీ, ఢంకా, మొదలైన అణా బేడ పత్రికలకున్న ప్రచారము ఇతర వాటికిలేదు. ప్రజామిత్ర ఎలక్షన్ల కోసముపుట్టి, సినీమాలతో బ్రతుకుతున్నది. జనవాణికూడా యెలక్షన్‌లలోపుట్టి నశించింది. రాజకీయం హెచ్చుతగ్గులతో రాజకీయపత్రికలకు పలుకుబడి హెచ్చుతగ్గులుగా ఉంటుంది. ఇక నవ్యసాహిత్యంకోసం పుట్టిన "వైశాఖి, సఖి, ఉదయని, చంద్రిక" మొదలైన పత్రికలు కొన్నాళ్ళు నడిచి అంతరించినై! ఉత్సాహవంతులకు ద్రవ్యములేదు! ఉత్సాహము లేనివాళ్ళదగ్గిర ఉండి లాభములేదు! కాని దేశానికి యథాశక్తిగా, ఏదోఒక శాఖలో సేవచేయాలనే ఆశ చాలమంది యువకులలోఉంది. నాట్యములో అభిరుచి ఉన్నవాళ్ళు దానిలో ఏదోఒకపని చేయడం మొదలుపెట్టినారు. కవికుమారులు ఏవో తమకు తోచిన వెర్రోమొర్రో వేసుకునే పత్రికలకు పంపుతున్నారు. కథకులు ఏదోకథలు వ్రాస్తున్నారు. సభలుజరిపి వాటిల్లో మాట్లాడి కొందరు బులపాటం తీర్చుకుంటున్నారు. పత్రికలలో తమ పేర్లచ్చౌతున్నవని కొందరు సంతోషిస్తున్నారు. కొందరు వ్రాతగాండ్లు అన్యోన్యాభినంద నాలతో వారివ్రాతలను వీరూ, వీరివ్రాతలను వారూ మెచ్చుకుంటూ కాలము గడుపుకుంటున్నారు. కొందరుపెద్దలు తామెప్పుడో అర్జించిన కీర్తితో నర్తకము జరుపుకుంటున్నారు. కొందరు ఆంధ్రరాష్ట్రము కోసము ఎంతైనా త్యాగంచేస్తామని ప్రగల్భాలు కొడుతున్నారు. కొందరు కాంగ్రెసును విమర్శించడంతో తృప్తిపొందుతున్నారు. కొందరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అసలు తమరెవ్వరో మరిచిపోయి ఒదులు లాగులు వేసుకుని చాలా గొప్ప విజ్ఞానవంతులమని గప్పాలుకొట్టుకుంటూ, కాఫీహొటాళ్ళకూ సినిమాలకూ పోతూ, ఎట్లా ద్రవ్యం తెస్తున్నారో తెలియకుండా సంచరిస్తూన్నారు. బిటిపిండియాలో ఎక్కడ ఉద్యోగాలు లభించక పోవడంచేత, లభించేచోట్లకు దూరమను కోకుండాపోతూ నేడున్నారు. రైళ్లుపట్టకుండా ప్రయాణీకులు! సీజనుజోన్ టిక్కెట్లుపెట్టి రైల్వే కంపెనీలు ద్రవ్యము నార్జిస్తున్నై! కాఫీహొటాళ్ళలో ఖాళీ కుర్చీలుండటంలేదు. ప్రయాణాలు చెయ్యటం ఒక ఫాషనై పోయింది! బస్సుల్లో చోటే దొరకటంలేదు. ఎక్కడచూసినా పిపీలికాదిబ్రహ్మ పర్యంతం చర్చలే! రైళ్ళల్లోవింటే అంతర్గామిమము దగ్గరనుంచి అంతర్జాతీయముదాకా చర్చలే! ఎవ్వళ్ళకూ ఎవ్వళ్ళయెడలా యెట్టి భక్తిశ్రద్ధలూ కనపడటములేదు. స్కూళ్ళూ కాలేజీలూ యెన్ని కొత్తవిపెట్టినా చాలడంలేదు. గ్రాడ్యుయేట్లసంఖ్య నానాటికీ హెచ్చుతున్నది. ఉద్యోగాలు దొరకక నిరుద్యోగపిశాచము దేశమంతా ఆవరించినది. యువతీ యువకులు పెండ్లంటే భయపడుతున్నారు. స్త్రీపురుషుల కట్టు, బొట్టు, జుట్టు మొదలైనవాట్లో చెప్పటానికి వీల్లేని మార్పు లొస్తున్నవి! వానికి సినిమా కంపెనీలు ఫ్యాషన్లు దిద్దుతున్నవి. కూర కొనుక్కోడమైనా మానివేసి ఫేసుపౌడరు వేసు

"A number of factors such as the dis-organisation brought about by the last war, economic conditions favouring late marriages The passion for self-expression, weakened parental control, inadequate sex-education, Fruedian psychology, and the knowledge of the methods for birth-control which saves us from the fear of natural Consequences, have brought about a laxity in standards."

"Economic independence with freedom from the ties of marriage and the responsibilities of motherhood is the ambition of many a young woman of the growing Smart Set"

"Kalki" Sir Radhakrishnan.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని సినీమాకు వెళ్ళడము ప్రబలిపోయినది !* గ్రంథకర్తలకు అచ్చు కర్చులు గిట్టడములేదు. పుస్తకాల్లో సగముస్థలం కాళీయే ! ప్రతివాడు ఏదోపనిఉన్నట్టు పిలిస్తే పలకకుండా నడుస్తూఉన్నాడు ! మోటర్లు మేఘాలమీద పోతున్నై ! ప్రజలు ఊరికే యిటూఅటూ కదులుతూ ఉంటారు. కారణమేమిటంటే చెప్పరు ! కొద్దివాళ్ళకూ గొప్ప వాండ్లకూ వాళ్ళకు తగినట్టు అప్పులు ! ప్రతివాడు ఆదాయానికిమించి జీవిస్తున్నాడు. సమయమొచ్చినప్పుడు అవసరమైన దానికంటే యెక్కువ ఖర్చుచేస్తున్నాడు. బంగారము ప్రియమవడం చేతా, కొత్తసొమ్ములమీద బుద్ధిపోవడముచేతా, చెంబమ్మి కంచము కంచమమ్మి చెంబు చేయించి పనివాళ్లకుపని కల్పిస్తున్నారు! దేశములో ఆర్థిక దుస్థితి -యెంత యెక్కువగా ఉందో అంత బ్యాంకుల సంఖ్య యెక్కువైంది. ప్రతివాడూ యితరుల ద్రవ్యము వాడుకుందామనే ! కొన్ని బ్యాంకులు, డైరెక్టర్లు ద్రవ్యము ఇష్టమువచ్చినట్లు వాడుకోవడం చేత దివాలాలుకూడా తీసినై ! కంపెనీల సంఖ్య యెక్కువైంది !టీ, కాఫీ, కంపెనీలు ఆవస్తువులకు ప్రచారము ఎక్కువ చెయ్యడానికి డిపార్టుమెంట్లు స్థాపించినారు ! వాటిని త్రాగని స్త్రీ పురుషుల సంఖ్య చాలా తక్కువ. ఇన్స్యూరెన్సు యేజెంట్లు ప్రజలమీద దయచూపి తమ ప్రచారము చేస్తున్నారు ! సనాతనులను చూస్తే సంస్కార చికీర్షువులకు గిట్టదు ! వారిసిచూస్తే వీరికి అసహ్యము ! శారదా చట్టమువచ్చినా కట్నాలు తగ్గలేదు ! ఎంత చదువెక్కువైతే అంత యెక్కువ మొత్తం! యిటువంటి సంగతులు చెప్పటానికి సిగ్గువేస్తుంది! విజ్ఞానానికి ఫలము నేపథ్యాదికముకాదనీ, హృదయ వికాసమనీ యెవ్వరూ గ్రహించడములేదు. అన్నిటికేమిగాని ఒక్కటిమాత్రము గర్హించ వలసిన విషయము. తుచ్ఛకామానికి (sex) ప్రచారము

---

* ప్రజలలో కళాప్రీతి యెక్కువై పోయినది ! కాని ఆత్మవికాసానికి సంబంధించినదే కళ అని మాత్రము ఎవ్వరికీ తోచటములేదు !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా హెచ్చినది. * దానికి కొన్ని పత్రికలూ కొందరు వ్యక్తులూ ప్రచారము చేస్తున్నారు. ప్రతిపత్రిక ముఖపత్రమూ స్త్రీ చిత్ర సంకలితమే! అందులో కొన్ని అశ్లీలపూరితాలు. ప్రతిసినీమా ప్రకటన స్త్రీ పురుష ప్రేమనటన సమన్వితమే! బట్టలమీద బొమ్మలు కూడా యిటువంటివే! పత్రికల్లో వేసేకథల్లో ముప్పాతికవాటికి యిదే వస్తువు! అదీ న్యాయమైన భార్యాభర్తృ ప్రణయము కాదు. సినీమా చిత్రాలు కూడా దీనికి దోహదము చేస్తున్నవి! ఈవిషయములో సంగతులన్నీ తలుచుకొంటే చాలా జుగుప్సాకరముగా ఉంటుంది. యువతీ యువకుల హృదయక్షేత్రాలు పాలినాలైపోయిన తర్వాత జాతిశీలము భద్రముగా ఉంటుందా? ♦ ఈ విషయము పిన్నలూ, పెద్దలూ, ఆలోచించవలసిఉన్నది. మహర్షులూ, ప్రవక్తలూ, చాలా ఎక్కువై పోయినారు. తన్మతాలు సులభమోక్షసాధకాలుగా కన

---

* 'నేటి మన (సినిమా) చిత్రములలో అవినీతి ప్రచారము తలయెత్తుచున్నది. ఇది సంఘమునకు విషకీటకము వంటిది. దానిని పెరుగకుండ అణచివేయు బాధ్యత చిత్రదర్శకులమీద నున్నది. ధనార్జనము మాత్రమే ప్రధానముగ భావించి పామరజన పూరితమైన మన ప్రస్తుత సంఘమునకు ప్రదర్శించుటకై అవినీతి ప్రచార చిత్రముల నిర్మించుట మిక్కిలి హేయము, గర్హ్యము, నీతిబాహ్యము.'

— ఆంధ్రపత్రిక: 25-10-49 చిట్టా రామకృష్ణారావు

"Looseness (of sexual life) is commended in good fiction and accepted in high socie y................ Many 'sin' not so much out of fashion, as owing to a feeling that a married woman ought to have lovers. Sexual promiscruity is getting to be regarded as a social duty." (Kalki)

♦ 'ప్రతిభ' యేమంటున్నదో చూడండి :—

మనదేశంలో యిప్పుడు పత్రికల సంఖ్యావిషయంలో ఏమీ కొదువలేదుగాని, అవి నిర్వహిస్తున్న పనిమాత్రం యేమీ తృప్తికరంగాలేదు. కథలకు వస్తువు శృంగార విషయమొక్కటే అనీ, హాస్యానికల్లా మూలము స్త్రీలజీవితము అవినీతికరముగా ఉన్నట్లు నిరూపించి అతివిస్తారముగా అసభ్యవర్ణన చేయడమనీ, యీ మొదలైన అభిప్రాయాలు యిప్పటి చిల్లర (కాదుగొప్ప) రచయితలల్లో వ్యాపించియున్నవి. జుగుప్సా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడడముచేత అనుయాయులు చాలా హెచ్చుగా చేరుతున్నారు సన్యాసులు ఆశ్రమాలను స్థాపించడమెక్కువైనది! భక్తిసిద్ధాంతాలకు ప్రచారము చాలా హెచ్చినది. సుఖసాధనాలు మనుష్యుల చిత్తాలను ఆకర్షిస్తున్నవి. సుఖమే పరమావధిగా పరిగణింపబడుతున్నది. రాజకీయములో సామ్యవాదము హెచ్చుమందికి నచ్చుతున్నది. ఒక వైపున కొందరు పేదవారిపైనా, కర్షక కార్మికులపైనా సానుభూతి చూపుతూ ఉంటే, మరికొందరు కేవల దైహిక మానసిక సౌఖ్యము కోసము యత్నిస్తున్నారు. క్రికెట్ టెన్నిసుపందెమంటే రైలుఛార్జియెంతైనా వెళ్ళవలసినదే! ప్రతిఫిల్ము తప్పక చూడవలసినదే! భరతనాట్యమూ, కథాకాళీ, అయితే తెలియకపోయినా తలలూచవలసినదే! ద్రవ్యము లేకపోయినా ఇతరుల ద్రవ్యముతోనైనా టీకప్పు చప్పరించవలసినదే! సిగరెట్టు, పఫ్ పీల్చవలసినదే! కొందరి పాండిత్యమిందులో క్యాటలాగు పాండిత్యము! సంభాషణ చేస్తూ చేస్తూ, తాజా క్యాటలాగులోనించీ సేకరించిన ఒక పుస్తకము పేరు విసరి, "యిదిచదివావా?" అనడమూ-యెదటివాణ్ణి డంగుచేయడమూ! మాటలలో ఒక దానికీ యింకొక దానికీ సంధర్భము లేకుండా మాట్లాడి చాలా గొప్పవాళ్ళమను కొనడము!* ఈప్రకారముగా ఉన్న సంఘము సారస్వతములో ప్రతిబింబిస్తూనే ఉన్నది ఎంత ప్రతిబింబిస్తున్నా కొందరు వ్యక్తులు ధృవనక్షత్రాలవలె త్రోవ చూపిస్తూనే ఉన్నారు. వారికి దేశమంతా కృతజ్ఞముగా ఉండవలె.

కరమైన వ్రాతలూ, వాటి కనుగుణముగా ఉండే చిత్రపటములూ ప్రకటిస్తూఉన్న పత్రికలు చెలామణీ అవుతూ ఉండటము విషాదకరముగా ఉన్నదనీ, ఇట్టి వాఙ్మయమూ చిత్రలేఖనమూ అరిష్టదాయకములనీ, స్త్రీలవిషయమై వ్రాసేటప్పుడు, భ్రాతృభావమూ, ఉత్కృష్టప్రేమభావమూ, మనసులోపెట్టుకుని వ్రాయవలెననీ గాంధీజీ సెలవిచ్చినారు"

ఈకాలములో ఆటలమీదా, పాటలమీదా, నాట్యముమీదా యిష్టమే కాకుండా సులభముగా ధనార్జనచేసేమార్గాలు వెతకడంకూడా ఒకటికల్గింది యువకచిత్తవృత్తుల్లో. అందుకని అనేకులు "cross word puzzles" "solve" చెయ్యడము మొదలెట్టినారు. ఇది సాహిత్యములోనికి కూడా యెక్కినది!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాహిత్యస్థితి :

ఈ దశవర్షాకాలములో జరుగుతున్న సాధన యింత అని చెప్పటానికి వీలులేదు! అచ్చవుతున్న పుస్తకాలూ, ప్రచురింపబడుతున్న పత్రికలూచూస్తే విషయవైవిధ్యము చెప్పనలవికాదు. కాని ఖండాంతరాలలో శాస్త్రాలన్నీ అపారముగా పెరిగిపోతున్నవి. వాటిమీదఅసంఖ్యాకాలైన గ్రంథాలు పుడుతున్నవి! మనము ఈ **విషయములో** యింకాచెయ్యవలసినపని చాలాఉన్నది. ఇందులో మనభాషాకుమారులు స్వతంత్రులుగా ఉండటానికి వీలులేదు. తప్పక ఇతరభాషలలో గ్రంథా లనువదించవలసినదే! అందులోపరిభాషది ఒక గొప్పచిక్కు. ఇప్పుడు ప్రచురిస్తున్నవి స్కూళ్ళలో ఉపయోగాని కనుకూలించేవే గాని ఉద్గ్రంథానువాదం ఒకటైనా బయలుదేరలేదు. శాస్త్రపాండిత్యము కలిగి, భాషాజ్ఞానము కలిగి, రచనాసామర్థ్యము కలిగినవాళ్ళు చాలా తక్కువగా ఉన్నారు. ఫిజిక్సులో బోసు మొదలైనవాళ్ళ పరిశోధనలూ, రామన్ మొదలైనవాళ్ళ పరిశోధనలూ మనస్సుకుపట్టించుకున్నవాళ్ళే చాలా తక్కువ. అటువంటివాళ్ళలో ఉపజ్ఞతో వ్రాయగలవాళ్ళు బొత్తుగా లేరనే చెప్పవలె. ఇక యెట్లావస్తవి? ఈవిషయములో ఉస్మానియా విద్యాలయము దారిజూపినది. దేశభాషలలో ఉన్నతవిద్య గరపడం ప్రవేశపెడితే కదా యీ గ్రంథాల కవసరం అని అంటున్నారు. నిజమే! ఉస్మానియాలో వాళ్ళ కవసరమైనది. ఒకభాషాంతరీకరణ సంఘాన్ని నియమించి అన్ని శాస్త్రాలలోఉన్న ఉద్గ్రంథాలు పరివర్తనము చేయించడానికి మొదలుపెట్టినారు. అది సరియైన పద్ధతి. మన విశ్వవిద్యాలయము ఎప్పుడు మొదలుపెడుతుందో ఆపద్ధతి! అసలు మొదలుపెడుతుందో లేదో తెలియదు! ఇంగ్లాండులో విశ్వవిద్యాలయాలపనిచూస్తే ఆశ్చర్యమేస్తుంది. సమస్త శాస్త్రాలలోనూ అవి చేసినపనికి మేరలేదు మన విశ్వవిద్యాలయాధికారులు ఎన్నికలకూ. ఉద్యోగాలకూ తంటాలుపడటమేగాని విజ్ఞానవృద్ధి వాళ్లకి పక్కవాద్యము! నిజమైన వైజ్ఞానికుల చేతిలోకి రావలె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నీ సంస్థలు. అప్పుడేమైనా మార్పు కలగవలె. శాస్త్రాలిట్లా ఉన్నవి. మిగిలిన రాజకీయార్థికాలు ఎట్లాఉన్నవి? వాటిలో కొంచెమింతకంటె నయమే. కాని అనేకమంది వ్రాసేవ్యాసాలను సంపుటీకరణముచేసి గ్రంథరూపముగా ప్రచురించడములేదు. వ్యాసాలు పత్రికలతో అంతరించిపోతున్నవి. ముందు రాబోయే వ్రాతగాళ్లకు వెనకటి పత్రికలను శ్రమపడి తిరగ వేసుకోడానికి అవసరంలేకుండా చెయ్యటానికి వాటినన్నిటినీ సంపుటీకరణము చెయ్యవలె. పుస్తకప్రచురణకర్తలీ విషయమై శ్రద్ధవహించవలె! ఈవిషయములో కూడా విశ్వవిద్యాలయాలు చెయ్యతగినపని అపారముగా ఉన్నది. గొబ్బూరి వెంకటానందరాఘవరావు గారు మొదలైనవారు ఖగోళశాస్త్రాన్నిగూర్చి చేసేపని చాలా అపారముగా ఉన్నది. దానంతనూ సేకరించి గ్రంథరూపముగా చేస్తేతప్ప అదంతా నశించిపోతుంది. జాతికి నష్టమొస్తుంది. చావలి వెంకటహనుమంతరావు గారు మొదలైనవాళ్ళు రాజకీయార్థికాలమీద వ్రాసేవన్నీకూడా గ్రంథ రూపముపొందవలె! చరిత్ర విషయములో ఆంగ్లములో 'The Early Dynasties of Andhra Desa' అనేఉద్గ్రంథము ప్రచురించినాడు భావరాజు ఇటీవలనే. రాళ్ళబండి, మారేమండ మొదలైనవారుచేసేపని అంతా కూడా గ్రంథస్థముగావలసిన అవసరము నేను యెంతనొక్కి చెప్పినాతీరదు. గ్రంథకర్తలకంటె లక్ష్మీపుత్రులైన ప్రచురణకర్తలీ విషయములో శ్రద్ధవహించవలె! ఈపనులు కొన్ని విశ్వ విద్యాలయాలవి! 1932 సంవత్సరములో భారతిలో శాస్త్రి మనకు విజ్ఞానము లేకపోవడాన్నీ క్రిందివిధముగా చెప్పినాడు:

"ప్రపంచ పరిమాణమును తెలుసుకొందమన్న ఖండాంతరదేశముల చిత్రలు మనభాషలోలేవు. భరతవర్షపూర్వోన్నతి నెరుగుటకు తదంతర్గతదేశముల యితిహాసములులేవు. "ఆంధ్రులనెవరు, మనమెప్పుడెట్టి యున్నత్యవస్థలు పొందినాము, నేటికి మనస్థితి కారణములైన సన్నివేశములెట్టివి ?" ఈ విషయముల నవగాహనము చేసికొనుటకు నేటివరకును సమగ్రమైన మనచరిత్రముగే లేకపోయినవి. ఆంధ్రదేశము యొక్క భౌతిక స్వరూపమునైన తెలిసికొనుటకు మనకు భూగోళశాస్త్రము లేదయ్యె! జాతకగ్రంథములు పంచాంగములు నసంఖ్యాకములు! కాని ఖగోళశాస్త్రము ప్రకటింపబడదయ్యె! మనకు గణితశాస్త్రము లేదు. ఇంజనీరింగు గ్రంథములు, సముద్రమునకు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భూగర్భమునకు, గనులకు లోహములకు సంబంధించిన గ్రంథములును లేవు. కొన్ని ప్రకృతి శాస్త్రములకు ప్రవేశికలే గాని, విపుల పరిశోధనములు తెలుపు సద్గ్రంథములు లేవు! ......యువకులకు శీల నిర్మాణమునకు దారిచూపు మహాపురుషుల జీవితములు ఒకటి రెండుతప్ప తగినన్ని లేవు మహాపురుషుల యుపదేశములును, రచనలును లేవు.......సంగీతశాస్త్రము యొక్క వికాసమును దెల్పు యితిహాసము లేదు....... ......విపులమైన కవుల చరిత్రలేదు. సమగ్రమైన వాఙ్మయ చరిత్రలేదు. మనకింతవరకు సమగ్రమైన విజ్ఞానసర్వస్వము, నిఘంటువు లెవ్వి? ....ఇట్లెటుచూచినను మనవాఙ్మయము వికాసము లేక, ఎదుగుబొదుగును లేక మారాకువేయక, సభ్యవాఙ్మయముల గణమున స్థానము లేక గుంటపూవులో పూయుచున్నది. మహాపురుషులను సృష్టించగల జాతియొక్క నాగరికతకు నికషమైన వాఙ్మయము విషయమున, మన ప్రముఖులు ఏమియు తలపక, ఏమియు చింతింపక, ఏమియు పట్టించుకొనక, దేశమును, జాతిని, నాగరకతను, సభ్యతను వెనుకకు నెట్టుచున్నారు. కాని ఆంధ్రులు ముందంజవేసినారని యొకకేక వినబడుచున్నది. ఎందు? అనుకరణమునందా? అడుగులో అడుగు వేయుట యందా?"

పైచిత్రము చాలా విషాదకరమైనదైనా, చాలామట్టుకు నిజమేనని ఒప్పుకోక తప్పదు. ఇది అంతా విశ్వవిద్యాలయము మూడువంతులు చేయవలసినది! ఈ విషయము ఎక్కువగా తల్చుకుంటే కష్టముగా ఉంటుంది కాబట్టి విశ్వవిద్యాలయాన్ని యెక్కువగా స్పృశించను. పరీక్షలుచేసి డిగ్రీ లిస్తున్నది! మెత్తని పదవులను కొందరికి కలగజేసింది! పై మాటలు 1932 లో వ్రాసినా యిప్పటికీ చాలా వరకు వర్తిస్తూనే ఉన్నవి! పైన శాస్త్రి ఉల్లేఖించినవికాక యింకా అనేక విషయాలున్నై ఆంధ్రులిప్పటికీ తాకనివి. వాటినన్నిటిని చెప్పి యెక్కువగా విసిగించను. విద్య జనసామాన్యములో వ్యాప్తిస్తేనేగాని పఠనాసక్తి పెంపొందదు. అది పెంపొందితేగాని పుస్తకములు ఖర్చుకావు. అవి ఖర్చౌతూఉంటేగాని ప్రచురణకర్తలు ప్రకటించరు. వేయిప్రతులు ఖర్చు అయిన గ్రంథాలనువెతికితే తెనుగులో చాలా తక్కువగా ఉంటవి. వాటిలో పాఠ్యపుస్తకాల సంఖ్య యెక్కువ! అవి కొనక తప్పదు విద్యార్థిగణము! ఆ గ్రంథప్రచురణముకూడా దేశీయులహస్తాలలో పూర్ణముగా లేదు. ఏ మాక్మిలన్ కంపెనీయో, లాంగుమన్సు కంపెనీయో గుత్తకుతీసుకున్నవి. ఇటీవలనే మన వాళ్లు కొందరు విద్యాశాఖవారి సానుభూతిని పొందడానికి ప్రయత్నిస్తున్నారు. రామా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వెంకట్రామా మొదలైన కంపెనీలు ఆ విషయములో కృషి చేస్తున్నవి. ఇక్కడ మళ్ళీ పోటీ! దీనికంతకూ బీజము దేశభాషలలో ఉన్నతవిద్య గరపడము. అది జరిగితే తర్వాతవన్నీ జరుగుతవి. కాబట్టి మళ్ళీ విశ్వవిద్యాలయ మిక్కడ స్ఫురణకువస్తుంది! ఈ విధముగా సమస్య అంతా అన్యోన్యాశ్రయముగా ఉన్నది! గ్రంథకర్తలు తమ స్వాభిప్రాయాల నియ్యటానికిగాని, తాము నిజమనుకునే విషయాలను తెల్పటానికిగాని వీలులేదు. ఈ సమస్య రాజకీయములోకి దిగవచ్చుకాబట్టి దీన్ని వదిలివేస్తున్నాను! మన ఆర్థికము, రాజకీయము, మన విద్యా, మన చేతిలోకివచ్చిన దాకానూ, వచ్చినవి కరుడుగట్టిన సనాతనుల చేతులలో ఉన్నన్నాళ్లూ మనకర్మ మిట్లాగే ఉంటుంది! సనాతనులు మతవిషయములోమాత్రమే లేరు! అన్ని విషయాలలోనూ ఉన్నారు. రాజకీయములో సనాతనులు ప్రథమ అడ్డంకి! అది తొలిగితేగానీ అన్ని విధాల సనాతనులూ సెలవు తీసుకోరు!

సాహిత్యవ్యాప్తి - అనువృత్తి, అనుకరణము:

ఆధునికులు, 16, 17, 18 శతాబ్దాలలో ప్రబంధ కవిత్వము గతానుగతికమైపోయినదని చాలా పలవరిస్తున్నారు. అది నిజము కూడాను. ఈకాలము (అనగా 1920 నించీ 1940 వరకు) నవ్యసాహిత్యాన్ని చూస్తే పాడిందేపాట! క్రొత్తవాళ్ళు ప్రాతవాళ్ళను అనుకరించటము! ఇదే మార్గము. నవ్యత పురాణము క్రిందికి దిగినది! వీరిలో గవేషణ ఉన్నవాళ్ళకు కొంచెము ఆత్మ పలుకుతూఉన్నది. ఇదివరలోనే చిత్తానికి చాలా ఒత్తిడి కలిగించినవాళ్ళకు అవే ఊహలు, అదే పలవరింపు, అదే ఆశ, అదే నిరాశ, అదే మాటలప్రోగు. ఒక కాలానికి నవ్యతఅన్నది మరొక కాలానికి పాతదై పోతుంది. దేశభక్తి ఎవరిలోనో కొందరిలో తప్ప మిగిలినవాళ్ళలో ఆవెనకటి ప్రణయమే, ఆ వెనకటి ప్రకృతే ప్రేరకమౌతున్నది. ప్రకృతియొక్క వైఖరి అనంతమైనా వీళ్ళకు ఒకేవిధముగా కనపడడము, ఆ కనపడ్డదాన్ని అనేక భంగులుగా వర్ణించడము! ఈ కాలములో పత్రికలలో, వెనకటి దశవర్ష కాలములో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టిన 'గృహలక్ష్మి' చక్కగా భారతి ననుకరించి నడుస్తున్నది. ఒక్కొక్క ప్పుడు దానికంటెకూడా ఆకర్షకముగా ఉన్నదా అనిపిస్తున్నది. ఉదయిని చంద్రిక, మొదలైనవి పుట్టి అనేక కారణాలచేత అంతరించినవి. * వినోదినీత్యాదుల కెప్పటికీ మోసములేదు. గృహలక్ష్మి కేవలము స్త్రీలకువదిలితే బాగుండేది. కాని దానినిండా కూడా భారతిలో వ్రాసే వాళ్ళవ్రాతలే ! పరిశోధకులయొక్కయు, శాస్త్రకర్తలయొక్కయు, చారి త్రకులయొక్కయు, వ్రాతలు చదనటానికి నూతనముగా ఉంటవి. కథకులకూడా కొంచెము నూతనత్వము మిగులుతూనే ఉన్నది. కాని యీ ఖండకావ్యకవిత్వము మాత్రము గతానుగతికమూ, అనుకరణమూను! భారతిపేజీలు తిరగవెయ్యండి; గృహలక్ష్మిచూడండి; యివ్వేపేర్లు. అటుకొన్ని సరస్వతి గ్రంథమండలిలో నవలలూ ఇటు కొన్ని ఖండకావ్యాలూ ! అజనపంచివారే; ఆ ఓలేటివారే ;

---

* "వీణ" అనేపేరుతో పాటిబండ మాధవశర్మగారొక పత్రిక స్థాపించి శ్రమతో నడిపినాడు. "సఖి" (1927_28) అనే పేరుతో కొన్ని సంచికలువచ్చినవి. 'వైశాఖి' అని కొన్ని కూడావచ్చినవి! 'మహతి' అనే పేరుతో వాసిరెడ్డి వెంకట సుబ్బయ్య ఒక పత్రిక తెనాలిలో స్థాపించి కొన్నాళ్ళు నడిపించినాడు. తర్వాత అంత రించినది. ఇతడు 'ప్రేమాంజలి' అనే పుస్తకమురచించినాడు. ప్రేమగ్రంథమాలలో ప్రథమ కుసుమమిది. ఇట్లాగే 'హారతి' అనే పత్రిక ఒకటి గుంటూరునుంచివస్తూ ఆగిపోయింది. ఇట్లా ఎన్నో చెప్పలేము. 'కవిత' అనే పత్రిక ఉండేది. (1927) వేదుల కామశాస్త్రి ప్రతిభలోవ్రాస్తున్న అతి నవీన విమర్శకుడు అన్నాడు చూడండి: 'అతినవీనుల రచనలకు తావిచ్చి, బాగా నవీనదృష్టి కలిగించి, విశిష్ట సారస్వత సృష్టికి వీణ తోడ్పడితే పత్రిక సార్థక మౌతుంది.' మాధవశర్మగారి ఐశ్వర్యపరిమితి నాకు తెలియదు! ఇట్టి కారణము చేతనే కొనకటి సాహితీత్యాదులు చచ్చినవె యని వీరికి మనవి. గృహలక్ష్మి ఒకమారు 1933 సంవత్సరములో 'గృహలక్ష్మి కంఠాభరణ' మనే పేరుతో ఒక చక్కని సచిత్ర సంచిక ప్రచురించినది. దానిలో స్త్రీలుకూడా మగవాళ్ళవలె సర్వసార్వతవీధుల్లో సంచరిస్తున్నట్లు దృష్టాంతాలు చూపుతూ రసవద్వ్యాసపద్య కథావళులు రచించగలరని నిరూపించినారు. కేసరిగారిని అందుకు హృదయపూర్వకముగా అభినందిస్తున్నాను. మార్గం కనపడితే ఉద్రేకం బైటికొస్తుంది. గిడుగువారూ పంచాగ్నులవారూ యీ సంచిక నాశీర్వదించినారు. ఈ యిద్దరూ వ్రాయడం "యీసంపుటి గౌరవానికి ఉత్కర్షహేతువులే" అన్నది "ప్రతిభ".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆ బొడ్డువారే; ఆ పూడిపెద్దివారే; ఆ కొంపల్లివారే; ఆ కవి కొండలవారే; ఆ కందుకూరివారే; ఆ అధికార్లవారే; ఆ పురాణం వారే! ఒక్కొక్కప్పుడు పై శీర్షికక్రింద పేరు చూస్తే చదవబుద్ధికూడా పుట్టకపోవచ్చు. గృహలక్ష్మి కొన్నాళ్ళు పతితలకు కష్టము కలగ చెయ్యకుండా ముఖపత్రంచూస్తేనే యేది చదవాలో యేది అక్కర్లేదో తేల్చి, పత్రికపేజీలన్నీ తిరగెయ్యనక్కర్లేకుండా చేసినది! నావంటి వాడికి చాలా వీలుగాఉండేది! ఇక కథకులలో ఆ మల్లాది మొదలైనవాళ్ళే! ఒకామె పురాణము వినడానికి వెళ్ళివచ్చిన తర్వాత అక్కడ యేం చెప్పాడని భర్తఅడిగాడట! "అక్కడా నీ మొగానే మొద్దుబు పెట్టమన్నా రన్నదట." ఎక్కడికిపోయినా యీ పేర్లే కనపడుతున్నవి. ఇట్లా అన్నా నని వీటిలో మంచిరచనలూ, కొంత నవ్యతా కనపర్చిన వాళ్ళూ లేకపోలేదు.

గ్రంథరచనము

ఈ కాలములో కొంచెము కవిత్వమంటే మన ప్రాచీనుల అభిప్రాయ మేమిటో తెలుసుకోటానికి కొందరు నవ్యులు ప్రయత్నిస్తూ, లక్షణగ్రంథాలను వ్రాయించటానికిచేసిన కొందరి ప్రయత్నాలు గ్రంథరూపముకూడా పొందినవి! వెనకటి తరములో అవ్వారివారి గ్రంథాలవలె మల్లాదివారి 'దశ రూపకం'వలె, సాహిత్యవిమర్శన గ్రంథాలు, రాఘవయ్యంగారి "అలంకారమంజరి, కావ్యాత్మలు" బులుసు వెంకటరమణయ్యగారి "కువలయానందసారము" గొల్లపూడి శ్రీరామశాస్త్రిగారి "ఆంధ్రనాటకరంగం," భోగరాజు నారాయణమూర్తిగారి "ఆంధ్రకవిత్వ చరిత్రము" పసుమర్తి యజ్ఞ నారాయణశాస్త్రిగారి "నట ప్రకాశిక," కవిత్వవేది "వాఙ్మయచరిత్ర సంగ్రహం", నడుకుదుటి వీర్రాజుగారి "నన్నెచోడుడు" మొదలైనవి ప్రశంసనీయాలు. ఇక వ్యాసకర్తలలో ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి, దువ్వూరి సూర్యనారాయణమూర్తి, మారేపల్లి రామచంద్రశాస్త్రి,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

*ఏకుమళ్ళ కామేశ్వరరావు, పాటిబండ మాధవశర్మ, కీ. శే. అమరవాది హనుమచ్ఛాస్త్రి, కొణిదెన బాలకృష్ణయ్య, శ్రీపాద కామేశ్వరరావు, రాధాకాంతయ్య, తాపీధర్మారావు, రాజా పార్థసారథిరాయనింగారు, ఆచంట బాపిరాజు, ఆకెళ్ళ శేషాద్రి, కగ్రి సాంబమూర్తిశాస్త్రి, చిరుమామిళ్ళ శివరామకృష్ణప్రసాదు, చర్ల గణపతిశాస్త్రి, జ. మాధవరామశర్మ మొదలగువారి వ్రాతలు చాలా ప్రశస్తముగా ఉన్నవనక తప్పదు. వీరున్నూ యింకా యితరులూ మన లక్షణశాస్త్రాన్నీ పాశ్చాత్యులదాన్నీ సమన్వయము చెయ్యటానికి ప్రయత్నాలు, ప్రత్యక్షంగా కాకుండా, పరోక్షంగానైనా చేస్తున్నారు. తూములూరి శివరామకృష్ణశాస్త్రిగారు తమ ఉభయభాషాపాండిత్యాన్ని తమ "నవ్యాభరణం" మొదలైన విమర్శనవ్యాసాలలో వ్యక్తీకరించినాడు. పూర్వులపాండిత్యం కలిగి నవీనాన్ని సహృదయదృష్టితో చూడటంలో వీరి రసపిపాస, నిష్పక్షపాతబుద్ధి తెల్లమౌతున్నది. రాయప్రోలువారి

---

* ఏకుమళ్ళ రాజగోపాలరావుగారు ఛందస్సులోను, ఏకుమళ్ళ కామేశ్వర రావుగారు లిపివిషయములోను కొన్ని నూతన సలహాలిచ్చినారు. వారు నూతన ఛందస్సు లుపయోగించమన్నారు. వీరు లిపిగుర్తులను సూచించినారు.

రామమ్మ = రావఁమ్మ
ఫా = pharmacy
ఊ, ఆ, మొదలైనవి.

కామేశ్వరరావుగారు సర్కారుద్యోగి. ఈయన పిల్లలకోస మనేక పాటలు వ్రాసినాడు. పాలపిట్ట మొదలైనవి పిల్లలకు చాలా ఉపయోగాగ్వాలు. ఈయనకు ప్రభాకర శాస్త్రి లక్ష్మీనరసింహశాస్త్రిగారు తమ "ఆంధ్రప్రతిభ"ను అంకితమిచ్చినారు. వీళ్ళు కూడా కొన్ని గ్రంథాలను రచించినారు. వాటిలో పుష్పబాణవిలాసమనువాదం; 'పుష్ప మాల' ఖండకావ్యము.

ఈ కాలములో పూలతోట - మాసపత్రిక - హనుమకొండనుంచీ 'సుధ' అనే పత్రిక వ. కుటుంబరావు సంపాదకత్వానా వచ్చి సేవచేసినవి.

'వాణి' అనే పక్షపత్రిక 'ప్రజామిత్ర' వారపత్రిక గూడవల్లి రామబ్రహ్మంగారి సంపాదకత్వాన వెలువడినవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'తృణకంకణా'నికి పైన పేర్కొన్న వ్యాసం చక్కని విమర్శనం. 'తెనుగు తల్లి'లో పోతన్నను గూర్చిన వ్యాసం పాండితీ సమన్వితమూ, విశేషాంశ సంకలితమూ, మనోహరమూ, అనక తప్పదు. ♦ వేదాల తిరువేంగళాచార్యులుగారి 'ఆంధ్రకావ్యాలంకార సూత్రవృత్తి' చాల గొప్ప గ్రంథము. అనేకాంధ్రగ్రంథాలలోనుంచీ ఉదాహరణా లిచ్చినాడు. ప్రతి ఆంధ్రుడు చదవవలసిన గ్రంథమిది! ఆంధ్ర ధ్వన్యాలోకము రూపొందుతున్న దీకాలానికి.

శాస్త్రములు - పరిశోధన - చరిత్ర

ఇక శాస్త్రవిషయాలలోనూ, పరిశోధనవిషయాలలోనూ, కోరాడ రామకృష్ణయ్య, పరవస్తు వెంకటరామానుజస్వామి, డాక్టరు నారాయణరావు, రాజగోపాలరావు, సోమయాజులుగార్ల భాషావిషయాల్లోనూ శామరాజు, మల్లంపల్లి, భావరాజు, మానవల్లి, వంగోలు మారేమండ, నేలటూరి, మొదలైనవారు చారిత్రక విషయాలలోనూ;* గొబ్బూరీత్యాదులు జ్యోతిశ్శాస్త్రంలోనూ; దువ్వూరి బాలకృష్ణమూర్తి ఆర్థిక, వ్యవసాయాదిక విషయ వ్యాసకర్త కొండేపూడి సుబ్బారావు, గోటేటి జోగిరాజు. మొదలైనవారు వ్యవసాయశాస్త్రములోనూ; ఆరోగ్యశాస్త్రములలోనూ; చిత్రకళలో తలిశెట్టి రామారావుగారూ; చేసిన కృషి చాలా ప్రశంసనీయము. రాజకీయములో చావలి వెంకటహనుమంతరావు, మోచర్ల కృష్ణమూర్తి వల్లూరి సూర్యనారాయణరావు, నార్ల వెంకటేశ్వరరావు (స్వదేశ

ఈయన "నరసభూపాలీయ వివరణ" మనేపేరుతో బట్టుమూర్తి గ్రంథానికి వాఖ్యానము రచించినాడు సన్నిధానమువారున్నూ వ్యాఖ్య రచించి ప్రచురించినారు.

* కపిల కాశీపతిగారు నాగార్జునకొండనుగూర్చి ఆంధ్రజాతికి తెల్పినందుకు ఆయన కాంధ్రదేశమంతా కృతజ్ఞం! బుర్రా వెంకటసుబ్బారాయుడుగారు వేదకాలాన్నిగూర్చి చాలా పరిశోధనము చేసినారు. కంభంపాటి అప్పన్నశాస్త్రిగారు వరంగల్లులోని కాకతీయులకు సంబంధించిన 'వేయిస్తంభాలగుడిశాసనాన్ని' గూర్చి చాలా శ్రమచేసి ఒక గ్రంథము రచించినాడు. ఇతడు అస్తమించినాడు ఇటీవలనే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్థానాలు వ్రాసినాడు) తిమ్మరాజు సత్యనారాయణ (గాంధీగారి లండన్ ఉపన్యాసాల్ని అనువదించినాడు) మొదలైనవారు చాలా శ్రమపడినారు.♦ కవులు, గాథలు అనే పుస్తకాన్ని ప్రచురించినాడు ఏనుగుల వీరా స్వామయ్యగారి కాశీయాత్ర అనే ఒక ప్రాత తెనుగువచనకావ్యం పునర్ముద్రించి భాషాసేవ చేసినాడు. ఈ గ్రంథము మొదట 1838 లో ముద్రితమైనది.

కొందరు మహాపురుషుల జీవితచరిత్రలు వ్రాసినారు. వారిలో మున్నంగి లక్ష్మీనృసింహశర్మ, అడివి శంకరరావు, కోన వెంకటరాయ శర్మ, కపిల కాశీపతి, జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తి ఆంధ్రరచయితల కర్త మధునాపంతుల సత్యనారాయణశాస్త్రి, మహామేధావులు– అని ప్రచురించిన (ఆంధ్రావళిగ్రంథమాలతరఫున) గొబ్బూరివారు మొదలైనవాళ్ళున్నారు. ఈసందర్భములో పైవారుఅవలంబించిన "భాషాచిత్ర" పద్ధతి చాలా ప్రశంసించదగిఉన్నది. వెనకటి జీవితచరిత్రలేగాక యివి భాషాచిత్రాలు. శీలపరీక్షలు. సత్యనారాయణగారి "ఆంధ్రమహాపురుషుల జీవితము"లూ, అవటపల్లి నారాయణరావుగారి "విశాలాంధ్రమూ" చెప్పదగిన గ్రంథాలు. "విశాలాంధ్రం" పుస్తకము యింకా విశాలమూ, కర్త చిత్తము విశాలమూ అయినట్లైతే యింకా బాగుండేది! సత్యనారాయణమూర్తిగారు "మహాపురుషులజీవితాలే" గాకుండా యింకా "సాహిత్యతత్వవిమర్శ" "విద్యార్థప్రకాశిక" మొదలైన గ్రంథాలేగాక యింకా తాను యెక్కడికెళ్ళినా తద్యాత్ర ఒక గ్రంథముచొప్పున తయారుచేసినాడు. ఈయనను దినైక గ్రంథనిర్మాత అనవచ్చు. గ్రంథనిర్మాణమంటే యీయనకు 'నల్లేరుపై బండినడక'. అంతేగాక యెక్కువభావమూ అర్థమూ లేకుండా వందలపేజీలు నింపగల

♦ మొనలిగంటి సంజీవరావుగారు "మహారాష్ట్ర స్వాతంత్ర్యవిజృంభణం" వ్రాసి జాతికుత్సాహము కల్పించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామర్థ్యమీాయనకున్నదని కొందరంటారు.* ఇతడనేక నవలనను రచించినాడు. ఇదిగాక ఆంధ్రపత్రిక గ్రంథవిమర్శన శాఖలో ఒక అగ్రపీఠ మధిష్టించినాడు. నవ్యసాహిత్యవేత్తలకు తమ "ఆత్మప్రియ" మందు అత్యంతాదరము. సమకాలికులైన మహాపురుషులనుగూర్చి వ్రాయడము చాలాకష్టము! అటువంటి సత్యనారాయణగారి కృషీ చాకచక్యమూ చాలా ప్రశంసించదగినవి. ♦

హాస్యరచనలో భమిడిపాటి కామేశ్వరరావుగారు "అపుడు, ఇపుడు, మాటవరుస, కాలక్షేపం, అవును, నిజం" మొదలైనవి ఈయన గ్రంథాలు: తమ వ్రాతలను భారతి పుటలద్వారా ఆంధ్రావళి కందిస్తునే ఉన్నాడు. ఈయనతోపాటు నందివాడ చిదంబరంగారు ఆశ్రేణిలో చాలా ప్రశస్తిని పొందినాడు. 'వర్తకమందం' 'దేవునిపై విశ్వాస రాహిత్య తీర్మానం'లోని హాస్యము రసపరిణతిని పొందిందనడములో ఎట్టి అభ్యంతరములేదు భమిడిపాటి, మొక్కపాటి, మునిమాణిక్యాల

---

*అది కొంతవరకునిజమే (చూ. ఆంధ్రపత్రికలో భద్రాచలంగూర్చి వ్రాసినాడు.)

ఈయన చాలా విపులముగా చదివినవాడవడంచేత ఈయన గ్రంథాలలో అనేక గ్రంథాలలోనించి అనువాదాలు అసంఖ్యాకాలుగా ఉంటై. ఈయన ఒక విశిష్టశైలిని సంపాదించినాడు. ఆంగ్లంలో కార్డినల్ న్యూమెన్ యొక్క భాషాభావ వైదగ్ధ్యం కొంత చూపెట్టినాడు. ఈయన శైలిలో మటూన్నర్ శైలి లక్షణాలుకొన్నునై! ఈయన అవకాశమువస్తే భారతీయ విజ్ఞానోత్కృష్టాన్ని న్నుగ్గడిస్తుఉంటాడు. చళ్ళపిళ్ళ, బలిజేపల్లి మొదలైన అనేకుల మెప్పునుపొందినాడు. వ్రాశే భాషాభావాలకు బుర్రా శేషగిరిరావుగారిట్లాఅన్నారు:

"This talented young Andhra author – as a prolific writer, attempting new sallies of style, treatment and outlook, in Telugu prose, critical descriptive and imaginative after the manner of the foremost of European essayists." ఈయన బహుగ్రంథ నిర్మాతల్లో చేర్చవచ్చు. ఆధునికుల్లో ధర్మస్థాపనకై పాటుపడుతున్న కొద్దిమందిలో ఒకడు.

♦ గోవిందరాజుల సుబ్బారావు మొదలైనవారు కొందరు, పరమపదించిన మాస్టరు అంజి, పిల్లలమర్రి సుందరరామయ్య మొదలైన నటులజీవితాలనూ వాళ్ళ సామర్థ్యాలనూ స్పృశించివారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తర్వాత యీాయన తప్పక స్థానమియ్యదగినవాఁడు (1912–). కొన్ని దినములు ఈయన ఒక పత్రికను సంపాదించినాడుకూడ మేడిచర్ల ఆంజనేయులు అనేఆయన. భాసింభాను పారశీకవాఙ్మయచరిత్ర వ్రాయడమేగాక, డాక్టరు మహమ్మదు యెక్బాలుగారి భాషాసేవ నుగ్గడించడమేగాక, హాఫీజ్ మొదలైన పారసీకకవుల వ్రాతలనూ, యెక్బాలు వ్రాతలనూ, కొన్నింటిని తెనుగు భాషలోకితెచ్చి భాషకు అలంకారాలను కల్పించినాడు. కీట్సు వ్రాసినకొన్ని ఖండకావ్యాలను తెనిగించినాడు. మిక్కిలి శ్రోత్రపేయముగా ఉన్నది. ఖుర్రాను సవివరణాంధ్రానువాదము వ్రాస్తూ మూడుసంచికలు ప్రకటించినాడు.

బాలవిజ్ఞానము

బాలవిజ్ఞానశాఖకు చింతాదీక్షితులు మొదలైనవారు తంటాలు పడుతూనేఉన్నారు. * కొందరు ప్రాతపాటలను పరిష్కరించి భారతి పేజీలలో ప్రకటించినారు. కొందరు పెద్దలు మండపాక, ముద్దుకృష్ణేత్యాదులు చిన్నపిల్లలకు పాటలు రచించినారు. బాలవిజ్ఞానశాఖ యితర వాఙ్మయాల్లో ఎంత పెరిగిపోయినదో చెప్పలేను. మనము చేసినది ఆవగింజలో అరవైయోవంతు లేదు. ఇక్కడకూడా శాస్త్రాలలో ఎంతపని చెయ్యవలెనో అంతపని చెయ్యవలసి ఉన్నది. శాస్త్రాలంటే జ్ఞాపకమొచ్చినది :

పూర్వమీమాంసాశాస్త్రాన్ని కాలేజీలో మా గురువులలో ఒక రగు శ్రీ కూచిమంచి గోపాలకృష్ణమ్మగారు ఉపన్యాసాలక్రింద రచించినారు. వీరు ఇతర దర్శనాలనుగూర్చికూడా వ్రాయటానికి సమర్థులు కాబట్టి యితరాలనుగూర్చి కూడా వ్రాస్తే బాగుండును. వీరు గోదావరిజిల్లా అమలాపురము వాస్తవ్యులు. చాలా నిరాడంబరజీవి ! నిగర్వి ! ఉపకారవేతనము దీసుకుని విశ్రాంతి ననుభవిస్తున్నారు. భగవంతుడు దీర్ఘాయు విచ్చుగాక ! ఈ కాలములో ప్రకృతిశాస్త్రాలమీాద

* తెనాలిలో 'బాలకేసరి' అనే పేరుతో ఒకమాసపత్రిక ప్రకటిస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒక్కటంటే ఒక్కటే ఉద్గ్రంథము వెలువడినది. కాళీపట్నపు కొండయ్యగారి "విశ్వరూపం" యీ యుగాభరణం అని చెప్పవచ్చు! వ్యావహారిక భాషలో ఉదాత్తభౌతికాదశాస్త్రవిషయాలను అందరికీ అర్థమయ్యేటట్టు రచించి, శాస్త్రాలకూ వేదాంతానికీ సంబంధముకల్పించి, మానవుని విజ్ఞానానికితోడ్పడే యీ గ్రంథం యీ యుగానికి మకుటాయమానమైన వాటిలో ఒక టనటంలో యెంతమాత్రం అభ్యంతర ముండ కూడదు. నవ్యకవితఅంతా ఒక యెత్తు యిది ఒక్కపుస్తకం ఒకెత్తు! ఆంధ్ర విశ్వకళాపరిషత్తువారు దీనిని ప్రచురించటంకూడా ఒక విచిత్ర విషయం. పారిభాషిక పదాలకు భాష వెతుక్కోనక్కర్లే దని యీ గ్రంథకర్తగారు చూపినారు!

ఇదిగాక హిందూదేశార్థికశాస్త్రంమీద ఒక గొప్ప గ్రంథము వెలువడినది. ఆత్మకూరి గోవిందాచార్యులొక గొప్ప త్యాగజీవి. (1901) ఈయన పై కెంత అనాకర్షకుడుగా కనపడతాడో అంత లోపల ప్రతిభా వంతుడు. గాంధిగారివలె కొల్లాయిమాత్రమే వస్త్రముగాకల త్యాగశీలుడు. ఎన్ని సత్యాగ్రహసమరా లైనాయో అన్నిమాట్లూ శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళిన కార్యశూరుడు. మృత్యువు కంటబడ్డప్పుడు కూడా భయములేకుండా మనస్సు చలించని పట్టుదలకలవాడు. * ఈయన పండితుడు, కవి, రాజకీయవేత్త! ఈయన రచించిన "హిందూ దేశార్థిక చరిత్ర" చాలా గొప్పగ్రంథము. రెడ్డిగారి దానికంటె పరిమితిలో విషయచర్చలో, ఆధునికతలో, శబలత లేకుండా నిష్కృష్టముగా చెప్పటంలో, చాలా ఉత్కృష్టమైనది. అన్నిటికంటె దానిలో ఇతరులను నిందించే సందర్భాలులేవు! రెండు సంపుటాలలో చక్కని శైలిలో రచింపబడినది. పరిభాషా పదజాలసృష్టిలో ఆచార్యులుగారు చూపిన విశిష్టత కొనియాడతగినది. కొన్నిచోట్ల కొందరు వ్రాసినట్లు ద్రావిడ ప్రాణాయామాలవలె ఉండకుండా పారిభాషిక

* ఈయన సత్యాగ్రహి అనే వారపత్రిక 1924 లో స్థాపించి చాలదినాలు నిర్వహించినాడు. శనివారపు సుబ్బారావు నడిపిన 'పల్లెటూరు' అనే పత్రిక దీనిలో లీనమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పదజాలము ఆపాతతః తెలిసేటట్లుగానూ, సులభముగానూ, పొట్టిగానూ ఉన్నవి. ఈయన 'గోవింద రామాయణము' నే పేరుతో ఒక ఉత్తర రామాయణకథా గ్రంథాన్ని పద్యప్రబంధముగా రచించినాడు. ఈయన "రాజ్యాంగ చరిత్రము" కూడ వ్రాసినాడు. ఏది వ్రాసినా సలక్షణముగానూ, సిష్కృష్టము గానూ, రసవంతముగానూ వ్రాయగల సమర్థుడు. రెండు శాస్త్రగ్రంథములూ రెండు రత్నములని చెప్పవచ్చు. రామాయణము అనర్గళధార కలిగి యెక్కడా కుంటువడ

[illegible]

కుండా ఒక్కమారు చేతపుచ్చుకుంటే విడవశక్యము కాకుండా, అపాత మధురమై, ద్రాక్షాపాక సంకలితముగా ఉన్నది. పండితపామరజన హృద్యముగా ఉన్నది.

డాక్టరు చిలుకూరి నారాయణరావుగారి 'ఆంధ్రభాషాచరిత్ర' ఈ భాషకు మండనాయమనమని చెప్పడములో ఏమీ అతిశయోక్తి లేదు. దానికి ఆగొప్పతనాన్నిచ్చినది కర్త స్వతంత్ర పరిశ్రమే! స్వతంత్రపరిశ్రమ యెప్పుడూ వృథాపోదు.* ఇక నారాయణరావుగారి గ్రంథము వారి జీవిత కష్టఫలం! ఆయనకేనాడు కాల్‌డ్వెల్ సిద్ధాంతముమీద నమ్మకము కలగలేదో అప్పటినించీ పరిశోధనము చేయడము మొదలుపెట్టి విషయాన్ని సేకరించడము ప్రారంభించినారు

---

* ఈయన వాఙ్మయచరిత్రకారుడూ వైయాకరణీ మాత్రమే గాడు! ఈ రెంటిటితో పాటు చక్కని కవితాశక్తికలవాడు. "భవిష్యపర్వము" కూడా వచ్చేసింది. 'ప్రేమతత్వము' నే కావ్యాన్ని భారతిద్వారా పూర్తిచేసుకొన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగ్లములో "Dravidian Phylology." అనే గ్రంథము వ్రాసినాడు ఇతర పత్రికలలో వ్రాసినాడు. తుదకు తన యావత్పరిశోధనాన్ని యీ గ్రంథరూపముగా పెట్టినాడు.

కోరాడవారుకూడా కాల్డ్వెల్ సిద్ధాంతాన్ని గట్టిచెయ్యడానికి తెనుగులో సంధి స్వరూపములో, ద్రావిడచిహ్నాలున్నయ్యని స్పష్టీకరిస్తూ "సంధి" అనే గ్రంథాన్ని వ్రాసినాడు. కాల్డ్వెలు భాష్యానికిది వార్తికమని చెప్పవచ్చు. ఇపుడు గంటివారు 'ఆంధ్రభాషావికాస' మని ఒక ఉద్గ్రంథము వ్రాసినారు. ఈ యిద్దరిపరిశ్రమ ఫలంగా తెనుగు నిజస్వరూపము కొంత తెలుసుకోవచ్చు.

కావ్యము — రాజకవులు

కావ్యము దగ్గరకు వస్తాను. మొదట కొందరు రాజకవులను పేర్కొంటాను. శ్రీ శ్రీ శ్రీ విక్రమదేవవర్మ మహారాజులుంగారు రాజ్యప్రాప్తికీపూర్వ మెంత కవిపండితులో, కవిపండితపోషకులో, తర్వాతగూడా ఆ గుణాలు అనువృత్తాలైనై!* వీరి కాలములో అనేక గ్రంథాలు కృతిని పొందినారు. వాటిలో సెట్టి లక్ష్మీనరసింహంగారిదిన్నీ కాళ్ళకూరి గోపాలరావుగారిదీ ముఖ్యాలు. గోపాలరావుగారి "సౌందర్యమంజరి" గాఢముగా చదివే అవకాశము కలిగినది నాకు. గోపాలరావుగారు అనేక గ్రంథాలను రచించినాడు. వాటిలో కొన్ని చాలా మెన్నదగినవి. శ్రీవారికి కృతిచ్చిన గ్రంథముగాక "వాల్మీకి చరిత్ర" అనే మనస్తత్వప్రధానమైన నాటక మొక టున్నది. అది ఒకొక్కచోట అనగా ప్రాచేతసుని చిత్తవృత్తిమార్పు, జ్ఞానోదయము కలిగినప్పుడు చదువుతూఉంటే, షేక్సుపియరుకవి నాటకము చదువుతున్నట్టుంటుంది. ఈయన కవిత్వము గంగాజలమువలె స్వచ్ఛమై

* వీరి విద్యాప్రీతి, తత్ఫలమైన టెక్నాలజీ కాలేజీలనుగూర్చి ఆంధ్రలోక మిదివరకే యెరుగును.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వలక్షణలక్షితమై ఉంటుంది. కాని కొంచెము ప్రయత్నించినట్లు మాత్రము సూచనగా కనపడుతూఉంటుంది. "సౌందర్యమంజరి" ఉపోద్ఘాతములో వారి మతాన్ని చాలా ఉగ్గడించిచెప్పినాడు. రసానికీ, ఉపాసనకూ సామరస్యము కలిపినాడు. శ్రీ విశ్వదాతగారి పోషణలో ఉండి యిటీవలనే పరమపదించి కీర్తికాయుడైనాడు. సెట్టి లక్ష్మీనృసింహం గారు శ్రీవారికి చిరకాలమిత్రులై, శ్రీవారిచేత భ్రాతృనిర్విశేషముగా చూడబడినాడు. ఈయన చాలా గ్రంథాలు రచించినాడు. వెనక వారి రవివర్మచిత్రపద్యాలను గూర్చి మనవిచేసినాను. ఈయన మొదట వ్యావహారికభాషావాదియై తుదకు గ్రాంథికములోనికి వెళ్ళిపోయినాడు. (నేనుకూడా వారి విమర్శనానికి గురైనా నొకమారు.) శ్రీవారి పాండిత్యసహాయముతో నన్ను విమర్శించినా డాయన! వీరిద్దరి గ్రంథాల కృతిభర్తైన శ్రీ వర్మగారినిగూర్చి యెక్కువగా చెప్పేదేమీ లేదు. ఏనాడు మానవతీ చరిత్రను (వెనుక ప్రశంసించినాను) చదివినానో అప్పటినించీ అనగా 30 సంవత్సరాలనించీ వీరు రచనలు సాగిస్తూనే ఉన్నారు. వీరికి సంప్రదాయమూ, నీతీ, చాలా ముఖ్యాలైన విషయాలు. ఆర్యమతంమీద వీరికున్న గౌరవం చాలా గొప్పది. వీరి గీతాలలోనూ, వ్యాసాలలోనూకూడా యెప్పుడూ సంప్రదాయాన్ని నీతినీ బోధిస్తూ ఉంటారు. వీరి "మాయామహత్వమ"నే ఖండగీతి ప్రకృతిరహస్యాన్ని ఉగ్గడిస్తూ ఉన్నది.* తరువాత శ్రీ ఉయ్యూరు రాజుగారూ, రామచంద్రప్పారావుగారూ, పీఠికాపురం యువరాజు

---

* "కేవలము గ్రాంథికభాషాభిమానులు, అయినను కాలానుగుణమగు సంస్కరణము అంగీకరించెదరు. కావుననే 'నేటి తెలుగు' అను వ్యాసములో "వాటిని, అయితే, కూతురును" యిత్యాదులు గ్రాహ్యము లన్నారు. అంతేకాదు. మల్లాదివారి చారిత్రక వ్యాకరణమునకు కృతికర్త లైనారు."

వీరు ఆంధ్రదేశములో సారస్వత సంచారము చేస్తూ వ్యక్తులకు, సంస్థలకు, మిక్కుటముగా వదాన్యత చూపిస్తున్నారు. (కృష్ణాపత్రిక 14-6-41)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారూ ప్రశంసించదగినవారు. ఉయ్యూరురాజుగారు బహు కావ్య నాటక నిర్మాతై కీర్తి గడించినాడు.♦

* రామచంద్రఅప్పారావుగారు కూడా ఒక రాజకవి. *నాల్గో వారు పీఠికాపుర యువరాజుగారు ఇప్పటి నవ్యమార్గములో నడుస్తున్నారు. ప్రతిభ 1940 సంపుటము వారిరచనతో ప్రారంభమైనది. మూడవ సంపుటములో "శ్మశానస్వస్తి" అనే ఖండకావ్య మొకటి ఉన్నది. ఉత్తమమైన భాషాభావములు! మృతుని హృదయగహ్వరము లో భావాలను చక్కని భాషలలో గుదిగూర్చి చెప్పినారు ! 'భారతి' లో "అభాగ్యుడు" అనే ఖండకావ్యములో దుఃఖం యొక్క ప్రకృతిని చక్కగా వివరిస్తూ యీక్రింది భావము వెలిబుచ్చినారు.

♦ శ్రీ వెంకటాద్రిఅప్పారావుగారినిగూర్చి "ఆంధ్రి" "భాద్రపది"లో ఇట్లా వ్రాసినది. "——ప్రభువులై, కవులై, పండితులై, భాషాభిమానులై, ఆంధ్రరచయితలలో నొకరుగా నభినుతింపబడుతున్నారు.——అష్టపదుల నిటీవల సుందరమైన యాకృతిలో తీర్చి దిద్ది యాంధ్రీకరించిరి. వచస్సందర్భశుద్ధి నరింగిన జయదేవుని మధుర గేయములను తెనుగుపాటలుగాను, శ్లోకములను పద్యములుగాను, మార్చి 'ఆంధ్రజయదేవుడ'నిపించుకొనినా రప్పారావుగారు ——అప్పారావుగారి కవితాభిరుచితో పాటు, చిత్రకళారసాభిరతియు నీకృతిలో నేరులై పారుచుండును.——ఈయన రాధాకృష్ణప్రేమోపాసకుడు. వారి చిత్రకళానికేతనము దీని కుదాహరణముగా చూపవచ్చును. ——వీరు జ్యోతిషఃములలో కూడ నధిగతప్రవేశులు. 'జ్యోతిర్లీల' నాటక మరసిన దచ్చాయలు కొంతవరకు గోచరించును. ——— ఈ రాజవ్యక్తి నిరాడంబరజీవి. ఇతర భూవరుల కొరవడి.

*"చినుకుల చిందులు" అనే పేరుతో సచిత్ర ఖండకావ్య సంపుటి ఒకటి ప్రకటించినారు. దానిలో అదివరకు ప్రకటితాలు కొన్ని, అ ప్రకటితాలు కొన్ని ఉన్నై. చిత్రాలలో ఒక దానిలో "కేశవ" అనె పేరున్నది. దీనిలోకూడా యీయనకు కొంచెము శ్రీ శ్రీ గారి గాలితగిలినట్లుకనపడుతుంది. వచన పద్య విభాగము లేదు. అక్కడక్కడా "మంటల నాలుకలు" "శ్మశానం" వగైరాలు కనపడుతున్నై! శబ్దధ్వనికోసము చాల శ్రమపడినాడు. రమణీయత కొరవడుతున్నది. కర్తయొక్క ఐశ్వర్యముమాత్ర మే ప్రతిబింబిస్తున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"......ఏడ్పువచ్చినయప్డు కంటినీళ్ళు
తోడురాకున్న బ్రతుకుట దుర్లభంబు"

వివాద తిట్లతో అంతమైనట్లు, దుఃఖము బాష్పాలతో అంత మొందుతుంది! అట్లాగాక కడుపుగట్టి ఏడ్పురాని దుఃఖం దుర్భరము! పాంథుడు, వాన, కేక-తుదకు ఆత్మహత్య! చక్కని శోకరస గోళముగా వర్ణించినారు! ఇటువంటికావ్యాలలో కారణముకోసము వెదక కూడదనేది మాత్రము జ్ఞాపకముంచుకోవలె పాఠకుడు. వీరు రెండు సాంఘీక నాటకాలనుకూడా వ్రాసినారు. రెండుకూడా ప్రతిభలో విమ ర్శింపదగ్గవి! 'స్వార్థత్యాగము'-'ఆలోకము నుంచీఆహ్వానము.' స్వార్థ త్యాగములో కొంచెము పాశ్చాత్యానుకరణమున్నది. ఈ కాలములో అది ఉండడము లోపము కాదు! రెండో నాటకము విడాకులసిద్ధాం తము యొక్క రెండు వైపులూ చూపడానికి పుట్టినట్లు కనిపిస్తుంది.*

నవ్యకవులు

వెనకటి దేవులపల్లి, వేదుల, దువ్వూరీత్యాదులు కొంచెము రుద్ధ కంఠు లయినట్లు కనపడతారు. దువ్వూరి క్వాచిత్కముగా "ఖయామ ప్రశంస" వంటివి వ్రాసినాడు. వేదులవారు కొన్ని కథానికలు గద్యలో

*వీరు 'వసంతగీతి' 'నీలిరత్నాలు' నే ఖండకావ్యసంపుటులేగాక 'అమరకావ్య' మనే పేరుతో ఉమర్ ఖయ్యామును అనువదించినారు. దీని అనువాదాలు చాలనైన్నై! దువ్వూరివారు 'పానశాల'అనీ, రాయప్రోలువారు 'మధుకలశమనీ', యింకా చిలుకూరి నారాయణరావు మొదలైనవారూ భాషాంతరీకరించినారు. వీరందరూకూడా మాతృకకు ముగ్ధులై రచించినవారే! ఇవన్నీ బాగున్నవనే చెప్పచ్చును. ఆదిభట్లనారాయణదాసు గారు కూడా దీన్ని సంస్కృతాంధ్రాలలోనికి అసలు పారసీకభాషలోనుంచి పరివర్తనం చేసి తారతమ్యం చూపడానికి నాలుగుగ్రంథాలనుకలిసి ప్రచురించి చాలశ్రమపడినారు. ఈ శ్రమకు శ్రమే ఫలమైనది! సహజకవులుకూడా ఒక్కొక్కప్పుడు తమగ్రంథాలతో రసావిష్కరణను చెయ్యలేకపోవడము మనము చూస్తూఉంటాము! ఈయన 'వాలుజడ, ఉపాసన' అనే రెండుగ్రంథాలిటీవల ప్రచురించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచించినారు. కృష్ణశాస్త్రిగారు "ఊర్వశీ" ప్రకటనము చేసిన తరువాత అట్టే గానము చేసినట్టు కనపడదు. ఇది మొదటి విశేషము.

సభాపతిగారు తమ పద్యనాటకాలను "పలితకేశము" "ప్రేమ పరీక్ష" "మేడూరివారి కోడలు" "పద్మావతీ చరణచారణ చక్రవర్తి" మొదలైనవాటిని చక్కగా హృదయంగమముగా ఒక దానిని మించినట్టు మరొక దానిని రచిస్తూ వచ్చినారు. కవితలో క్లిష్టతపోయి సౌలభ్య మెక్కువకావడం, భావాలు ధారావాహికగా ప్రవహించడం, అప్రయత్న గ్రథనము కనపడడము మొదలైనవి, ప్రజ్ఞా పరిణామ సూచికాలు. ఈ గుణాలన్నీ సభాపతిగారి రచనలలో బాగా కనపడుతున్నై! ప్రతిభలో ప్రకటితమైన "గీక్షితదుహిత" పైన విమర్శన మొకటి భారతిలో వావిలాలవారు వ్రాసినారు. దానిలో సభాపతి రచనలయొక్క క్రమపరిణామము చాలా చక్కగా తెలియజేసినారు. ✻ "వారి వాక్యాన్ని" కూడ వ్రాసినారు. (చూ. కృష్ణరాయాభ్యుదయసంచిక) ఈ క్రిందివిమర్శకుడి మాటలే నామాటలుగా గ్రహించమని మనవి. "ఆధునికాంధ్ర సాహితీ ప్రపంచములో వ్యుత్పన్నత, ఉపజ్ఞ, రెంటినీ పాదిగించుకున్న కవులు కడుంగడు దుర్లభులు. నూతన రచనా సంప్రదాయాలకు మార్గదర్శకులై, నవ్యసాహిత్యాచార్య పదవిని అధిష్ఠించిన శ్రీ శివశంకరశాస్త్రిగారు వీరిలో వకరు." ఈయనకు రూపకవిధానముమీద యెక్కువప్రీతి. అందుచేత "సంవాద ఖండికలనూ" "పద్యనాటికలనూ" యెక్కువగౌరవించినాడు. ఈ విషయములో పాశ్చాత్యాధునిక నాటక కర్తల ననుసరించినాడు. కాని ఈయన రచనలు మొదటినుంచీ, అనగా నవలారచనదగ్గరనుంచీ, చివరవరకూ, గ్రాంథికవ్యవహారిక భాషాప్రయోగములోనూ, ప్రాచీనాధునాతన భావప్రకటనములోనూ, శబ్దగ్రథనములోనూ, కాలానుసారముగా, రుచ్యనుసారముగా మారుతూ పూర్వాధునికుల యిద్దరిమధ్య ఒకవిధమైన వంతెనై, సారస్వతానువృత్తికి దోహదము చేసినై యని ఘంటాపథముగా చెప్పవచ్చు. రెండు రకాల కావ్యపద్ధతికీ, తద్రచయితలకూ కూడ సామరస్యం కలగ జెయ్యడమే ఈయనగొప్ప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారస్వత సేవ. సభాపతిగారి రచనలో ఆయన మనఃపరిణామము కూడా కనపడుతూ ఉంటుంది. తుదకు సంప్రదాయంమీద, సహజ మానవ క్షమమీద దృష్టి తొలగలేదనీ, వీరి సహజ మనోవృత్తి కాలానుగుణమైన మార్పనీ, యీయన చిత్తవృత్తి నిరంతర దుఃఖ భాజనము కాకపోవడమే కాకుండా దాని సహజగుణము సంతోషమే అనీ తెలుస్తుంది. దుర్నివారివారివలె వీరికి భార్యావియోగము "భాగ్గులమసిభగ్నశల్యములు"గా గోచరించి కవితాప్రవంతి కొంత కాలముఆగలేదు. ఇక్కడే కవికీ సామాన్యులకూ భేదముండేది: ఈ తత్వమే ఆయన్ని యితరులనించీ వేరుచేసేది. వీటిల్లో చాలా సభాపతిగారు*తనస్నేహితులకీ స్నేహితురాండ్రకీఅంకితంఇచ్చినాడు.

---

* భారతి, విక్రమాసాధము. ఆంధ్ర పత్రికలో వంగల శ్రీరామావధానిగారు విమర్శించినారు. (ఆంధ్రపత్రిక సారస్వతానుబంధాలు. డిసెంబరు 1941.)

సభాపతిగారి కృతులలిస్టు చూడండి కొంత :— కాంచనమాల కుంకుమభరణి దివ్యలోచనములు, శిష్యురాలు, దీపారాధన, ప్రభుతీర్థము, క్రుద్ధముని, ప్రతాప కుమారి, భానుమతి, గురుశిష్యులు, సైయాయికుడు, పలితకేశం, [illegible]ఘటి, చామెకాంబ ప్రభువాక్యము.

పైవిగాక :—

హృదయేశ్వరి—ఉపకావ్యము
ఆవేదన—ఖండికాసంపుటి
పద్మావతీచరణచారణ చక్రవర్తి—పద్యనాటిక
వరపరీక్ష—గీతినాటిక
సాధకుడు—సంవాదము (మీజాన్)
రత్నాకరము—గీతికసంవాదము
దీక్షితదుహిత—పద్యరూపకము—వాణీవాక్యం
రాజజామాత—గీతికారూపకము
నోణకభార్య—గీతినాటిక
కవిప్రియ—పద్యరూపకము
యక్షరాత్రి—యవనికాంతరము
గృహేందిర—సంకీర్ణకృతి
వకుళమాలిక—గీతికాస్వగతము
ఇటీవల శ్రవ్యనాటికలు కూడా వీరు వ్రాస్తున్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారొక ఖండకావ్యములో వీరభాషాసేవననుగ్గడిస్తూ వీరికి కవివాక్యములో రావలసిన అమరత్వాన్ని ప్రసాదించినారు. వారికి వీరు "ప్రేమపరీక్ష" నుకృతియిచ్చి వీరికి అమరత్వము కల్పించినాడు. ఇది చాలా సమంజసముగా ఉన్నది. కవిమిత్రులంటే ఇట్లా ఉండవలె!

కొందరు ఈ అవకాశములో అవకాశము కలగజేసుకుని తమ గ్రంథాలను పూర్తిచేసుకున్నారు. అటువంటివాటిలో, రాళ్ళపల్లివారి "గాథాసప్తశతి" సన్నిధానము వారి "గోవర్ధనాచార్య సప్తశతీసారం" ప్రశంసనీయాలు. రెండూచదివేవారికి వారిదృక్పథభేదమూ, వారి భాషాభేదాలూ, వారి ఉపజ్ఞాతారతమ్యము తెలుస్తవి! రాళ్ళపల్లి వారి గ్రంథము భాషకు అలంకారము! కాని రచనచూస్తే వీరికి పద్యముకంటె గద్యము సహజమని కనపడుతుంది. సన్నిధానము వారు కూడా మాతృక రసము తెప్పించడానికి శ్రమపడ్డట్టే విశద మౌతుంది ఇవిగాక కాంచనపల్లి కనకాంబగారి "హంసవిజయం" ఒకటి. దీని ప్రశస్తి మహారాజులు, కవిరాజులు, విద్యాధికులు, చాలా ఉగ్గడించినారు. విశ్వవిద్యాలయ పాఠ్యగ్రంథాలలో కొచ్చినది. నేను పాఠము కూడా చెప్పినాను. నాస్వాభిప్రాయము పెద్దల వ్రాతలకు కొంచెము విరుద్ధముగా ఉంది ఇం దుగ్గడించిన విషయాలనుబట్టి, వా వైవిధ్యాన్నిబట్టి, నాటక రచనకంటె, గద్యగ్రంథ రచనచేస్తే బాగుండేదేమో అనిపించినది. ఇప్పుడున్న సంఘుస్థితిఅంతా చెప్పి చివరకు "శ్రీ తిరుమల శ్రీ త్రిలింగ విద్యాపీఠా"దర్శాన్ని

పై వాటికి పెట్టిన నామధేయాలు, వాటికూర్పూ వైవిధ్యమూ చూడండి. ఇప్పటికీ 'మహాకావ్యం ప్రారంభించవలెననే కుతూహలము' ఉన్నదని 24_9_40 తేదీన నాకు వ్రాసినాడు. వార్ధక్యములో ఈయనకు సుఖేచ్ఛ యెక్కువౌతున్నట్లు గోచరిస్తున్నది. ఈయనకు కవిత్వం ఊపిరివంటిది. 'అందమైన అప్సరాలు మధుర కంఠంతో గానము చేస్తూఉంటే మైమరచి వింటూఉండాలని' యీయన ఆశయమట! (ఆంధ్రపత్రిక 14_12-41) తదన్వేషణములో ఉన్నాడని తోస్తుంది!

ఈ సమావేశానికి ఈగ్రంథకర్త అధ్యక్షతవహించినాడు సికింద్రాబాదులో. "ప్రేమపరీక్ష" అనే పేరుమార్చి "ఛిద్రఘటి" అన్నాడట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రచారంచేసినారు. ఇదిఒక సంఘువిమర్శన నాటకము. కావ్యదృష్టి చాలా కొరవడ్డది! అయినా కర్త్రి చాలా శ్రమపడ్డది. ఈమె వ్రాసిన జీవయాత్రకూడా యిటువంటిగుణాలే కలిగిఉన్నది. కావ్యము ద్వారా ధర్మబోధ చెయ్యడములోనే కవి ఉపజ్ఞ కనపడవలసినది!

చిలకమర్తివారు కవిభల్లటశతకాన్ని సంస్కృతంలోనించీ అనువదించినాడు. చాలా హృదయంగమముగా ఉన్నది. మూకృకలో ఉన్న అన్యాపదేశాన్ని చాలా సమంజసముగా దించినారు మంగిపూడి వెంకటశర్మగారు తమ "మద్దుకత" మొదలైన రసవత్ఖండ కావ్యాలను పూర్తిచేసుకున్నారు.

కొందరు తమ ఖండకావ్య సంపుటాలలోనించీ భాగాలను పత్రికలను ఆస్వాదింపజేసినారు. ♦ అటువంటివాటితో మండపాక

♦ పుట్టపర్తి నారాయణాచార్యులుగారి 'షాహజీ' చక్కని పాకంలోపడ్డ ఖండకావ్యము. ఈయన బౌద్ధవాఙ్మయంలో!చాలా కృషిచేసినాడని వినికిడి. 'ప్రబంధనాయికలనే' వచనగ్రంథము వచ్చినది.

* ఇందులో దేశభక్తి స్ఫోరాకాలైన గేయాలున్నై! దేశము మరచిపోని ఆధునికుల్లో ఈయనకొక అగ్రస్థాన మియ్యవచ్చు. ఈ గేయగుచ్ఛము చక్కని గీతాలతో నిండిఉన్నది. భరతమాతయొక్క గొప్పతనం, రైతులస్థితి, దేశముయొక్క పూర్వౌన్నత్యం, అస్పృశ్యత మొదలైన అనేకవిషయాలపైన చక్కని గేయాలను వ్రాసినాడు. ఈయన కుమారుడు రామారావు ఆధునిక గ్రామ జాతీయ జీవనము ప్రతిబింబింపజేసే రైతుబిడ్డనే నాటకము వ్రాసినాడు. మాండలికవ్యావహారికములో వ్రాసి కొన్నిపదాలకు అర్థాలుకూడా తుదిన యిచ్చినాడు. మాండలిక పదాలను ప్రచారం చెయ్యవలసిన పద్ధతి యిదే! ఈనాటకానికి అభిప్రాయమిస్తూ రెడ్డిగారు అవకాశం చూచుకుని కాంగ్రెసును విమర్శించినాడు. ఈ నాటకములో కర్త కాంగ్రెసు నిర్మాణకార్యక్రమ ప్రచారంచేసిన మాట వాస్తవమే! ఈ కాలములో వ్రాసిన చాలా నాటకాలు ఏవో అభినివేశాలను ప్రచారము చెయ్యడము కొరకే అన్నట్లుతోస్తుంది. విశ్వనాథవారి వేనరాజు వగైరాలల్లోకూడా ఉన్న, మంచనండి చెడ్డనండి యిదే!

పొరనంది జగన్నాథస్వామి జూన్ 1929 భారతిలో సుమబాలను గూర్చి '౧౭౦౨ ద్విపదపంక్తులే అయినా, భావనలో స్ఫురించేదీ విస్తారముగా ఉంటుంది.' అన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"తేనెపట్టు" జాషువా "ఖండకావ్యం" గోరుగంతుల "పూలతోట" సోమయాజులు "రామచంద్రుని హంపీయాత్ర" బెళ్లారి 'ప్రేమతపస్విని' సబ్నివీసు "గేయగుచ్ఛము" జయంతి గంగన్నగారి సుమబాల, కంఠమాలలు మొదలైనవి యెన్నదగినవి. కొడాలి సుబ్బారావు (1904-32) రచించిన 'హంపీక్షేత్రం'లో 'కవితాశిల్పం' ఉట్టిపడుతూ ఉంటుంది. ఇతను చిన్నవయసులోనే గతించినాడు. 'ప్రతిభ'ను గూర్చి చెప్పేటప్పుడు మరికొన్నింటిని పేర్కొంటాను ఇప్పుడు పేర్కొన్న వాటిలో అనుసరింపబడ్డ మార్గాలన్నీ చాలామట్టుకు చర్విత చర్వణాలే! సోమయాజులుగారి "హంపీయాత్ర" ఇంగ్లీషులో ఉన్న బైరను వ్రాసిన "Child Harold's pilgrimage" అనే కావ్యానికి అనుకరణము దీనిలో వెనకటి సామ్రాజ్యోన్నతి చాలా చక్కగా చెప్పినాడుకవి.

పైన పేర్కొన్నవారు గాక ఖండకావ్యాలను వ్రాసిన వారిలో వెనక దశవర్ష కాలములోవారు గాక కొత్తవాళ్ళు చాలామంది ఉన్నారు. జనమంచి వెంకట్రామయ్య, కొల్లూరు ధర్మరాయకవి, నాదెళ్ళ వెంకట్రావు, మిన్నికంటి గురునాథశర్మ, పెమ్మరాజు లక్ష్మీపతి, ఓలేటి సీతారామమూర్తి, కోరుమిల్లి వీరసోమసత్యనారాయణ, కుందుర్తి నరసింహారావు, వెంకటపార్వతీశ్వరకవులు, వేంకట కాళిదాసకవులు, శేషాద్రి రమణకవులు, పండితారాధ్యుల నాగభూషణం, (ఈయన 'గంగాలహరి' అనువదించినాడు.) మున్నంగి లక్ష్మీనృసింహశర్మ, సోమంచి వాసుదేవరావు, తురగా వెంకట్రామయ్య, జనమంచి కామేశ్వరరావు,* నిడమర్తి యీశ్వరప్ప దివాకర్ల వెంకటావధాని, ఆచంట సూర్యనారాయణశర్మ, అధికార్ల సూర్యనారాయణ, అన్నమరాజు శర్మ, కాశీభట్ట కృష్ణరాయశాస్త్రి, కొత్తపల్లి సూర్యారావు, అయ్యగారి సత్యనారాయణమూర్తి, కొమాండూరి, పంద్యారం, హరి రాధాకృష్ణమూర్తి, సహదేవ సూర్యప్రకాశరావు

* ఇతని తమ్ముడు [illegible]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొండాలి, అడివి, శీరిపి, మేడిపల్లి లక్ష్మీకాంతకవి,* పురాణము కుమార రాఘవశాస్త్రి, పిశిపాటి నారాయణశాస్త్రి, మొదలైనవారి పేర్లు కనబడుతున్నై! ఇంకా వీరుగాక చాలామంది ఉన్నారు.

కొందరి విశిష్టత

కొందరిని గూర్చి కొంచెము ప్రత్యేకముగా ఒక్కొక్క మాట చెబుతాను. కాటూరు వెంకటేశ్వరరావుగారు ఒక వైపు "సౌందరనందం" సాధన జరుగుతూఉండగానే అప్పుడప్పుడు ఉద్రేకము వస్తూండటము 'వరలక్ష్మీవ్రతం' లాంటి చక్కనికావ్యాలు వ్రాయడము ప్రకృతిసిద్ధమైన సన్నివేశాలు కల్పించడము కలిగినది. తర్వాత సినిమాకవి కావలసిన సముద్రాల వెంకట రాఘవాచార్యులుగారు అప్పుడప్పుడు దశవర్షకాలములో చక్కని కొన్ని ఖండకావ్యాలు వ్రాసినారు. 'భిక్షు' 'శ్రావణి' మొదలైనవి ఒక్కొక్కప్పుడు గూఢ భావసంకలితాలై సహృదయపరితకు 'సద్యః పరనిర్వృతి'ని కలుగజేస్తున్నై! కుమార రాఘవశాస్త్రిగారు గంగాదేవీకృత "మధురా విజయ" కావ్యము ప్రకటితభాగాన్ని తెనుగులోకి పరివర్తన చేసి భాషాసేవ చేసినాడు. మంచికావ్యశైలిలో, నిర్దుష్ట భాషలో మాతృకను వెలయించి మించినాడు. అయ్యగారి సత్యనారాయణమూర్తిగారు ఆంగ్లములో షెల్లీకవికృతమైన "Love's philosophy" అనే ఖండకావ్యము 'ప్రేమతత్వం' అనే పేరుతో స్వేచ్ఛానువాదము చేసినాడు. ఉన్నవ లక్ష్మీనారాయణగారు 'బసవగీత' అనిఒక గేయాన్ని వారి సహజరసవద్ధోరణిలో వ్రాసినారు. నవలారచనాశక్తే గాక గీతరచనాశక్తి కూడా ఉన్నదని యీయన అప్పుడప్పుడు చూపుతూ ఉంటాడు. ఈయన సర్వతోముఖ ప్రజ్ఞ దేశానికంతకు విదితమే! మాధవపెద్ది బుచ్చిసుందరరామశాస్త్రిగారు తమ సహజ విజయాన్ని వదలి రచ్చకెక్కటం ప్రారంభించినాడు. ఈయన గేయాలనుగూర్చి వెనక స్పృశించినాను. ఈయన కవిత్వము "అతులిత మాధురీ

---

* ఈయన 'నాకవనం' అనే ఒక ఖండ కావ్య సంపుటి, 'జనాబాయి' అనే నాటకము రచించినాడు. శృంగార ప్రియుడు. 'సౌందర్య విలాసము'లో సకల ప్రాజ్ఞ గణించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహిమ"గలదని నా అభిప్రాయము. ఈయన 'సతీస్మృతి' అని భార్యా వియోగము కలిగినప్పుడు వ్రాసినాడు. చాలా హృదయద్రావకముగా రచించినాడీ ఖండగీతి. ఈయన సామాన్యముగా అందరూ అనుకు నేట్టు "పారడీ" కవి అనుకునే రచనలు కాకుండా చక్కని భావ పూర్ణమై ప్రతిభావంతమైన కవిత చెప్పగలసామర్థ్యము కలవాడని యిటీవల నవ్యసాహిత్య పరిషత్తువారు ప్రచురించిన "పంచవటి" * అనే ఖండకావ్య సంపుటివలన తెలుస్తుంది. లక్ష్మణుని శీలాన్ని చాల ఉదాత్తముగా చిత్రించినాడు. "బృందావన" మని ఖండకావ్య సంపుటిలో ఖండికలు చాలా రసవంతముగా ఉన్నాయి. ఈయన చాటుధారల వంటివి ఆధునికులెవ్వరూ రచించలేరని నా ఆశయము. ఈయన పద్యము చదివేపక్కే అసితరసాధారణమని వెనక చెప్పినాను. చూడడానికి ఎంత అజ్ఞానిగా కనబడతాడో అంత ప్రజ్ఞావంతుడు. సభను రంజింప జెయ్యటంలో ఈయనతో సమానులు చాలా తక్కువమంది. ధనవంతుడు కాడు. తనకావ్యాలు చదువుకుని తానే ఆనందించే రసపిపాసి. కావ్యానందంలో కష్టాలను మరచిపోయ్యే కళాభిజ్ఞుడు. ఈతని "శారద"కూడా మిక్కిలి రమణీయము. "ఒమార్ ఖయూం"లో కొన్నిఘట్టాలు చాలా రమణీయముగా పరివర్తించినాడు. ఈయనకు గురువులగు తిరుపతివెంకటకవులలో వెంకటశాస్త్రిగారు ఈయనకు "స్వయంవ్యక్తుడ"ని బిరుదిచ్చి శాలువకప్పినారు. కడవంలో శేషాద్రిశర్మగారు కూడా వీరిని సన్మానించినారు. ఈయన ప్రకృతిచేత హాస్యప్రియుడు. ఈయన చాటుధారలు హాస్యప్రధానాలుగా ఉంటవి. ఈయన సినిమాతారల మీద వ్రాసిన పద్యాలువింటే పొట్టపగిలేట్టు నవ్వువస్తూఉంటుంది. కాటూరి వెంకటేశ్వరరావుగారికీ యీయనకూ జీవికాజీవి. ఈయన ఆధునికులలో ఎన్నదగినవాడు.

ఇక్కడే భార్యావియోగస్థితిలోనే వ్రాసిన విశ్వనాథవారి "వరలక్ష్మీత్రిశతి"ని గూర్చి రెండుమాటలు చెబుతాను. కృష్ణవేణిలో

* పిల్లలమర్రిఫ్లారు ఫిబ్రవరి 1950 భారతిలో రచించిన "మధురభారతి మాధవ పెద్దికవి" అన్నవ్యాసాన్ని చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భార్య అస్థులను కలిపే సందర్భములో దీనిలో పద్యాలూ, "గౌరీ పూజ" అనే శీర్షిక క్రిందివీ, హృదయవిదారకాలైనట్టీ సంపూర్ణమైనట్టీ అనిర్వాచ్యమైనట్టీ, ఆనందాన్ని కలగజేస్తై! "కృష్ణార్పణం"లో అస్థికలు కలుపునప్పుడు ఉత్పన్నమైన భావాలు చదివేటప్పుడు నేనానందముతో అశ్రులు రాల్చానని చెప్పటం కేవలసత్యకథనం!* సూక్ష్మవిషయాలయొక్క అంగాంగీభావముతో కూడిన ఆ వర్ణనము నిరుపమానము ! ఎటువంటి స్వల్పవిషయాన్నీ భాషాచిత్రాలు కల్పించి పాఠకుడి మనశ్చక్షుస్సులకు గోచరమయ్యేటట్టు చెయ్యడములో పరమావధిని పొందినైయని చెప్పడములో యేమీ అతిశ

---

* మద్వియోగవ్యథా దూయమానహృదయ
నీరజను భవత్తనయాకుమారరత్న
మాతురమటన్నోంబు జాతను నాదరించి
యాదియోదార్చుంగాక నిన్నాదిగౌరు.

ఒకరొకన్నో పుట్టుకలకు ముందరైన
మహ్రాత్పారబ్ధమిారీతి బరిణమించె
నానావిచిత్ర జన్మకృతాస్మదఘ రాశి
అయిఅయి నేటికిట్లయ్యె దుదకు
పితృదత్తమగు నాస్తి హతమయ్యె నాయందు
ఆయనిచ్చినభార్య అస్తైపోయె
నాతండ్రిచేసిన నానామహాపుణ్య
కర్మలీగతి గంగ గలసిపోయె
మిగిలినదియొక్కడే నాకు మేరువంత
బరువు నాగుండెలో మధ్యభాగమందు
అంతెపేరునకంతె భార్యాస్థిగాని
నాశరీరాస్థినిజము కృష్ణార్పణమ్ము

"గ్రామ్యగ్రాంథికవిషయమున నీకవికొక నిశ్చితాభిప్రాయము లేదేమో! ఏశ్వనాథశైలిలో సంగీతము లేదనుకున్నను అది తారశ్రుతిలో పలికినదగుట తగినది. ఈ మహాకవికి ధ్వనిదృష్టి చాలతక్కువ... ఇతడు ముఖ్యముగా వాచ్యకవి. భావతీక్ష్ణతపై నున్నంత దాహము శిల్పముపై లేదు. ... నూత్నతయను పదార్థములేని దీతడుకలనే పైకెత్తడా అనిపించును. ఈయన రచనలయందు హాస్యము తక్కువ."

—పుటపర్తి—భారతి ఫిబ్రవరి 1943

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యోక్తి లేదు.♦ గౌరీపూజలో స్త్రీవ్యక్తి ప్రకృతి మాతలో లీనమైన ఘట్టము చదివితే సాక్షాత్కైలాసవాసైన పార్వతీరూపము అలౌకికమై సర్వప్రపంచ వ్యాప్తమై హృదయానికి ఒకవిధమైన పవిత్రానం దాన్ని చేకూరుస్తుంది.

"గారు" అనే ప్రయోగ మక్కడ బంగారములో రత్నము పొదిగినట్టు తోస్తుంది. అందులో హృదయ నిగూఢప్రేమ, పవిత్రత, మాతృత్వము స్పష్టమౌతున్నవి. ఒక కవి భార్యావియోగము భాషా కుమారుల కందరికీ ఆనంద హేతువు కావడము సహజమే! ఈయనకీభార్యావియోగమయ్యే కాలములో కొంత నిరుత్సాహమూ, నిరాశా, ఆవరించినట్టు తత్కాలములో వ్రాసిన "ఆకాంక్ష" మొదలైన ఖండకావ్యాలవల్ల కనపడుతుంది. కాని మళ్ళీ దానినించీ, మృతినించీ జన్మలేచినట్లు సహజమైన చిత్తశాంతి చేకూర్చుకుని ఉత్సాహాన్ని పొందడము ఆంధ్రసాహిత్యముయొక్క, భాషయొక్క భాగ్యమనే చెప్పవలె! దువ్వూరివలె తాత్కాలికముగా పతనాన్ని పొందకుండా ఉండడంలోనే ఉన్న దీయనయొక్క విశిష్టత. అదే కవికి పరీక్షాకాలము. అటువంటి దుఃఖములోనించీ సుఖము కలిగితే ఆయన ప్రకృతిని జయించాడన్నమాట! అదివరకు "ఆకాశదీపం" "విశ్వామిత్రుడు-మేనక" మొదలైనవి ఉదాత్తముగా నేడున్నై! ఆయన కవిత్వానికి సహజాలైన అన్నిగుణాలు వాటిలోఉన్నై!* కాని భార్యా వియోగము తరువాతనే ఈయన కవితాజ్యోతి— బహుశః ప్రథమపత్నీ జ్యోతి ద్వితీయమందు ద్విగుణముగా మూర్తి భవించుట చేతనో యేమో - కాళిదాసు చెప్పినట్టు

♦ ఈ పద్యాలే క్లిష్టాన్వయానికికూడా పరమావధిగా ఉన్నై! ఉన్నప్పటికి పాఠ కుడికి ఎంత తెలిస్తే అంత ఆనందంకల్గే స్వభావంకూడా వాట్లో ఉంది. "కొండవీటి పొగమబ్బులు" కూడా దృష్టాంతంగా చూడండీవిషయానికి. రాచసిరి ఉడిగిపోయిన శిథిల దుర్గలక్ష్మికి ఆ పొగ మబ్బులుకూర్చిన కైరిక్యులంకృతులే యీ వాక్యాన్ని 'వెల ర్చినవి' అన్నాడు సంపత్.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సఃఅధికంబభా'♦. మొత్తముమీద రెండవస్థలూ కలసి యీయన్ని నవ్యసాహిత్యాకాశ వీధిలో దుర్నిరీక్ష్యుణ్ణిగా చేసినవి. సూర్యుడు ఆపాతతఃతీక్ష్ణుడై నప్పటికీఎట్లా సర్వసస్యదాతో, సర్వారోగ్యదాయో, అట్లాగే యీయన కవిత్వము కూడానూ! ఆపాతతః క్లిష్టమైనా లోతుకు దిగితే అనిర్వచనీయ రసావిష్కరణం చెయ్యగల శక్తి ధర్మప్రకృతికి మార్గదర్శిగా ఉండేగుణమూ దానిలో ఉన్నై!* "తొడ, తొడ" అనే పద్యము చదువుతూ ఉంటే భవభూతి "కమపి కమపి" శ్లోకం తలపుకొస్తూఉంటుంది.

విశ్వనాథ రాయప్రోలు లిద్దరూ నవ్యసాహిత్యానికి సూర్య చంద్రులవంటివారు. ఒకరు దుర్నిరీక్ష్యుడు! రెండవవా రాహ్లాదకరుడు ఒకరు మిరుమిట్లు గొలుపుతాడు! రెండవవారు చల్లజేస్తాడు! ఒకడు శాసిస్తాడు! రెండవవారు మిత్రుడల్లే ఒప్పిస్తాడు! ఒకరి వ్రాతలు మహోదధీతరంగ పరంపరలు! రెండవ వారివి అచ్ఛోదసరో వరనీరోపమానములు! వీరిద్దరూ ఆద్యంత రక్షకులై నవ్యసాహిత్యాన్ని రక్షిస్తున్నారు. ఒకరిది ఉపక్రమప్రాబల్యము! రెండవ వారిది ఉపసంహార విజయము! ఒకరివద్ద మొదలుపెట్టిన ధర్మము మధ్య యెన్నో విధాల సంచరించి తుదకు రెండవ వారిలోసాఫల్యము

---

*1. దుష్కరప్రాస = హ్మ, ప్త్ర, ర్వ, క్ష్ణ, ఖ్య 2. క్లిష్టాన్వయము = "ఆకాశదీపము" (పిచ్చితలలు) 3. తెనుగు నుడికారాలు = "శిరేఃభైరీ" 'యాదాలాపముగ' (మనుష్యుడు) 4. మామూల పదాలు = వట్టు, తోరహత్తు, 5. ఉదాత్తత 6. నేయార్థం = (కొన్ని పద్యాలకు ఆయనే అర్థం చెప్పవలె)

♦ మరల రేకెత్తిన ఉత్సాహానికి 'పరిశోధకుల'నే కథే తార్కాణం.

*తొడతొడనందుకో నరటితోటలు పెంచెదనంచు, సెజ్జలో
మెడమెడలాని శంఖములు మెల్చెదనంచును, నూహలూహలో
పడిపడిపోయి యందములు వాల్చెదనంచును, వ్రేయూసలం
బడిచనినంతలేద, యెడబాటు విచిత్రముగా ఘటిల్లెబో!
వైధర్మ్యం యెంతచక్కగా చెప్పినాడో చూడండి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పొందినది! కాబట్టి నవ్యసాహిత్యమంతా యీయిద్దరిమధ్య ఉయ్యాలలూగి ఏధర్మములో తాబైలు దేరినదో, అదేధర్మములోనచ్చిఆగినది!*

మరికొందరు

ఉమ్మర్ ఆలీషాగారివలె (1945)మరణం పరలోక సద్యాదుబదు రుద్దీన్ సాహెబుగారు ఒక భక్తిగీతము రచించినాడు. చక్కగా ఉంది. దాని శీర్షిక "నీ దర్శనమునీ సేవ" ఇటువంటి ముసల్మాను కవులూ, జాషువావంటి క్రైస్తవ కవులూ, విజ్ఞానైక్యతనునిరూపిస్తారు కాబట్టిమనకందరికీ వంద్యులు. ఆయనకవిత్వములోకూడా ముసల్మానుచిహ్నాలు భాషలో ఎంతమాత్రము లేవు. చక్కగా భాషాకుమారుడు వ్రాసినట్టే ఉన్నది కావ్యము. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రిగారి ఖండకావ్య మొకటి వెనకటి దశాబ్దకాలములో నిరూపించినాను. ఈ కాలములో కూడా ఆయన "గడ్డిపరక" అనే శీర్షికతో దాని యొక్క ఉపయోగాలు దానిని ప్రపంచము నిరాదరించడము, న్యాయము గాకపోవడము మొదలైన సంగతులతో రసవంతముగా రచించినారు. వీరేగాక వేదం వెంకట్రాయశాస్త్రిగారు "దైవమహిమ" అని ఒక ఖండకావ్యము వ్రాయడము ఆశ్చర్యము. ఇటువంటివారు వ్రాయడంవల్ల ఖండకావ్యానికి ప్రాచీనులిచ్చిన అంత

---

* బుక్కేమంటున్నదో చూడండి.

'యస్తిత్యాజ సచివిదగ్ంసఖాయం
నతస్య వాచ్యపిభాగో అస్తి
యదీగ్ంశృణోత్యలకగ్ం శృణోతి
నహిప్రవేద సుకృతుస్య పంథాం'

ధర్మమును వదలినవారి వాక్కున భాగము లేదు.

'విద్యాహవై బ్రాహ్మణమాజగామ
గోపాయ మాం శేవధిష్టే హమస్మి
అసూయకాయానృజవేయతాయ
నమాబ్రూయా వీర్యవతీ తథాస్యాం'

విద్యతనను, అసూయగలవానికిని, ఋజుప్రవర్తన లేనివానికిని, చపలునికిని, య్యవద్దన్నదట!"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

చాలామట్టుకు తొలిగిపోయినట్లు భావించవలెను. ఏళ్ళ ఆదరణకు చాల విలువ ఉన్నది. ఇట్లాగే శివరామశాస్త్రి, ఆదినారాయణ శాస్త్రిగారు మొదలైన పండితుల వ్యావహారిక భాషోపయోగము కూడాను. కొందరు వీరిలోవీరే అసంతృప్తిపడి తమలో తమకు కొన్ని సలహాల నిచ్చుకున్నారు. మంగిపూడి వెంకటశర్మగారు తమ అనుభవాన్నిబట్టి, కవితకు ప్రయోజనముండవలెనని చదువరులు జీవితాన్ని దిద్దుకోడానికి పురికొల్పవలెననీ, సాధువుల నడతలూ, కార్మికుల చరితలూ, పాటకపు జనుల ఆటపాటలూ, రైతుల యొక్క, శుభశీలురయొక్క, పతివ్రతలయొక్క, ఆడుకునే పిల్లల యొక్క, చేష్టాదులూ, మాతృప్రేమా, మొదలైనవి కావ్యవస్తువులుగా ఉంటే సమంజసముగా ఉంటుందనీ, మొదలైన విషయాలను చెబుతూ 'కవులకు హితవు' అనే శీర్షికతో చక్కని ఒక ఖండకావ్యము వ్రాసినాడు. జనమంచి కామేశ్వరరావుగారు, కృష్ణశాస్త్రి మొదలైనవాళ్ళ దుఃఖముతో విసుకుచెంది 'కవికుమార' అనే శీర్షికతో ఒక కావ్యము రచిస్తూ ఇట్లాగన్నాడు !—

"శోకగీతుల సుప్తవీథుల
ముంచెత్తబోకుమురా !
... ...
ప్రియవియోగమె ప్రియకరంబగు"

ఇదే 'శరీరనాశో౽సమానురాగ యోః' అన్నప్పుడు కాళిదాస సిద్ధాంతము! ప్రత్యాశ లేనప్పటి ప్రణయమే నిజమైనది! స్వార్థ రహిత మవడముచేత దానికి పవిత్రత వస్తుంది. కాని అది కవిని క్రుంగదియ్యకుండా అతని విజ్ఞాన నేత్రాన్ని తెరవవలె. అప్పుడే అతను నిజమైన కవైపోతాడు. ఈసందర్భములో వెనక కొన్ని దృష్టాంతాలిచ్చినాను. జాషువాకవి 'అయోమయము' అనే శీర్షిక క్రింద నవ్యకవులను సంబోధించినాడు, చూడండిక్రింది పద్యం :—

"కవి సమయమ్ము దప్పి నుడికారపు సొంపును పాడుచేసినీ
వెవతుక కోసమో కుమిలియేడ్చెదు, చక్కని తెల్గుకైత కా

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యువులం కుదించి యేమిటికయోమయమం బొనరింతువోయి? నీ
కవనము పాడుగాను! చెడుగా యికసేనియు రమ్మ దారికిజా".

కాని యీవర్ణనము నవ్యుల కందరికీ వర్తించదు! కొందరికీ కూడా పూర్తిగా వర్తించదు! చిలుకూరి నారాయణరావుగారు పోతన కవిమీద చక్కని కులుకు బెళుకు లొలికే ఖండకావ్యము రచించినాడు. కావ్యము నడక చాలసరసముగా ఉన్నది దీనియొక్క ప్రతిధ్వనే హైద్రాబాదులో పోతన జయంతి అధ్యక్షుకోపన్యాసములో కూడా విన్నట్టు జ్ఞాపకము ఈవిధముగా ప్రణయమో, ప్రకృతో, భక్తో, స్వానుభవమో, సన్నివేశములో, వస్తువులుగా ఈ సాహిత్యమంతా నడిచినది.*

స్త్రీలు

గృహలక్ష్మి స్థాపించిన తర్వాత, దాన్ని ముట్టడించిన పురుష కవికుమారులు సంఖ్యకంటె భారతిని ముట్టడించిన కవయిత్రీ సోదరీమణుల సంఖ్య చాల తక్కువ. అయినప్పటికీ కొందరు చక్కని రచనలను సాగించిన వాళ్ళున్నారు. వెనకవాళ్లు పురుషుల కెంతమాత్రము తీసిపోరని విన్నవించినాను. మొత్తముమీద రెండు పత్రికలు చూస్తే వాళ్ళలో విజ్ఞానవ్యాప్తి చాలా త్వరగా కలిగినట్టు గోచరమవుతుంది. వారిలో చక్కని ఖండకావ్యాలూ, గీతాలూ, కథలూ, వ్యాసాలూ రచించేవాళ్ళ సంఖ్య చాలా పెరిగినది. కొందరు కవయిత్రులనూ వారి కావ్యాలనూ పేర్కొంటాను. పరుచూరు భువనేశ్వరీ దేవిగారు, చావలి బంగారమ్మగారు, 'కర్షకా' 'దైవ మహిమ' మొదలైన ఖండకావ్యాలను వ్రాసినారు. చిలుకూరు లక్ష్మీనరసమ్మగారు పిచ్చుకదంపతుల ఇచ్ఛావిహారాలు మొదలైన

---

* వేంకటమళ్ళరాజగోపాలరావుగారివంటివారు కొందరు ఈ నవ్యులను కొత్త జాతులనూ, వృత్తాలనూ' అనుసరించవలసిందనీ, తెనుగులో నిర్యతి ప్రాసంగా శ్రవణ సుఖాన్ని మాత్రము పాటించుకుంటూ "పరుగు కవిత్వం" (run - on verse) వ్రాయమనీ ప్రోత్సహించినారు కొందరు దాన్ని అనుసరించినారుకూడాను. (జయంతి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాటిని తమ గీతాలలో చిత్రించినారు. జ్ఞానాంబ జహాంగీరు చక్రవర్తి యొక్క న్యాయబుద్ధి నుగ్గడిస్తూ ఒక ఏకాంకనాటకము రచించినారు. దుర్గాబాయమ్మ వెనకటి దశవర్షకాలమునుంచీ కూడా అప్పుడప్పుడూ వ్రాస్తూవచ్చినారు. కనుపర్తి వరలక్ష్మమ్మగారి పేరూ, ఆమె భాషాసేవా జగద్విదితమే! ఆమె కథలు ఉత్తమకక్ష్యలోవని గట్టిగా చెప్పవచ్చు. 'చోరగుడి సీతమ్మగారి జీవితచరిత్ర'ను కూడా చక్కగా ఆదర్శప్రాయముగా రచించినదామె. ఆమె 'శారదలేఖలు' చదవని స్త్రీ పురుషులుండరు. ఈమెగారికొకమారు గృహలక్ష్మి సువర్ణ కంకణము లభించినది. దేశమంతా సంతోషించినది. ఈకోటిలో వారే కాంచనపల్లి కనకాంబగారూ, చేబ్రోలు సరస్వతీదేవిగారూ. సరస్వతీదేవిగారు మరల 'అభినవమొల్ల' అనిపించుకున్నారు. రామాయణాన్ని ఉత్తరకాండ సహితముగా వ్రాసి జన్మ ధన్యత నొందించుకున్నారు. ఇంకా జనమంచి అనంతమ్మ, చిలకపాటి సీతాంబ, బసవరాజు వెంకటరాజ్యలక్ష్మమ్మ మొదలైన అనేకులు విద్యావతులున్నారు. తుదకు సి. యస్. లక్ష్మి అనేయువతి 'నానాజాతిసమితి'ని గూర్చి చక్కని రాజకీయవ్యాసము వ్రాసినారు. స్థానాపతి రుక్మిణమ్మ ఒక ఖండకావ్య సంపుటి 'ఫలమాల' అని ప్రకటించినది. బుర్రా కమలాదేవి అనేయువతి 'వందేమాతరం' అని ఉత్పలమాలిక చక్కగా వ్రాసినది: అచంట సత్యవతమ్మ కృష్ణశాస్త్రిగారిని చక్కగా అనుకరించి వ్రాసినది.

"చెట్టులో పుట్టనై
పుట్టలో పామునై
మట్టిలో తేమనై
మరచి ఆడితిగాని
ఈజీవితంబులో నింత దుఃఖంబుండెనా ?
దేవ ! నే నిసుమంత దెలియనైతి !

ఇదివాస్తవగీతియో, ఉపాలంభగీతియో, తెలుసుకొనడానికి వీలులేకుండా ఉన్నది. మునిమాణిక్యాదులవలె సరళాదేవిగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'గడ్డిపూలు' అని శీర్షికనుంచి గద్యశకలాలను రచించినారు. ఆమె అభిప్రాయము భావగద్యము వ్రాయవలెనని.

"ప్రయత్నిస్తాను! ప్రయత్నిస్తాను! యుగయుగాలు గడిచినా వెదుకుతాను! ఈ అగాధ విశ్వములో కాలుపెట్టినది మొదలూ, నీ అన్వేషణమేనా ఉచ్ఛ్వాసనిశ్వాసాలు! నీ సందర్శనాపేక్షే నా జీవితము ఎట్లా చిక్కక తప్పించుకుంటావో చూస్తాను!

సంధ్యారుణకాంతులు జారిపోయినట్లు జాడలు పొడకట్టెను! ఇక నామేను మరపించిన ఆపాటకొరకు వెదకనారంభించితిని! కాని అంతయు నిశ్శబ్దమే! ... ..." ఈ ప్రకారముగా సోదరీమణులు 'ముగుదల్ నేరువరాని విద్యగలదే ముద్దార నేర్పించినన్' అనే కవివచనాన్ని సార్థకపరిచినారు. గృహలక్ష్మిలో భాగవతుల లక్ష్మీపతిశాస్త్రిగారనే ఒక పండిత ప్రకాండుడు తమ విజ్ఞానాన్ని వెదజల్లి దేశపువందనాలకు పాత్రుడైనాడు. యాజ్ఞవల్క్య శాఖకాయన అపర యాజ్ఞవల్క్య మహర్షి అనవచ్చు * ఈ పత్రిక.

ఎల్లాప్రగడ సీతాకుమారి

గృహలక్ష్మి విడాకుల చట్టాన్ని గూర్చి ఆంధ్రదేశములో ఉండే నారీమణులు చాలమందియొక్క అభిప్రాయాలను సేకరించి ఆ విషయములో రెండుపక్షాల వాఙ్మయము కొంత తయారుచేసినది. ఈ పత్రిక స్త్రీలోకానికి చేసినసేవకు మేరలేదు. పురుషలోకానికి కూడానూ అంటే తప్పేమి లేదని నా ఊహ! హైదరాబాదులో

* ఈయన పరిచయభాగ్యము నాకు కల్గింది. ఈయనా నేనూ కలిసి పూనా ప్రాచ్య పండిత సభకు వెళ్ళినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

కూడా కొందరు యువతీమణులు సాహిత్యసాధన చేస్తున్నవాళ్ళున్నారు. వీరందరిలో ఎల్లాప్రగడ సీతాకుమారి కథ, గేయం, మొదలైనవానిలో సిద్ధహస్తఅయినది. స్త్రీలలో ఖండకావ్యాలువ్రాసి గ్రంథాలు ప్రచురించినవాళ్ళల్లో సోమరాజు యిందుమతీదేవి యెన్నదగినవారు. ఈమె "కావ్యావళి" ఉత్తమకక్ష్యలో చేర్చవచ్చు. నవ్యసాహిత్యములో కావ్యాలువ్రాసిన పురుషులు చిత్రించిన ప్రణయముకంటె యీమె చిత్రించిన ప్రణయం చాలా పవిత్రమైనదని చెప్పవలె. ప్రణయాన్ని స్త్రీ యెట్లా భావించి చిత్రిస్తుందో యీమె కావ్యాలు నిదర్శకాలుగా ఉంటై!

నందగిరి ఇందిరాదేవి

నందగిరి ఇందిరాదేవి ఒక రచయిత్రి, రాచమళ్ళ సత్యవతీదేవి, తెలుగుతల్లి అనే మాసపత్రిక పెట్టి కొన్నాళ్ళు నడిపించింది తెలుగుతల్లి, తరపున వచ్చిన రవీంద్ర, పోతన, సంచికలు ఎన్నదగినవే.

నవలలు వ్రాసిన స్త్రీలు కూడా ఉన్నారు. "వీరిలో జయంతిసూరమ్మగారి సుదక్షిణాచరిత్రముతో స్త్రీల నవలా రచన 1906 లో మొదటపుట్టినట్లు కనబడుతుంది! 1914 లో మల్లవరపు సుబ్బమ్మ కళావతి చరిత్ర, కృపాబాయి సత్యనాథమ్ కమలాంబ, ఏస్ స్వర్ణమ్మ ఇందిర, 1916 లో, వి. శ్రీనివాసమ్మ ప్రియాన్వేషణము, సేతుపిండారి; గోపిసెట్టి లక్ష్మీనరసాంబ సుకేశి సుగుణవళి, 1919-21 లో మాగంటి

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నపూర్ణాదేవి సీతారామము, నవవర్షస్వప్నము, అనే నవలలు రచించినారు. వీరేగాక ఇంకా కయిత్రులున్నారు చూడండి:

రచయిత్రి — నవల

ఓలేటి సూర్యప్రభాదేవి—ఇందుమతి
దేశిరాజు లక్ష్మీనరసమాంబ—కమలావతి
పులివర్తి కమలాదేవి—కుముద్వతి, రాధికా చంద్రావళులు
మల్లాది బుచ్చమ్మ—లంకాపతి
కనుపర్తి వరలక్ష్మమ్మ—వసుమతి
ఏ.పి. పిరాట్టమ్మ—శోభావతి
ఆచంట సత్యవతీదేవి—సునందని
కూచి రామలక్ష్మమ్మ—అమల
పి. రాజలక్ష్మమ్మ—మదవతి
డి. సత్యనాథన్ సతి—లలిత
సీరము సుభద్ర—జాగిలము
పులుగుర్తి లక్ష్మీనరసమ్మ—యోగీశ్వరి
చిల్లరిగె రమణమ్మ—రామాశ్రమము
అట్లూరి వెంకటసీతమ్మ—రూపవతి.

— ఆంధ్ర సర్వస్వము

కథా వీధి

కథకు వచ్చేటప్పటికి అంతకష్టము కాదు. ఎందుకంటే వెనుకటి వ్యక్తులే కథలను తిప్పించి మళ్ళించి, కుదించి, పెంచి, వేరుగా కనపడేట్టుచేసి, భాషాంతరీకరించి, యెక్కడనించో చెప్పకుండా దాచి, యీవిధముగా కథకులమని కొందరనిపించుకున్నారు. ఈ కథావీధి మాత్రము చాలా సాగినదని తప్పక చెప్పవలె. వీరిలో కొన్ని కొత్త పేర్లు కనబడుతున్నవి, ప్రాతవానితో కలసి! వెనుకటి కవికొండల, వూడిపెద్ది, మల్లాది, శ్రీపాద మొదలైనవారు వ్రాస్తూనే ఉన్నారు. కొంత వారిలో గతానుగతికత్వము కలిగిపోయినది. శ్రీనివాస శిరోమణివచ్చి నూతనముగా కొంతకలవరము కలిగించి సన్నివేశాలలో వైశిష్ట్యమూ, మొదలైన గుణాలను తెచ్చిపెట్టినాడు. ఈయన మన కథకులలో ఉత్తమకక్ష్యకు చెందినవాడు. ఇంకా తెలం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గాణంకూడా శూన్యము కాదని కొందరు ఇక్కడనుంచీ యెన్నదగిన కథకులు బయలుదేరినారు. వెనుక సుజాతపత్రిక వచ్చి తెలంగాణాంధ్రులకు కొంత యీ ఖండకావ్య కథావీధులలో అభినివేశము కలిగించినది. ఆ శాఖ యిప్పటికీ అలాగే సాగుతున్నది. "గిరి"గారు, పిసుపాటి వెంకటరమణయ్యగారు, మొదలైనవారు వీరిలో ముఖ్యులు వెనుకటి దశాబ్దములో మాడపాటివారిని గూర్చి తెలుసుకున్నాము. ఈ దశాబ్దములో పైవారేగాక సురవరం ప్రతాపరెడ్డిగారి పేరు ఒకటి విశిష్టముగా చెప్పవలె. "గిరి, రమణయ్య" లవలె ఈయన కలము కేవల కథావీధిలో గాక పత్రికా నిర్వహణములో, గ్రంథ రచనములో, రాజకీయ పరిజ్ఞానములో సాహిత్య వీధితో పాటు పని చేసినది. చేస్తున్నది. "గిరి రమణయ్యగారలు" కథావీధిలో చాలా వరకు సిద్ధహస్తులైనారని చెప్పవచ్చు. "గిరి"గారి 'సితార' ప్రతిఫలం! 'కావేరి' చక్కని కథా సంవిధానముతో హృదయంగమమైన పరిణామము కల్గి ఆహ్లాదము కలగ జేస్తున్నది. "రమణయ్య" గారు హాస్యంలోకూడా చక్కగా రచన సాగించగలరని చెప్పడానికేమీ అభ్యంతరము లేదు. ఈయన వ్రాసిన 'ఘటాశ్రాద్ధం - కేశఖండనం' శిష్టర్ వేదావతి చాలా నవ్వుపుట్టించి నీతిదాయకమై ఉన్నది. * ఈవీధిలో 'కాశీపతి' కూడ ఎన్నదగిన పరిశ్రమ చేసినాడు. "సుప్రసిద్ధాంధ్రకథకులు" అని యీ క్రింది పట్టికనిచ్చినారు: చూడండి

"శివరామశాస్త్రిగారి— "అంతర్నాటిక" "మాలదాసరి" మొదలైనవి.

మొక్కపాటి—'బికును' 'శిల్పిద్వయము' వగైరా.

సుబ్రహ్మణ్యశాస్త్రిగారి—'తులసి మొక్కలు' 'ఇద్దరము ఒక చోటికేపోదాము' ఇత్యాదులు.

---

* ఈయన అప్పుడప్పుడు కృష్ణాపత్రికాదులలో విమర్శన వ్యాసాలుకూడా, వ్రాయడంకద్దు. ఈయన యిల్లు ఒక సారస్వత దర్బారు. సహృదయుడు; సరసుడు నవ్యాంధ్రసాహిత్య సాధకులలో చాలామందికి ప్రియమిత్రుడు, డాక్టరుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అడివివారి—తిరుపతి కొండమెట్టు

కావూరివారి—గృహకల్లోలాలు

వెంకటచలముగారి—వేదాంతము

శిరోమణిగారి—ధర్మ సంస్థాపనము

దీక్షితులుగారి—శ్యామల, గాలిపాటవంటి కథలు శుభ్రమైన కథానికలు

పై సాధికార పట్టికలో విశ్వనాథ, కొడవటిగంటి మునిమాణిక్యాలను కలప వలసి ఉన్నది. హనుమచ్ఛాస్త్రిగారు వ్రాసినప్పటికంటె దేశపరిస్థితులు సాంఘీకాదు లలో చాలా మారినవి. అందుచేత నూతన కథావస్తువులతో అనేక కాథానికలు తర్వాత కాలములో తల లెత్తినవి.

భాష

ఈ కాలపు వ్రాతలలో చాలా సామాన్య పదాలు, వాక్యాలు, సాహిత్యము లోనికి దూరినవి. నవ్వులు, దాదాపు అందరూ, ఆంగ్ల భాషా పాండిత్యము కలవారు కానడమే కాకుండా, ఆ భాషలో ఉండే నిగ్గును మన భాషలోకి తేవలెననే ఉత్సాహము కలవారు కూడా కాబట్టి ఆ భాషావాదులు అనేకముగా మన భాషలోనికి వచ్చినవి. చింతా దీక్షితులుగారి లక్క పిడతలలో పిల్లలు మాట్లాడే అనేక పదాలూ, నుడికారాలూ, గీతాలలో కెక్కించినారు. 'తృవ్వాయి' మొదలైనవితత్ స్థానాలలో చాలా అహ్లాదము కలుగజేస్తవి కవి 'మశకగానము' అనే కావ్యములో వైద్యపదాలు 'శిటినసు' సాఘానరించి' 'వాకున్యాయము' 'వంపుకొట్టడము' 'ఇంజక్షన్' మొదలైన అనేక మాటలనుపయోగించినాడు. ఈ విధముగా పరభాషాపదాలు, భావాలు వచ్చిసాహిత్యమును విశాలము చేసినవి విశ్వనాథకూడా 'లడాయి ఫరవా, తగాదా' మొదలైన పరభాషాపదాలూ, 'రెణ్ణెలల్'లాంటివ్యావహారిక పదాలూ వాక్యాలలో ఉపయోగించినాడు. (చూ. గొంగళీపురుగు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇంకా శాస్త్రాలలో ఉద్గ్రంథా లెక్కడా లేవడములేదు. పుస్తకా లసంఖ్యాలుగా ప్రకటింపబడుతున్నవి. అచ్చుసౌకర్యాలు దీనికి చాలా సహకారులైనవి. సామాన్య సాహిత్యము ఎంతైన అభివృద్ధి అవుతున్నది కాని సాంకేతిక వాఙ్మయాని కింకను మంచిపరిస్థితిరాలేదు. కావ్యకర్తల సంఖ్య చాలా ఎక్కువైపోయినది. ఖండకావ్యాలు రైసు మిల్లులవలె గతానుగతికములై పోతున్నవి, ప్రతిభ అందరిసొమ్ము కాక పోవడముచేత నిజమైన కవులు వేళ్ళమీద లెక్కింప దగ్గవాళ్ళే ఉన్నారు. వ్యావహారిక భాషా ప్రయోగము స్థిరమైనది. నండూరువారిమార్గములో సిద్ధిపొందినవాళ్ళసంఖ్య చాలా తక్కువ. అడివి కొంత యత్నించినాడు. ఈవిషయము మరల తెలుసుకునే అవకాశము వస్తుంది !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

నవ్యసాహిత్యపరిషత్తు *

౭

స్థాపన

1748 సంవత్సరము భారతదేశచరిత్రలో చాలా ప్రాముఖ్యము గలది. అట్లాగే నవ్యాంధ్రసాహిత్య చరిత్రలో 1933 సంవత్సరము చాలా గొప్పది. నవ్యసాహిత్యమనేది ఒకటి స్థిరమైపోయేటప్పటికి దానికొక సంస్థ ఉంటే బాగుండునని మనవాళ్ళకు తోచినది. అందు కోసమొక ప్రయత్నముచేసి తత్సాధకుల నందరినీ ఒకచోటచేర్చటము అవసరమైనది. మొదట మంచిపేరు వాళ్ళకు తట్టక దానికి 'అభినవాంధ్ర కవిపండితసభ' అనే పేరుతో బరంపురములో 1933 సంవత్సరము మార్చి 10, 11, 12 తేదీలలో కలిసినారు. ఇందుకు గూడా పంచాగ్నులవారే ప్రథమ సూత్రధారులు. వీరు నవ్యసాహిత్యానికి చేసిన సేవ నిరుపమానము. ప్రతిభలో ఈక్రిందివాక్యమును చూడండి. 'ఈ పరిషత్ప్రతిష్ఠాపనమునకు ప్రధానకారకులు గురుభాగవతుల ధర్మారావుగారు, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రి గారు మొదలగు బరంపురం వాస్తవ్యులు.' వీరిని ఈ పరిషత్తువారధ్యక్షపదవిచ్చి గౌరవించినారు. డాక్టరు చిలుకూరి నారాయణరావుగారు ప్రథమ సభాధ్యక్షులు! ఆసభలో చేసిన తీర్మానాల నీ క్రింద యిస్తున్నాను. వానివల్ల ఈ పరిషదుద్దేశాలు వెల్లడౌతవి.

---

*1945 లో నవ్యసాహిత్య పరిషత్తుకు హైదరాబాదులో ఉపసంఘము స్థాపింపబడింది.

చూ. నవ్యసాహిత్య పరిషత్తుపైన నోరి నరసింహశాస్త్రిగారి వ్యాసము—భారతి జనవరి 1945

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

‘1. సభా నిబంధనలనూ, తత్ప్రచార క్రమమునూ నిర్ణయించడాని కొక ఉపసంఘమును నిర్మించుట (సభ్యులు గు. ధర్మారావు సభాపతి చి. నారాయణరావు, పం. ఆదినారాయణశాస్త్రిగారలు)

2. సభోద్దేశములను ప్రచారము చెయ్యడానికి వ్యక్తులను నియమించుట.

3. గ్రాంథికాంధ్రము ఒకానొకప్పుడు పరిమిత ప్రయోజనము కలదైనా, నేడది సర్వజనోపయోగకారి కాదు......వ్యావహారికాంధ్రము అపరిమితప్రయోజనము కలది. ప్రజలలో జ్ఞానాభివృద్ధి కలగడానికి యిదే పరమసాధనము.

4. ప్రారంభవిద్య, ఉన్నతవిద్యలను తెలుగు పిల్లలకు చెప్పేటందులకు, సాధనముగా గవర్నమెంటువారేర్పాటు చేసిన గ్రాంథిక భాష అందుకు తగినది కాదు. భాషకున్నూ, బాలురకున్నూ, అందువల్ల తీరని నష్టము కలుగుతున్నది. కావున జీవద్భాషలోనే విద్యాకార్యమంతా జరపవలెనని గవర్నమెంటును ఈ సభవారు కోరుతున్నారు.

5. ఆంధ్రవిశ్వ కళాపరిషత్తు. మద్రాసు విశ్వవిద్యాలయముల వారి నిబంధనలలో, ఇంటర్మీడియేటు, బి.ఏ. పరీక్షలకు రెండో భాగములోని దేశభాషలను బోధించే ఉద్దేశము నవీనభావ ప్రకటనకు అనుకూలమైన భాషను ఉపయోగించేటట్టు చేయడమే, అని స్పష్టముగా ఉన్నప్పటికీ, తెనుగుబోర్డు ఆఫ్ స్టడీస్‌వారు ఆ నిబంధనను యిన్ని సంవత్సరముల నించిన్నీ ఉల్లంఘిస్తూ ఉండడము చాలా విచారకరము. కాబట్టి ఇకముందు నవీనభాషతో ఉన్న గ్రంథాలకు ఎక్కువ ప్రాముఖ్యము ఇచ్చేటట్లు తెనుగుబోర్డు ఆఫ్ స్టడీసు వారిని కోరవలెనని ఆయాసిండికేట్లవారిని ఈ సభవారు కోరుచున్నారు.”

సభాధ్యక్షులు కొందరు నవ్యులపైన కొన్ని అభిప్రాయాలిచ్చినారు; పేర్లతో పిలవకుండా తిట్టారనవచ్చు. *

* “పెండ్లిఅయినా కాక, స్త్రీ హృదయం యెట్టిదో అయినా తెలియక, ప్రేమగీతాలూ ప్రణయగీతాలూ పాడేవాగన్నూ, ఏమీ కారణం లేకుండా కళ్ళకు నీళ్లైనా లేకుండా అరవవారి కూలి యేపుడు యేడ్చేవారున్నూ.”

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈసభ నేర్పాటు చెయ్యడానికి మూలసూత్ర మీక్రింద ఇట్లా యిచ్చారు:—

"ఆంధ్రవాఙ్మయాభివృద్ధికోసము ఆంధ్రదేశమున మంచి సంస్థ వక్కటి అయిననూలేదు, ఆంధ్రసాహిత్య పరిషత్తు ఉండియు పరిమితి ప్రయోజనకారి అయిపోయినది."

ఇవి యీ సభయొక్క ఉద్దేశాలు. కేవల సారస్వతసేవ కొరకేగాక యావద్విద్యా విషయాలలోకూడా పని చెయ్యడ మీ సభయొక్క ఉద్దేశాలలో ఒకటి. ఇదివరలో ఉన్న ఆంధ్రసాహిత్య పరిషత్తు పరిమితి ప్రయోజనము కలది కాబట్టి దానికి సాహిత్యాది విషయాలలో ఎదురెత్తుగా పుట్టినదీసంస్థ. కాని తర్వాత యీ ఉద్దేశాలలో కేవలసాహిత్యవ్యాపనమే ముఖ్యోద్దేశమై పోయినది. చూడండి క్రింది "ప్రతిభ"లో వాక్యాలు :

"నవ్యసాహిత్యరచనచేయడము, నవ్యసాహిత్యము దేశములో యేవిధముగా ఉత్పత్తిఅవుతున్నదో పరిశీలించి అందులోని బాగోగులు విమర్శించడము, నవ్యవాఙ్మయమును గురించిన అపోహాలు తొలగించుటకూ స్వసాహిత్యవ్యాపనముకోసమూ ప్రచారము చేయడము, వచన వాఙ్మయమూ సాధ్యమైనంతవరకు పద్య వాఙ్మయమున్ను ప్రజలకు సుపరిచితమైన వ్యావహారికభాషలో నిర్మించి అందుమూలముగా ప్రజలలో విజ్ఞానము వ్యాపింపజేయడమూ–ఇవి పరిషదుద్దేశములు." ఈవిధముగా ఈ సంస్థయొక్క ఉద్దేశాలుగూడా కేవల వాఙ్మయ వ్యాపనానికే అనువర్తించేట్టు చేయబడ్డవి. ఇప్పుడుదీని కృషి చూస్తే కేవల సాహిత్యవ్యాపనమే కనపడుతున్నది. ఈ ఉద్దేశ పూర్తికొరకు ఈక్రింది కార్యక్రమము నేర్పాటుచేసినారు.

(1) పలుతావులలోఉన్న కవులు తరుచు కలిసి సంప్రతించుకోడానికి ఒక ప్రణాళిక ననుసరించి గ్రంథరచనకు అవకాశముకొరకూ సభలూ చర్చలూ సల్పడము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

(2) పరిషదుద్దేశ ప్రచారానికి సమావేశాలు ఉత్సాహములూ ఏర్పాటుచెయ్యడము,

(3) పరిషత్తుతరఫున ఒక పత్రిక ప్రకటించడము

(4) నవ్యసాహిత్య పుస్తక భాండాగారము నెలకొల్పి, అచ్చట నవ్యగ్రంథవిక్రయశాల, ఏర్పాటుచెయ్యడము.

ఈ ఉద్దేశ పరిసమాప్తికోస మీా కార్యక్రమము ముందుంచుకొని క్రమముగా కృషి సల్పగా సల్పగా తుదకు 1936 సంవత్సరము నాటికి ప్రతిశాస్థాపనమైనది. ఈ ఉద్దేశసాఫల్యము కోసము 1936 సంవత్సరానికి వెనకటి సమావేశాలలో నవ్యసాహిత్య పుస్తకప్రదర్శనాలు, గ్రంథపఠనాలూ మొదలైనవాటితో ప్రచారము చేసిన దీసంస్థ. మొదటిపేరు మార్చుకుని "నవ్యసాహిత్యపరిషత్తు" అయినది. ఆపేరుతోనే యిప్పుడిది వ్యవహారములో ఉన్నది. 1936 నుంచీ సంవత్సర సంపుటాలు ప్రచురించినది "ప్రతిభ". పత్రికమాత్రము మంచి ఉత్తమ శ్రేణిలో ఉన్నది. నిర్భయముగా గ్రంథాలను విమర్శిస్తున్నది. నవ్యుల రచనలనన్నిటిని ప్రచురిస్తున్నది. నవ్యసాహిత్య ప్రచారానికి భారతి కంటె కేంద్రమైపోయినది. ఇది స్థాపించినతర్వాత యీ సాహిత్యానికి స్థాయిత్వము ఏర్పడినది, క్రమముగా గుంటూరులో పరిషత్తుకు స్థావరము ఏర్పడ్డది. 1939 ఫిబ్రవరి నెలలో తన్మహోత్సవము జయప్రదముగా జరిగినది. మొదటినించీ నవ్యసాహిత్య రజతోత్సవము చేయవలెననే సంకల్పముండేది. క్రమముగా అది 1940 సంవత్సరము బెజవాడ పరిషత్సభలో జరిగి, "నవ్యాంధ్ర సాహిత్యనిర్మాత"లలో ప్రథముడైన రాయప్రోలువానికి అఖండ సమ్మానము జరిగినది. ఇంతలో గిడుగురామమూర్తి పంతులుగారు దివంగతులై ఆంధ్రదేశాన్ని అగ్రసముద్రములో ముంచిపోయినారు. ఈయన లోటు యిప్పుడు చూడనివారులేరు, తత్రాపి నవ్యసాహిత్యాసి కది తీరనిలోటు. తత్స్మారక సంచికకూడా ప్రచురించినదీ పత్రిక. తన కర్తవ్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చక్కగా నిర్వర్తిస్తున్నది. గ్రంథసమీక్షమాత్రము చాలా ఉదాత్తముగానూ, నిర్మొగమాటముగానూ చేస్తూఉండడము చాలా సంతోషకరము. ఈ పరిషత్తూ, పత్రికా సందర్భములో ముగ్గురు వ్యక్తుల పనిని ప్రత్యేకముగా ప్రశంసించవలసిఉన్నది. సభాపతిగారూ, తెలికచర్ల వెంకటరత్నంగారూ, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రిగారూ, చేసిన సేవను ఎంతచెప్పినా తీరదు. ఇప్పటికీపరిషత్తుతరఫున 11 సమావేశములైనవి.

1. బరంపురం — 1938 — చిలుకూరి
2. రాజమండ్రి — 1933 — రాయప్రోలు
3. అనంతపురం— 1934 — సభాపతి
4. కాకినాడ — 1936 — పంచాగ్నుల
5. గుంటూరు — 1937 — గిడుగు
6. బందరు — 1938 — బుర్రా
7. బెజవాడ — 1940 — విశ్వనాథ
8. మద్రాసు — 1941 — అడివి
*9. ఏలూరు — 1942 — దేవులపల్లి
10. తెనాలి — 1944 — కాటూరి
11. ముక్త్యాల — 1946 — మల్లంపల్లి

వేదులవారికి గొప్ప సన్మానం జరిగిం దీసంధర్భంలో

*సర్కారుద్యోగము చేసి, ఆంధ్ర విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్ పదవి నధిష్టించి ఇప్పుడు గుంటూరులో విశ్రాంతితీసుకుంటున్న విస్సా అప్పారావుపంతులుంగా (1884)రీ సమావేశానికి ఆహ్వాన సంఘాధ్యక్షుడు. ఈయన సంగీతములో గొప్ప పరిశోధన చేస్తున్నాడు. ఆంధ్ర సంగీతాన్ని అవలోకనము చేసి దానికి ఉద్బోధం కాన్పించటానికి యత్నిస్తున్నాడు. వీరికి నవ్యసాహిత్యమంటే మిక్కిలి ఉత్సాహము కలదు. వెంకట పార్వతీశ్వర కవులకు 1944 లో జరిగిన సమ్మానము జయప్రదముగా జరగటానికి వీరుముఖ్య కారకులు.

నవమవార్షికోత్సవసంచిక, అనే పేరుతో ప్రతిభ ఏడవ సంపుటము అచ్చయినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ప్రకారముగా సభలు జరిపీ, పత్రికను నడిపీ, యీ పరిషత్తు చేస్తూన్న పని చాలా గొప్పగా ఉన్నది. కాని పత్రిక సకాలములో రావటమూ, సభలు నిర్ణీతకాలములో జరపడమూ పడడములేదు. ఇప్పుడు పుస్తక ప్రకటనమొకటి చాలా మంచిస్థితిలో ఉన్నది. పరిషత్తు తీసుకున్నదీ ప్రకటనకార్యము. రాయప్రోలువారి కావ్యాలన్నీ ప్రచురించినది. ఇంకా యితర కావ్యాలుకూడా ప్రచురణ అవుతున్నై! చక్కని కూర్పులుగా బయటకు వస్తున్నై! పత్రికాపుస్తక ప్రచురణములో సభాపతి, కార్యదర్శులుచేస్తూఉన్న కృషికి దేశమంతా వారికి వందనాలియ్యవచ్చు. సభాపతిగారి భార్యా వియోగము వారి నీ కార్యానికి ప్రత్యేకించినది! నిష్కామకర్మాచరణముచేత వారు మోక్షముచూరగొంటున్నారు! భగవంతుడు వీరికిదీర్ఘాయుష్యమిచ్చుగాక!

ప్రతిభ - సారస్వతము

ఒక్కమారీ పత్రికలో ప్రచురించిన సారస్వతాన్ని స్పృశిస్తాను. వెనకటి కవికుమారుల రచనలు క్వాచిత్కముగానే గాని యెక్కువగా కనపడటములేదు. విశ్వనాథ కావ్యాలు ప్రతిభలో అంత యెక్కువగా పడటములేదు. * నే నుల్లేఖించిన సాహిత్య వీథీ సంచారము కనపడుతున్నదీ పత్రికలో. పత్రికవారి స్వంతమాటలను ప్రథమ సంవత్సరాంతానికి మనవిచేస్తాను. "మొదటి సంపుటములో పరిషత్తు నాల్గవ అయిదవ వార్షికసభలలో అధ్యక్షతవహించిన ఆదినారాయణ శాస్త్రిగారూ, రామమూర్తిపంతులుగారూ, నవ్యసాహిత్యోద్యమము గురించి చేసిన ఉపన్యాసాలూ, భాషాచరిత్రకు సంబంధించిన వ్యాసాలూ ప్రకటించినాము. సారస్వతశాఖకు సంబంధించినవి పది వ్యాసాలు ప్రకటించినాము. రెండు పద్యనాటికలూ, రెండు గద్యరూపికలూ, ఖండకావ్యములూ, గేయములూ, కథలూ, గ్రంథ విమర్శనములూ ఈ సంపుటములో ప్రకటితములైనవి." చూడండి ఎన్ని వీథులలో ప్ర

* "రామలింగారెడ్డి ప్రశంస" మొదలైనవి చాలా కొద్దిగా ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచయితలు సంచారముచేసి పత్రికకు వస్తువును కూర్చినారు. ఈ పద్ధతి లోనే యిప్పటికీ యీ పత్రిక నడుస్తున్నది. వారికున్న కష్టాలుకూడా వారి నోటినుంచే విందాము :

"అచ్చుబాగాలేదని కొందరూ, 'గెటప్, తృప్తిగాలేదని కొందరూ, 'సాహితి, సఖి, ఉదయిని, పాతైనావుండద్దా' అని కొందరూ, వ్యాసాలకు చాలపేజీలను విడిచి పెడుతున్నారని కొందరూ మంచి వ్యాసాలురావడం లేదని కొందరూ, పద్యాలు తగ్గించాలని కొందరూ, కొందరి పద్యాలకు తెలిపెస్తే బాగుండునని కొందరూ, కథలు చాలవని కొందరూ, విమర్శనలు మరీ ఘాటుగా వున్నవని కొందరూ, యీ విధముగా యెవరికి తోచిన మాటలువారు అంటున్నారు."

శ్రేయాంసి బహు విఘ్నాని! ఒక్కమాట మాత్రము మనవి చేస్తాను. సాహితి, సఖి, ఉదయిని, పత్రికలనుమాత్రము ఆదర్శముగా పెట్టుకొనద్దనీ, (త్వరలో అంతరించినై కాబట్టి) ఎటువంటి పనికీ వంక పెట్టేవాళ్లుంటూనే ఉంటారనీ, అంతమాత్రముచేత నిరుత్సాహము చెందక కర్తవ్యము నిర్వర్తించవలెననీ, పత్రిక చిరస్థాయిగా ఉండే యత్నము మాత్రము చెయ్యవలెననీ ప్రార్థిస్తున్నాను. అదిగనక జరగక పోయెనా నవ్యులకు కబుర్లేగాని కార్యోత్సాహము లేదనీ, బాల నాయక బహునాయక మైనదనీ, 'మరోమారు రుజువవుతుంది.' కాబట్టి అట్లా చెయ్యక వినయముకోసము తలవగ్గమని ప్రార్థన. అందులో ఎట్టి అనమానమూ, అప్రతిష్టాలేదు. కృష్ణశాస్త్రిగారి కృతులు "నాడు నేడు" 'ఊర్వశి' మొదలైనవి అప్పుడప్పుడూ కనబడుతున్నవి ! 'హాఫిజ్' అనే పారసీక కవియొక్క కావ్యానికి ఒక స్వేచ్ఛానువాదమున్నది. * కొంచెము "అయోమయము"గా ఉంది. భాసింభానుగారు చేసిన పరివర్తనము హృదయంగమముగా ఉంటుంది. "పురిపండా, కొడాలి, జాషువా, అడివి, బొడ్డు, కొమాండూరు, కవి కొండల, మొదలైన ప్రాతపేర్లు కొన్ని కనపడుతూనే ఉన్నవి. సభాపతి, నరసింహాశాస్త్రి గార్లు తమ చక్కని పద్యరూపికలూ నాటికలూ

---

* "మొగసాలని" 'శైలులో' అని ఒక చక్కని కావ్యముకూడా రచించినారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచిస్తూనేవచ్చినారు. ఇవిమాత్రము చాలా ఉత్తేజకరాలుగానే ఉంటూ వచ్చినై ! మొదలెట్టినప్పటినించీ, సమగ్రప్రదేశములో ప్రవహించి దేశాన్నంతా నూతనసస్యాఢ్యముచేసే జీవనదులవలె వీరిద్దరి రచనలూ భాషాలంకారాలుగా ఉంటూనే ఉన్నవి!* కర్షక కార్మికుల జీవనచిత్రాలు, చిరుమామిళ్ళ విజయపార్థసారథి, రాజమన్నారుగారు మొదలైనవారు♦ "పాషాణి" అనేపేరుతో డి. యల్. రాయి నాటకానుకరణాలు మొదలైనవీ, "ఎలిజీ" పద్ధతిలో పన్యాల వెంకటరంగనాథరావుగారూ,† సువిధముగా కొన్ని నూతన కావ్యాలు వచ్చినవి! తమ తండ్రిగారి భాషాసిద్ధాంతాల నన్నిటినీ గుదిగుచ్చి పద్యరూపముగా "భారతీశతక" మనేపేరుతో గిడుగు సీతాపతిగారు రచించినారు. ఇది చదువుతూఉంటే నాకు ధూర్జటి కాళహస్తీశ్వరశతకము చదువుతున్నట్టుంది. అంత సరసముగా ఉందీగ్రంథము. సభాపతిగారు పేరు చెప్పకుండా తమ స్వీయచరిత్రలో భాషాధ్యాయాన్ని "నాలోమార్పు" అనే శీర్షిక క్రింద రచించినాడు. చాలా విషయాలతోనిండి హృదయకర్షణముగా ఉన్నదీరచన.

ఆంధ్రాభిమానాన్ని పురికొల్పుతున్నారు మా రేమండ రామారావుగారి వంటివారు తమ "తెలుగు వెలుగు" మొదలైన గ్రంథాలతో ! చింతా దీక్షితులుగారితో పాటు కూచి నరసింహంగారు కూడా బాలవాఙ్మయముకోసము కృషిచేస్తున్నాడు. ఇటీవల "శాలా వాఙ్మయ గ్రంథమాల" అనే పేరుతో సికింద్రాబాదులో పుస్తక ప్రచురణము జరుగుతున్నది. ఇతరవాఙ్మయాలను తప్పక యీ విషయములో అనుకరించవలసిఉన్నది మనము సాహిత్య పరిశ్రమ చక్కగా చేస్తున్నారు. జమ్మలమడక, పాటిబండ, గొడవర్తి, కృత్తివాసతీర్థులు

♦ నాటికాగుచ్ఛము.

† ఈయన "శ్మశానవాటిక" అనే శీర్షిక క్రింద ప్రతిభ సం5 సం1లో వ్రాసిన ఖండకావ్యము జాషువా కావ్యానికి ప్రతిబింబముగా ఉన్నది. 'అశ్రుగీతి' అనే ఎలజీ అనూరాధ నీకోసం, అనే పెద్దకథలూ, ప్రేమలత అనే ఖండకావ్యము ప్రకటించినాడు'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొడవటిగంటి, నోరి, వావిలాల మొదలైనవారి సారస్వత వ్యాసాలు చాలా ఉత్తేజకరాలుగా ఉన్నవి. చింతా దీక్షితులుగారి "యక్షగానతత్వనిరూపణమూ" పుచ్చా వెంకటసుబ్రహ్మణ్యశాస్త్రిగారి "సంగీత తత్వనిరూపణమూ", యీ కాలానికి చాలా అవశ్యకర్తవ్యాలుగా ఉన్నవి. మండపాకవారి "సారంగపాణిపదవిమర్శ" వెంపటి నాగభూషణంగారి "మువ్వగోపాలపదములు" కూడా చాలా హృదయంగమముగా ఉన్నవి. ఈ పత్రిక కలంకారభూతాలైన వ్యాసాలివి. పురాతనకథలను "లలిత కథావళి" "సింధుబాదు కథలు" అనే పేరుతో రాయసంవారూ, మొసలికంటివారూ, వ్రాసినారు. కథానికావీథిలో వెనుకటి, శ్రీనివాస శిరోమణి, కొడవటిగంటి, బొడ్డు, మల్లాది, రామకృష్ణశాస్త్రి విశ్వనాథకవిరాజు, మొదలైనవారేగాక 'బుచ్చిబాబుకథలు' అనే పేరుతో కామకథలూ (Sex) "కృష్ణమూర్తికథలు" అనేపేరుతో శాస్త్రపరిశోధన కథలూ, 'యువకథావళి' అనీ 'ఆధారములు' అనీ కార్మికజీవనము తెలియజేసే కథలూ, యింకా నీలకంఠం కథలూ, (సభాపతిగారిదని ప్రతీతి) కరుణ కుమారకథలూ, జీవనప్రభాత్ కథలూ 'సూర్యనారాయణమూర్తికథలూ, 'ముత్యాలశాల' 'ప్రేంచెందు అనువాదాలు' "కమ్మతెమ్మరలు" 'వెలుగునీడలు' 'వాహ్యాళి' అనే పేర్లతో కొన్ని ఉన్నవి. అనేక రకాలుగా యీ వీధి చాలా అభివృద్ధిలో ఉన్నది. 'వ్యత్యాసాలని సాంఘిక కథాసంపుటి అందే నారాయణస్వామిచేత వ్రాయబడినది.

'ప్రజాసామాన్యానికి సంబంధించిన యితివృత్తులనే తీసికొని వారి నిత్యజీవితాల్లో, సారస్వతములో, కళలో, ప్రతిఫలించేటట్లు చేయాలని యిప్పటికి అభిప్రాయము. దీనికే ప్రోలిటేరియన్ కళ అని పేరు. దీనిని ప్రజాసామాన్యములోనించి బయలుదేరిన చిత్రకారులు సృష్టించవచ్చు. లేదా వారిజీవితాన్ని సానుభూతితో గమనించి ప్రశాంతముగా ఇతరులైవా సృష్టించవచ్చు. మాలపల్లి, యెంకిపాటలు దీనికి నిదర్శనములు. మార్గ (Classical) దేశి (Folk) రీతులు, మనసంస్కృతిలో ఎల్లప్పుడు ప్రవహిస్తూనే ఉన్నవి. ఒకదానివలన రెండవదానికి బలము, ఉత్తేజము, కలుగుతూ ఉంటుంది.'

(కోలవెన్ను రామకోటేశ్వరరావు, ఆంధ్రపత్రిక, 12-11-40.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈమార్గదేశీవిభాగము కవిత్వములోనూ నాట్యములోనూ, సంగీతములోనూకూడా ఉంది. నన్నెచోడుడు వీటిని సంస్కృతాంధ్రాలకు పర్యాయాలుగా వాడినాడు. ఈ కథావీధిలో యువకులు, పిల్లలమఱ్ఱి బాలకృష్ణశాస్త్రి, మొదలైనవాళ్ళు చాలామంది సంచారముచేసినారు. ఎన్నికథలు ఎందరు వ్రాసినా వెనక నేనిచ్చిన లిస్టును మించినవి పుట్టలేదు.

బౌద్ధప్రభావము:

నవ్యులలో కొందరు కారణమేమో తెలియదు బౌద్ధవాఙ్మయమువంక తమ దృష్టిని సారించినారు. బహుశః అందులో ఉండే అహింసాసత్యసిద్ధాంతాలు వీరికి నచ్చినవై అనుకుంటాను.* మరొకటి కూడా కావచ్చు, వీళ్ళకు వెనకటి సంప్రదాయాన్ని తెంచుకోడాని కిష్టము లేదు. కాని నవ్యులలో కలవాలనే ఆదుర్దా ఉన్నది. అందుచేత వస్తువును వెతుక్కోగా బౌద్ధవాఙ్మయము దొరికినది వీళ్ళకు ఇందులో తప్పేమీ లేదు. అదీ తప్పక మనభాషలోకి రావలసినదే. ఈ వీధి సంచారము చేసిన వారిలో దుగ్గిరాల బలరామకృష్ణయ్య (బౌద్ధవాఙ్మయ బ్రహ్మత్వము వీరి కబ్బినది), కిళాంబి రంగాచార్యులు, చిలుకూరి నారాయణరావు, సన్నిధానము, పింగళి, కాటూర్లు, వేలూరి చంద్ర

---

* వంగూరు సుబ్బారావుగారు తమ 'ఆంధ్రవాఙ్మయ చరిత్ర' లో 1920 సంవత్సరములోనే యిలా వ్రాసినారు. 'ఇంతవరకేల ? ఇప్పుడాంధ్ర దేశమున బౌద్ధ జైన వాఙ్మయముల భాషాంతరీకరించి ప్రచారమొనర్పుడు, నా వాఙ్మయము తెనుగులో పుట్టిన మరుసటిదినమునుండి యాంధ్ర దేశమున బౌద్ధ జైన మతప్రీతి, జైనమతస్థులును బయలుదేరుదురు.'

• కాటూరివారు ఎ. యస్. పి. అయ్యరుగారి కొన్ని నాటకాలు పరివర్తన చేసినారు. ఈ కాలములో పూర్వపద్ధతిని ప్రబంధాలూ. నాటకాలూ రచించేవారు అడుగంటలేదు. ఒకవేపు అవీ వస్తూనే ఉన్నవి! హనుమత్సందేశాదులు చక్కని ప్రబంధాలుకూడా పుట్టినవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేరఖరంగార్లు ఎన్నదగినవారు. ఈ బౌద్ధ వాఙ్మయములో పింగళి కాటూర్ల ♦'సౌందరనందమూ' వేలూరి చంద్రశేఖరముగారి 'కాంచనమాల' సన్నిధానమువారి 'జాతకకథాగుచ్ఛము' ఉత్తమమైనవి. మళ్ళీ వీరిలో సర్వజనులనూ రసములో ముంచివేసిన 'సౌందరనందము' † తత్కర్తలకు శాశ్వతకీర్తిని తెచ్చిందనడములో ఎంతమాత్రము అనుమానములేదు. చక్కని శైలిలో, ఔచితిని పాటిస్తూ, కథను పోషించుకుంటూ, వర్ణనలను అవసరమైతే వదలకుండా, భావ గుంభితముగా రచించినారు. ఈ గ్రంథము రచించిన శిష్యులకూ, కృతి పొందిన గురువర్యులకూ కూడా కీర్తిని తెచ్చినది. సూర్యనారాయణ శాస్త్రిగారి 'జాతకకథాగుచ్ఛము' ఉదాత్తశైలిలో నడుస్తున్నది. వీరి కవిత్వము కూడా రాటుతేలి క్రమక్రమముగా వలసిన సౌలభ్యము అలవడ చేసుకున్నది. కాంచనమాలను గూర్చి చెప్పవలసివస్తే దీనికి మాతృక ఉన్నప్పటికీ చంద్రశేఖరము (1897) గారు దీన్ని మంచి రసవత్కథా సందర్భాలతోనూ, మనోవృత్తి ప్రదర్శనాలతోనూ, సరసశైలితోనూ కూర్చినారనడము సత్యదూరముకాదు. *

కొన్ని నవ్యసాహిత్యగ్రంథాలు

ఈ కాలములో ప్రచురింపబడిన కొన్ని నవ్యసాహిత్యగ్రంథాలను గూర్చి ముచ్చటిస్తాను. ప్రేమగ్రంథమాలనే పేరుతో ఒకటి స్థాపింపబడి ప్రేమను చిత్రిస్తూఉన్న 'ప్రేమాంజలి' మొదలైన ఖండకావ్యాలు ప్రచురమైనవి! వేపకొమ్మ ఆదిశేషయ్యగారు 'కురంగీకిరాతమనే' ఖండకావ్యము ఒకటి వ్రాసినారు. వఝల వెంకటేశ్వరకవిగారు 'నౌకాభంగము' అనేపేరుతో ఆంగ్ల కవివరుడగు టెన్నిసను వ్రాసిన

---

‡ ఇందులోని ఘట్టాలన్నీ తీసికొనే పన్యాల రంగనాధరావు 'జ్ఞానభిక్ష' అనే గేయనాటిక రచించినాడు. సాధనసమితి సభ్యులైన సూర్యచంద్రులు వ్రాసిన 'సాంధ్యగీతి' రాజలింగం వ్రాసిన 'సాధన' కేశవస్వామి వ్రాసిన 'త్యాగి' అనేనాటికలు బౌద్ధ వాతావరణము కలిగినవే. దుర్భా రామమూర్తిగారి 'త్యాగము' చక్కని ఖండకావ్యము.

* ఈయన తత్సమచంద్రికను పెంచి వ్రాసిన వ్యాకరణ మొక యుద్గ్రంథము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈనక్ ఆర్డెను (Enoch Arden) అనే ఆంగ్లకావ్యాని కనువాదము రచించినాడు. చాలా చక్కగా ఉన్నది. 'ఏకాంతద్వీపము' లోని వర్ణనలు మొదలైనవి చాలా హృదయంగమాలుగా ఉన్నవి! కాని ప్రియుడికోసం వేచియున్నన్నాళ్లుండి తుదకు పెళ్లిచేసికొనడము కొంచెం ప్రాచ్యపద్ధతికాదు. బొడ్డు బాపిరాజుగారి 'విపంచి', ♦ కందుకూరి రామభద్రరావుగారి 'లేమొగ్గ', 'తరంగిణి' 'వేదన'; వఝల కాళిదాసుగారి 'భిక్షావతి', కుందుర్తి నరసింహారావుగారి 'ప్రావనజ్వాల', నట్టికొండ రంగయ్యగారి 'ప్రణయి', మధునాపంతులవారి 'తోరణము' 'గోభూమి', బెహ్హారి శ్రీనివాసమూర్తిగారి 'ప్రేమతపస్వి'ని; అత్తిలి, సూర్యనారాయణమూర్తిగారి 'పాలపుంత', సబ్నివీసువారి 'గేయగుచ్ఛము', నాళం కృష్ణారావుగారి 'విరిదండ' మొదలైనవి రసవత్కావ్యాలే. * తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు ఆంధ్రోద్యమాన్ని పురికొల్పుతూ 'రాష్ట్రగానం' అనే కావ్యము ప్రశంసనీయముగా వ్రాసినాడు. ♦ దీనిమీద చర్ల గణపతిశాస్త్రి విమర్శ వ్రాసినాడు. భారతి 35 ఇంద్రగంటి 'తెలుగువీణ' కె. అన్నమరాజశర్మ 'మల్లెపువ్వులు' సరిపల్లె విశ్వనాథశాస్త్రిగారు ఒక 'సాధకుడు' తమ అభిమానదేవతయైన లలితపైన 'లలితాశతకం' గాక ఆంగ్లములోనించీ మిల్టను వ్రాసిన 'కోమస్' అనే కావ్యాన్ని 'కామవిలాసము' అనే పేరుతో స్వేచ్ఛానువాదము చేసినాడు. విశ్వ విద్యాలయమువారు యం. ఏ.కు పాఠ్య గ్రంథముగా పెట్టి గౌరవమిచ్చినారు. 'తరంగములు' అనే పేరుతో పిఠాపురం యువరాజుగారు తమ కావ్యగానాన్ని చేసినారు. చక్కని భావాలతో నిండిఉన్నవి. పద్యాలన్ని. అడివి బాపిరాజు 'గోఘాళి' అనే

---

* కృత్తివాసతీర్థులు మళ్ళీ తండ్రి అయిన సభాపతిగారి ననుకరిస్తూ సద్యోనాటకాలు రచిస్తున్నట్లు 'రాసలీలా నాటిక' సాక్ష్యము.

♦ బోడేపూడి వెంకట్రావుగారి "ఆంధ్ర తేజము" ఇది ఒక చక్కని కథాకావ్యము వ్రాసినాడు. కీర్తిశేషులయిన వంగూరి సుబ్బారావుగారి 'మణిమేఖల' లోని క్షీరపత్ని కిది రూపాంతరము అన్నాడు కవి. విశ్వనాథ మెచ్చుకున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేరుతో చక్కని జానపదకావ్యాన్ని రచించినాడు. చాలా రసవంత ముగా ఉన్నది. కాని నండూరివారి కావ్యానికి ప్రతిధ్వనియా అని తోచవచ్చు. * వీరుగాక ఇంకా యితర ఖండకావ్యాలు పూరిపండా, ఉమర్ ఆలీషా ఇంద్రగంటి మొదలైన వారు వ్రాసినారు. జాషువా 'ఖండకావ్యాలు' రెండు సంపుటాలుగా ముద్రింపబడటమేగాక ఆయన వ్రాసిన "ఫిరదౌసీ" మొదలైన యితర కావ్యాలుకూడా యీకాలాన్నే ముద్రింపబడి ఆంధ్రదేశాన్ని కల్లారుముద్దుగా ఇయ్యబడ్డవి! ఇతనీ కాలములో నవ్యాకాశములో తేజోవంతముగా వెలుగుతున్న నక్షత్రము. ఇతని నుడికారము మిక్కిలి శ్రోత్రప్రేయము. ఇతనికి చక్కని పదజాలమే తెలుస్తుందిగాని శ్రుతి కటు పదజాలము తట్టనేతట్టదు. భాషా పరిశ్రమ చెయ్యడములో మత మడ్డురాదని సిద్ధాంతీకరించిన వాళ్ళలో ఈయన ముఖ్యుడు. క్రీస్తుమీద వ్రాసిన ఖండకావ్యము చాలాహృదయంగమము. క్రైస్తవుడైనను చిత్తవృత్తి మారకపోయినందులకు యీయనకు ఆంధ్రదేశమంతా అభినందిస్తుంది. ఈకాలములోనే విశ్వనాథ "శృంగారవీథీ"త్యాదులైన వెనకటి కావ్యాలుకూడా ప్రచురణ ప్రారంభమై దేశాన్ని ఆనందింప చెయ్యడము మొదలువెట్టినవి. కొందరు యువకులు మళ్ళీ యీమార్గములోనే సాధన చేసేవాళ్లు వావిలాల సోమయాజులు, రాప్రూరు సత్యనారాయణ మొదలైనవారు తయారౌతున్నారు.

వీరందరిలో ఒక్క విశేషము కనపడుతున్నది. వెనక, సృష్టికీ- విమర్శనానికీ విరోధ మనుకుంటూ ఉండేవాళ్ళు. ఇప్పటివా రట్లా

---

*"బాపిరాజు" చాలామందికి భావనా గురువు. అత్తిలి సూర్యనారాయణమూర్తి గారు ఆయనకు కావ్యాన్ని అంకితము చేసినాడు. రుక్మిణీనాథశాస్త్రిగారు ఈయనను "అలరవీంద్రుడవు నీవె అవనీంద్రుడవు నీవె" అని పేర్కొన్నాడు. బాపిరాజు ఇతను చాలా సర్వతోముఖ ప్రజ్ఞకలవాడు. కవై చిత్రకారుడై సినిమా డైరక్టరై చాల ఉన్నతమైన శక్తిగలిగి నిగర్వి సంప్రదాయాని కోసము పాటుబడే కొద్దిమందిలో ఈయన ఒకడు. ఇతని మాటలు పాటలు విన్నవాళ్ళు ఇతన్ని ఎన్నటికి మరువరు.గోనూతో గాక యితను రచించిన 'నాగరాజు' మొదలైన పాటలు చాలా ఉన్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకుండా వీటికి విరోధం లేదని చూపుతున్నారు. "ప్రతిభ" చూస్తే ఖండకావ్యకర్తలే గ్రంథవిమర్శనచేసే వాళ్ళుగా కూడా కనపడతారు. నవ్యసాహిత్య పరిషత్తువారి తరిబీతుక్రింద జరిగిన గొప్ప విశేషమిది. ఇది మొదటినుంచీ సభాపతి, నోరి, చింతా మొదలైన వారి ప్రతిభ యొక్క అనువృత్తి: నేదులవారు బెజవాడ పరిషత్సభలో ఇచ్చిన ఉపన్యాసము సభ్యులెన్నడూ మరవరానిది. విశ్వనాథ అధ్యక్షోపన్యాసము, వారి విమర్శన శక్తిని ప్రతిఅక్షరములోనూ వెల్లడిచేస్తున్నది. పింగళివారు అప్పుడప్పుడూ చెబుతున్న విమర్శనోపన్యాసాలూ, తుదకు "వ్యాసమంజరికి" వ్రాసిన ఉపోద్ఘాతములోనూ తమ విమర్శన శక్తినిచూపినారు. వెనకటివైనా రామలింగారెడ్డి ఆంధ్రదేశానికీ, భాషకూ తను అమూల్య విమర్శకాభిప్రాయాలను దయచేసినారు. ఈవిధముగా ఈ రెండుశక్తులూ కవులకు కలగడము భాషకు మహోపకారమనడములో ఎట్టి ఆక్షేపణాలేదు. ఈ సందర్భములో ఈ భాషా కుమారులంతా యీవిధముగా పెంచిన వాఙ్మయము యావత్తు ఒకే ధారావాహికగా వస్తున్నదని వీరిలో ఉపజ్ఞకల వారనుకొనడము చాలా సరసముగానూ యువకులకు తెలియజెప్పటముగానూ ఉన్నది. ప్రథములైన రాయప్రోలు మన పూర్వసాహిత్యాన్ని "తెనుగు మాన్యము" అన్నాడు. దానిమీదే మనకు అభివృద్ధి చెయ్యాలని వీరి ఊహ. "పరిణతవాక్కు, లసదనవద్య కళాకవితా పితామహుల్ స్థిరముగ నిచ్చిరీ తెలుగు తీయనిమాన్యము" అన్నాడు. ఇటువంటి భావముతోనే నోరి "ఆంధ్రకవిత్వములోని షాపన్లు" అనే వ్యాసము రచించినాడనుకుంటాను.* వేదాలనించీ మొదలెట్టి, వాల్మీకి, వ్యాసుడు,

---

* కందుకూరి రామభద్రరావుగారు "తెలుగుతోట" అనే ఖండకావ్యములో కూడా ఇదే అనువృత్తభావం ఇణిగిఉందనుకుంటాను. "ఎంతచక్కనిదోయి యీ తెనుగుతోట" అని ప్రారంభించి "నాదుతలవులు రేపు నా తెలుగు తోటలో పాడుకొననిండోయి, పలవింపనిండోయి" అన్నాడు. అప్పటినుంచి, యీతోట ఒకటేననే భావమువస్తున్నది. ఇంద్రగంటివారు 1939 మార్చి భారతిలో వ్రాసిన వ్యాసములో ఇట్లా అన్నారు. "నేటి కాలపు కవిత్వము-——కొందరన్నట్టు కేవలము పూర్వకవిత్వ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుణాఢ్యుడు, కాళిదాసు, భవభూతి, తిక్కన్నలలోనుంచీ అనువృత్తై తనలోని దాచుకున్నాడీ కవితాస్రవంతిని. ఇంకా కొందరు కూడా ఈ విధముగానే తలచినట్లు కనపడుతుంది. ఇది చాలా సమంజసము! కొందరుమాత్రము తామెక్కడినుంచో అంట్లునాటబడ్డట్లు వచ్చి యిందులో పడ్డామని అనుకుంటున్నట్లు తోస్తుంది. ఈ అనువృత్తి భావమే సాహిత్యానికి పునాది. ఇదే సాంప్రదాయ విచ్ఛిత్తి కాకుండా సాహిత్యాన్ని సరియైన త్రోవలో పెడుతోంది. సభాపతి, నరసింహ శాస్త్రిగారులు కూడా యీభావాన్నే చాలామార్లు నొక్కి చెప్పినారు. ఇందుకు మరొక తార్కాణమిస్తాను. వీరు గ్రంథవిమర్శలు చెప్పినప్పుడు చెప్పే కొన్నిమాటలూ, నిర్వచించే పద్ధతులూ, మన పూర్వుల సంప్రదాయాలతో ఎంతమాత్రము భిన్నించడము లేదు. కొన్ని చూపుతాను. గ్రంథ నామాలను గూర్చి చెబుతూ మేఘ సందేశ విమర్శలో హనుమచ్ఛాస్త్రిగారు 'గ్రంథనామం యింకా కొంచెము స్పష్టమై ఉండడము అవసరం అన్నాడు. ఇంకా 'మరిన్ని' వంటి చ్యుతసంస్కృతులున్నూ అక్కడక్కడ కనబడుతావున్నాయి" అనడము చాలా ఆశ్చర్యము. ఆ విమర్శించిన కావ్యము చ్యుత సంస్కృతి ఉండకూడని కావ్యము కాబట్టి సమంజసమే! పట్టాభిగారి కావ్యము విమర్శిస్తూ నరసింహశాస్త్రిగారు "...ఈ కవిని అనుకరించి యితరు లెవరైనా కావ్యాలు వ్రాస్తే వాళ్ళను విశాఖపట్నం పంపవలసి వస్తుంది" అన్నారు. ఎంత కఠినము? 'రైతుబిడ్డ' అనే నాటకము విమర్శించటములో వెంకటరత్నంగారు, 'కవి పాత్రల మరుగున ఉండడము సమంజసముగాని ప్రచారకుడుగా రంగంమీదికి మాటిమాటికీ ప్రత్యక్షం కారాదు." అని చక్కగా వ్యంగ్యప్రాధాన్యాన్ని నిర్వచించినాడు. * ఇవి మచ్చుకు చాలనుకుంటాను.

ముతో సంబంధంలేకుండా, పూర్తిగా ఇప్పటివారి ప్రజ్ఞావిశేషమువల్ల సృష్టింపబడిన అపూర్వ సంస్థ——కాదని తోస్తుంది. ఇంతేకాక యిది వేదకాలమునించీ ప్రవహించే "కవితా స్రవంతి" అనికూడా చెబుతూ పైన ఉల్లేఖించిన బాపిరాజుగారి గీతభావాలతో ఏకీభవించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీటితో పాటు మాండలిక పదములనుగూర్చీ, కవి వ్రాసే కథావస్తువును గూర్చి, సృష్టించే పాత్రలనుగూర్చి, వ్రాసేటప్పుడు కొన్ని కొత్తవిషయాలను చెప్పడము న్యాయమే! కాబట్టి విమర్శించినదోవ చక్కగా పూర్వాధునిక ఫక్కీల సమ్మేళనము చాలా సమంజసమూ కర్తవ్యమూను! ఇది వీరు నిర్వర్తిస్తే ఆంధ్రసాహిత్యానికి చాలా సేవ చేసిన వాళ్ళౌతారు.

మనవి:

ఇప్పటి సాహిత్య పరిస్థితులనూ, సాహిత్య వాతావరణాన్నీ, సాహిత్య సంపర్కాలనూ, అనుసరించి పూర్వుల సాహిత్య దృష్టికి విపరీతాలు కాకుండా ఉండే విమర్శనాపద్ధతులను నెలకొల్పి, వ్రాసేవాళ్ళకు మార్గాన్ని నిరూపించడమూ నవ్యులు ముఖ్యముగా చెయ్యవలసిన పనులలో ఒకటి. ఈ విషయములో నవ్యులలో పండితులూ, సాహిత్యవేత్తలూ అయినవాళ్లు తప్పక ప్రయత్నిస్తారని ఆశిస్తున్నాను. ప్రతిభలో మనవాళ్ళు కొందరు వ్రాస్తున్న సాహిత్య వ్యాసాలు చూస్తే నాకీ ఆశ కలుగుతున్నది. ఉత్సాహముతో ఉప్పొంగుతున్న యువకులు చేయవలసినపని యిది. నినికాంచీమా బొత్తిగా విడిపోవద్దని ప్రార్థన.

ఈదశాబ్దాంతానికి దగ్గిరే భావినవ్యాంధ్రసాహిత్యమార్గదర్శి శ్రీ రంగం శ్రీనివాసరావుగారు జననము(1910) భారతిలో ఖండకావ్య రచన ప్రారంభించినాడు. ఈయన అప్పటి రచనలను చూచినవాళ్లు ఇప్పుడాయన వ్రాసే కావ్యాలవంటివి వ్రాస్తాడని అనుకొనిఉండరు. ఇతర ఖండకావ్యకర్తలగు నవ్యులవలెనే యీయనకూడ భావగీతాలు కొన్ని రచించినాడు. భారతీ సంపుటాలలో కొన్ని ఖండకావ్యాలు ఒక కథ కనబడుతున్నవి. వాటిలో మొదటిది శివతాండవము మీద "ప్రళయనర్తనమ"నే పేరుతో ఉంది. చక్కని సలక్షణ భాషాశైలిని. గాడీ రీతిలోఉన్నది. ఈయన తన ప్రథమ గీతములోనే శివునితాండవము చెయ్యమనే కోరిక చాలా విచిత్రముగాఉంది. ఇప్పుడున్న

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సృష్టిమీద నిరాశతో, ప్రళయానంతరము మంచి సృష్టి వస్తుందనే ఆశతో దీనికి ప్రేరకము తెలియదు. నాశనము పునస్సృష్టికి పూర్వరంగము కాబట్టి లోపములేని స్వచ్ఛమైనసృష్టి కావలెనని కవికుమారుడు కోరుతున్నాడా అనిపిస్తుంది భాషమాత్రము మిక్కిలి హృదయంగమమై, సన్నివేశానికి తగిన పారుష్యము కల్గియున్నది. తర్వాతది "అహర్ముఖం" అనేగేయం. తెల్లవారుజాము ఒక కలకన్నాడు. పూర్వ భారత దేశావస్థ కళ్ళకు కట్టినది. వెనుకటి ఋష్యాశ్రమాలు, మునులు, ఋగ్వేదగానము, కనపడ్డై వినపడ్డది కాని తన కేమీ అర్థముకాలేదట! ఈగేయము కూడా చక్కని సలక్షణ భాషలోనే ఉన్నది. వస్తువుకూడా పూర్వ భారతౌన్నత్యము కాబట్టి మనస్సునాకర్షించేదే! మూడోది "అంధకారము" అనే శీర్షి కకలది. సంధ్యాకాలవర్ణనము కవికుమారుడు సంధ్యకూ, అంధకారానికీ, నక్షత్రాలకూ సంభాషణకల్పించినాడు. ఇదికూడా గేయమే! అంధకారానికీ నక్షత్రాలకూ అవినాభావసంబంధము కలిగిన సఖ్యము. ఈసఖ్యాన్ని చక్కని ఈక్రింది గీతములో వర్ణించినాడు.

> "నిలువలేనే నీవు నిలచియుండని వేళ
> వెలుగలేనే నీవు విస్తరించనివేళ,
> నీ కాటుకలచేత నా కను ల్వికసించు,
> నీకు నేనే నాకు నీవె యీ లోకాన"

ఎంత అందముగాఉంది! చీకటిని "కాటుకలు" అనేపదముతో వివక్ష చెయ్యడముచాలా హృదయంగమముగా ఉన్నది. ఇదిప్రకృతిసిద్ధము. నేత్రరోగము వచ్చినప్పుడు కాటుకచేత కళ్లు విస్తృతాలవుతవి. ఇది వైద్యశాస్త్రముమీద ఆధారపడ్డ ఆభేదాధ్యవసాయము! ఇది యీకాలములో క్రమముగా ఆభివృద్ధి అవుతున్న ఒక పద్ధతి. శాస్త్రాలలోనించి సాదృశ్యకల్పన. తుదిపాదములో సఖ్యముచక్కగా ఉగ్గడించినాడు కవికుమారుడు. సంఖ్యములోఉండే అన్యోన్యాశ్రయముఒకరు లేకుండా రెండోవారు ఉండలేకపోవడము చక్కగానిర్వచించినాడు. చాలారసవంతముగా ఉందీగీతము. ఈగీతములో ఈయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సఖ్యమనే పరమావధికి దగ్గరగా వెళ్ళినాడు. నాల్గోది 'అంతస్సమాధి' అనే శీర్షికగలది. ఇదికూడా "అహర్ముఖం"లాగు ఒక కల. కలలో కృష్ణరాయలసభను చూచినాడు కవికుమారుడు. అప్పటి భారత దేశౌన్నత్యము ఒక్కమాటు కళ్ళకు కట్టినది. అప్పటివైభవము మళ్ళీ ఎప్పటికైనా వస్తుందా అని కవి చాలా శోకిస్తాడు. ఇదికూడా దేశ భక్తిస్ఫోరకమైన గీతము. తర్వాతది 'నిశీథసాంత్వనం' అనే శీర్షికతో ఉన్నది. ఇదీకూడా సామాన్యముగానే ఉన్నది గాని విప్లవద్యోతకముగా ఎంతమాత్రము లేదు తుదిగీతము "సుమార్చన" అనేది. దీనిలో పూలన్నీ కోయ్యడము పరమేశ్వరార్చనము జరపవలెనని. ఇదికూడా చాలా భక్తిరసస్ఫోరకముగా ఉంది. పరమేశ్వరార్చనకు సుమచయము సేకరించటముకంటె సత్కార్యముంటుందా? ఇంత వరకు ఈయన కావ్యాలలో మామూలుకంటె భిన్నమైనమార్గాలు యెట్టివీ కనపడలేదు. * ఇక కథసంగతి చూస్తే అది "సోములు చెప్పినకథ" అనే శీర్షికలో ఉన్నది. లోకవృత్తములో కనపడుతున్న శృంగారమే దీనిలో వస్తువు. ఇక్కడకూడా విప్లవము ఏమీ కనపడటము లేదు చక్కనిభాష, శైలి, చక్కనిభావన, మనోహరమైన వస్తువు. ఈ విధముగానే ఉంది సందర్భము. మల్లవరపు విశ్వేశ్వర రావుగారు కూడా ఈ దశాబ్ది ఆఖరులో వ్రాత మొదలుపెట్టినట్లు కనపడుతుంది. ఈయన "స్వప్నభంగమ"నే పేరుతో ఒక ఖండకావ్యము వ్రాసినాడు. * ఇది గేయము. ఇందులో ఛందస్సులో ఒక విశేష మున్నది. పదాలూ సమాసాలూ వెనకటి పాదములోనించీ తర్వాత పాదానికి ప్రవహించే గుణము పెట్టినాడు. ఇది వెనకటి వాళ్ళలో అక్కడక్కడా కనపడుతుంది. ♦ కాని దీనిలో దాదాపు

---

* భారతి, శుక్ల ఆషాఢము.

♦ గురజాడ అప్పారావుగారి 'కాసులు'

'వినుము ధనములు రెండు తెరగులు
ఒకటి మట్టిని పుట్టినది; వే
రొకటి హృత్కమలంపుసౌరభ
మ, దియు నిది యొక్కెడను గలుగుట
యరుదు;...............'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిపాదమూ అట్లాగే ఉన్నది. ఆంగ్లములో "Run on verse' అంటే 'అనువృత్తగీతి' అందామిటువంటిదాన్ని. * ఈయన వెనకటి కవిసమయాలనే అలంకారాలనే ఉపయోగించినట్టు కూడా కన పడుతుంది.

'సుఖశంప మరగించి
శోకాంబుదమె పెంచి'

చూస్తే ఈయునకు కొంత కృష్ణపక్షకర్తయొక్క అంశ ఉన్నట్టు తోస్తుంది. శోకము మేఘమూ, సుఖము మెరుపూ, మెరుపు క్షణ భంగురము! ఇంతకంటె శోకము చిరకాలవర్తి! ఈవిధముగా వచ్చే తరములో కవితావిప్లవానికి మార్గము తీసిన వాళ్ళీదశాబ్దిలోనే తలెత్తటము మొదలెట్టినారు. కాని అటువంటి చిహ్నమేమి యిప్ప టికి కనపడడములేదు. ఇప్పటికి వీరిద్దరుకూడా సంప్రదాయాన్ని యెంతమాత్రం ఉల్లంఘించలేదు. క్రొత్త Inspiration రాలేదు. ఇది యెప్పుడు రావడానికి మొదలుపెట్టినదో –

---

* ఒకాయన 'సింహావలోకనగీత మన్నాడు.' మొత్తంమీద 'గచ్ఛచ్ఛైలి' తో ఉన్నదన్న మాట.

'సమ్మోహనస్వప్న
సంతతానంద ప్ర
పంచమ్ములో సుప్తి
నింతకాలముదాక,
....
వింతవింత సుఖప్ర
వంతీజాలాలలో
దేలియాడుచు నింద్రి
యాలు సల్పెను కేళి'

శ్రీ శ్రీ ది-ఇటీవల 'మాలతీమాధవమ'నే నాటిక ప్రసారిత మయింది రేడియో కేంద్రమునుంచి !

'సువర్ణాక్షత'లనే సంపుటిలో శ్రీ శ్రీ 'రనాన్ వర్సు' అర్థవంతంగా గీతించి నాడు. అంతకుపూర్వం అనగా, 1930 లో వచ్చిన 'శృంగారకంఠాభరణం' అనే శృంగారసంచికలో ఇతను 'హారతి' అనే ఖండికను రచించాడు. అందులో

'జ్యోతిర్మనోజ్ఞముల్ పవిత్రము
హార్దముల్ మన భాగ్యముల్
వీత ప్రపంచవ్యథాత్ములమై
వెర్రి పోదము వెన్నెలకా' అన్నాడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీరంగం శ్రీనివాసరావునుగురించి మండపాక పార్వతీశ్వర శాస్త్రి అభిప్రాయం చూడండి:—

“సజీవులైన ఆధునికములలో ప్రథమస్థానం వహించవలసిన వారు శ్రీరంగం శ్రీనివాసరావుగారు. ఈయువకుణ్ణి మొదటితరగతిలో చేర్చలేదు సరిగదా ఇంతకన్న సగానికి సగంతక్కువైన వాళ్లందరినీ వీరాధివీరులను చేసినారు. ఇది వింతలలోవింత. ఈమధ్య కవిగారు నాకు వ్రాసిన కార్డులో ఉన్నసంగతులు చూస్తే ఈకవి చాలా విశాలహృదయుడనిన్నీ, ఆధునిక కవులలో ఉత్కృష్ట స్థానం వహించవలసినవాడనిన్ని గోచరించును. ఆ ఉత్తరములో కొంత భాగము ఈ దిగువ వ్రాస్తాను.

శ్రీ శ్రీ

“నవీన కవిత్వము ఆధునికాంధ్ర వాఙ్మయానికి నిస్సంశయంగా నిరుపమానమైన అలంకారమని నానమ్మకము. భావగతం కాని పద్యానికి కావ్యక్షేత్రంలో స్థానంకాదనికూడా విన్నవించ సాహసిస్తున్నాను. హృదయాలను, మానసాలను కలవరపరుస్తూ అల్లకల్లోలంగా ఘూర్ణిల్లే ప్రమాద ప్రాంతరాలలో కవికి నిరాఘాటంగా విహరించగల అధికారముకలదు, అట్టి అతని సంచారాలలో ఏసన్మనోహరార్థానవో కావ్యగతం ఒకటి మెరుగులుతీరిన విలక్షణ రచనాధోరణితో వెలుగుచూస్తూంది. ఆగీతం కవి అనుభవించిన రసస్థాయిని సమగ్రంగా పాఠకునిలో ఆవిష్కరించ గలుగుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్కృష్ట భావగీతానికి నానిర్వచనం ఇది. ఆమహోన్నవి సంసిద్ధి నందుకోవాలని చేస్తున్న ప్రయాణాలు నా ప్రస్తుతరచనలు ఎప్పుడూ ఉన్నతి మార్గానికే దారితీస్తాడు మానవుడు. ఆదర్శముల పరమోత్కృష్టత అతనిసాధనకు లక్ష్యము.

"A man's reach must exceed his grasp.
Or what is there a heaven for ?"

ప్రస్తుతమునా ప్రవృత్తి పైని చెప్పిన (Browning) భావాని కనుగుణ్యంగా ఉంది. మానవుడు భూతలస్వర్గ సామ్రాజ్యాన్ని సాధిస్తాడనే (Optimism) కూడా నాది! చూదాం! చూదాం!"

దీనినిబట్టి ఈకవి ఎంతశక్తికలవాడో పోల్చుకోవచ్చును.

—భారతి 1934 జూన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

కొన్ని నవీనుల సిద్ధాంతములు : విమర్శ

6

కళకు కళయే ప్రయోజనము

ఈ సూత్రమీకాలములో అమలులోకి వచ్చినది. వెనకటి వింశతి వర్ష కాలములోనే మొదలుపెట్టి కొంచెము కొంచెము వ్యాపించి యీకాలములో నవ్యులలో చాలమందిలో గట్టిపడ్డది. సభాపతివంటి వారు తాము మౌనమువహిస్తూ శిష్యులచేత చెప్పిస్తూఉంటారు. అసలు ఇట్టి విషయము మన పూర్వలాక్షణికులకు తట్టినదో లేదో చూదాము! వారు చెప్పిన కావ్యప్రయోజనాలలో రెండూ ఉన్నవి! "కావ్యం యశసే, అర్థకృతే, వ్యవహారవిదే, శివేతరక్షతయే, సద్యః పరనిర్వృతయే, కాంతాసమ్మితతయోపదేశయుజే." ఇక్కడ రెండు భాగాలుగా అవుతుందీ సమస్య:—

(1) కవికి తన స్వానందమేగాక పరానందంకూడా ప్రాప్యమూ ఆదర్శమూనా ? లేక కోకిలపాటల్లే తనకూ, యితరులకూ కూడా నిరర్థకమై సహజమా ?

(2) కళకు అందులో కావ్యకళకు నీతి ఆదర్శముగా ఉండవలెనా ? అక్కరలేదా ?

పై సంస్కృత లాక్షణిక వాక్యములో రెండూ ఉన్నవి ? 'సద్యఃపరనిర్వృతయే' అన్నప్పుడు ఎవ్వరి నిర్వృతి ? రచయితదా పఠితదా ? పై వాక్యములో అది వివరముగా లేదు. ఇద్దరి ఆనందమనే చెప్పవలె. ఇది సమంజసము. ఎందుకంటే, కవి తాననుభవించే ఆనంద మితరులకు కలగజేస్తాడు. తాను ముందానందంపొంది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తదనురూపానందము నితరులలో కలుగ చేస్తాడు. ఇక్కడే నటకుడికీ కవికీ భేదమున్నది. ఇద్దరికీ చాలా పోలికలున్నవి. కాని పై విషయములో మాత్రము కొంచెము భేదమున్నది, ఎప్పుడూ నటుడు తాను నటిస్తున్నాననే భావము మరవ కూడదు. కాని కవి తాను వర్ణిస్తున్న వస్తువులో రసము ఆస్వాదించవచ్చు. ఐక్యము పొందవచ్చు. తాను సృష్టించిన వ్రాతలలో లీనుడు కావచ్చు. ఈక్రింది విమర్శక వాక్యము చూడండి. 'ఇంద్రియములు రసస్నిగ్ధములైనప్పుడు విషయరాజ్యము ఆనంద రసముయొక్క విలాస భూమిగ గన్పట్టును' (సమీక్ష). కళాకర్తల కందరికీ యింతే. ఇంత శ్రమపడి వాళ్ళురచించే గ్రంథముగానీ, చిత్రముగానీ, అనుకరణమే! ఎందుచేత ?అందులో పాత్రలు అసలువారుగారు. వారికి మేధో మాంసాలులేవు. వాక్చిత్రముచేత కావ్యములోనూ, ఆకృతిచిత్రముచేతచిత్రకళలోనూ, ఉన్నట్టు కనపడతారు.* మొదటేది మనోగోచరము! రెండవది యింద్రియగోచరము! మనస్సు బాహిరంగముగాక అంతరమైనా, దానికికూడా యింద్రియత్వ మిచ్చినారు మనవాళ్ళు! "మనష్షష్ఠానీంద్రియాణి" అన్నాడు శ్రీకృష్ణపరమాత్మ! అనగా సాక్షాదింద్రియము కాకపోయినా యింద్రియ గుణాలుకలది. ఇంద్రియాత్మలమధ్య తార్పుకత్తె మనస్సు! "ఆత్మామనసాసంయుజ్యతే, మనఇంద్రియేణ, ఇంద్రియమర్థేన" అన్నాడు శాస్త్రకారుడు.

---

* అడివి బాపిరాజొకచోట యిట్లా అన్నాడు. 'కవిత్వమునందున్నూ, సంగీతము నందున్నూ అనుకరణము అనలేదు. ప్రకృతి వున్నది వున్నట్లు చెప్పడం అనుకరణము కాదు.' పాపము ఈ వాక్యములోనే కాదంటూ అవునని చెప్పినాడు. 'ఉన్నది ఉన్నట్లు చెప్పడము' అనేదాన్లోనే అనుకరణమని తేలుతున్నది. మాతృక ఉన్నది. ఉన్నట్టు చెప్పడము అనుకరణము. ఉన్నట్టు చెప్పడముచేత ఉన్నది కాదిది. ఉన్న దాన్ని చెప్పడముచేత అనుకరణమైనది. ఇక్కడ సంగీతము సంగతి మనకక్కరలేదు. తర్వాత వాక్యములో ఇంకా స్పష్టముగా చెప్పినాడు. 'అది వర్ణించడము". అంటే అసలది కాదు వర్ణన అన్నమాట ! అంటే మళ్ళీ అనుకరణమే ! చిత్రముకూడా యింతే.

Vide - (లలితకళలు - లక్ష్మణరాయ వ్యాసావళి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"విశ్వముయొక్క బహిర్ద్వారములు బంధింపబడి యుండుటచే, విశ్వాంతరమున నిర్మల కాంతితో వెలుంగు నాత్మానందము సామాన్యులకు ప్రాప్యముగాకున్నది. ఈ బహిర్ద్వారములను తెరచి-యందలి యాత్మస్వరూపమును చూపగల తాలవు జెవియే-విశ్వాత్మయొక్క మూర్తిస్ఫురణమును చర్మచక్షువులకు గోచరింపజేయు జ్ఞానాంజనమే ఈ కళ". గ్రహణం చర్మచక్షుస్సుచేతనే అయినా ఈ ఆనందము అనుభవించేది మనస్సుద్వారా ఆత్మే కాబట్టి ఆత్మ స్వరూపాన్ని తానుచూసి యితరులకు చూపేవాడు నిజమైన కవి!

ఈ కళవల్ల ఆనందమిద్దరికీ ప్రాప్యమే! నవ్యులు తమను కోయిలలుగా చిత్రించుకోవడమొక పరిపాటైపోయినది. ఆంధ్రజాతికి వసంతకాలమొచ్చినది. ఆ వసంతములో తాము కోయిలలు. ప్రకృతి సిద్ధముగా పాడుతున్నారు. పాడడానికి కారణము వసంతాగమనము కోయిలకు. వీరికికూడా జాతిలో ఉత్పన్నమైన నూతన శక్తే కారణము. ఇంతవరకే సరిపోతుందిగాని సామ్యము తరవాత పట్టదు. ప్రకృతి జడము. కోయిల అజ్ఞాని. కాబట్టి ఈ సాదృశ్యము పూర్తిగా వర్తించటానికి వీలులేదు. జాతిజడమెంతమాత్రము కాదు! తమను కోకిలలవలె అజ్ఞానులనుకునేటట్టైతే అది ఆత్మవంచనే! కోకిలపాటకు సంపూర్ణసాదృశ్యము తీసుకుంటే మరో విప్రతిపత్తి ఉంది. కోకిలకు మనము వింటున్నామనే జ్ఞానము లేదు గాని మనముమాత్రము వింటున్నాము. అట్లాగే కవి మనకోసము పాడకపోయినా అతనిపాట మనకు వినపడి ఆనందమో జుగుప్సో పొందుతూనే ఉన్నాము. దానివల్ల మన చిత్తవృత్తిలో కలిగిన మార్పును మనము వెల్లడిచేస్తే, కోకిలకు ఏమీ తెలియనట్టు కవి కూడా యేమీ తెలియకుండా ఉంటాడా? అట్లా ఉండేటట్టేఅయితే ఈ పద్యాలద్వారా తమ ప్రచారమెందుకు? తమ ఈ ప్రవర్తనే యితరులనేమాటలకు తమరు సమ్మతియో అసమ్మతియో తెలుపుతున్నారని నిరూపిస్తున్నది! కాబట్టి ఈ వాదము చెయ్యడమే తమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాదానికి బలహీనము తెచ్చిపెడుతున్నది. ఉదాహరణము కారణ మెప్పటికీ కాదు. అది సాదృశ్యకల్పనతో విషయగ్రహణ సహకారే గాని, అంతకంటె యెక్కువపని చెయ్యలేదు. కోకిలాసాదృశ్యాన్నివీరా లంకారికముగా చెబుతున్నారని గట్టిపడుతున్నది! ఇంతమాత్రము చేత ఒకమూలసూత్ర నిర్ధారణము చెయ్యట మెంతమాత్రము పనికి రాదు. అజ్ఞానైన కోయిలతో తమను పోల్చుకోటమే ఒకలోపము! పైగా దానిని ఒక కారణముగా గ్రహించడమంతకంటె గొప్ప పొరబాటు! వసంతాగమనమూ, తత్కార్యమైన కోకిలగానమూ, రెండూకూడా అవినాభావసంబంధముకలవి. ఇలాగే యిటువంటి సంబంధమున్న అనేకవిషయా లున్నవి! కాని కోకిలాగానము చెవుల కింపుగా ఉంటుందనీ, వసంతమెప్పటికప్పుడు నూతనత్వము కలది కాబట్టినీ, దీన్ని గ్రహించినారని నా అభిప్రాయము. అంతకంటే యీ సాదృశ్యాన్ని దూరము తీసుకుపోకూడదు. కావ్యము గానము చేసే కవికీ, చదివే పాఠకులకీ ఆనందము కలగచేస్తుంది. కోకిలా గానంవలె వినేవాళ్ళకుమాత్రము కాదు. నిరర్థకమూగాదు. తెలియ కుండా గానముచేసే కోకిలాగానము వంటిదీకాదు. కార్లైలను మహా కవి కవిని ప్రవక్త (Prophet) అన్నాడు. ప్రవక్తఅంటే ఒక సందే శాన్నిఇచ్చే వ్యక్తిఅన్నమాట. ఒక సందేశమూ, యిచ్చేవారూ, పుచ్చుకునేవాళ్ళు అనే మూడువస్తువులున్నవి*! లోకములో ప్రతి వ్యక్తిచేసే అన్ని కార్యాలూ యితరులకు సంబంధించినవి కాక పోయినా వాటిలో కొన్నిమాత్రము స్వసంతోషానికే కాకుండా పరసంతోషానికూడా చేస్తూఉంటాడు. భార్య భర్తృసంతోషము కోసము పాటుపడుతూ ఉంటుంది. భర్త భార్యా సంతోషము కోసమూ, తల్లి తన పిల్లవాడికి సంతోషము కూర్చడానికీ, యీవిధ ముగా ఇతరుల సంతోషముకూడా కర్తకు ప్రాప్యముగా ఉంటుంది. తుదకు బట్టకట్టుకోడం తనకొరకూ యితరులకొరకూ కూడాను. బుద్ధి పూర్వకముగా నగ్నతను ఆచరణములోపెట్టేవాడు, వేదాంతిఐనా,

---

* ఈ అనుబంధత్రయము మోక్షముద్రా కా అను వృత్తము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పిచ్చివాడైనా కావలె! ♦ ఇటువంటివారు అత్యల్ప సంఖ్యాకులు. కాబట్టి "ప్రయోజన మనుద్దిశ్యనమందోపి ప్రవర్తతే" అన్నట్టు ప్రయోజనము కోరకుండా యెవ్వడూ యేపనిని శ్రమపడి చెయ్యడు. ఆ ప్రయోజనాన్నే స్వపరుల నుద్దేశించి చేసేది కావ్యము! ప్రేయసి కోసము పరితపిస్తూ, దుఃఖ పడుతూ, ఆహ్వానమిస్తూ, ప్రేయసినే వస్తువుగా గ్రహించినకవి, నాతృప్తికోరకే నేను పాడుతున్నాననడము నేను పాడుతున్నదాని అర్థమునాకే తెలియదనడముకంటె హాస్యాస్పదమైన విషయము లేదు. కవి పాఠకులు పరస్పరము అవినాభావ సంబంధము కలవారు*.

♦ ఇప్పుడు ఈ రెండూకాని నగ్నవాదులు జీవితవిషయములోనూ కళా విషయంలోనూ ఉన్నారు! ఇక్కడ వాళ్ళను నేను గ్రహించడము లేదు.
(Dadaism, Nudism)

* భామహదండివామనులు పూర్వభారతీయ లాక్షణికులలో కావ్యప్రయోజనాలలో కర్తకు కీర్తిన్నీ పాఠకుడికి ప్రీతిన్నీ నిర్ణయించినారు. ఇందులో కవితోపాటు పాఠకుడినికూడా ఈ లాక్షణికులు కావ్యప్రయోజనాలలో సమభాగిగా చేసినారు. సహృదయుని వదలితే కవికి గతిలేదు. అల్లసానివాడు "ఊహతెలియంగల లేఖక పాఠకోత్తముల్ దొరకినగాక, ఊరక కృతుల్ రచియింపుమటన్న శక్యమే!" అన్నాడు! అలౌకికానందము కావ్యప్రయోజన మన్నప్పుడే సహృదయుణ్ణికూడా కలుపుకున్నట్టు స్పష్టము! ఆర్నాల్డు బెన్నెటు అనే ఆంగ్లవిమర్శకుడు "సహృదయత్వం" (Literary taste) లో The aim అనే అధ్యాయము చదివితే సత్యము తెలుస్తుంది. కవికి కావ్యమువ్రాయటానికి ఎంత విజ్ఞానము కావాలో సహృదయుడికి కవిహృదయ ప్రవేశముచేసి తానానందముపొంది ఇతరులకు కవి సందేశము చెప్పటానికి అంత విజ్ఞానమూ హృదయవికాసమూ, కావలె! కార్లైలేమన్నాడో చూడండి:—

"Criticism must be like an inter-preter between the inspired and the uninspired, between the prophet and those who hear the melody of his wo ds." (ఉద్రిక్తులకును, అనుద్రిక్తులకును మధ్య అనగా ప్రవక్తకును నాయన వాక్యరసమును విను సామాన్య ప్రజలకును, మధ్య వ్యాఖ్యాతవలె విమర్శకుడుండ వలెను.) ఈ వాక్యములో విమర్శకకృత్యాన్ని ఉగ్గడించినాడు కార్లైలు!

విమర్శకుడనేటప్పటికే సహృదయుడు రంగమువిూదికివచ్చినాడు.

*కోరిలెడ్జి యేమన్నాడో చూడండి: "Not the poem that we have read but that to which we return possesses the genuine quality of poetry."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక రెండవసంగతికి వద్దాము. శాస్త్రకారుడు ఇదికూడా "కాంతాసమ్మిత తయోపదేశయుజే" అని చెప్పినాడు. ధర్మబోధ కావ్య ప్రయోజనాలలో ఒకటని మొదటి లాక్షణికులు కంఠోక్తిగా చెప్పినారు. ♦ తర్వాతవాళ్ళు చాలామంది ఒప్పుకున్నారు. కాని యిటీవల అనగా 200 సంవత్సరాలమధ్య ఉన్న కొందరు నవ్యలాక్షణికులు ఈ ధర్మబోధకత్వాన్ని కొంచెము రెండవరకము క్రిందికి దింపినారు. మొదటి లాక్షిణికులు ధర్మముమీద చాలా ఒత్తినారు. వారిలో భామహుడు మిగిలిన శాస్త్రాలవలెనే దీన్ని చేసి మోక్షము ప్రాప్యమనికూడా వ్రాసినాడు. తర్వాత లాక్షణికులు కొంచెమీ అభిప్రాయాన్ని వెనకపెట్టి అలౌకికానందాని కెక్కువ ప్రాముఖ్యమిచ్చినారు. వీరు రసవాదులు. వీరికి ధర్మముకంటె రసము ప్రధానము కాబట్టి దానికి ప్రాధాన్యమిచ్చినారు. కాని వెనకటి "కాంతాసమ్మిత తయోపదేశయుజే" అనే అంశాన్ని బొత్తుగా వదలలేదు. ఈ ఆనందము ఆంగ్లలక్షణ కర్తలయొక్క అభిప్రాయానికి దగ్గరకివస్తుంది. ఈ వాదాన్ని మన నవ్యులు అను

"మనము చదివిన గ్రంథముగాక యేగ్రంథము పునఃపఠింతుమో, యది యుత్తమ కావ్యమనదగినది."

ఇందులో "we" అనే పదముతో వ్యాచ్యులెవ్వరు ? పాఠకులన్నమాట! ఏజాతి వాఙ్మయములో విమర్శన మెక్కువగా పెరుగుతుందో అది ఉత్తమమైనదనిగుర్తు! విమర్శనమంటే సహృదయకృత్యము !

The test of a great book is whether we want to read it only once or more than once. Any really great book we want to read the second time even more than we wanted to read it the first time; and every additional time that we read it, we find new meanings and new beauties in it.

L. Hearn

♦ "చతుర్వర్గ ఫలప్రాప్తిః సుఖాదల్పధియామపి–కావ్యాదేవ"

—విశ్వనాథకవిరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూలముగా ఉన్నదని గ్రహించినాడు. ఈ వాదానికి ఆధునిక విమర్శకులలో ముఖ్యుడు కట్టమంచి *

'కావ్యము, శిల్పము, నీతిశాస్త్రము కాదు. ధర్మశాస్త్రము కాదు. శిల్పము యొక్క యుత్కర్షనికర్షముల నేర్పరుపవలయునన్న దాని రచనాసంవిధానములబట్టి నిరూపించనగునేగాని, భగవద్గీతల యంతపారిశుద్ధ్య మిందులోలేదు. రామానుజ భాష్యమువలే ముక్తిదాయకముకాదు. అని వాపోవుట నిర్నిమిత్తప్రలాపము. …… …… శిల్పముయొక్క ముఖ్యోద్దేశము మనసును హరించుట. ఈ వశీకరణశక్తి యుండినయెడ నీతిలేకున్న నేకొదువయు లేదు. అది లేనిచో నుపనిషత్తుల నుడుకబెట్టి ధృతిగుంపయుతీసి ముందునించినను నేఫలమును లేదు. కావున మన భావము నీతి ముదురునట్లు చికిత్స దోహదము, ప్రాయశ్చిత్తము చేయవలయునను పరమ పారిశుద్ధ్య దురంధరుల కొకదండముపెట్టి దూరముగ బొమ్మంటయే కర్తవ్యము.''

తర్కంతోపాటు దూషణతో తన వాదాన్ని సాధించటానికి ప్రయత్నిస్తున్నాడీయన! నీతి అంటే ఈయన కంతకంటకమై పోయినది. ఆనాటి సంఘములో ఉండి సంఘ నీతిని తృణీకరించడము భావ్యము కాదనీ, ఏదో ఒక సూత్రానికి బద్ధుడు కాని వ్యక్తి సంఘానికి ఉపద్రవ కారనీ మనవి! ఇప్పుడు (1) నీతిప్రాధాన్యము (2) నీత్యప్రాధాన్యము (3) అవినీతిబోధ అనే మూడు అంతస్తులున్నవి! అవినీతిని బోధించమని మాత్ర మీయన చెప్పలేదు. లేకపోతే ఈయన మార్గానుయాయులగు నవ్యుల కావ్యాలన్నీ అవినీతిబోధకాలయ్యేవి! నీతిని కంఠోక్తిగా బోధించనక్కరలేదన్నారు. ఒప్పుకున్నాము! అది ప్రధానాంశముగా ఉండనక్కరలేదు! ఇది మనలాక్షణికులు "అలౌకికానందువాదులు" ఒప్పుకున్నదే! కాబట్టి అక్కడకూడా విప్రతిపత్తి లేదు. ఇక మిగిలినదేమిటి? నీతి అనేది ప్రధానముగా ఉండనక్కర లేదు ఈ విషయాన్ని చెప్పటానికింత కాఠిన్యమెందుకు? నీతి, ధర్మమనేది చాలా గొప్ప విశాలమైనపదము. ఇందులో మానవుడి ప్రవృత్తి అంతా ఇమిడిఉంది. శిల్పము కాబట్టి కావ్యానికి ప్రాప్యము

---

* గిడుగు సీతాపతిగారుకూడా యిట్టి అభిప్రాయమునే వెలిబుచ్చినారు.
చూ. ఆంధ్రసర్వస్వము పుట 304

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"మనసును హరించుట" అన్నాడు. ఈహరించటము నీతిబోధ ద్వారా గాని ధర్మబోధద్వారాగాని కాదు? మాకూ యిష్టమే! అవినీతి అధర్మము బోధిస్తూకూడా కాదు! అదికూడా ఈయనకు అసమ్మతే ననుకుంటాను! ఇక మిగిలినది "నీతిలేకున్న నేకొదవా లేదు" అనే వాక్యములో ఉన్నది ఈయన సిద్ధాంతము ఇది 'అనలంకృతీపునః క్వాపి' అనే మమ్మట వాక్యమువలె ఉన్నది. అక్కడెట్లాగైతే 'అవసరాన్ని బట్టి, అని అర్థము చేసుకున్నామో, అట్లాగే యిక్కడకూడా 'అవసరమైతే నీతిని బోధిస్తూ' అని ఈ ఘనవాక్యాలకు నేను భాష్యము రచిస్తున్నాను. "మనసును హరించుట" "రససంపోషణము" అనే మాటలు ఒక్క అర్థములో ఉపయోగించినాడనుకుంటాను. "రసానుభవము" అన్నదానికంటె 'మనసును హరించుట' అనడము చాలా పేలవముగా ఉంది. 'మనసు' అన్నచోట రసానికి కావలసిన అలౌకికత్వము బొత్తుగా శూన్యమై చాలా క్రిందిమెట్టులో ఉన్నది. "రసమువల్ల కలిగేది ఆనందము దాన్ని పొందేది ఆత్మ." అంటేగాని ఆ అలౌకికత్వము రాదు. 'పరనిర్వృతి' కాజాలదు. భార్య ఉందనుకోండి! మాటలచేతా విలాసాలచేతా 'మనసును హరిస్తుందను' కోండి! కాని ప్రవర్తనలో కొంచెము స్వచ్ఛందఅనుకోండి! తత్కాలానికి 'మనసును హరిస్తు'న్నదికదా అని ఆమె శీలాన్నిగూర్చి కళ్ళు మూసుకుని ప్రవర్తించగలడా భర్త? కాబట్టి 'మనసును హరించటమే' ముఖ్యమైనప్పటికీ. ఆమె ప్రవర్తనలో నీతికూడా, యెట్లా ఆశిస్తామో, అట్లాగే కావ్యానికి ముఖ్యమైనప్పటికీ నీతినీ ధర్మాన్నీకూడా అట్లాగే ఆశించటము కర్తవ్యము ఒకవేళ తత్కాలానికి 'మనసును హరిస్తే' చాలని 'సద్యః' శబ్దముచేత గ్రహిస్తారేమో నాకు తెలియదు! ఆశబ్దము ఈకావ్యపఠనమువల్ల వచ్చే ఆనందము మోక్షముకంటె భిన్నమని చెప్పడము కోసముపయోగింపబడ్డది! అంతేకాని ధర్మబోధకత్వాన్ని కొట్టివెయ్యడానికికాదు. ఇక్కడ లాక్షణికునిని కొన్ని వాక్యాల ననువదిస్తాను.

'యథా కామినీ, కటాక్షవీక్షణాదివిలాసై రేవ కామినమావర్జయంతీ, 'మమేదమభిలషితంకురు అనభిలషితంమాకురు' యిత్యనుక్త్వైవ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సర్వం సంపాదయతి, తథాకావ్యశ్రీరపి వ్యంజనా వ్యాపారమాత్ర పరత్వేన ఉపసర్జనీ భూతశబ్దార్థతయా...సహృదయ హృదయాహ్లాది కారిణా వ్యంజనావ్యాపారేణైవ రామాది వద్వర్తితవ్యం నతురావణాదివత్' యితిపుంసఃకర్తవ్యేప్రవర్తయతి నివర్తయతి చాకర్తవ్యాత్ యిత్యస్యాః కాంతాసమ్మితత్వమవగంతవ్యం' వ్యంజనద్వారా రస ప్రధానమై నీతిబోధకత్వం అప్రధానముగా ఉండవచ్చు కావ్యములో అంటే ఏరికి సమ్మతమేననుకుంటాను!

కవులనుకూడా అలౌకికులు (బ్రహ్మలు) లౌకికులు అనిరెండు భాగాలుగా భవభూతి విభాగించనే విభాగించినాడు "వశ్య వాక్కులు వాగ్వశ్యులు"నని. ఈ సందర్భములో మరొక విమర్శకుడి వాక్యాలు కూడా మనవిచేస్తాను :-

'మనస్సునకు చమత్కారమును నానందమును గూర్చుటయే కళల ముఖ్యోద్దేశమైనచో వాని స్వతంత్రధర్మమే నశించును. కళల ప్రయోజన మింతకంటెను నెక్కువ యున్నతమైనది. సత్యము సుందరమైనప్పుడు, భావము పంజరమునుండి యెగయు విహంగమువలె విముక్తినొంది యనంతపథమును త్రొక్కును. మానవప్రకృతి యుజ్వలితమైన వెంటనే ప్రాణము నృత్యముసేయును. ఆత్మయొక్క నిజసౌందర్యము - కళలయందు మూర్తీభవించియున్నది. కళయన రసస్పృష్టి ! కళయన విశ్వాంతరాళమునుంచి కాలికివచ్చు నమృతకలశము' (సమీక్ష).

ఇక్కడ చూసినారా, ఈ కళకు వెనకటి ఆయన వలెగాక యెంత ఉదాత్తత యిచ్చినాడో ! ఇటువంటి దృష్టిలో నీత్యవినీతులకుగాని, ధర్మాధర్మములకుగాని, తుదకు ఎట్టి ద్వంద్వాలకుగాని చోటు లేదు. కళ వీటి కన్నిటికి అతీతమైనదని ఈ విమర్శకుడి అభిప్రాయము. 'మనసును హరించుట'అనేది చాలా నీచమైన కళాప్రయోజనము. అది లౌకికమేగాని అలౌకికము కాదు. అను వాదము మొదటి వాక్యములోనే ఉన్నది కళాప్రయోజనము "మనసును హరించుట" మంత నీచముకాదని. ఈ ఆనందమును మనస్సునుదాటి యెప్పుడు ఆత్మ సంబంధి అవుతుందో అప్పుడది అలౌకిక మవుతుంది ఈ క్రింది మాటలను చూడండి :- "ఈవిశ్వము జడముకాదు. జడత్వము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మనస్సునందున్నది. మన మనస్సుయొక్క వ్యభిచార దోషమువలన రూపమాధుర్యముల యందుండు దివ్యసుందరుని జడునిగ జేసి విశ్వము జడమని చెప్పుచున్నాము." చూసినారా మనస్సుయొక్క పరిమితి. ఆత్మ అట్లాగాదు. అది అవిచ్ఛిన్నమైన ఊట వంటిది స్వచ్ఛము, విజ్ఞానమయము. మనస్సు అనేది సామాన్యజ్ఞానాన్ని యింద్రియములద్వారా గ్రహిస్తూ ఉంటుంది. మరొక అనువాదము చూడండి:-

"మానవుని సామాన్యజ్ఞానమునకు విశ్వములోని యనంత రహస్యము గోచరము కాదు. ప్రకృతిగతమైన యాత్మకును మానవాత్మకును ననవరతము జరుగుచుండు రమ్యక్రీడ శుద్ధ మానవచింతకు గోచరమగు విషయముకాదు.'' కాబట్టి యేది మనుష్యుడు జ్ఞానమనుకుంటున్నాడో అది సామాన్యజ్ఞానము. అదిమనస్సుకు సంబంధించినది. ఆత్మ దీనికిపైది. హృదయమే ఆత్మకు స్థానము. "పద్మకోశ ప్రతీకాశం హృదయం చాప్యధోముఖం——తస్యాంతేసుషిరం సూక్ష్మం——తస్యమధ్యే మహానగ్నిః——తస్యమధ్యే వహ్నిశిఖా— —నీవారశూకవత్తన్వీపీతా——అణూపమా——తస్యాశ్శిఖాయామధ్యే పరమాత్మావ్యవస్థితః" అంటున్నది శ్రుతి. ఇది ఆత్మ. ఇక్కడ సత్యనీతులూ, ధర్మాధర్మాలూ మొదలైన ద్వంద్వాలు లేవు. అది కేవల ఆనందమయము కవి యెటువంటివాడో యిట్లా చెప్పాడు: "ఎవరు స్వకీయ జీవనమునందలి సత్యమును సాక్షాత్కార మొనర్చ కొనగలరో, యెవరిచిత్తము భగవదాయత్తమై, పరానురక్తిప్రవాహమున నిమగ్నమై యుండునో, యెవరిభావము దేహమనఃప్రాణముల నతిక్రమించి ప్రేమరసమున పారవశ్యమునొందునో, వారే కళావిదులు, వారే రసస్రష్టలు, వారేకవులు, శిల్పులు, గాయకులు, చిత్రలేఖకులు, విగ్రహనిర్మాతలు కాగలరు."

అట్టివాడు నిజమైన కవి అంటేను. అటువంటి కవిహృదయాన్ని ప్రవేశించే సహృదయునిసంగతి ఆలోచించండి. రూపలాలసతోనూ, భోగవాంఛతోనూ నిండి, బాహ్య ప్రకృతిని యింద్రియాలతో గ్రోలి ఆనందించేవాళ్ళు ఆపై మెట్టుకు చెందిన వాళ్ళు కారని స్పష్టము. కాని వీళ్ళకూడా తాత్కాలిక లౌకికానందాన్ని యిచ్చే శక్తి ఉండటంచేత ఆ నామకరణ మిస్తున్నాము. ఇట్టి లౌకిక కవులకు "రియలిజం"లో తేలి ఆడుతూఉంటారు. ఇంకా కొంచెము ప్రజ్ఞకలవాళ్ళు పాశ్చాత్తుల "ఐడియలిజం" దగ్గరికి పోగలరు. కాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నిజమైన కవులు రసానుభవముచేత తృతీయావస్థను చెంది సహృదయులనుకూడా ఆ ఆనందములో పాల్గొనేటట్టు చేస్తారు. ఈమూడో అంతస్తులో సత్యము, అసలుసత్యము.

"మనబుద్ధికి గోచరమగుసత్యము సతతము మారునదేగాని నిర్వికల్పితమైన యఖండసత్యము కాదు." (సమీక్ష)

ఇటువంటి నిర్వికల్పమైన సత్యానికి తాళముచెవినిచ్చి సహృదయుడికి చూపేవాడు నిజమైనకవి:

"విశ్వముయొక్క బహిర్ద్వారములు బంధింపబడి యుండుటచే విశ్వాంతరమున నిర్మలకాంతితో వెలుంగు నాత్మానందము సామాన్యులకు ప్రాప్యము కాకున్నది. ఈ బహిర్ద్వారములను తెరచి యందలి యాత్మస్వరూపమును చూపగల తాళపుచెవియే— విశ్వాత్మయొక్క మూర్తిస్ఫురణమును చర్మచక్షువులకు గోచరింపజేయు జ్ఞానాంజనమే- యీ కళ." (సమీక్ష)

ఈ పై మెట్టునించీ కొంచెం దిగితే మన మామూలుకవుల స్థానము వస్తుంది. అక్కడ నీతి సంఘమూ మొదలైన వన్నీ వస్తై! వాటినిబట్టి ఆకవులవ్రాతలను పరీక్షించడము మొదలుపెడతాం. గత్యంతరము లేదు. "విషయభోగములందు చిక్కుకొనిన జనసామాన్యమునకు నీతి మిక్కిలి ప్రయోజనకారి యనుటకు సందియము లేదు" అన్నాడు విమర్శకుడు. కాబట్టి జనసామాన్యాని కుద్దేశింపబడే కావ్యాలు నీతినియమములు పాటించట మవసర మని తేలుతున్నది. ఈ సామాన్యకక్ష దాటిపోయిన కవులకూ రసపిపాసకులకూ నీతి అవసరము లేదనేమాటా, ధర్మ మక్కరలే దనేమాటా, నిజమే! శ్రీకృష్ణపరమాత్మ "సర్వధర్మాన్ పరిత్యజ్య మామేకంశరణంవ్రజ" అన్నాడు. అది అధికారిభేదాన్నిబట్టి ఉంటుంది. సామాన్యజనము యొక్క చిత్తవృత్తిచాలా చంచలముగా ఉంటుంది. కొందరు "పెద్దల" యొక్క చిత్తవృత్తికూడా అట్లాగే ఉండవచ్చు! అట్టివాళ్ళకు నీతి తప్పక అనుసరించదగినదే! శ్రీకృష్ణవాక్య మట్టివాళ్ళకు వర్తించదు. ఒకవేళ పూర్వజన్మపరిపాకముచేత ఒక్కొక్కవ్యక్తికి తదనుసరణమే ఈ జన్మములో కర్తవ్యము కావచ్చు! అటువంటివారు సామాన్యుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కనుకరణీయులు కారు. * ఈ సందర్భములో నవ్యుడైన కొడవటిగంటి కుటుంబరావు వ్రాతలలోనించీకూడా కొంచెమనువదిస్తాను.

"దేశభక్తిగాని, దేవుడుగాని, కళగాని నీతికి అతీతమంటే యేమీ లాభము లేదు. వాటన్నిటికీ యేదో ప్రయోజనము ఉండటము మూలముగానే వాటికి మన జీవితములో స్థానము ఏర్పడుతున్నది. ప్రయోజనము అంటూ ఉన్న తరువాత, అప్రయోజనము తాలూకు మంచి చెడ్డలు వాటిని అంటకుండా ఉండవు.

కాని కొద్దిమంది ప్రపంచములో అపూర్వవ్యక్తులు ఎప్పుడూ ఉంటారు. ఇతరులు సాధనలుగా ఉపయోగించుకునేవి వారికి ప్రయోజనాలుగా ఉపయోగపడతై. వారిని specialists అనవలె. గణితము ఒక సాధనము. కాని కొందరికదే పరమార్థం....భగవంతుణ్ణి కనుక్కోటానికి ఉద్యమించి, ఆఖరుకు భగవంతుణ్ణిగురించి తమ అన్వేషణాప్రయత్నములోనే తమ ముక్తిని చూసుకోగలిగినవారున్నారు. (వీళ్లే వెనకటి ఆదర్శసాధకులు.) ఈ అపూర్వవ్యక్తులు తమ బుద్ధి కుశలతను వినియోగపరచి కళను దాని ప్రయోజనము

---

* నవ్యుడైన నోరి నరసింహశాస్త్రిగారు 'కావ్యప్రయోజనము' అనే వ్యాసములో "కావ్యములో ఉపదేశము లేకపోతే అది నిరర్థకము——ఇది వింటే చాలా మందికి విశ్రాంతి కలగవచ్చు. కాని కొంచెం ఆలోచిస్తే యిది సమంజసముగానే కనపడుతుందని నా మనవి——ఇప్పటికీ నవనాగరికులైన విమర్శకులుకూడా, యెవరన్నా గొప్పకవి ఒకడున్నాడు అంటే 'అతనికి సందేశమేమిటి' అని ప్రశ్నిస్తారు. కాబట్టి అట్టివారి దృష్టిలోకూడా నిజమైన గొప్పకవికి యేదో వక సందేశ ముండవలెనని, అంటే ప్రతికవీ యేదో ఉపదేశించవలెనని. అనగా నిజమైనకవి ఒక మహర్షి [Sage, Seer, Prophet]వంటివాడని స్పష్టమవుతున్నది. 'ఏదో ఒకటి ఉపదేశించడానికి నాకు అధికార మున్నది. అది ఉపదేశిస్తున్నాను. ఈ ఉపదేశానికి సుసంస్కృతమైన నా అంతరాత్మ ప్రేరేపిస్తున్నది. అందువల్ల ఈవిధముగా లోకసంగ్రహము జరుగుతుంది' అని అయినా పోని చెప్పగల కవులెంతమంది దేశములో ఉన్నారు?"

"It is well to remind ourselves that literature is first and last means of life. and that the enterprise of forming one's literary taste is an enterprise of learning how best to use means of life."

Literary Taste, Arnold Bennet

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నించి వేరుచేసి ఆనందించ గలుగుతారు. వారికి బూతుబొమ్మలలో ఉన్న అందాన్ని చూచేటప్పుడు. యితరులకు కలిగే జుగుప్సగాని ఉద్రేకముగాని కలగదు. (వీరే సత్యాన్ని తెలుసుకున్న వారు.) వారు పాము సౌందర్యాన్ని కనుక్కునేటప్పుడు దాని విషదంష్ట్రలను స్మరించలేరు." వారి ఆత్మజ్ఞానము మూలముగా సర్వము ప్రేమ మయమైపోతుంది. అందుకనే నాకు 'Art for the sake of art" అనే సూత్రాన్ని అవలంబించేవాళ్ళతో సానుభూతిలేదు. ప్రయోజనాన్ని పూర్తిగా నిరసించిన కళాప్రయోజనము నాకు హాస్యాస్పదముగా ఉంటుంది. ఎంత దుఃఖములో ఉండీకూడా యితరులకు నవ్వువచ్చేటట్లు యేడ్వడము ఎంతనగుబాటు విషయమో, ఏమీ కారణము లేకుండా అత్యద్భుతముగా ఏడ్వడముకూడా అంతనగుబాటు పనే! నేనీపని నెందుకు చేస్తున్నానో నీకవసరము లేదు, నాశిల్పము మాత్రము చూడు, అందులో కళఉన్నదో లేదో చూడు, అని యేకళాకారుడూ అనరాదు. అతనికీ కళను గురించి యేమైనా తెలిసిఉంటే అట్లా అనలేడు." (ప్రతిభ)

నవ్యులుకూడా నీతి ప్రయోజనాలను వదలలేదు. ఇక్కడే మన సాంప్రదాయానికీ పాశ్చాత్య సాంప్రదాయానికీ భేదమున్నది. వెనక విమర్శనాన్నిగూర్చి చెప్పినప్పుడు అది సంప్రదాయ సిద్ధముగా ఉండవలెనని చెప్పినాను. ప్రాచ్య సంప్రదాయము వేరు. పాశ్చాత్య సంప్రదాయాలు వేరు. మూలసూత్రాలు కొన్నిట్లో సామ్యము ఉండవచ్చు. ప్రాచ్యులలో అందులో భారతదేశములో ధర్మము జగత్తుకు మూలము. ఈ ధర్మాని కన్నీ లోబడడము భారతీయపద్ధతి. మన నవ్యులు కొందరు సుఖము పరమావధైన పాశ్చాత్య దేశాలు వెళ్ళివచ్చి అక్కడ సంపాదించిన జ్ఞానముతో విమర్శనము ప్రారంభించేటప్పటికి ఈ విభేదము కనపడుతుంది. భారతదేశము రాజుకంటె సన్యాసిని ఎక్కువగా గౌరవించేది! ప్రవృత్తిలో నివృత్తునిచూచేది! నిరభిసంధి కర్మానుష్ఠానము పరమావధిగా కలది! ఈ ధర్మబద్ధత భారతీయ జీవనములో జీర్ణించిపోయినది. ఇందుకు మన్వాదులనూ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణాశ్రమాలనూ తిట్టి యెంతమాత్రము ప్రయోజనములేదు ! కవి కూడా ధర్మబద్ధతే చూపినాడు. ఈ ధర్మము మనరక్తములో జీర్ణమై ఉన్నది.

“భారతీయుల ప్రకృతి బయట నెట్టి విషయలంపటము నచికు్కకొన్నను, వారిలో పలదాగియుండు ధర్మనిరతియు, వైరాగ్యబోధమును పూర్తిగ లోపింపజాలవు. భారతవాణి అంతరమునుండి మేఘగర్జనమువలె “నఖలు నఖలు” అని ధర్మఘోష చేయుచునే యుండును. రోమనుల విషయలంపటత్వమునకును భారతీయుల భోగపరాయణతకును, భేదమిచ్చటనే కలదు. రోమనుల కామప్రవృత్తి వారి రాజ్యమును, సభ్యతను, తుదకు జాతినికూడ విచ్ఛిన్నము చేయువరకు వదలలేదు. భారతీయుల భోగపరాయణత వీరి యంతః ప్రకృతిని సంఘపటిష్ఠతను, పూర్తిగ ననుభవింపలేక పోయెను. కావుననే భరతవర్షమున ఆర్యధర్మము ఏనాడును నిశ్శేషముగ లోపించలేదు. దాని అప్రతిహతశక్తి నిరంతరము సాగివచ్చుచునేయుండెను. కావుననే యీదేశము కర్మభూమియని పేరొందినది. భారతసభ్యతయందు ఇహపరములను సమన్వయము చేసుకొనగల చైతన్యశక్తికలదు. అర్థకామములు సంఘముపైబడి కొల్లగొట్టకుండ ధర్మమోక్షములు యామికులవలె హెచ్చరికకలిగియే యుండెను.” (సమీక్ష)

ప్రాచ్యపాశ్చాత్యముల కెంతభేదమున్నదో చూడండి! ఈ సంప్రదాయము ప్రకారము మన విమర్శనము సాగించవలె! ఇది నావంటి మందాధికారి చేయదగిన పని కాదు. నవ్యులలో ఇప్పుడు చక్కగా లక్షణశాస్త్రాలు సాధన చేస్తున్న వాళ్ళున్నారు. వీరందరూ కలసి యీ సంఘర్షణాన్ని పరీక్ష చేసి నిర్ధారణ చేయవలసిఉన్నదనీ, అందాకా మనలక్షణశాస్త్రము సమగ్రము కాజాలదనీ మనవి చేస్తున్నాను.

జీవము, శిల్పము.

ఈ సందర్భములోనే మరొకసంగతికూడా చర్చించవలె. నోరి నరసింహశాస్త్రిగారు జనవరి 1938 “ప్రతిభలో” “నవ్యకవిత్వము”ని ఒకవ్యాసము వ్రాసినారు. అందులో నవ్యకవిత్వములో నవ్యతను పరీక్షించి శిల్పమూ, జీవమూ అనే రెండుగుణాలు కవిత్వానికి ముఖ్యాలనీ, వెనుకటి వెయ్యిసంవత్సరాలనుంచీ శిల్పముకోసము కవులు పాతర్లాడినారనీ, జీవము జానపదగీతాలలో పదాలలో అణిగి ఉందనీ శివకవులు రెంటిని సమ్మేళనము చెయ్యటానికి ప్రయత్నించి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిద్ధిని పొందలేక పోయినారనీ. ఆపనిని ఈ నవ్యకవులు ప్రయత్నించి సిద్ధిని పొందుతున్నారనీ కాలమే దీన్ని తేల్చగలదనీ చెప్పినాడు. • ఒకచోట జీవాన్ని, ప్రాణాన్నీ సమానార్థకాలుగా వాడినాడు. కాబట్టి జీవమంటే ప్రాణమన్న మాట! ఈ అర్థములోనే "ఉద్రేక" పదంకూడ వాడినాడు. ఈ వ్యాసములో చాలా అసందర్భ వాక్యాలున్నవి. ! అసలు సిద్ధాంతమే ప్రమాదమని తోస్తుంది. అన్నికళలూ శిల్పాలే! అన్నికళలూ అనుకరణాలే! శిల్పమంటే కళాకౌశలము. కళల్లో అవయవాలను వాటి వాటి స్థానాలలో ఉండేటట్లు రచించే సామర్థ్యము. కళలన్నీ అనుకరణాలైనప్పుడు నిర్జీవాలన్న మాట! "జీవమున్నచోట శిల్పముండదట! శిల్పమున్నచోట జీవముండదట!" ఇది ఒక విపరీతసిద్ధాంతము! తాజ్ మహల్లో ఉన్నది శిల్పమా? జీవమా? రెండూనా? అజాంతా శిల్పాల్లో ఉన్నది శిల్పమా? జీవమా? రెండూనా? ఇది చాలా సాహసము! కళకు జీవాన్నిచ్చేది శిల్పము. కవిత్వాన్ని తీసుకుందాము! కవి యేరుకున్న వస్తువు, దాని నిర్వాహభణముూ, సృజించిన పాత్రలు, వాటిశీల పోషణమూ, కావ్యములో ఉపయోగించే పదగ్రథనమూ, అనగా మొత్తముమీద భావ వస్తు రచనలు, చేరి ఒక కావ్యానికి జీవాన్నిస్తవి! అంటే అవి యేది ఎట్లా ఉపయోగించవలెనో సరిగా చూచి ఉపయోగించటమన్న మాట! అదేశిల్పము కవియొక్క ఈ పనితనము (శిల్పము) కళకు జీవమిస్తుంది. ఈ ప్రకారముగానే చిత్రమూను, ఇన్ని వేల సంవత్సరా లెప్పుడైతే ఈ గ్రంథాలూ, చిత్రాలూ, జీవించినవో అదే జీవానికీ, శిల్పానికీ,

---

* ఈ శీర్షిక మహారాష్ట్రానుకరణమని నేననుకుంటాను. ఎందుకంటే మహారాష్ట్ర సారస్వతములో 'జీవనము, కళ' అనే సారస్వతచర్చ జరుగుతున్నది. శాస్త్రి గారు జీవనాన్ని జీవాన్నిగా మార్చినట్టు కనపడుతుంది.

• ఇటువంటి అభిప్రాయాలు నవ్యులు ఇటీవల చాలా ఎక్కువగా వెలిబుచ్చుతున్నారు. అందుచేత ఈవ్యాసమిక్కడ చర్చించవలసివచ్చినది. నాకు సహజముగా నరసింహశాస్త్రిగారంటే గౌరవము. నవ్యులలో తలతిరగనివాళ్ళల్లో ఈయన ఒకడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరీక్ష! వాటిలో ఎప్పటికప్పుడు కనపడే నవ్యతే రమణీయత! ఈరమణీయతే రసాన్నిస్తుంది కావ్యానికి! ఈ రసము సహృదయుని ఆనందింప జేస్తుంది! ఏవో కొత్తమాటల నుపయోగించి ఆత్మవంచనాలోకాన్ని మోసముచెయ్యడమూ వద్దు! కాలము చేసిన పరీక్ష కావ్యానికి ఉత్తమమైన పరీక్ష! దానికి నిలిచిన కావ్యాలలో కళ కొరవడలేదని తార్కాణము! అనుకరణమైనకళలో సహృదయుడికి, పరిణతబుద్ధికీ, కలిగే రసాస్వాదనానికి మార్గము జీవము. అదే రమణీయత! భౌతికముగా చూస్తే కళలలో జీవముండటానికి వీలులేదు. ప్రతిమలో, చిత్రములో, కావ్యములో, జీవముంటుందా? ఉండదు. కాని లక్షణచేత, పాటిలో ద్రష్టకుగాని, శ్రోతకుగాని రసానుభవము కలగజేసే అంశను జీవము అందాము! కాబట్టి జీవమంటే ప్రతి శిల్పములో ఉండేగుణము. అది లేకపోతే దానిలో చిరకాల స్థాయిత్వముండదు. ఇప్పుడు అజంతా చిత్రాలు మొదలైనా వాటిలోనూ, మహాభారతాది గ్రంథాలలోనూ ఉండేది అదే! దాని సత్వమే వాటికి చిరస్థాయి నిస్తుంది. ఇక్కడ ఒక్క విషయముంది. సామాన్యజనము తమ చుట్టు ఉన్న సన్నివేశాన్ని దాటలేక పోవటముచేత, ఎవరైనా సామాన్యకవి అటువంటి సన్నివేశాలనుగూర్చి పాడితే, ఆసామాన్యులకు ఆ సన్నివేశ ముత్సాహజనకమౌతున్నది. అట్లా ఆ ప్రాంతములో వాళ్ళకు తరతరాలుగా ఉండవచ్చు. విషయముయొక్క విశేషాన్ని బట్టి స్వల్పకాల స్థాయిగానైనా ఉండవచ్చు ఆ ఉత్సాహము. వ్యాసములో నరసింహశాస్త్రిగారు చెప్పిన బుర్రపాటలు మొదలైనవి అటువంటివి. అవ్వి సర్వజాతికీ సంబంధించినవైతే చావవు. కాని నిజమైన జాతీయకవి-అనగా మొదటిరకము కవిగాని, రెండోరకము కవిగాని-అటువంటిదాన్ని గ్రహించి ఉత్తమకావ్యము గనక రచిస్తే అది చిరస్థాయిగా ఉంటుంది. * 'బసవపురాణము' 'పండితారాధ్య చరిత్ర' మొదలైన ఉద్గ్రంథాలు బ్రతికుండి జాతికంతకు చెందిన గ్రంథాలై ఉండ

* "— — Dialectical poems cannot have a wide range of effective publicity, nor wlll they have a iong life."
(కట్టమంచివారి రైతుబిడ్డ పీఠికలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డానికి కారణమిదే! మిగిలిన శివతత్త్వాలూ, పాటలూ, తన్మాత్రాను
యాయులలోనే ఉండతగినవి గాని పైగ్రంథాలవలె సకలజాతికి ఆనం
దము కలిగించేశక్తి వాటిలో లేదన్నమాట! అంతేగాక ఈ పాటల
చేతా పద్యాలచేతా కల్గింపబడే ఉద్రేకమూ ఉత్సాహమూ మిక్కిలి
స్వల్పకాలస్థాయి. ఉత్తమ కావ్యకళవలె చిరస్థాయియైన భావాలను కల్పింప
జాలవు. * త్యాగరాయకృతుల వలెనూ, అష్టపదులవలెనూ, యితర
పాటలూ పద్యాలూ ఆనందము కల్పించడము, సమస్త జాతి ప్రీతి
పాత్రాలు కావడము, చిరస్థాయిలుగా ఉండటము కల్గుతుందా?
ఎందుకు కల్గుతుంది? అవి కళాకౌశలము కలవి. అందుకనే కీట్సుమహా
కవి "A Thing of beauty is a joy for ever" అన్నాడు.
అట్టి సుందరకావ్యాలుగాని, సుందరచిత్రాలుగాని జీవముకలవి! కాలనా
పురుషుడు గొప్ప పరీక్షకు డందరికంటె! ఈ పరీక్షకుని పరీక్షకు నిలవ
గలదే నిజమైన జీవము కలది. గ్రీకులాటిను సారస్వతాలూ సంస్కృత
సాహిత్యమూ, మన వెనకటి "తెనుగు మాన్యమూ" అటువంటి పరీ
క్షలో ఆరితేరినవి! ♦ దీనికి క్షతికలిగి, నవ్యుల "జీవశిల్ప" సమ్మేళనము
ఫలముగాకలిగిన సాహిత్యము కాలక్రమముగా దీన్నిమించుతుందను
కోడము కంటె భ్రమా, ఆత్మవంచనా వేరేలేదు! అదెట్లా ఉందంటే
"తెనుగు ఓ,నా, మాలు రాకుండా యితర జాతీయ వాతావరణములో
పెరిగి, తర్వాత యే కొద్దో గొప్పో తెనుగు నేర్చుకుని, వెనకటిదంతా
చెత్తని అనుకోడములాగుంది." ఇప్పటి మానవుడు వెనకటి ఋషుల
కంటె గొప్పవాణ్ణని అనుకోడముకంటె హాస్యాస్పదమేమైనా ఉన్నదా?
చిరస్థాయిత్వము కలగచేసే జీవములేదు కాబట్టే వెనకటి శివకవుల
వ్రాతలు నశించినవి! వేదము తూ, చా, తప్పకుండా ఎన్ని వేలసంవత్స
రాలనుంచో ఉన్నది! దానికి క్షతి ఉన్నదా? పరమేశ్వరుడు బోల్షివిస్టు!
నిమ్నోన్నతాలను ఎప్పటికప్పుడు సరిచేస్తూ ఏది చిరస్థాయిగా ఉండ
తగినదో నిర్ణయిస్తాడు! ఈ విషయములో గర్వపడిగాని అభిమానపడి
గాని ప్రయోజనములేదు. "శిల్పముమీద వారిదృష్టి ఆవుకలచేత
నిర్జీవప్రతిమలను తరచుగా సృష్టిచేయించింది" అనే మొదటైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాక్యాలన్నీ లెక్కచెయ్యనక్కరలేదు. "నవ్యకవులలో విలాసము కోసమూ, కవిత్వము చెప్పేవారు ఉండరు" "కవితోద్రేకము లేనిది వారు సామాన్యముగా వ్రాయరు" మొదలైన వాక్యాలు గర్వోక్తులు కాబట్టి నిరర్థకాలు. * ఏడుస్తూ ఉండటమో, ఆనందముపొందుతూ ఉండటమో గాక, విలాస వినోదాలుకూడా కవితోద్రేకానికి కారణ జాతములోనివి సవినయముగా మనవిచేస్తాను. శృంగారకరుణాలే రసాలని శాస్త్రిగారు భ్రమపడుతున్నాడు గాబోలు ? కవులు జీవించవలెనంటే ప్రధానముగా సామాన్యజనముమీద ఆధారపడవలెను" అనడముకంటె జాతి జీవించవలెనంటే కవులమీద ఆధారపడవలెనని అనటము సమంజసము. ఈక్రింది మహామహావాక్యము చూడండి.

"A Nation whose language becomes barbarous, must be on the brink of barbarism in regard to every-thing else. A nation which allows her language to go to ruin is parting the best half of her intellectual independence and testifies her wilingness to cease to exist."

జీవించడముకోసము సామాన్య జనులవెంబడిబడేవానిని కవిగా భావించడము శాస్త్రిగారి సంకుచిత దృష్టిని తెలియజేస్తున్నది. "ఆంధ్రాభిమానమువల్ల మన కవీశ్వరులను జగత్తులోని ఉత్తమకవులతో పోలిస్తే రసికబృందములో మనము హాస్యాస్పదులమౌతాము." అనేవాక్యము భాషా జాత్యభిమానము లేనివారి మాటేకాకుండా సత్యదూరము. * తిక్కన పోతనలుగల సాహిత్యము ఎంతమాత్రము

---

*."ఉబుసుపోకకై చేయు వీరి కావ్యములు కావ్యములు కావు"
(వేదాల వరదాచార్యులు ఆంధ్రపత్రిక 17-11-40)

* సభాపతిగారుకూడా యిలాగఅనడము నేను విన్నాను [Intentionally making great things small]. కాని విశ్వనాథ 'మన పూర్వాధునిక కవులు, ఇతర దేశ పూర్వాధునిక కవులతో తూగలేరని కొందరి ఉద్దేశము. షేక్స్పియరు తెలుగు దేశములోనూ, తిక్కన యింగ్లండులోనూ పుట్టడము ప్రకృతిధర్మము కాదేమో! ఎక్కడాకవులు కొద్దిమందే! వారిలో శక్తిఉంటుంది.' అన్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిగ్గుపడనక్కరలేదు. ♦ నవ్యకవులది సాధించలేకపోతే తెనుగుజాతినిర్వీర్యమైనదనీ తెనుగువాణి నీరసమైనదనీ మరోక్కసారి రుజువౌతుంది." అనటముకంటె భ్రమ వేరేలేదు. అవి అట్లా ఎప్పుడూ కాలేదు. తెనుగుజాతికి వీర్యమూ, తెలుగు వాణికి రసమూ, అదివరకే ఉన్నవి! ముందుఉంటవి! వీళ్ళు తెనుగుజాతికి వీర్యము తెస్తున్నారనేది అబద్ధము!

కవితావస్తువు : దేశభక్తి

ఈ విషయాన్ని గూర్చి కొంచెము ముచ్చటిస్తాను ! ఇది యిటీవల నవ్యులు చాలామంది చెబుతున్నారు. "వీరు (నవ్యకవులు) ప్రకృతిని ఉపాసించుటలో అపూర్వ వివేచనాశక్తి ప్రదర్శించుచున్నారు. దేశభక్తి నుద్బోధించుటలోను, సామాన్య జీవితముల చిత్రించుటలోను, వీరి శిల్పనైపుణ్యము ప్రశంసార్హము." (23-7-40 ఆంధ్రపత్రికలో) పైవాక్యములో ఉన్న సంగతులు పరీక్షిస్తే ప్రకృతిని నవ్యకవులు ఉపాసించిరనీ, కొందరు సామాన్య జీవితాన్ని చిత్రించినారని అనేవి ఒప్పుకొననచ్చు. కాని దేశభక్తిని వీళ్ళందరూ ఉద్బోధించినారని ఒప్పుకోవటానికి వీలు లేదు. ఈదశవర్ష కాలములో భారతదేశము చాలా రాజకీయాందోళనముతో నిండిఉన్నది. అది ఏమన్నా యీ కవుల వ్రాతలలో ప్రతిబింబించిఉందా అని గనకచూస్తే, ఏక్కడో చాలా క్వాచిత్కముగాతప్ప లేదనే చెప్పవలె. ఏ అప్పారావో, రామిరెడ్డో కొన్ని స్థలాలలో దేశభక్తి నుల్లేఖించినారు. మిగిలినవాళ్ళలో రాయప్రోలువారూ, విశ్వనాథవారూ, తుమ్మలవారూ మొదలైనవారు ఆంధ్రాభిమానాన్ని పురికోల్పినారు. ♦ అంతేగాని మిగిలినవాళ్ళంతా

♦ వీళ్ళు సాహిత్యసేవ చేయుటము లేదనీ, తెలుగుతల్లికి మాతనాలంకారాలు కల్పించటము లేదనీ, వీరు నూతనమార్గాలలో భాషాసేవ చేయడము లేదనీ నా ఆశయము కాదని నేను వెనక చెప్పిన దానివల్ల తెలిసేఉంది. కాని పూర్వులకంటె మనము గొప్పవాళ్ళమనీ, వారెందుకు పనికిరానివాళ్ళనీ అనుకోటము బాగుండలేదని నా మనవి. ఈ గర్వము పోగొట్టుకుంటే వీరి వ్రాతల కిప్పటికంటె ఎక్కువ ప్రాశస్త్య మొస్తుంది !

♦ "గురజాడ దేశభక్తి రాయప్రోలులో రాజుకుని, రగిలి, స్ఫులింగాలను విసరింది. విశ్వనాథ సత్యనారాయణగారు జాజ్వల్యమానము చేశాడు."

(ఆంధ్రపత్రిక [illegible]-40)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వాళ్ళ ప్రేయసులేమో, పరితాపమేమో, దుఃఖమేమో, ఆనంద మేమోతప్ప దేశాన్ని స్మరించినవాళ్ళు ఎక్కువగా లేరని చెప్పడానికి సాహసించ నవసరములేదు. ♦ 1921 సంవత్సరములో ప్రారంభించిన సత్యాగ్రహసమరము చాలా సంవత్సరాలు అనువర్తించడమే కాకుండా మరిఒక నూతన సత్యాగ్రహతరంగముకూడా దేశాన్ని అన్నిమూలలా కలవరము పొందిస్తున్నది. దాన్నేమైనా కీర్తించి ప్రజకు దోహదమిచ్చినారా? ప్రథమదివసాలలో గరిమెళ్ళ సత్యనారాయణ వారు మొదలైనవారు కొన్ని గీతాలు రచించి ఉద్బోధించి జైళ్ళ నలంకరించినారు. వారి స్వంతపనులూ, స్నేహితుల పనులూ సవరించడమే కాని, దేశీయ సమరానికి దోహదమిచ్చినవాళ్ళు చాలా తక్కువ. సభాపతి, అడివి బాపిరాజు *కొండాలి ఆంజనేయులు(జననము 1898) గారు, చిరంజీవులై వర్ధిల్లుగాక! శ్రీకృష్ణ జన్మస్థానానికి వెళ్ళి వచ్చినారు. లీలలతో కాలము గడుపుతున్న వీళ్ళకు దేశము జ్ఞాపకమే రాలేదనడము సత్యదూరముకాదు. ఇంగ్లాండులో యుద్ధానికిపూర్వము వ్రాసిన కవులవ్రాతలు చూస్తే వాళ్ళ దేశభక్తీ, ఉత్సాహమూ, యుద్ధానికి పురికొల్పడమూ కనవడుతున్నది. అనేక కవులు స్వయముగా ఫ్రాంసు దేశములో గుంటలలో కూచుని పోరాడినవారున్నారు. మనవాళ్లు జైళ్ళలోకి వెళ్ళినవాళ్ళను మరిచిపోయి, వాళ్ళవంతుకూడా బయటే తాము సుఖమనుభవించటము కనిపిస్తుంది. వీళ్ళలో ఉద్యోగాలలో ఉన్నవాళ్ళను వదిలినా కొందరు విడిగాఉన్న వాళ్ళైనా ఈ విధముగా పనిచేసినవారు కారు. న్యాయముగా వీళ్ళు నిజమైన దేశభక్తితో తమ హృదయాలు నిండి అత్యంతముగా పాడి ఉద్యమానికి సహకారులై నడవవలసినవారు! మొదటిసమరములో పోనీండి! రెండో దాన్లోనైనా తప్పు సవరించుకున్నారా? అప్పుడుగాదు ఇప్పుడు! ఇప్పుడు

♦ కాని తెనుగువారి శౌర్యము లేమికీ, తెనుగుతల్లి తీపిలేమికీ దుఃఖించడము ఒక మామూలైపోయినది నవ్యులకు.

* పట్టాభి సీతారామయ్యగారు అంగ్లములో వ్రాసిన కాంగ్రెస్ చరిత్రను తెలుగు లోకి అనువదించినారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కూడా ఎక్కడో తప్ప దేశభక్తిని పురికొల్పుతున్న వాళ్ళు చాలామంది
ఉన్నారా? ఇంకా దేశానికి స్వాతంత్ర్యము రాలేదుగా! వీళ్ళలో
ఆ విధమైన ఆందోళనకూడా ఉన్నట్టు కనపడదు. నిందించకుండా
చెప్పాలంటే వీళ్ళు భాషాసేవలోనూ, కావ్య నిర్మాణములోనూ
మునిగిపోయి ఉన్నారనవలె! అప్పారావు రామిరెడ్డిగార్ల కాలములో
రచించిన దేశభక్తి గీతాలను గూర్చి ఆయా స్థలాలలో చెప్పినాను.
రాయప్రోలు, విశ్వనాథలు మాత్రము చక్కని పద్యాలలోనూ గీతాల
లోనూ ఆంధ్రుల పూర్వ్వాన్ని త్యాన్ని కొనియాడి, ఉత్సాహాన్ని
కల్పించి తమ కర్తవ్యములో కొంతభాగము నిర్వర్తించినారు. శ్రీపాద
సుబ్రహ్మణ్యశాస్త్రిగారుకూడా ఈ ఆంధ్రాభిమానాన్ని పురికొల్పట
ములో చాలా పాటు పడినాడు. * ఇంతమాత్రముచేత నవ్యులంతా
ఈపని చేసినారని సిఫిరి వేయ్యడము సమంజసముకాదు. మరీ నరసింహ
శాస్త్రిగారు చెప్పినట్టు "తెనుగుజాతికి వీర్యము తేవడానికి ప్రయత్నిం
చార"నడము మిక్కిలి సత్యదూరము! ఈవిషయములో వాళ్లు తమ
కర్తవ్యాన్ని నిర్వర్తించలేదనే చెప్పవలె! కాబట్టి బంగారయ్యగారి
వాక్యము ఒప్పుకోడానికి వీలులేదు! కాలానుగుణమైన పని చెయ్యక
పోవటమూ, తత్కాలపరిస్థితులు వీరి వ్రాతలలో ప్రతిబింబించకపోవడమూ
చూస్తే వీళ్ళ హృదయాలలో ఉన్నట్టు చెప్పిన సుఖదుఃఖాలు కృత్రి
మాలుగా కనపడతవి! చుట్టు ఉన్న సన్నివేశాలతో సానుభూతి
పొందని కవి నిజమైనకవి కాడు. పెద్దలయెడ భక్తి, రాజభక్తి, దేశ
భక్తి, దైవభక్తి, మొదలైన యేభక్తి వీళ్ళదగ్గిర ఉన్నట్టు కనపడదు.
"జనసామాన్యము" "జనసామాన్యము" అనే వీళ్ళ పలుకులు చిలక
పలుకుల్లాగు వినబడుతూఉంటవి! జనసామాన్యానికి అవసరమైన రాజ

---

* వేదుల మొదలైనవారికి తమ 'ప్రాణధనమానముల పూజాప్రసవములుగా 'ఆమె' మహోజ్జ్వలపాదపీఠి నుంతుమని' బుద్ధి పుట్టినది. ప్రణయముతో కాలము గడప కుండా, రాజులసేవ చెయ్యకుండా, నీచపుదాస్యవృత్తి చెయ్యకుండా 'మాతృదేశసేవా చరణమ్మునం దసువు లర్పణ' చెయ్యాలనుకున్నాడు. కాని అట్లా జరగలేదు. కార [illegible]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కీయ స్వాతంత్ర్యము, ఏదిగనక లభిస్తే వాళ్ళ దారిద్ర్యమూ కష్టాలూ తొలుగుతాయో అట్టి స్వాతంత్ర్యము వీళ్ళకు కవితానస్తువు కాకపోవడము చాలా విషాదకరము ! *

భాషాసిద్ధాంతాలు

1929 సంవత్సరములో సాహితీ పత్రిక వెలువడ్డప్పటినించీ 1937 సంవత్సరము వరకు తమకు వచ్చిన అనుభవాన్ని బట్టి సభాపతి

---

* దీనికంతకూ ఒక్క ప్రబలకారణము నాకు తట్టుతున్నది. వీళ్ళలో చాలా మంది, బ్రహ్మసమాజ సంపర్కము కలవాళ్ళవటము. ఆవాసన తగిలితే వాళ్ళకు సర్వాంగ్లత్వపక్ష పాతకము కలుగుతుంది! బ్రహ్మసమాజలము లోవాళ్ళు భారతదేశను మొత్తముమీద అనవాతోద్యమములో ఎక్కువగా పాల్గొనలేదు.

"తనదొడ్డిలోనె పండినప్రత్తి సమకూర్చి
తనుసొంతముగ నేకులను రచించి
తనచేతితో వడికిన నూలు తనయూరి
సాలెనేసినయట్టి చేలగట్టి
తనచేనిలో ఫలించిన పంటదినుసులు
తనయింటి పాడినే యనుభవించి
తనజన్మ భూదేవతలను చాల ప్రేమించి
తనబాసలో పాండితిని గడించి
తనదు మతసాంప్రదాయపద్ధతిని నడచి
తనదు తనవుపరార్థదత్తము నొనర్చి
మించిసత్కీర్తిచే ప్రకాశించునట్టి
జనుడె చరితార్థుడాతని జన్మెజన్మ"

మంగిపూడి

7, 8, సంవత్సరాలనుంచీ కథకులు కొంచెము కృషిజీవికగలవారిజీవనమూ, దారిద్ర్యమూ, మొదలైనవాటిని చిత్రించటము మొదలుపెట్టినారు. కొందరు నబ్నివీస్ గురునాథరావుగారివంటివారు దేశాన్నీ నాయకులనూ మరవకుండా కీర్తించటము మొదలు పెట్టినారు. అయినా యిప్పటికీ వెనకటి కవితాసాంప్రదాయమే అనువృత్తముగా వస్తున్నది. ఇక ముందైనా ఈతప్పు సవరణచేసుకునే సూచనలు కనపడటము లేదు ! ఇంతలో యిమిటేషన్ బోల్షివిజంవచ్చి రక్తాన్ని, కండలను, అస్థులను, మాంసపిండాలను చిత్రిస్తున్నది. ఈ అంతర్జాతీయ భీభత్సము ముందర 'అస్మత్' పదమే అంతరించేట్టుంది! కాని మళ్ళీ ప్రపంచయుద్ధమొచ్చి ఆశయాలను మార్చేటట్టు కనపడుతుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారు నవ్యులనుసరించిన భాషాసిద్ధాంతాలను, తాను రచించిన "నాల్గోమార్పు" అనే వ్యాసాంతానికి గుదిగూర్చినారు. కావ్యానికి శబ్దార్థాలు రెండూ అవసరాలే కాబట్టి అర్థమూ దానియొక్క నవ్యతా, శబ్దమూ వీళ్ళు గ్రహించిన భేదాలు, అక్కడక్కడా చెప్పినాను. కాని అధికారికముగా సభాపతిగారభిప్రాయాలిస్తే నిష్కర్ష అయిపోతుందనీ, అవన్నీ ఒక్కచోట ఉండటము మంచిదనీ యిక్కడ ఇస్తున్నాను.

"అదివరకు మనకు ఉన్న వ్యాకరణ గ్రంథాలన్నీ పద్యభాష నిరూపించడానికే కాని, వచనభాషకోసము కాదని యేమాత్రము సమీక్షాదృష్టి వున్నవానికైనా గోచరిస్తుంది. అయితే పద్యాలమధ్య ఉన్న వచనము సంగతి ఏమల సంశయము కలగవచ్చు. కథాసంధికోసము, సామాన్యవిషయ ప్రతిపాదనకోసము ఉపయోగించే భాష ఛందోబద్ధము చెయ్యడము యిష్టములేక వెనకటికవులు గద్యరూపముగా వుంచారు. అయితే ఈభాషకూ, పద్య భాషకూ విశేష తారతమ్యముంటే, యెగుడుదిగుడుగా వుంటుందనీ సమత్వము సమకూరదనీ ఆప్రకారము చేశారు కాబట్టి ఆభాష వచనానికి ప్రమాణముగా ఎంచకూడదు. వ్యాకరణమో సమగ్రముగా లేదు. చిన్నయసూరి వ్యాకరణము నిష్కారణముగా ప్రమాణగ్రంథము అయిపోయింది. దాన్నిబట్టి భాషయావత్తు దిద్దుతామంటారు ప్రాచీనపద్ధతిలో తయారైన విద్వాంసులు.

"ఎంతగొప్ప వైయాకరణి అయినా ఒకడు భాషకు సమగ్రమైన వ్యాకరణము చెయ్యలేడు. వృద్ధికావడము మానివేసిన సంస్కృతభాషకు వ్యాకరణము అనుశాసించిన భగవాన్ పాణినిమహర్షి అతః పూర్వము అనేకమంది వ్యాకృతులను స్వీకరించి అష్టాధ్యాయి చేస్తే అదికూడా సమగ్రముకాలేదు. అటువంటి స్థితిలో సామాన్య విద్వాంసుడెవడో జీవద్భాషకు ప్రమాణభూతమైన అనుశాసనను చేశాడంటే అస్మదాదులము అంగీకరించలేము. వాఙ్మయములో ఉన్న గ్రంథజాలమంతా ప్రచురముకాలేదు. అయినదాన్నికూడా ఒకడు పరిశీలించలేడు. గ్రహణశక్తి చాలకగాని, భ్రమప్రమాదాదుల వల్లగాని అనేక శబ్దరూపాలు ప్రత్యక్షముకావు.

"భాషాభివృద్ధి" అంటూ చాలామంది చిలకపలుకులు పలుకుతున్నారు. నిజముగా వృద్ధి కోరినట్టైతే వ్యవహారములో ఉన్న భాషను స్వీకరించి తీరాలె. ఎంతమహాకవైనా భాష యావత్తు తన గ్రంథాలలో యిముడ్చలేడు. వెనకటి కవులు ఉపయోగించిన భాష ఆకాలములో వారికి తెలిసిందే! గ్రాంథిక శబ్దాలుకూడా వెనక మనుష్యులనోట వచ్చినవే కాని ఆకాశమునుంచి ఊడిపడ్డవి కావు! అంతకంటె ఎక్కువ భాష మనము వాడకూడదంటే భాషాభివృద్ధికోరడము లేదని అర్థము! 'కితాబీ' వాఙ్మయము 'జమీందారీ కవిత్వము' చెయ్యడము కోసమైనా వెనకటి వాఙ్మయము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలదు. మనము ఈకాలను జగత్కుటుంబులని యెంచుకుంటున్నాము. అనేక భావతరంగాలువచ్చి తాకుతున్నాయి. మన ప్రకృతి మునపటివలెలేదు. నవీనసన్నివేశాలకు, సంఘర్షణలకు, సమస్యలకు, ఉచితవ్యక్తీకరణానికి నూతనపదజాలమూ, అన్వయాలూ కావాలె. దానికి లోకమే శరణము. శబ్దసిద్ధి లోకమువల్ల కలుగుతుందని నన్నయభట్టారకుడుకూడా చెప్పాడు

“వైయాకరణి అయినా, కవైనా, కొత్తమాట స్వయముగా సృష్టించలేడు. అది లోకము చెయ్యవలసిన పని. అవసరమువచ్చినప్పుడు కొత్తశబ్దము బయలుదేరుతుంది. మొన్నటి (1919) ఐరోపా సంగ్రామములో “Camaflouge” అనేమాట పుట్టింది. * అంతా వాడుతున్నారు. సాహిత్యవృద్ధి చెయ్యాలంటే అర్థవంతమైన అనేక శబ్దాలు వాడాలి. గ్రంథస్థము కాకుండా వ్యవహారములో ఆంధ్రదేశము మొత్తముమీద లక్షలకొద్దీ శబ్దాలున్నవి. అవి గ్రహించవలసిన బాధ్యత మనమీద ఉన్నది.

“ఎటువంటి పదాలు, ఉపాదేయములు? ఇక్కడ మతభేదాలు యేర్పడతవి. కేవలము అనాగరకులు—అనగా పట్నాలకు బహుదూరములో ఉండేవారు, అడవులలో సంచరించేవారు, సత్తావల్లగాని మరి యేవాఙ్మిరోధమువల్లగాని ఉచ్చారణ చెడినవారు, అసభ్య వ్యవహారము చేస్తున్నవాళ్లు—ఇటువంటివాళ్ళ మాటలు అంగీకరించ వక్కరలేదు. స్వీకరించిన శబ్దాలకు అన్వయము యెలాగు? భాషాతత్వము వాక్యరూపాన్ని నిర్ణయించేఉన్నది. దాన్ని గమనిస్తేచాలు. కొండవీటి చాంతాళ్ళవలె దీర్ఘకావ్యాలు మట్టుకు పనికిగావు. కర్మణి ప్రయోగాలు కూడవు.

“మాండలీకశబ్దాలు మనకర్థము కావని విచార పడగూడదు. క్రమముగా అర్థము తెలుసుకుందాము...... వెనకటి పుస్తకాలలోభాష ఎంత కష్టపడి నేర్చుకున్నాము? ఇది నేర్చుకొనడము అట్టే కష్టముకాదు. ....•

“గ్రంథకర్తలకు సంశయము కలుగుతూ ఉంటుంది, వాక్యాలు వ్రాయడము ఎలాగనీ, ప్రమాణము ఏదీ అనీ. ఆత్మప్రమాణమే ప్రమాణమని నా ఆశయము. లోకవృత్తము బాగా గ్రహించి, జాతీయాలు, లోకోక్తులు, సందర్భశుద్ధులు, మొదలైనవన్నీ

---

* ఇప్పుడు అనేక మాటలు పుట్టినై. 'బ్లిట్జ్ క్రిగ్' (Blitzkreig) “లుత్‌వాఫ్” [Lutfwaffe] 'క్విస్లింగు' [quisling] మొదలైన విట్టివే!

• 'ప్రాంతీయ శబ్దాలు భాషాదేవి విస్తారమైన తనువు' అవి తీసివేస్తే ఆవిడ గుజ్జు అయిపోతుంది.' అన్నాడు జయంతిలో విశ్వనాథ. డాక్టరు రెడ్డిగారు 'రైతుబిడ్డ'ను గూర్చి వ్రాసిన అభిప్రాయములోకూడా మాండలీకాన్నిగూర్చి చెప్పిన మాటలకిది సమాధానము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గ్రహించి తనకు నచ్చినట్టు వ్రాస్తే చాలును. పెద్దలతోగాని, గురువులతోగాని, సభా రంగముమీదగాని, జాగరూకతతో ప్రసంగించే పద్ధతి అవలంబించతగ్గది. తన యిష్టా నిష్టాలనుబట్టి గ్రంథకర్త కొన్ని రూపాలు స్వీకరిస్తాడు కొన్ని విసర్జిస్తాడు. భాషలో అనేక రూపాంతరాలు ఉన్నవి. ఇలా కొంతకాలము రచనలు సాగితే అప్పటికి ఒక standard ఏర్పడవచ్చు.

'నియమాలను వ్యతిక్రమించకుండా గ్రంథము చేసిన కవిలేడు. Standard అనేది ఊహామాత్రమే! కాని తెన్ను దాటి విచ్చలవిడిగా సంచరించవలసిన అవసరము ఉండదు. ఉచితజ్ఞుడైనవాడు ఏవో నియమాలకు లోబడే ఉంటాడు.

'ఇటువంటి భావాలు కలిగి ఆ రోజులలో నేను వచనరచనకు పూనికొని చాలా మంది మిత్రులను ప్రోత్సాహించాను. నవ్యసాహిత్యము ముందంజ వేసింది. పూజ్యులైన ఉన్నవ లక్ష్మీనారాయణ పంతులుగారు 'మాలపల్లి' వ్రాసిన తర్వాత వాడుకభాషకు ఎక్కువ గౌరవము వచ్చినది.'

పండితుడై రసికుడై విశాలహృదయుడౌటచేత సభాపతిగారు ఈపనిని నెగ్గించ గలిగినాడు, ఆయనవలె పండితుణ్ణి కాకపోయినా, నా అభిప్రాయాలుకూడా సరిగా యిటువంటి పరివర్తనాన్నే పొందినై! ఇది చదివితే పద్యరచనకు సాధ్యమైనంతవరకు చ్యుతసంస్కారము కాని భాషనూ, గద్యానికి వ్యావహారికాన్నీ వాడమని సభాపతిగారి ఆశయమైనట్టు కనవడుతుంది.* ఇది ఒక సలహా మాత్రమేగాని,

---

* అయితే భారతభాగవతాలు ఈ భాష (వ్యావహారిక)లో వ్రాయవచ్చునా? అని అడిగినారు. నేను కాదన్నాను. వాడుక భాషకు అంత సామర్థ్యము లేదు. నేడు రామాయణము ఈభాషలో వ్రాయాలని కాదు. ఈ భాషలో వ్రాసినా, ఆబాషలో వ్రాస్తే ఏ ఆనందము వచ్చినదో ఆఅందము రాదు. ఆ రెంటి తారతమ్యానికీ బొబ్బిలికథను రంగరాయ విజయముతో పోల్చిచూస్తే తెలుస్తుంది.' పిడుక్కూ బియ్యానికీ ఒకే మంత్రము వద్దని సహృదయులైన నవ్యుల అభిప్రాయముకూడా నన్నమాట! ఒకచోట కంఠోక్తిగా ఇట్లా చెప్పినాడు 'పాట యేభాషలోనైనా ఉండవచ్చు! పద్యము గ్రాంథికభాషలో ఉండాలె! గద్యము వాడుకభాషలో ఉండాలె!' ఇప్పుడట్లాగే ఉన్నవి!

* విశ్వనాథ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి ఆంధ్రభాషానుశాసనాన్ని నవ్యసాహిత్యములో చేర్చవలసిందని అన్నారు. అది సమంజసమే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవి నిరంకుశుడు! రసము కోసము స్వతంత్రిస్తాడు. మనకు రసము కావలసినది!

వెనక ధారావాహికగా ప్రవహించే భాషకు ఒక శాశ్వతమైన వ్యాకరణాన్ని రచించడానికి వీల్లేదని పెద్దల అభిప్రాయాలను చూపినారు. ఎప్పటికప్పుడు శిష్టవ్యవహారములో ఉన్న భాషకూ, గ్రంథస్థమైన భాషకూ, సన్నిహితసంబంధ ముండవలె! గిడుగువారి వాదంలో ఉన్న సారాంశమిదే. శబ్దసిద్ధి లోకంవల్ల కలుగుతుంది. ఆ శబ్దాలను వైయాకరణి పరిశీలించి వాటిని సూత్రిస్తాడు. ఈవిషయమే మన తెనుగు వ్యాకరణాలను ఎప్పటికప్పుడుపరిశీలిస్తే కనపడుతుంది ఎందుకోగాని చిన్నయసూరిగారి తర్వాత ఘనీభవించిందీవిషయము. త్రిలింగలక్షణ శేషము కొంతపని చేసినది. తర్వాత భాషలో జరుగుతున్న మార్పులన్నీ పరీక్షించి గద్యగ్రంథస్థభాషనూ, వాడుకలో ఉన్న భాషనూ, పరిశీలించి ఒక నూతన వ్యాకరణము వ్రాయవలెనని వీరేశలింగంపంతులుగారికే తట్టిందని సూర్యనారాయణీయ పీఠికలో శాస్త్రుల్లుగారు వ్రాసినారు. శ్రీ వీరేశలింగంపంతులుగారు స్వీయచరిత్రలో ఇట్లా వ్రాసినారట! "పూర్వవ్యాకరణములన్నియు పద్యకావ్యములకొరకే! వచనకావ్యములు లేనికాలమున బుట్టినవగుటచే నందలి లక్షణము లనేకములు వచనకావ్యాభివృద్ధికి తగవనియు, నిప్పటికాలమునకు తగినట్టుగా వ్యాకరణమును మార్చుకోవలయు ననియు నేననుకొని, యీ కాలమునకును వచన రచనాభివృద్ధికిని దగినట్లుగా నొక నూతన వ్యాకరణమును వ్రాసి దానికి లక్ష్యముగా నొక వచనకావ్యము చేయవలెనని పలుమారు తలపోసితిని." చూసినారా వీరేశలింగంగారి అభిప్రాయము. ఈ కాలానికి తర్వాత ఆంధ్రదేశములో పండితుల అభిప్రాయము చాలామారిపోయిందని యీక్రింది సూర్యనారాయణీయ పీఠికాభాగంవల్ల విశదమౌతున్నది:-

"కీ॥ శే॥ వేదం కాశీనాథశాస్త్రిగారు 1912 లో చెన్నపురమున జరిగిన పండితసభలో 'శిష్టవ్యవహారమునందున్న తెనుగుభాష సంస్కారార్హమని' యుపన్యసించిరి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ అభిప్రాయమునే మహామహోపాధ్యాయ తాతా సుబ్బారాయశాస్త్రిగారు 'ఆంధ్ర
భాషా సంస్కరణమనెడి వ్యాసమున సంయుక్తికముగా, సప్రమాణముగా, వివరించిరి.
1914 లో ఎలమంచిలిలో జరిగిన విద్వత్సభలో 'శిష్టవ్యవహారమందున్న భాష
గ్రామ్యమనుట శాస్త్రవిరుద్ధము' నెడి యుపపాదనమును శ్రీవరుల చిన సీతారామశాస్త్రి
గారు మొదలగు విద్వాంసు లనేకు లామోదించిరి. 1915 లో బందరు కళాశాలలో
జరిగిన పండితసభలో 'తిక్కనపండితులవలెనే యర్వాచీన కవిప్రయుక్తములైన యనేక
శబ్దములు గ్రాహ్యములగునని' చెప్పుచు నాసతీర్థులగు శతావధాని చెళ్ళపిళ్ళ వెంకట
శాస్త్రిగారు 'ఈ ప్రయోగములలో గొన్ని నిర్దుష్టములయ్యు నిటీవలివారి యపరిశీల
కత్వము వలన అపప్రయోగములుగా నెన్నబడుచున్నవి ఏవి ఎట్లయినను ఆయా విచా
రము కవులకుగాని, సామాన్య రచయితల వ్రాతలయందు విశేషించి చూడగూడదను
వాదము సత్యదూరము కాదు' అని అభిప్రాయ మిచ్చిరి. 1915 లో కాకినాడలో
జరిగిన పండితసభలో సభ్యులైన అత్తిలి సూర్యనారాయణగారు 'కేవల గ్రాంథిక
భాషాభిమాని నైయుండియు సత్యము గ్రహించిన పిదప నా పూర్వాభిప్రాయమును
మార్చుకొని సద్గ్రామ్యము సజ్జన గ్రాహ్యమే యగునని నా యభిప్రాయమును వెల్లడించు
చున్నాను' అని వ్రాసిరి. 1916 లో కొవ్వూరిలో జరిగిన సారస్వత మహాసభలో సభ్యు
లును నాసతీర్థులును కీర్తిశేషులు నగు శతావధాని దివాకర్ల తిరుపతిశాస్త్రి కీ॥ శే॥
రాజా కొచ్చర్లకోట వెంకటకృష్ణారావు కీ॥ శే॥ వీరేశలింగము పంతులు కీ॥ శే॥
తల్లాప్రగడ సూర్యనారాయణరావు, చిలుకూరు వీరభద్రరావుగారు, మొదలగు ననేక
విద్వాంసులు 'తెనుగు మాటల సాధుత్వాసాధుత్వములు స్పష్టముగా బోధించే తెలుగు
వ్యాకరణము లేకుండుటచేతను, ఉన్నవి పరస్పర విరుద్ధములుగాను అసంపూర్ణములు
గాను ఉన్నందుచేతను, వ్యాకరణమునకు మూలము ప్రయోగము లగుటచేతను, తెనుగు
గ్రంథములలోని ప్రయోగములను ప్రమాణములుగా అంగీకరింపక తప్పదు. నేటి వాడు
కలో నున్నపదములు నూరు సంవత్సరములనుండి పెద్దల వాడుక చొప్పున ఉన్నట్లు
నిదర్శనము లున్నపుడు అవి నిర్దుష్టములుగా ఎన్నవలెను. నేడు తెలుగుదేశ మందంత
టను పెద్దల వాడుకలో ఏకరూపములుగ నున్నపదములు పూర్వకాలపు గ్రంథములలో
కనపడకపోయినను నేటి గ్రంథములలోనున్నయెడ సాధువులే' అను తీర్పు నంగీకరించి
యున్నారు. 1919 లో చెన్నపురమునందలి కళాశాలలోని పండితులు దండిగుంట
సూర్యనారాయణశాస్త్రి, నరసింహం పంతులు మొదలగువారు, అర్వాచీనకవిప్రయో
గము లనేకములు సాధువులనియు గ్రాహ్యములనియు నంగీకరించిరి. ఇట్లే బ్ర. శ్రీ.
ప్రయాగ వెంకట్రామశాస్త్రిగారు ననేక పండితులభిప్రాయముల నిచ్చియున్నారు.'

చూచినారా గిడుగువారి వాదానికి పండితులెట్లా అభిప్రాయాల
నిస్తున్నారో! ఈపద్ధతి ననుసరించి నూతన వ్యాకరణము చారిత్రిక
పద్ధతి ప్రకారము వ్రాయడము అవసరమైనది. ఈఅవసరాన్ని మల్లాది
సూర్యనారాయణ శాస్త్రిగారు గ్రహించి చక్కని పద్ధతులతో వ్యాక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రణాన్ని నిర్మించినారు. చిన్నయసూరిగారికంటె అనేక విషయాలలో విలక్షణముగా రచించినారు. ఇది రచించటములో వారి ఆశయాన్నిట్లా చెప్పినారు.:-

'......భాషాసంప్రదాయ జిజ్ఞాసతో తొల్లి లౌకిక భాషగానున్న సంస్కృతమునకు సంస్కారానుగుణముగా ననుశాసనములు చేసిన మునిత్రయమువారి సంస్కారపక్షవాక్యములను మననము చేసియు, ప్రయోగదృష్టితో నాంధ్రభారతము మొదలుగా ప్రాచీనార్వాచీన కావ్యము లనేకములు పఠించియు, లక్షణదృష్టితో నాంధ్రశబ్ద చింతామణి మొదలుగా ప్రాచీనార్వాచీన వ్యాకరణములు పరిశీలించియు, దేశకాలభేదమున లౌకిక భాషలకు మార్పు నైజమనియు మారిన శబ్దములను పూర్వపూర్వకవులు ప్రమాణముగా నుత్తరోత్తరకవులు వాడుట సహజమనియు, నట్టివానికి నయ్యాకాలమున లక్షణకర్త లనుశాసనము చేయుట యాచారమనియు గ్రహించి, నన్నయాది ప్రాచీనులు వాడినదియు నాంధ్రమే'యని నిశ్చయించుకొనియర్వాచీనకవి ప్రయుక్తములైన బహుశబ్దములసాధువులనెడి వాదము సముచితము కాదని తలంచితిని.'

ఇది చారిత్రిక పద్ధతి. ఈపద్ధతి ననుసరించి మనవాళ్ళు గ్రామ్యాలనే శబ్దాలకు అనేకాలకు సాధుత్వము కల్పించినారు శాస్త్రిగారు. ఇందులకు శాస్త్రిగారి యెడల సకలాంధ్రలోకము కృతజ్ఞము, రామలింగారెడ్డిగారివంటివాడీ వ్యాకరణాన్ని మెచ్చుకున్నాడంటే యిక వేరే సర్టిఫికేటు అక్కరలేదు. ఆయన దీనికి పీఠిక వ్రాసినాడు. అందులో కూడా కొంత సంఘసంస్కరణోపన్యాసము చేసినాడు. తుదకు శాస్త్రిగారి పద్ధతిని మెచ్చుకున్నాడు. "శ్రీ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారి పద్ధతిని నవీనము, స్వతంత్రము........ ప్రతి ప్రకరణమునందును చారిత్రక దృష్టియు' అసాధారణ యోజనాశక్తియు విస్పష్టములు."

ఈ వ్యాకరణము ఇంకా "సమగ్రము కాదు." "వివిధ మండలములలో వేరువేరు తెరగుల వాడుకలోనున్న యపార శబ్దజాలమున కాయా మండలములలోని పెక్కండ్రు కలసి చేయతగిన యనుశాసన మొక్కమారుగా సమగ్రముగా చేయుట నా కొక్కనికి సాధ్యమునుగాదు" అన్నారు శాస్త్రిగారు. ఈ వ్యాకరణము గిడుగువారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశీర్వాదాన్ని పొందినది. ఇద్దరు సహృదయులే కాబట్టి ఒకరుచేసిన పని కొకరు సమ్మతించినారు. శాస్త్రిగారు గిడుగువారిని గూర్చి ప్రతిభలో వ్రాసిన వ్యాసములో తమ అభిప్రాయాన్నీ గిడుగువారితో తమ సంబంధాన్ని చెప్పినారు." ఈ వ్యాకరణము నవ్యాంధ్ర సాహిత్యాని కలంకారభూత మైనదని అందరూ గ్రహించినారు. వ్యాకరణము తత్కాలభాషకు దగ్గరకు రావలెననే సిద్ధాంతాన్ని ఋజువు చేసినది.

ఈ కాలానికి సంబంధించినదే పరుచూరివారి "వైయాకరణ పారిజాతం" కూడాను. దీనిలో వీరవలంబించిన శాస్త్రపద్ధతి చాలా ప్రశంసనీయము. "నన్ని యాథర్వణీయము" అన్నారు దీన్ని. నన్నయ సూత్రాలకు అథర్వణుఁడు వార్త్తికం వ్రాసినాడని గ్రహించినారువీరు. అది నిజమే! కాబట్టి ఆ రెండింటిని జోడించి కలిపి భాష్యం రచించడం ప్రారంభించినారు. ఇంకా పూర్తికాలేదు. త్వరలో పూర్తిచేసి భాష కుపకారము చేస్తారని ఆశిస్తున్నాను. ఈయన మనకున్న గొప్ప వైయాకరణుల్లో ఒకడు. పారనంది రామశాస్త్రిగారు (1851-1930 పర్లాకిమిడి.) వ్యవహార భాషావ్యాకరణము రచించినాడు. ఇది గమనింప తగినది.

ఇటీవల వాచస్పత్యగ్రంథ నిర్ణేతలైన కొట్రశ్యామల కామ శాస్త్రిగారు "వ్యాకరణ సర్వస్వ"మని సమగ్రవ్యాకరణము వ్రాసి ప్రచురిస్తున్నారు. సన్నిధానము సూర్యనారాయణ శాస్త్రిగారు తత్సమచంద్రికా దులే గాక సంస్కృత వ్యాకరణ సామగ్రిని కౌముద్యాది గ్రంథాలలోనించీ తెనుగుకు సంబంధించినంతమట్టుకు విడదీసి ఒక గొప్ప వ్యాకరణము రచించినారు.

ఇటీవల 'శారదాగమ'మని రెండు భాగాలలో కౌముది తెలుగులోకి అవతరింప జేసినాడు, ఒప్పలజోగన్నశాస్త్రిగారు విజయనగరమునుంచి తత్సమతత్భవ చంద్రిక అనేపుస్తకము 1940 లో నే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అయితం కాళీవరప్రసాదరాయకవి రచించినాడు. ఇది పద్యములలో నున్నది. ఇదిగాక, 'బాలకళానిధి' అనే సారస్వత సర్వలక్షణ సంగ్రహాము రచిస్తున్నాడు. 'సులభీకృత ఛందఃకళ' అనే భాగాన్ని ప్రకటించి కవికుమారులకు సహాయము చేసినాడు.

సింహావలోకనము

ఒక్కమారీ కాలాన్ని సింహావలోకనము చేస్తే సారస్వత క్షేత్రములో ప్రసరించిన వీధీవిన్యాసముచాలాహృదయంగమముగానూ సర్వతోముఖం గానూ కనపడుతున్నది. ఖండకావ్యవీధి చాలా రసవంతముగా ప్రసరించటము సాగింది. గద్యపద్యనాటక రచన సాగుతునే ఉంది. కొందరు విశ్వనాథవంటి సార్వకాలికకవులు క్రమముగా వికసిస్తున్నారు. వృక్షం కొమ్మలలో బఃనికలు పుట్టినట్టు ఒకమూలనుంచి అతినూతన మార్గాలు పుట్టే సూచనలు కనిపిస్తున్నవి. గద్యము సర్వమార్గాలా ప్రసరించి ప్రజలకానందసంధాయకమూ, జ్ఞానదాయకమూ అవుతున్నది. వ్యావహారికభాష, గేయానికీ, కథకూ స్థిరమైపోయినది. భాషావిషయములో పండితుల అభిప్రాయాలు కూడా మార్పు పొందుతున్నవి. వ్యాసం చక్కని పరిణామము బొందుతున్నది. నవ్యులలో కొందరు యువకులు చక్కగా వెనకటి లక్షణశాస్త్ర సిద్ధాంతాలను ఆధునిక భావాలతో పరీక్షించి పరిష్కరించడము సాగించినారు. పరిశోధనము అనంతముఖాల ప్రసరిస్తూనే ఉన్నది. చరిత్రలో చక్కని నిర్దుష్టత కోసము ప్రయత్నాలు జరుగుతున్నవి. అనేకుల దేశభక్తుల, గొప్పవారి జీవితచరిత్రములు వ్రాయబడుతున్నవి. నవలలు వ్రాస్తూనే ఉన్నారు! వెనకటి నమూనా నాటకాలుకూడా వ్రాస్తూనే ఉన్నారు. నాటకప్రదర్శనాలు సినిమాసంఘర్షణచేత వెనకపడుతున్నవి! ఈ విధముగా అన్ని సారస్వత వీధులలోనూ భాషాకుమారులు సంచారము చేస్తున్నారు. ఆంధ్రవిశ్వవిద్యాలయాన్నిగూర్చి ఉత్సాహము పొందినవాళ్ళు నిరుత్సాహాన్ని పొందినారు. పెద్దదైన స్వరాజ్యాందోళనలో ఆంధ్రులు నిమగ్నులైపోయినారు. కవులు దేశాన్నంతగా కీర్తించడము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు. ప్రణయానికి ఇచ్చినంత ప్రాముఖ్యము దేశభక్తికియ్యటంలేదు. కొందరు యువకులచిత్తాలలో మొలవకూడని అంకురాలను మొలిపిస్తున్నారు. వాళ్ళవ్రాతలకు కొందరు తమవాళ్ళే వైముఖ్యం చూపటము చాలాసంతోషకరము. రాయప్రోలు, విశ్వనాథలు యామికులవలే మళ్ళీ చిత్తవృత్తిసంస్కారాన్ని యథాస్థితిలో పెట్టడానికి చాలా శ్రమపడుతున్నారు. వెనకటి కొందరికి సృష్టి వెనక్కుతగ్గింది' తగ్గుతున్నది. కథానికమాత్రము సంపూర్ణపరిణామము పొందేసూచనలు పొడకట్టుతున్నై! నవ్యసాహిత్యానికి స్థైర్యమొచ్చినది. దేశములో అన్ని మూలలనించీ దీనికి ఉత్సాహము కనపడుతున్నది. పెద్దలుకూడా దీనికి సుముఖులవుతున్నారు. వాళ్ళల్లో కొందరు వ్రాతలుకూడా వ్రాయడము మొదలెట్టినారు. వాటిలో శ్రీ చెళ్ళపిళ్ళవారివ్రాతలు దేశనుదృష్టిని మార్చటములో చాలా ఉపకారకాలైనై! కొందరు చిన్నతనపుచేష్టలను చూపటాని కుద్యుక్తులవుతున్నారు. కాని యింకా సంపూర్ణముగా ధైర్యము వహించటము లేదు. కొందరు పెద్దలు వీళ్ళకు ప్రోత్సాహ మిస్తున్నారు. ఈ కుర్రవాళ్లు ఇంగ్లాండులో యుద్ధానంతరము వచ్చిన సాహిత్యములో మార్పులన్నీ మనకు తెచ్చిపెట్టటానికి అంచనాలు వేస్తున్నారు. తమ చిత్తవృత్తులను ఆ కృత్రిమవాతావరణములోనికి తెచ్చుకుని లేని ఉద్రేకానికి పాలై ప్రపంచమంతా మునిగిపోతున్నట్టు భావిస్తున్నారు. మరికొందరు జాతిలోఉన్న నిమోన్నతాలకు తావిచ్చి వాటిని సమంచేయటానికి ప్రయత్నిస్తున్నారు. పూర్వమార్గముకూడా బొత్తుగా లేదని అనుకో వద్దు. అక్కడక్కడా వాళ్లుకూడా చక్కనివ్రాతలు వ్రాస్తూనే ఉన్నారు. రాజశేఖర శతావధానిగారి ఉదాహరణ మిచ్చేఉన్నాను. అన్నిలలిత కళలలోనూ స్వతంత్రమొచ్చి వాటియొక్క లాలిత్యాన్ని దెబ్బకొట్టింది! ఇది చాలా విషాదకరం. ఆంధ్రదేశములో అందరు కవులు ఐక్యము కలగజేసికోక పోయినా జాతీయాందోళనానికి వలసిన ఉత్సాహము కొరవడలేదు. ఇతర రాష్ట్రిలతోపాటు ఎందులో కూడా తీసిపోలేదు. కులకక్షల వాతావరణము ఇంకా అట్లాగేఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాని యీ కులకక్షలు దేశభక్తితో ఏకకాలావచ్ఛేదకముగానూ, ఒక్కొక్కప్పుడు కవ వ్యక్తిగతంగానూ, ఉన్నవి ! నవ్యుల్లోనే కొందరిలో పూర్వసంప్రదాయాభిమానం కల్గి తత్ప్రచారము కొంచెము సాగించినారు. నోరి విశ్వనాథలవంటి ముఖ్యులు సంప్రదాయాను సారముగా నవ్యతను తెచ్చి భాషా సారస్వతాలను వెలయింపవలెనని ప్రయత్నిస్తున్నారు. చాలా ప్రశంసనీయము. మాలపల్లెలో భాషా, నవలావిధి సిద్ధి పొందినై ! ఇది భాషామతల్లికి నవ్యాభరణము దేశదృష్టి పూర్ణముగా సారస్వతము మీదికి ప్రసరించటానికి వీలు లేకపోయినది. రాజకీయము బలవత్తరముగా ప్రబలిపోయినది. పత్రికలు కొన్ని కొత్తవి పుడుతున్నై ! పాతవికొన్ని అంతరిస్తున్నవి ! ఆంధ్ర కృష్ణాపత్రికలు మాత్రము యథాశక్తి దేశభాషాసేవలు చేస్తూనేఉన్నై ! * భారతి నవ్యసాహిత్యానికి చాలా ఉత్సాహము కల్పించినది. ముట్నూరి కృష్ణారావుగారు తమ వ్రాతలతో యువకుల చిత్తాలల్లోన తప్పకుండా కాపాడుతునే ఉన్నాడు. జాషువాకవి సారస్వతసేవకు మతముఅడ్డుకాదని గొంతెత్తి చాటడము ప్రారంభించినారు. ఇది ఒక గొప్ప భాషాసేవ అని నాఅభిప్రాయము. సాహితి అంతరించినతర్వాత నవ్యసాహిత్యానికి పత్రిక లేకపోవటము చూచి సభాపతీత్యాదులు కృషిసలుపుతున్నారు. గిడుగువారు తమఉద్యమందేశములో బలము చేకూర్చుకోవడముచూచి చాలా ఆనందము పొందుతున్నాడు. పింగళి కాటూర్లు గురుదక్షిణను సేకరించుకొంటున్నారు. విశ్వనాథలో 'వక్రసాక్షి' పంథలు రెండూకలసి ఆయన వ్రాతలకొక సార్థక్యం కలుగచేస్తున్నవి. శ్రీ శ్రీ ఆయన శిష్యులూ రాబోయే వర్షాకాలానికి మేఘాలు కావడానికి తయారౌతున్నారు. వెనుకటి వసంతకోకిలాలు కొంచెం కొంచెం వెనకబడుతున్నవి. రాయప్రోలువారి కంఠముతరుచు వినపడకపోయినా వినపడ్డప్పుడు దేశానికి ఉత్తేజకరముగానే ఉన్నది. సభాపతిగారు తమ సహజమధురకావ్యరచనను సాగిస్తూనే ఉన్నారు. నండూరువారు చాలా తక్కువగా బయట పడుతున్నారు. నవ్యపక్ష బాహుళ్యము చేతనో

* ఈరెండు పత్రికలకూ బెజవాడలో బ్రహ్మాండమైన రజతోత్సవ సన్మానాలు జరిగినై

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యేమో అల్పసంఖ్యాకులల్లో ఉండే రోజులలో కనపడని స్నిగ్ధత కొంచెము తగ్గినట్టు కనపడుతున్నది. పంచాగ్నులవారు తమచేయూతను నవ్యసాహిత్యాని కిస్తూనేఉన్నారు. ఈ కాలంతానికి సారస్వత మిా స్థితిలో ఉన్నది. ఖండకావ్య కథానికలు ఒకవిధమైన స్థైర్యాన్ని పొంది యింకా అభివృద్ధికిపోయే సూచనలు కనపడుతున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నవ్యాంధ్ర సాహిత్య వీధులు

7

నవ్యసాహిత్యము : గుణదోషవిచారము

నవ్యసాహిత్యం ఎలా పత్రికాముఖముగా, పరిషత్తులద్వారా అభివృద్ధి పొందుతూ వచ్చినదో కాలానుసారిగా పరిశీలించినాము. నవ్య కవులందించిన కవిత్వములో ఉన్నగుణాలను ఎన్నుకోవలసి ఉన్నది. విమర్శ అంటే గుణదోషవిచారముగదా! ఈ విధమైన పరిశీలనము వలన సాహిత్యములో నవ్యత, కవిలోని వ్యక్తి, సువేద్యాలవుతవి.

'సాహితి' వెనక టిసంచికలు తిరగవేస్తే ఇదివరలో నేను మనవి చేసిన సాహితీసమితి సభ్యులేగాక అనేక వ్రాయసగాండ్లు కనపడతారు. సాహితీసమితి సభ్యులు కొందరు చెప్పుకొనే వాండ్లు కారు, మరికొందరు చాలా గర్వముతో ఆసంగతి చెప్పుకొనేవారు. వెనక పేరొక్కన్నవారుగాక నూతనులలో కొన్ని పేర్లు మనకు చాలా ఆదర పాత్రులవి. వేదుల, విశ్వనాథ, కొమాండూరు, దువ్వూరి, పెనమర్తి, నాయని, అడివి, మొదలైన సుప్రసిద్ధ నవ్యాంధ్రసాధకులు కనపడతారు. వీళ్ళలోకొందరు గద్యపద్యవీధులలో రెండింటిలోను సాధన చేసినవారున్నారు. వేదుల, విశ్వనాథ, కొమాండూరు, నాయని గార్లలో అప్పటికే తర్వాత సిద్ధహస్తులయ్యే పోకడలు కనబడుతున్నవి. భాషా భావమూ కూడా వ్యక్తిత్వాన్ని పొంది, నవ్యతను చూపుతూనే ఉన్నవి. ఉభయసాధకులుగాఉన్న కొందఱు తర్వాత తమ ప్రత్యేకతను ఏదోఒక్క దాన్లో నేచూపినారు. కొందరు రెంటిలోకూడా తమశక్తిని వ్యక్తీకరించినారు. ఈమార్గ సాధకులలో కొందరప్పటికే కావ్యాలను ప్రచురించినారు. దువ్వూరి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రామిరెడ్డిగారు కొన్ని రచించినారని వెనక మనవిచేసినాను. 1921 నాటికే ఈయన చక్కని "కృషీవలుడ" నే జానపదకావ్యము వ్రాయ గలవాడని రామలింగారెడ్డి ప్రభృతులు చెప్పినారు. ఆయన ఆవిధ మైన సాధనలో కృషిచేస్తూనే ఉన్నాడు. రెడ్డిగారిట్లాఅన్నాడు ఈయన్ని గూర్చి:

ఈ గ్రంథమునందు పాలము కాపులయు, కాపుటిల్లాండ్రయు, దైనందిన చర్యలతో ఋతువర్ణనములను కవి బహు చమత్కారముగా సమన్వయించియున్నాడు... ఇందు గ్రామాంతర నివాసము, వ్యవసాయవృత్తి, ఇత్యాది ప్రకృతి సామీప్య జీవితమునకును మనుష్యస్వభావ ప్రవృత్తికిని ఉండు సంబంధము చూపబడి యున్నది."

1920 నాటికే నాల్గు పెద్దకావ్యాలను వ్రాసినాడు. రామిరెడ్డిగారి కవిత్వాన్ని పరిశీలించి చూదాము :

దూపూరి రామిరెడ్డి చిన్నప్పటినుంచీ వ్యవసాయము చెయ్యక పోయినా తత్సాంప్రదాయములో పుట్టినాడు కాబట్టిన్నీ, చిన్నప్పటి నించీ కవితాశక్తి కలవాడౌటచేతా, నూతనభావాలు గాటముగా హృదయములో నాటి తదనుగుణముగా గ్రామీణుల జీవనాన్ని

---

* ఈయనకు 1915 సంవత్సరంలోనే కవిత్వము అంకురించినట్లు చెప్పుకున్నాడు. ఈప్రథమకాలంలో కొన్ని ప్రబంధాలు వ్రాసినాడు. ఒకదానిలో విమర్శకకృత్యాన్ని హృదయంగమంగా చెప్పినాడు. ఈయనక్కూడా లాక్షణికుడంటే అసహ్యంయిందులో కనపడుతుంది. విమర్శకుడు "వ్యాకృతీ, లక్షణలక్ష్యాలూ, జిడ్డుకట్టెట్టుతిని అజీర్ణపుగాలి త్రేస్తాడట!" ఆయనకు బ్రహ్మ "సరసాత్మ, కోమలతా, లోపముచేశాడట! ఈ విధంగా విమర్శకుడిని చిత్రించినాడు. ఉన్మాదంతో యిష్టమొచ్చినట్లు వ్రాసే కవికుమారుడి మాటలను విమర్శకుడు లెక్కచెయ్యనవసరము లేదు! ఈయన కాళిదాసు ఋతుసంహారమూ, పుష్పబాణవిలాసభాణమూ భాషాంతరీకరించినాడు. ఈయన కథల పొంత బోలేదు. వచనం నాటకాలలోతప్ప వ్రాయలేదు. చక్కని సలక్షణభాషను 99 వంతులు వ్రాసినాడు చాలా హృదయంగమమైన శబ్దసౌష్టవం! ఈయనకు డాక్టరుకజిన్సు అనే పేరుగల గొప్ప ఐర్లాండు కవి ప్రోత్సాహమిచ్చినట్లు విశ్వనాథ వారు చెప్పినారు. ఈయన తన కొన్ని కావ్యాలు "voice of the reed" అనే పేరుతో ఆంగ్లములోనికి పరివర్తనంచేసి ప్రచురించినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్రించవలెననికోరిక పొడమినది. కాబట్టి వాళ్ళ వేషభాషలూ, వాళ్ళ నాగరకతా గమనించినాడు. ఆయన వ్రాసిన కావ్యాలలో యిటువంటిపదసామాగ్రిఅనంతంగా కనపడుతుంది. "గిడ్డి" "పలుపు" "మేపుట" "అదల్చుట" మొదలైన జానపదుల, అందులో కాపుల, నుడికారాలతో, వారి జీవితాంశాలు చక్కగా హృదయంగమంగా వర్ణించినాడు. ఒక్కొక్కచోట జానపదనాగరిక జీవితాల తారతమ్యము చెప్పినప్పుడూ, విశేషాన్నించీ సామాన్యాన్ని సమర్థించినప్పుడూ వచనములో వ్రాస్తేనే బాగుండేదేమో అనిపిస్తుంది.

"నేటి నాగరకత నీ మేలుగోరక
యప్పుచేసి బ్రతుకుమని విధించు,
నాయవృద్ధికన్న నావశ్యకపదార్థ
సంఖ్యహెచ్చ జిత్తశాంతియున్నె?"

ఈ ఆర్థికశాస్త్రసిద్ధాంతములో ఎంతమాత్రము కావ్యత్వము లేదు. ఇటువంటివే వేదాంతఘట్టాలుకూడా అనేకముగా ఉన్నవి. ఈయన దృక్పథము సమస్త రంగురంగుల ప్రకృతి వర్ణనముగాక దరిద్ర కృషికజీవిత సంబద్ధాలైన ప్రకృతి విశేషాలను చిత్రించటము మీదికి అక్కడక్కడా తత్వశాస్త్ర సామ్యవాదాలమీదికీ పోయినది! * ఈయనకూడా తాను వర్ణించే వస్తువుకూ, భావాలకూ అనుకూలమైన పదజాలన్నీ వస్తుజాలాన్నీ సంగ్రహించినాడు. ఈయనలో భావనాశక్తి "జలదాంగన"లో చక్కగా చూడవచ్చు. నక్షత్రమాలలో మొదటి "కవిమనోరథమూ" కృష్ణశాస్త్రిగారి కృష్ణపక్షం ప్రథమగేయమూ కొన్ని సమాన భావాలతో నిండిఉన్నవి. రామిరెడ్డి

---

* ఒకఖండకావ్యములో పిల్లలనుకోల్పోయి కూడులేక మలమలమాడుతున్న "ముసలి మాలెత"యొక్క ముష్టెత్తడాని కిష్టములేకపోవడమూ, కష్టముచేసి పొట్టపోసుకోవాలనే యిచ్ఛా, కూలి దొరికినప్పుడామె సంతోషమూ చాలా రసవంతముగా వర్ణించాడు. 1921 సంవత్సరపు జాతీయోద్యమము యీయనను కొంచెము కదిపింది. "రాట్నపుపాట" "జాతీయగీతమూ" మొదలైన ఖండకావ్యలను వ్రాయించినదీయనచేత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారు పరమేశ్వరుడు తనను "జలదార్భకుడుగా" "తుహినాంబుకళికగా" "మలయూట కాల్వగా" "కలువగా" "మురిపెంపుచుక్కగా" యేల సృజించలేడని చాలా విచారపడ్డాడు! దేవులపల్లి తానేమి కావాలని చెప్పినాడో చూడండి "ఆకులో ఆకు" "పూవులో పూవు" "నును లేత రెమ్మ" "చిరుగాలి కెరటం" "సెలపాటలో తేట" "తెర చాటు తేటి" "చిన్నారి సిగ్గు" "జలదంపునీలంపునిగ్గు". ఈవిధముగా ఉండీయన సామగ్రి ఇప్పు డున్నట్టుకాక మరోవిధంగా అయిపోదామ సేయిచ్ఛ యిద్దరికీసమానం! ఒకాయన "జలదార్భకుడు" కావాలనుకుంటే, రెండో ఆయన "జలదంపునీలంపునిగ్గు" అయిపోవాలని అనుకుంటున్నాడు ఒకరు "మలయూటకాల్వ" కావాలనుకుంటే రెండోవారు "సెలపాటలో తేట" కావాలనుకుంటున్నాడు! చూసినారా సామ్యం! కవికుమారుల ఊహాసామ్యమంటే యిదే! ఆ కాలపు భావైక్యాన్ని, ప్రకృతిప్రణయాన్నీ తెల్పుతున్నది! ఏ కాలములో భిన్నవ్యక్తులలో, భిన్నసంస్థలాలలో, భావైక్యత తత్కాలమహిమ!* ఈ ప్రథమఖండ కావ్యాలలోనూ, తర్వాతవాటిలోనూకూడా, కవియొక్క మృదుహృదయమూ, ప్రకృతిప్రీతీ, మొదలైనవన్నీ సమాసదృశ్యాలుగా కనపడుతూనేఉన్నై. ఈయన "కుసుమాశ్రువు" లని రాయప్రోలువారి శబ్దసామగ్రికి మరోరకము అశ్రువులను చేర్చి నాడు! పూలనుంచీ కారేహిమాంబువులకి చక్కని పేరునిచ్చినాడు. కవికుమారుడు! ఈయనలోకూడా అక్కడక్కడా వితర్కమూ, భావనా, గవేషణమూ, కనవడుతూనే ఉంటాయి. ఈయనదికూడా చక్కని "రీతి". శ్రవణసుఖమే యీయనకూడా ప్రాప్యము. సరళభావాలను పొడుగాటి సమాసాలతో చెప్పడము వేదులవారివలె ఈయనకూడా అక్కడక్కడా కలుగుతుంది! ఈయనకూడా

---

* 16శతాబ్దములో ఒక్కకాలములో పింగళి సూరన మాయానలకూర రంభలను సృష్టిస్తే షేక్సిపియరు 'కామెడీ ఆఫ్ ఎర్రర్సు' Comedy of errors) అని ఒకే పోలిక వ్యక్తులను గూర్చిన నాటకము వ్రాసినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హృదయమతి కోమలమవడంచేత "ప్రేయసిని" శ్రమపెట్టడు! "ప్రేయసిం దన కవుంగిట నొత్తు"టతోనే, తృప్తిని పొందుతాడు ♦

తర్వాత కాలములో అనగా 1921-25 సంవత్సరాలమధ్య ఈయన వ్రాసిన ఖండకావ్యాలలో కొన్ని పద్యసంభాషణారూపాలుగా ఉన్నై.♦ ఈయనకూడా వాక్చిత్రకల్పనలో చాలా ప్రజ్ఞ చూపినాడు చూడండి క్రిందిరూపకము.

"విజ్ఞానమయమైన విస్ఫులింగమున
నంటింపు నా హృదయంపు గహ్వరము"

ఇది ఒక నవ్యకల్పన! ప్రేయసి ఈయనరమ్మన్న కాలానికి రాలేదు! ఆ సందర్భములో,

"ఇంక మాకు బరస్పరేక్షణప్రాప్తి
కలుగుట నిజమేని, కన్నీరుబొట్ల
మాలను రచియించి, మాయలమారి
కడియ కర్పించి, శిక్షగావింతు"

అన్నాడు. ఇందలి తుదిపాదము మిక్కిలి రసవంతము. ప్రేమకు పరమావధి! కన్నీటిచే శిక్షయొనర్చుట! గాంధీగారి అహింసాతత్వంవలె ఉన్నది ఇది? ప్రియురాలికి ప్రియుడి కన్నీరుగాక వేరే శిక్ష కావలెనా? ఈ కాలపు ఈయనవ్రాతలలో కొంత ద్విపద చక్కని శైలిలో ఉన్నది. తుదిదశలో అనగా 1925-30 సంవత్సరాలకు మధ్య ఈయనకు

♦ ఒక్కొక్కప్పు డదిగూడా ఉండదు. చూడండి.

"అభిశప్తజీవనుండైన నేనేడ
సకియకంఠాశ్లేషసౌఖ్య మదియేడ ?"

ఈ విషయములో వెనక నేను చెప్పిన వారితో సమానుడే ఈయనకూడాను !

'కాలిగుర్తు లనంత కాలసికతముల
బూర్వవీరుపోల్కి ముద్రించిపొమ్ము'

"foot prints on sands of time" కు ప్రతిబింబమిది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆపత్పరంపర వచ్చినట్టున్నూ, తద్వారా కొంత దుఃఖము కవితా రూపముగా వెలువడ్డట్టున్నూ కనపడుతుంది. జీవితం భారమైపోయినది. ప్రియావియోగము, శిశువియోగము, హృదయాన్ని కలచినట్టున్నూ, కవితకు కావలసిన మనశ్శాంతి లేనట్టున్నూ చెప్పుతుంటున్నాడు. ఈ అధ్యాయానికి "భగ్నహృదయుడ"ని పేరు పెట్టినాడు. ఇందులో అక్కడక్కడా దేవులపల్లి పోకడలున్నా ఆ దుఃఖఝురి యిందులో జలజలాపారు సెలయేరైనది! ఇది కూడా బాష్పాలను తెప్పిస్తున్నా, ఆ "వెక్కి వెక్కి" యేడ్పుక్రింద యిది ఆగదు. అది దుఃఖహృదయమహిమవన్నగము మీదినించీ దుమికే బాష్పగంగ! ఇది కరుణహృదయ సహ్యాద్రినించీ ప్రవహించే కన్నీటి కావేరి! అదీ భేదము! ఈ భాగములో కొన్ని పోకడలు చాలా రమణీయాలున్నవి.

'హృదయమును దొంగలించిన రీతిగానె
స్మృతిని సైతము నీవు హరింపుమతివ'

ఇది చదివినప్పుడు కాళిదాసు 'ప్రసక్తే నిర్వాణే హృదయ పరితాపము వ్రజసికిం' అనే శ్లోకపాదము జ్ఞప్తికి వస్తున్నది. కొంచెమీ భాగములో భీభత్సము కూడా కనపడుతున్నది.

"... ... ... కాటిదరివెచ్చగ మార్చుచు గూరుచుండి నీ
లలిత మనోహరాకృతి నిలాతలమందున బారజూడ బొ
గ్గులమసి భగ్నశల్యములు గోచరమయ్యె నికేమిచెప్పుదున్"

ఆహా! రతిగుప్సల కెంత సవిూప వైధర్మ్యాన్ని తెచ్చినాడు!* వాఙ్మయములో చిరంజీవిత్వము పొందినాడు! తర్వాత, క్వాచిత్క

* రతి జుగుప్సగామారినది! ఈ ఘటన తన వియోగాన్ని ఉదాత్తదృష్టితో చూడగల ఔన్నత్యము అప్పట్లో కోల్పోయినాడు. 'ఉల్లమున తత్వబోధ కాలూనగలదె?' అని చెప్పడముతో ఈయన భావనాశక్తికి పరమావధియైపోయినది. ఉన్నతస్థానము పూర్తిగా చేరలేక పోయినాడు. దుఃఖాన్ని కూడా సుఖముగా భావించలేక పోయినాడు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముగా తప్ప ఈయన యెక్కువగా వ్రాయలేదు. 14 సంవత్సరాల తర్వాత ద్వితీయ భార్యాప్రోత్సాహముతో, వార్ధక్య చిహ్నముగా వెడలిన 'నెరసిన వెండ్రుక'లతో, ఈయనకు మళ్ళీ కవితా జ్యోతి పునరుజ్జ్వలమై, 1942 సంవత్సరము ప్రారంభించి మళ్ళీ వ్రాయటము మొదలుపెట్టాడు, "పలితకేశం" (భారతి. 1942 జనవరి, ఫిబ్రవరి.) చాలా హృదయంగమముగా ఉండి, ఆయన కవిత్వానికున్న సహజ గుణాలతో ఒప్పుతూ, మళ్ళీ ఈయన నవ్యసాహిత్యములో తన యథాస్థానము తీసుకుని భాషామతల్లి నర్చిస్తాడనే ఆశ భావుకులకు కలగజేస్తున్నది దీనిలో అనర్గళధార, భావనచేత స్వల్పవస్తువును విస్తరించడము. మృదువైన హాస్యము, తత్త్వోపదేశము, మొదలైన ఆయన కవిత్వానికిఉండే సహజగుణాలు నశించలేదనీ, ఉద్బుద్ధాలైతే వెనకటి నిశితత్వముతో రాగలంత నాటుకుని ఉన్నయ్యనీ గట్టిపడు తున్నది. ఇంకా అనువృత్తిగా చాలా వ్రాసే ధోరణికూడా గోచ రిస్తున్నది. 'గులిస్తాన్'ను భాషాంతరీకరించినట్టుకూడా వింటున్నాము. ఈయన 'ఫారసీ' చదువుకున్నాడు. 'ఖయ్యాము'ను 'పానశాల' అనే పేరుతో మాతృకను చదివి తెనిగించినాడు. అలాగే యిప్పుడీ 'గులిస్తా'ను కూడాను. 'పలితకేశం'లో మదరాసుబీచి వర్ణనవంటి స్వాభావిక రమణీయవర్ణనలు చాలా అరుదుగా ఉన్నవి ఈ కాలము వాటిలో! ఈ విధముగా దువ్వూరు కవిలోని కవితా ప్రాశస్త్యాన్ని గ్రహించినాము.

నోరి నరసింహశాస్త్రిగారప్పటికే "సోమనాథ విజయ" మనే నాటకము రచించి ప్రచురించినాడు. ఇది మహమ్మద్ గజినీ సోమనాథ దేవాలయ ముట్టడిని కీర్తించిన కావ్యము. ఈ గ్రంథము మీద విమర్శనలో ఉన్న దీ వాక్యము.

"భగవంతుడు దీనరక్షకుడే అయినప్పటికీ, నిరంకుశులగు మహంతులు, అర్చకులు, భాగ్యవంతులు, మొదలగువారి మూలమున దేవాలయములలో బంధింపబడి పేదవాండ్రకు అందుబాటులో లేకుండుటను పలుమారు చూస్తూ వచ్చిన గ్రంథకర్త హృదయావేదనయే యీ నాటకమును రచించుటకు పురికొల్పినట్లున్నది".

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూచినారా కర్తగారి ఈ తిరుగుబాటభిప్రాయము. నాట
కను చాలా హృదయగమముగా ఉంటున్నది. రచనలో నరసింహ
శాస్త్రిగారు, నైతికధర్మాల నుంచుకొని వ్రాసేవాళ్ళల్లో ఒకడు.
చెప్పేదికూడా చక్కని సరసశైలిలో లలితభావాలలో, చెప్పగల
సమర్థుడు. * కోమాండూరు కృష్ణమాచార్యులుగారు అప్పటికే
సిద్ధహస్తత్వం చూపుతున్న కవికుమారుడు. ఆయన "కుసుమాంజలి"
అనే పేరుతో ఒక ఖండకావ్య సంపుటి ప్రచురించినాడు. ♦ఈయన్ను
గూర్చి అప్పటి విమర్శకులు వ్రాసినారు ఈక్రింది వాక్యాలను:

"విషయాను గుణ్యమగు శైలి నవలంబింపగల సమర్థు డీ కవి.——ఇంత కఠిన
ముగా వ్రాసిన కలమే యెంత కోమలముగా మార్దవముగా మేఘమునకు స్వాగతమిచ్చు
చున్నది!"

ఈయన చక్కని శైలిలో ఔచితిని సంపూర్ణముగా నిర్వ
హిస్తూ, నవ్యభావభూయిష్టమై రసవంతములైన కావ్యాలను రచి

---

*ఈయనకు కర్ణాటభాషా పరిచయముకూడా ఉన్నది. ఈయన 'మహిషాసుర మర్దనము' అనే పేరుతో ఒకగొప్ప గ్రంథము రచిస్తున్నట్లు వినికిడి. ఈయన 'గీత మాలిక' తర్వాత ప్రకటింపబడ్డది. 'నేటి ఆంధ్రసాహితీలోకములో సంస్కృతాంధ్రాంగ్ల సాహిత్యాలను విశేషముగా జీర్ణించుకొన్నవాళ్ళలో ఒకడు' (వా. సో. ప్రతిభ. సం. 6 సం. 1) పాపము ! ఈయనవి అనేక కావ్యాలను తగులబెట్టించి పుణ్యము కట్టు కన్నాడు సభాపతిగారు. చూడండీ క్రింది గీతము:

'రూపుమాత్రపుం బూలెన్నొ రూపుమాసి
పోయిననె కాని పిందెపూల్ పుట్టబోవు
పిందెలెన్నియొ నాశంబు నొందిగాని
పూర్ణఫలమొండు నిలువగా బోదులతను'

ఈయన ఒకమారు తనసహజ సరళప్రకృతికి తాత్కాలికముగా స్వస్తి చెప్పి 'నీరోపాట'ని ఒక భీభత్స ఖండకావ్యము రచించినాడు. అది చదివితే కవికృత్రిమ చిత్తవృత్తి తెచ్చిపెట్టుకుని వ్రాసినట్టే కనిపిస్తుంది.

♦ ఇంకా సంస్కృతములోనుంచి 'పాదుకాసహస్రము' 'హర్షచరిత్రము' అనే గ్రంథాల నాంధ్రీకరించినాడు. ప్రాకృతములోనించి 'సేతుబంధ' కావ్యాన్ని తెనిగించి నాడు. ఈయన్ను విద్వత్కవి అనవచ్చు. పూర్వపు పండితులలో నవ్యత అలవడ్డ వారిలో ఒకడు. ఇది చాలా అరుదు !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యించగల సమర్థుడు. వీరేగాక వీరరాఘవస్వామిగారి కపాలకుండల యిప్పటికే వ్రాసి ప్రచురించినాడు. ఈ కాలానికి వారిదృష్టిలోనే నవ్య మార్గములో సాధనచేసి ప్రోత్సాహము లేని కవుల పట్టికలుఇచ్చినారు సాహితిపత్రికలో :—

'ఆధునిక కవులలో రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు, రాయప్రోలు సుబ్బారావుగారు, అబ్బూరి రామకృష్ణారావుగారు, చిట్టావూరు కామేశ్వరరావుగారు, పాతూరి అంజయ్యగారు, బసవరాజు అప్పారావుగారు, పాటిబండ అప్పారావుగారు, దువ్వూరి రామిరెడ్డిగారు, నండూరు సుబ్బారావుగారు; (పైవారు సాహితీసమితి సభ్యులు కారన్నమాట.) ఇంకా సాహితీసమితి సభ్యులలో, చింతా దీక్షితులుగారు, వేదుల సత్యనారాయణశాస్త్రిగారు(1897) జేవులపల్లి కృష్ణశాస్త్రిగారు, నోరి నరసింహ శాస్త్రిగారు మొదలగువా రెంతమందియో చిత్తాకర్షములగు కవితలు రచించగల వారుండియు, ప్రోత్సాహపరచు వారులేక, వారి కావ్యము లనేకములు ప్రకటింపబడకుండుట, నవీనాంధ్రభాషావిదులకు తెలియని విషయముకాదు.'

ఈ అనువాదములో ఒక్క విషయము తేటపడుతున్నది. ఇందులో రెండు 'లిస్టు'న్నవి! వాటిలో మొదటి లిస్టులో వారు సాహితీ సమితి సభ్యులుకారని ధృవపడుతున్నది. అటువంటి మార్గదర్శకులగు రచయితలే సాహితీసమితిలో సభ్యులు కాకపోవటము చాలా ఆశ్చర్యము! దాదాపు వీరినందరినీ-ఒకరిద్దరుతప్ప-నేనుకూడా ఎరుగ్గానే ఉన్నాను. ఆకాలములో సారస్వతవీధీ సంచారముచేసే భాషాకుమారులలో వీరు ముఖ్యులు.

భాష:

వీరి అప్పటి వ్రాతలవల్ల రెండు విషయాలు తేలుతున్నవి. మొదటిది, అప్పటికీ దేశములో వీరికి ఆదరణ సంపూర్తిగా కలగలేదని! ఆంధ్రసాహిత్యపరిషత్తు చాలా బలమైన సంస్థగా ఉన్నది. గిడుగువారి సహాయముతో ఏరెంత శ్రమపడినా యింకా దేశీయుల దృష్టి పూర్తిగా వీరివైపు తిరగలేదు. కాని బలముమాత్రము కూరుతున్నది. సుబ్బారావుగారీ అప్పారావుగారీ నవ్యమార్గాలను రెండిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

టిని సంచరించేవాళ్ళందరికీ ఒకవిధమైన సోదరత్వము కలిగి వారందరూ సమానమైన భాషాసేవ చేస్తున్నారనే భావము కలగడము రెండవది! ఈ రెండవవిషయము చాలా గొప్పది! ఈవిధముగా ఈ సమ్మేళనములో కృషిచేసినదీ సాహితీపత్రిక. ఈ పత్రికా, సమితీ కూడా ఈసోదరసాధకత్వము వీరిద్దరి మనస్సులలో కలగచెయ్యడము గొప్ప భాషాసారస్వతసేవ! కాబట్టి రెండురకాల భాషా (గ్రాంథిక వ్యావహారిక) నవ్యులకుపాదేయమేననీ, భావనవ్యతే ముఖ్యమనీ, దీనివల్ల తేలుతున్నది. వీరు పుట్టి ఒక్కొక్కరు భాషామతల్లికి నూతనాలంకారాలు కల్పించినారు. ఈకాలపు వ్రాతలవల్ల మూడు విషయాలు వ్యక్తమౌతున్నవి. (1) కావ్యము పద్యరూపముగా ఉన్నప్పుడు దాదాపు అందరూ చక్కని సాధ్యమైనంతవరకు చ్యుతసంస్కారము కానిభాషనే వాడుతూవచ్చినారు. (2) గేయము రచించినప్పుడు వ్యావహారికము కొంత రుపయోగించినట్లు కనపడుతుంది. (3) వచనములోనూ కథలోనూ కొద్దిమందితప్ప బహుళముగా వ్యావహారిక రచననే అనుసరించినట్లు స్పష్టము. *సాహితీసమితి సభ్యులలో వ్యావహారిక భాషోపయోగములో పట్టుదలకలవాళ్ళ వ్రాతలుకూడా పద్య విషయములో మాత్రమిట్టి పద్ధతినే అనుసరించినవి. మునిమాణిక్యము ఒక గీతములో,

'పాతదన్నది రొల్లను మారుతుంది
కొత్తదానికి చోటిచ్చి తీరుతుంది'

అని వ్రాసినా ఆగీతమే మిగిలిన భాగాలు చాలావరకు సలక్షణమైన భాషలో ఉన్నవి.

---

* 30—7—40 ఆంధ్రపత్రికలో ఇట్లా ఉంది:—

'ఇప్పటివారు ప్రబంధరచనకు పూనుకున్న ఛందస్సు, వ్యాకరణము, కథావస్తువు రసపుష్టి గమనించి కవిత్వరచన చేయదగు ననియు, లేదా గేయకవిత్వమైన వ్యావహారిక భాష వాడవచ్చు ననియు'

శివశంకరశాస్త్రిగారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎక్కడైనా యడాగమాలు, విసంధి, మొదలైన వాటిలో స్వాతంత్ర్యము వహించినా సామాన్యముగా వీరు భాషాసంప్రదాయాలు వదలలేదనే చెప్పవలె. వేదులవారినిగూర్చి కందుకూరి రామభద్రరావుగారు వ్రాసిన ఈక్రింది వాక్యము గమనించండి:

'వారి భావనాశక్తి బలమైనది. వారు కవిసమయములను విడువలేదు. తెలుగు గడ్డను బుట్టిన యుత్తమ సాంప్రదాయముల నుల్లంఘించలేదు. వారి భాషకు ప్రాచీనుల పటిమయున్నది."

చూచారా! ఈయన యెంతప్రాచీన సాంప్రదాయాలను గౌరవించినాడో? మునిమాణిక్యం వ్రాసిన, 'పాడినదె పాడుచుంటివి పాతపాట' అన్నప్పుడు పాటయొక్క ఆకారముగాక, భావమని అర్థము చేసుకుంటే ఈయనకూడా భావనవ్యతేగాని భాషావిషయమై నవ్యతాభినివేశము లేదనే చెప్పవచ్చు. అట్లాగే-

"నాకుమాత్రము నీగీతి నచ్చలేదు" అన్నప్పుడు కూడాను. చింతా దీక్షితులుగారు వ్రాసిన మొదటిగీతాలలో 'చంద్రార్పణమ'ని ఒకటున్నది. అదిచాలా చక్కగా ఉన్నది. భాషకూడా చ్యుతసంస్కారమని చెప్పటానికి వీలులేదు. మొదటిభాగము గీతము, రెండవది ద్విపద. రెండూకూడా ఒకేవిధమైన భాషలోఉన్నవి! కాకపోతే ఈక్రింది విధముగా-

"ఆడుదము పాడుదము రండు అందరమును"అవి విసంధి చేసినాడు. అది అంత విశేషముకాదు. యతిప్రాసలను పూర్ణముగా పాటించినాడు. ఈయన గాకుండా దాదాపు అందరూకూడా చాలా నియమాలు పాటించనే పాటించినారు. గీతాలు సాధనచేసినవాళ్ళు కూడా కొందరు బొత్తుగా ఈవిషయములో యింకా వ్యావహారిక భాష నంగీకరించినట్టు కనపడదు:—

"కాశీరత్నం పూసేచోట
పందిబ్రిదాక్షలు పాకేచోట
కొండకోనలో
గంగాజలములు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మిలమిలలాడుచు మెఱసేవేళ
కలకలపాడవె, కవితాకన్య!"

పైదానిలో కొండాలి ఆంజనేయశర్మగారు గ్రహించిన నుడికారాలు చాలా హృదయంగమాలుగా ఉన్నై! "పూయుచోట" "వ్రాయుచోట" అంటే తప్పక భాషాపారుష్యము కలిగినట్లున్నూ ఇట్లాఉంటే శ్రవణసుఖముగా ఉన్నట్లున్నూ పాఠకులకు గోచరమౌతుంది. * రాయప్రోలు సుబ్బారావుగారీ విషయములో ఈక్రింది నియమాన్ని చెప్పినారు.

"మృదుల సరళాక్షరముల సమ్మేళనాప్తి
నార్ద్రనవనీత మార్దవమగును నుడువు
శ్రవణసుఖమిచ్చు సలలితోచ్చారణమున,
భంగిమ యటందురీ పదబంధసరణి."

శ్రవణసుఖ మన్నింటికంటె ముఖ్యము నవ్యులకు. దానినే 'భంగిమ' అన్నారు. ఈ విధముగా నవ్యులందరూ తమ కావ్యాలలో ముఖ్యముగా అనుసరించిన దీ శ్రవణసుఖము. దీనిలో నవ్యులందురు దాదాపు సిద్ధహస్తులనే చెప్పవలె! ఈ ఆంజనేయశర్మగారు తమ యితర "పెండ్లికూతురు" మొదలైన అనేక కావ్యాలలో సలక్షణమైన భాషనే వాడినాడు. అంతేకాకుండా యెక్కడా వ్యావహారికముపయోగించని గేయాలు కూడా ఉన్నై యీయన కృతులలో! శివశంకరశాస్త్రిగారు తమ కావ్యాలలో సామాన్యముగా సలక్షణభాషనే వాడినాడు. గేయాలలో కూడా చాలామట్టుకు ఎక్కడయినా తప్ప — చాలా అరుదుగా — సలక్షణమైన భాషనే వాడినాడు. వేదులవారు కూడా తమ గేయాలలో చక్కని భాషను ఉపయోగించినాడని వెనకనే చెప్పినాను. నాయని సుబ్బారావుగారుకూడా చక్కని భాషేవాడినాడు. వీళ్ళూ వాళ్ళేమిటి దాదాపు అందరూ

* భాషావిషయము వదలితే యితర అన్నివిషయాలలోనూ కావ్యములో గీతము అంతర్భూతముగానే విషయవివేచనము చేసినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యకావ్యాలలో సలక్షణ భాషనే వాడినారు! * గేయాలలో కూడా శ్రవణసుఖము కలగచేసే భాషనే వాడినారు.

కవిత్వానికి మూడు ముఖ్యవిషయాలు. ఈక్రింది ఆంగ్లలక్షణాన్ని చూడండి :

"Poetry is the artistic expression of human mind in emotional and rhythmical language".

దీనిలో మూడంశలున్నవి :

(1) Artistic expression

(2) Emotion

(3) Rhythmical language

దీన్నిబట్టి చూస్తే మొదటిదిచిత్తాన్ని. రెండవది హృదయాన్ని మూడవది శ్రవణేంద్రియాన్ని, ఆనందింప జేస్తవి యని తేలుతుంది. లోపలచదువుకున్నా చెవులకువినపడుతూ నే ఉంటుంది. విననే అక్కర్లేదు శ్రవణసుఖము కనుక్కోటానికి. కాబట్టి శ్రవణేంద్రియము, హృదయము, చిత్తము, అనేవి మూడు సుఖపడవలె. వీటినే వెనక భావ, వస్తువు, రచనలన్నది. భావము హృదయాన్ని. వస్తువు చిత్తాన్ని, రచన శ్రీవణేంద్రియాన్ని, ఆనందింప చేస్తై! కాబట్టి శ్రవణసుఖము చాలా అవసరము! శ్రవణ సుఖముకోసము ఒక్కొక్కప్పుడు గొప్ప కవులు కూడా కొంచెము సంస్కారాన్ని వదిలివేసినారు. 'పెక్కు చందాలం

* ఇప్పటికింకా పద్యకావ్యాలలో ఉచ్ఛృంఖల భాషోపయోగము చెయ్యి డానికి కవికుమారులు వెనుకముందాడుతున్నారు. అట్లా వ్రాసేవాళ్ళున్నా వాళ్ళు వీళ్ళు కలిసి ఒక కుటుంబమనుకునే ఐక్యతే ఏర్పడినది వీళ్ళలో. ఇది సాహితీసమితి పత్రికాచేసిన గొప్పసేవ ఈ ఐక్యమే నవ్యసాహిత్యపరిషత్తును లేవదీసినది. ఈ సోదరత్వము ఉండబట్టే ఆంధ్రా సాహిత్యాని కింతబలము చేకూరినది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బండు' అన్నారు పెద్దన్నగారు మనుచరిత్రంలో! * అవి పూర్వ కవి ప్రయోగాలంటారు. మన పెద్దలు! అట్టిదే మరొకరు చేస్తే 'యేడిశావు'లే అంటారు! ఈ విధమైన శృంఖలాబద్ధులు కాకుండా శ్రవణ సుఖాన్ని సహాయముగా చేసుకుని నవ్యకవికుమాళ్ళు పాడడము చాలా ప్రశంసించదగిన విషయము! ఈ దశాబ్ద ప్రథమవర్షాలలో § పంద్యారము వెంకటసుబ్బయ్యా. కొత్తపల్లి సుబ్బన్నాచార్యులు, పెనుమర్తి వెంకటరత్నంగార్లు చక్కని శైలిలో బహురమణీయముగా వ్రాసినారు. వెంకటరత్నం ♦(కొడవటిగంటి వెంకటసుబ్బయ్య పూర్ణశర్మలవలె) చాలా అభివృద్ధికి రాదగి, చక్కని ఫక్కీలో వ్రాయడము మొదలుపెట్టి అభివృద్ధిని సూచిస్తూఉన్న దినాలలో పరమేశ్వరుడు చెట్టును కొట్టివేసినాడు! ఉద్రేకము చాలా ఎక్కువగా ఉండేది! భావముతో పొంగి పొర్లుతూ ఉండేవి గీతాలు. ‡ చాలా వృద్ధికాముడు! వీళ్ళుగాక యికమిగిలిన సాహితీసమితి సభ్యులు కాని వాళ్ళల్లో నండూరు బసవరాజులు తప్ప దాదా

---

* 'అల్లికజిగిబిగీ, ముద్దుపలుకూ, పదగుంఫనమూ' కూడా అన్నిటికంటె ముందు శ్రవణసుఖమిచ్చే మిగిలిన రసాదుల నుత్పత్తిచేసి ఆనందింపచేస్తై. 'లోసీ లోయదు' 'లేదుండగా' 'భక్షింపకాబోయుచే 'అంతా మిథ్య' మొదలైన ధూర్జటికవి ప్రయోగాలయొక్క హృదయంగమత్వానికి ఈ శ్రవణసుఖమే మూలాధారము.

§ ఈయన ఇప్పుడు ధూళిపూడిలో తెలుగు పండితసభలో ఉన్నాడు. ఈయన రచనలప్పుడప్పుడు పుస్తకరూపముగా వచ్చినాయి.

♦ జననము 1907—మరణము 1930.

'రత్నాపణ'మనే పేరుతో ఈయన వ్రాసిన కావ్యాలు ప్రకటితాలైనై. ఈయన సోదరుడు కామేశ్వరరావుకూడా ఒక సాధకుడే!

‡ నేను 1922—23 సంవత్సరాలలో 'విద్యార్థి' అనే పత్రికను బెజవాడలో సంపాదిస్తూఉండేవాడిని! అప్పుడు వెంకటరత్నముగారిని అడిగింది తడవుగా పద్యాలు పంపించినారు. చాలా ఆనందించి వందనాలతో ప్రచురించినాను. అటువంటి వెంకటరత్నము తేనిలోటు చాలా సంవత్సరాలదాకా అనుకుంటూ వచ్చాను!

'శ్రీ వెంకటరత్నముగారు భావుకులగు యువకులు. వీరిది తెనాలి. వీరి సరస రచనము లాంధ్రవాఙ్మయ వధూటికి నూత్నాలంకారములు.'

(భారతి : ప్రమోదూత భాద్రపదము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వందరూ సలక్షణ భాష నే వ్రాసినారు. ఈ యిద్దరిలో బసవరాజు అటూయిటూకూడా వ్రాసినాడు. లక్షణభాష కాక, వ్యావహారికమూ గాక, కేవల జానపదభాషను గ్రహించి ఆ తరములో సిద్ధిపొందిన వాడు నండూరు ఒక్కడే!

భావ నవ్యత: *

'నియతికృత నియమరహితాం
హ్లాదైకమయీ మనన్యపరతంత్రాం
నవరసరుచిరాం నిర్మితి
మాదధతీ భారతీ కవేర్జయతి'

అని అన్నాడుగదా మమ్మటుడు! కవిసృష్టి విలక్షణము. ఇట్లా లాక్షణికుడు చెబుతూఉంటే ఈ వైలక్షణ్యానికికూడా కంచె వేసినారు మనవాళ్ళు కొందరు. లక్షణానికి అవస్థగాని వైలక్షణ్యానికి వైవిధ్యమే! అంటే మనవాళ్లొప్పుకోరు. ఈ వైలక్షణ్యాన్ని సాధించటానికి మనకవులు — మన కవులేకాదు యితరజాతి కవులుకూడా—తమకనుకూలమైన కొంత సామాగ్రిని ఏర్పాటుచేసుకున్నారు. కొన్ని ఉపమానాలూ, కొన్ని కవిసమయాలూ, కొన్ని విలక్షణమైన హంసల్లాంటి పక్షులూ, కోకిలా వసంతాల లాంటిసహజమైత్రిగల అంశాలూ మయూర సర్పాలవంటి సహజ శత్రుత్వముగలవీ, కమలములాంటి కొన్ని పుష్పాలూ, సూర్య చంద్రోదయాస్తమయాదులూ, శృంగారాదులైన రసాలూ, యిటువంటి కొంత సామాగ్రిని సేకరించు

* ఇప్పటి మన నవ్యులు కొందరు అప్పటి పాశ్చాత్యకవుల గ్రంథములు చదివినట్టు వీరి వ్రాతలవలన తెలుస్తుంది. ఎందుచేతనంటే యుద్ధానంతరము అక్కడ వచ్చిన కవిత్వగుణాలు చాలామట్టుకు మనవాండ్ల వ్రాతలలోకూడా అనువృత్తాలైనై. "Despair and concomitants—satire and irony; realism, matter of factness......; and as a substitute for idealism, escape into a world of fantasy and fairy." (నిరాశ, దానితోకూడా ఉండే అధిక్షేపము, వక్రోక్తి, యథాదర్శనము; నిజమైన భావనకుమారుగ భావోన్మాదము.) ఇవి మన నవ్యులలో బాగా కనపడతవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కున్నారు. * ఇవేగాక పరుషభావాలకూ, సరళభావాలకూ, ఉపయోగించే పరుషసరళశబ్దసామాగ్రి కూడా ప్రతి కవీ తన కనుకూలమైన దాన్ని సేకరించుకుంటూ ఉంటాడు. ఇవన్నీ అసలు కవియొక్క ప్రత్యేక చిత్తవృత్తిననుసరించి ఉండవలసినవి. కాని ప్రబంధకాలములో వీటిలో కొన్నింటిని మొదటి ప్రబంధకవులు చాలా ఎక్కువగా ఉపయోగించినారు. వాటిని వ్యక్తిత్వము లేకుండా తర్వాత వాళ్ళందరూ అనుసరించినారు. అదే అలవాటైనది. దాన్ని భరించలేనివాళ్ళను మనవాళ్ళు తిట్టడము మొదలుపెట్టినారు. అటువంటి భావదాస్యమునించీ కవిత్వాన్ని తప్పించడము యీ నవ్యులు చేసిన ఒక గొప్పపని. వీళ్ళలో ఎవరైనా వెనకటి సామాగ్రినే వాడదలిస్తే వీళ్ళ నిషేధమేమి లేదు కొందరు ఆసామాగ్రినే వాడినారుకూడాను కాని ఒక్కటే సూత్రము. ఏట్లాఅయినా తీసుకురానీ, నవ్యతా, సౌలభ్యమూ తెస్తేచాలు! ఒకొక్కప్పుడు సౌలభ్యము కొరవడ్డా నవ్యతమాత్రము అవశ్య సంపాద్యము. ఈ నవ్యతకొరకు యీ పాత్ర సామగ్రిలో కొన్ని యేరుకొనడమేగాకుండా కొంత నూతన సామగ్రి కూడా సేకరించినారు యీ నవ్యులు. వస్తువులనుచూచే దృక్పథములోనే ముందు కొంత భేదమున్నది వెనకటి వాళ్ళకూ నవ్యులకూ † వస్తువులక్రిందఉండే పునాదిభావాలూ, వస్తువుల అన్యోన్యసంబంధమూ వానిలోఉండే అంతరార్థమూ, మనస్తత్వమూ, హృద్గతమైన

---

* ప్రకృతిలో అనంతవస్తువులున్నై. కాని వాటిలోనించీ యేరుకోవడంలోనే ఉన్నది కవిప్రతిభ. అతనికి సహజముగాఉన్న సంస్కారాన్నిబట్టి యీసామగ్రిలో తనకు సహకారులైనవీ, ఉత్తమమైనవీ, అగపడతవి. వాటితోనే భావన కలపి వాటికి హ్లాదైకమయతను కల్పిస్తాడు. అన్ని వస్తువులు కవితాసామాగ్రి కాగలవా అనేది ఒక ప్రశ్న. కోలరిడ్జి అనే ఆంగ్లవిమర్శకుడు రెండువిధాలుగా భాగించినాడు. "Poetic thoughts and thoughts translated into the language of poetry."

† "In the poetry of all of them (Romantic Poets) there is a sense of wonder, of life seen with new sensibilities, and fresh vision"
—Ifor Evans

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భావాలూ, వాటియొక్క భిన్నతా, వీటిమీద నవ్యులకు ఆధారము. అన్నిటికి తమ హృదయమే ప్రమాణము.*

ప్రకృతి :

అన్నిటికంటె మొదట వీళ్ళను బాహ్యాంతర ప్రకృతి ఆకర్షించినది. ఎందుచేత ? ఈక్రిందిది సుబ్బారావుగారి అభిప్రాయము:-

"కానబడ కనుమానప్రమాణమునకె
అంది యందని పరతత్వన వలనుంచి,
పంచభూత దృశ్యంబైన ప్రకృతియొకటె
సన్నిహితలక్ష్యమనియె వచస్వినేడు."

ఇది కొందరికి. మరికొందరిలో ఈ ఉపాసనా, అంతర్ముఖత్వమూ లేకపోవడముచేత యీప్రకృతిని ఉన్నదున్నట్లుగ్రహించి అందులోనికి తమభావాలను దూర్చటము మొదలుపెట్టినారు. మానవులకు సుఖదుఃఖాలు సహజాలు. ఒక రకము సాధకులకీ సుఖదుఃఖాలు సహజాలై అభేద ప్రతిపత్తికలవి :-

"జంతువుల జన్మవర్ధనా స్తమయములను
ఆద్యనూత్న మానందమే యగునుకవికి"

అందరూ యిటువంటి చిత్తవృత్తి కలవాళ్ళనటానికి వీలు లేదు. నాయనిలోకూడా యీచిత్తవృత్తి కనపడుతున్నది నాయని సుబ్బారావు వ్రాసిన "సౌభద్రుని ప్రణయయాత్రలో"

"ఇది పగులునను భయ మిమ్మంతవరకు
ఈ తలంపున నానందమిపుడు పొంగు" అన్నాడు.

పగిలిపోయిన పడవచక్కలను "పాథోనిధానమ్ము నీదునప్పుడూ" "పయోధిగర్భమున రత్నరథము కట్టునప్పుడూ" "బ్రతికి

---

* "ప్రమాణ మంతఃకరణ ప్రవృత్తయః" అన్నాడు కాళిదాసు.
"స్వస్యచ ప్రియమాత్మనః" అన్నాడు ధర్మాన్ని మనువు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాష్ఠములుగ మన్నించునప్పుడూ" ఉపయోగింతువని, ఆ ఆనందానికి కారణము చెప్పినాడు. శరీరము పోయినా ఆత్మ శాశ్వతముకాబట్టి చెక్కలుపయుక్తాలే అవుతవి ! చెక్కల సమ్మేళనమైన పడవ పగల వచ్చు ! కాని చెక్కలకేట్టి భంగమూ లేదు. కాబట్టే నిర్భయానికి కారణము ! మృతిఅంటే భయము లేకపోగా ఈయన కానందమని చెప్పుతున్నాడు ! ఈయన "నిత్యక్రీడ"కూడా యిటువంటి భావము లోనే ఉన్నది.

కృష్ణశాస్త్రిగారున్నాడనుకోండి. ఆయనకు సుఖదుఃఖాలలో సుఖాంశకంటె దుఃఖాంశ ఎక్కువ. ఇందుచేత ప్రకృతిలో అంతటా దుఃఖమే ఎక్కువగా కనబడుతుంది :

"అమలమోహన సంగీతమందు హృదయ
దళనదారుణ రోదనధ్వనుల విందు"
"ఏడ్వలేక ఏడ్వలేక ఏడ్చుచుంటి"
'ఎడతెగని యాత్రనిట్లు సాగింపలేక
ఏడ్వగాలేక కృశియింతు నేనొకండ'

పై మొదటితరగతి వారికి దుఃఖములో సుఖమే గోచరిస్తుంది. రెండవ రకమువాళ్ళకు సుఖములోకూడా దుఃఖమే గోచరిస్తుంది. ఆ దుఃఖాంశ ఒక్కొక్కప్పుడు కరుడుకట్టి స్వభావమై పోతుంది. ఒకవేళ సుఖాంశ వచ్చినా అది అత్యల్పకాలస్థాయి. చూడండి :

"కన్నీటికెరటాలలో" 'వెన్నెల'
"నిట్టూర్పులో నెత్తావి"
"ఫెళఫెళార్భటులలో" 'మెరపు'

ఇది ఒక ప్రకృతిదృశ్యము. మరొక*ఆయనకు ప్రకృతి శేషము. తాను శేషి. కాబట్టి తా ననుభవించే విషయము ! మరికొందరికి

---

*'వెక్కి వెక్కి రోదింతును విసువులేక
విరతిలేక దుర్భర శోకవిషమగీతు
లేడ్చివైతు : ఎలుంగెత్తి యేడ్చివైతు' [Gloom, hopelessness]

'కృష్ణశాస్త్రి పాపము నిజముగా బాధపడి వ్రాస్తాడో లేక భావించివ్రాస్తాడో! ఆ విషాదకవిత్వము ఆయనకు చెల్లినది. కృష్ణపక్షములో కంటే 'ప్రవాసము ఊర్వశి'లోని శాస్త్రినిమాస్తే 'అపిగ్రావరోది త్యపిదళతి వజ్రస్య హృదయము' అనుకుంటాను'' అన్నాడు హనుమదింద్రగంటి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమ కోరికలకు దోహదమిచ్చే సహకారి! కొందరికి తమ తాపాన్ని అభివృద్ధిచేసే ఒక కృతకశత్రువు. కొందరు ఈ ప్రకృతిలో లీనమై పోతూ ఉంటారు.

"వీ నొక సమీరబాలుడ నీ ప్రసవము
నాకు సమభాగినిగ కూర్చినా డతండు,
మా పరస్పరమును స్పర్శమాత్రమునన
పులకితబ్రహ్మపథమున బోవగలము." (గిరికుమార)

ఈయన రాయప్రోలువలె కేవల దర్శనమాత్ర, భావన మాత్ర సుఖమే కాకుండా కొంచెము ముందుకు పోయి స్పర్శసుఖము కూడా వాంఛిస్తున్నాడు.

'లలిత కోమల సౌరభోజ్వలసుమాళి
జెలగు వనముల సుఖ మపేక్షించు నెవడు,
అల్లిబిల్లిగ లత లల్లి చల్లనైన
చలువపందిళ్ళ గోరునే సజ్జనుండు,
అత డెరుంగు మహానంద మనగ నేమొ
అరయు నాతండె సంతృప్తి యనగ నేమొ'
'అతడె నిజముగ ధన్యాత్ము డనగ నొప్పు
నపరిమిత సౌఖ్యములదేలు నృపులకంటె'

—సుబ్బన్నాచార్యులు

ఈయనకు ప్రకృతి సంపూర్ణ సౌఖ్యమిచ్చే శేషి. విశిష్టాద్వైత సిద్ధాంతానికి ఒక మెట్టు తక్కువ! ప్రకృతిమానవుల కున్న యీ సంబంధాన్ని పరమేశ్వరుడికీ మనకూ వర్తింపచేస్తే అదే విశిష్టాద్వైత సిద్ధాంతము. కాబట్టి ఈయన అనుభవముద్వారా ఆనందము పొంద వలెనని కోరేవాళ్ళలో ఒకడు!

'దేవులపల్లివారి దివ్యహా దుబ్బూ
కదిలిస్తె చాలూ కన్నీటిజాలూ' అన్నాడు పిల్లలమఱ్ఱి కవికుమారుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'సహజసౌందర్యసద్వస్తుచయము జూచి
పరగ మది నుబ్బి సమ్మోదబాష్ప వారి
కణము లొలికింపని యతండు గణనసేయ
కడిదికలబండయే యగుగాని నరుడె' — పంద్యారము

ఈయనకు ప్రకృతి హృదయాన్ని కరిగించే వస్తువు. ప్రకృతిని చూచి ఆనందించనివాడి నెట్లా తిడుతున్నాడో చూడండి! కాని ఈయనకు ప్రకృతిలో ఉన్న అన్ని వస్తువులూ ఇట్లాగే సహజసౌందర్యముతో కనిపిస్తాయా? అన్నిట్లోనూ ఈ హాయి ననుభవిస్తాడో లేదో?

'అలరు చక్కదనంబు దయావిహీన
మయిన, నది నిష్కలంకమై, హానికరము,
కానిచో దాని గాంచుటకంటె జగతి
కాముకున కిష్టతర మేమి గలదు చెపుమ?'

ఈయన కాముకుడు కాబట్టి ఈయనకు ప్రకృతిలో చక్కదనమున్నా ఒక్కొక్కప్పుడా చక్కదనములో దయలేదు. దీనిలో ఉండే పవిత్రత కాముకుడికి ఆటంకము.

'ప్రత్యుషఃఫుల్లనీరేజప్రసవమందు
హర్షసంగీతమును షట్పదాళి పాడె,
రాగ మెడలిన తనదు వియోగగీతి
చలితపత్రాళి వెలిదాల్చె కలవపూవు' — పెనుమర్తి

ఈయనకు ప్రకృతి సుఖదుఃఖోభయమయము. ఈవిధముగా ఒక్కొక కవికి తచ్చిత్తవృత్తి ననుసరించి ప్రకృతి కనపడుతూ ఉంటుంది.* మొత్తముమీద ఈ విధముగా ప్రకృతిమీదికి దృష్టి

---

*'కొందరు ప్రకృతిని దర్శించి పసిపిల్లలు ఆనందించినట్లుగా ఆనందించి, ఉన్నది ఉన్నట్లుగా వర్ణిస్తారు. ప్రకృతిలోని పదార్థజాలాన్ని కొందరు కవులు యింద్రియ సంబంధమైన వ్యామోహాన్ని పొంది ఆమె బాహ్యసౌందర్యాన్ని అభినందిస్తారు. వస్తువు కనుగుణమైన ప్రకృతిస్థిని తీసికొని నేపథ్యచిత్రణంచేస్తారు కొంతమంది. ఉపమా రూపకాలంకారాల నుపయోగించుకొని అంతతో ఆమెకు స్వస్తిచెబుతారు కొంతమంది ప్రకృతిలోని అతీంద్రియమైన శక్తిని గ్రహించి జగదేకమాతగా పూజిస్తారు కొంతమంది." (వా. సో. ప్రతిభ. సం. 6 సం. 1.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంపూర్తిగా మళ్ళినది కవికుమారులకు. ఈ ప్రకృతి కొందరికి సరళగానూ, కొందరికి పరుషగానూ కనబడుతూఉంటుంది. అది కూడా వీళ్ళ చిత్తవృత్తి ననుసరించేఉంటుంది. చిత్తవృత్తి అనుభవము మీద ఆధారపడిఉంటుంది. వీళ్ళు మొత్తముమీద ప్రకృతి రసానుభవము చేసినవాళ్ళనటములో ఎట్టి అభ్యంతరము లేదు! • వేదులవారు, చూడండి ఏమన్నారో!

> 'తృణము తృణమున శాంతివిరిసెను
> దిక్కుదిక్కుల కాంతిమెరసెను'

ఈయన ఒక్కొక్కప్పుడు,

> "ఈ వ్యథాక్లిష్ట జీవితకావ్యమునకు
> నంతిమాశ్వాస శాంతిసమాప్తి యెపుడో ?"

అని భావములో కలిగియేడ్చినా, మొత్తముమీద ఆమెను మృదుల బంధములో చేర్చాలని తోస్తూ, శాంతీ కాంతీ కనపడుతూనే వుంటాయి. ‡ పైన నేను మనవిచేసినవి ఆ కవుల సామాన్య చిత్తవృత్తులు! ఒక్కొక్కప్పుడు వీరికికూడా కొంత అశాంతి, నిరాశ, * భయము, కష్టము అనేవి మనస్సులోనికి రావచ్చు. వచ్చినా అసలు చిత్తవృత్తికి సహజమైన ప్రకృతి వచ్చేటప్పటికి యథాప్రకార ప్రకృత్తి కలిగి పోతుంది. ఈ విధముగా ప్రకృతితో నటించి తత్సాన్నిధ్యమువలన తమ హృదయాలలో కలిగే "స్వానుభవభాష్యాలను"

• 'భావకవులందరూ అంతో యింతో ప్రకృత్యోపాసకులే! ఏ విషయాన్ని విస్మరించినా యీ కవుల ప్రకృతి కావ్యాలుమాత్రం ఉదాత్త భావబంధురములై, ఉత్తమములై, ఆంధ్రవాఙ్మయానికి శిఖరప్రాయములుంగా వున్న వనడములో సాహసంగానీ అత్యుక్తిగానీ యేమీ లేదు' [పాటిబండ మాధవశర్మ]

‡ ఆషాడ మేఘానంతరము శరదుత్సవము శాంతినిస్తుంది. దేవులపల్లి వారికివలె మోహన సంగీతములో రోదనధ్వనులు వినపడవు. ఇదివరకు చిత్తవృత్తి యింతే! కాని యిటీవల కొంతమార్పు కనపడుతున్నది. 2—11—40 కృష్ణాపత్రికలో "దీపావళి నాడు"లో విషాదము కనపడుతున్నది. లోకమంతా సంతోషిస్తూంటే యీయన హృదయములో "అణచుకొనియున్న ఘోరదుఃఖానలమ్ము" రగులుకొన్నదట! "గొంతువిప్పి లోలోన కుమిలికుమిలి యేడ్చినా" యెడద పగిలిపోలేదట! తాత్కాలికముగా కాకుండా తాను "శైశవమాదిప్రేమ స్మశానమన"ని చెప్పినాడు!

* వేదులవారి "ప్రవాసి" మొదలైనవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విప్పి చెప్పి ‡ తద్వారా ఊసర క్షేత్రాలకుకూడా ఒకవిధమైన దోహదము చేసినారు. ఈ విధముగా ప్రకృతిని అర్చించేవాళ్ళూ, అనుభవించే వాళ్ళూ, చూచి ఆనందించేవాళ్ళూ, తన్మయులై పోయేవాళ్లూ అయి, ప్రకృత్యంతస్సును తమరు గ్రహించినదాన్నీ, గ్రహించ గలిగినదాన్నీ, గ్రహించినామనుకున్నదాన్నీ, మా కందచేసినారు! ప్రకృతి అంతలీల కలది. ఒకళ్ళకు పూర్ణముగా అందేదా? అంతే గాక శివుడంత చిత్తసంస్కారము కలవానినీ, అంతర్ముఖునీ, జితేంద్రియునీ, లోబరుచుకొని వశుడుగా చేసుకున్నది! కాని తత్త్వాలానికి వశుడై నట్టు కనపడ్డా, తుదకు ప్రకృతిని తానే యేలిన మహానుభావు డాయన! శివ శక్త్యైక్యమైతేనేగాని సృష్టిలేదు! అలాగే యీ కవి కుమారులుకూడా తమతమ జీవశివులతో బాహ్యప్రకృతిని మేళవించి కావ్యసృష్టి సాధించినారు! ప్రకృతి తత్త్వాలానికి వాళ్ళకు వశమలయి పోయినట్టు కనపడుతుంది! ♦

* ప్రణయము : సామగ్రి

ఇక వీళ్ళ కవితాసామగ్రినిగూర్చి కొంచెము మనవిచేస్తాను. వీళ్ళలో చాలామందికి ప్రణయమే వర్ణనీయవస్తువు. ఈ ప్రణ

‡ 'కొందరు ఆధునికుల ఖండికలలో ఆత్మపరమైన రహస్యప్రపంచము సంజ్ఞారూపకమైన నిగూఢానుభూతి, ఉత్కృష్టరసోద్దీపకములైన భావచిత్రాలూ పొడుతేర్పరుచుకొగలవని చెప్పచ్చు." మల్లవరపు, భారతి 1939 యేప్రిల్

"The Poet is he who sees life newly, assimilates it emotionally, and contrives to utter it musically," Buchanan,

♦ "They [Romantic Poets] all had a deep interest in nature, not as a centre of beautiful scenes but as an informing and spiritual influence on life....... They all valued their own experiences to a degree which it is difficult to parallel in earlier poets......, The Romantic Poets look into themselves, seeking in their own lives for strange sensations......This strangeness of the individual experience leads each of the romantics to a spiritual loneliness. -- Ifor Evans.

* నవ్యకవులకు ప్రత్యేకమైన కవితాసామాగ్రి ఉన్నదని అందరికీ తెలుసును. శ్రీ నరసింహశాస్త్రిగారి ప్రతిభాని వ్యాసము ఈ భాగమున కుపకారమైన వాట్లో ఒకటి. చూ: ఆధునిక కవిత్వము : ప్రేమ—అన్న పేరుతో వేమూరి వెంకటరామనాథం వ్రాసిన వ్యాసము (ఆంధ్రశ్రీ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాన్నే ప్రకృతిలో చూస్తూఉంటారు. ♦రాయప్రోలుగారికి యీ ప్రణయము ప్రపంచమూలసూత్రము మిగిలినవాళ్ళకుకూడా ప్రణయభావమే ముఖ్యము దీనిలో సుబ్బారావుగారికి అమలిన శృంగారమంటే అభినివేశము. కాని మిగిలినవాళ్ళకు విప్రలంభ మెక్కువ ప్రీతిగా కనపడుతుంది. సంయోగమే లేని విప్రలంభము కొందరికీ, సంయోగానంతర విప్రలంభము కొందరికీ, ఊహావిప్రలంభము కొందరికీ, ప్రియముగా కనపడుతుంది.* ప్రణయానికి వీళ్ళుకూడా ఎంత పూర్వులను తిట్టినా, పవనకుమారునీ, చంద్రాతపాన్నీ, కోకిలగానాన్నీ, శారదరాత్రులనూ, నదీసైకతాలనూ, లలితకుసుమాలనూ, వాటిలో పరిమళాన్నీ, చిన్ని ముద్దులనూ, మురళీ రవాన్నీ, సహకార వృక్షాన్నీ, వసంత శోభనూ, మావి చిగుళ్ళనూ, శాద్వలాలనూ, — యీ విధముగా లెక్కించడానికి మొదలు పెడితే అంతు లేదు—వాళ్ళ ప్రణయసామాగ్రిగా చేసుకున్నారు. ప్రణయసామాగ్రిని ఏదోవిధముగా, అనేక భంగులుగ కీర్తించడములో మాత్రము చాలా హృదయంగముగా గానముచేసినారు.

చూ: 'సాహిత్యము—శృంగారము'— పిల్లలమఱ్ఱివారి 'సాహిత్యసమీక్ష.'

♦'గిరికుమారు'నికి వేరేవస్తువే లేదు! ఈ పేరు పెట్టుకొని వ్రాసినది విశ్వనాథ.

* రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మగారు పూర్వులకూ ఆధునికులకూ భేదము చెప్పుతూ పూర్వులు తమ కెంత వైరాగ్యమున్నట్టు కనపడతారో, సమయమప్పుడు అంత భోగవాంఛ వాళ్ళవద్ద కనపడుతూ ఉంటుందనీ, వాళ్ళు ఆ వాంఛను తీర్చుకోటానికి కావలసిన శరీరమనోదార్ఢ్యాలు కలిగిఉండేవాళ్ళనీ ఉగ్గడించి, ఇప్పటివాళ్ళకు దుర్బలత్వం చేతనో, చిత్తైకాగ్రరాహిత్యము చేతనో ఆ పట్టుదల లేక సంపూర్ణముగా అనుభవించే శక్తిలేకుండా దుర్బలులై ఉన్నారనీ చెప్పినారు! ఇది సత్యమువలెనే కనపడుతుంది. ఈ కవి కుమారులు కొంత మంది ప్రేయసిని చూస్తేనే చాలనేవాళ్ళూ, కొందరు చూచి చేతగానితనంచేత ఆనదించుకోలేక వాపోయేవాళ్ళూ, మరికొందరు పైచేష్టలచేతనే తృప్తిపొందేవాళ్ళూ, ఇంకా కొందరు వచ్చిన అవకాశాన్ని పోగొట్టుకుని దుఃఖించేవాళ్ళూ, యిట్లా పరిపరివిధాలుగా కనపడతారే గాని, వచ్చిన అవకాశాన్ని వశము చేసుకుని అనుభవించి 'తృప్తాస్మః' అనుకునేవా ళ్ళొక్కళ్ళూకూడా కనపడటంలేదు. [no climax] ఆధునికుడిది భ్రమరవృత్తి! నిలకడా లేదు! సంపూర్ణానుభవమూ లేదు!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

" పవనపులకిత చంద్రాతపప్రఫుల్ల
చారుశారదయామినీ సమయమందు."
" మంజుకుసుమామృతములోని మధురిమంబు."
" ప్రకృతి పులకింప యమునాస్రవంతి పొంగ"
" అనుకూల్యంబుతో శారదానిలమ్ము"
" చారుచంద్రకరస్మేర కైరవమ్ము" —వేదుల

ఈ విధముగా ఈయన సామాగ్రి యిట్టిది. దుఃఖము పల్లవిగా చేసుకున్న కృష్ణశాస్త్రిగారు :

" పొడుపు చెలికడకో ? సంజపడతికడకో ?"
" సౌరభము తేలజిమ్మె పుష్పవ్రజంబు ?"
" చంద్రికల నేల కాదజల్లు చందమామ !"
" మావిగున్న కొమ్మను, మధుమాస వేళ
పల్లవము మెక్కి కోయిల పాడ నేల ?"*

ఎంతదుఃఖించే వాళ్ళకూడా కొన్ని ఆనందఘటికలుండకుండా ఉండవు ! ఒక వేళ అట్లా పైకి కనపడుతున్నా హృదయము చూస్తే తప్పక ఉంటవి ! వాళ్ళకట్టు, బొట్టు, జుట్టూ, యితర చేష్టలూ బాహ్య

ప్రేయసిని 'అన్యవ్రతానురాగం' లేకుండా చేయగల శక్తీ, సామర్థ్యమూ అనేకులకు లేదు. అందుకనే వెనకటివాళ్ళకు ప్రేయసి స్వాధీన! వీళ్ళకు స్వచ్ఛంద! అందుకోసం ఒకప్పుడు వీళ్ళుకూడా స్వచ్ఛందులు కావలసివచ్చినది! ఇది సరిగా ఇప్పటి యువతీయువకుల చిత్తవృత్తి! ఉభయులకూ వివాహమంటే గిట్టదు! తుదకు యే కొద్దిమందో తప్ప 'భుజాశ్లేషబంధన' మనుభవించినవాళ్ళుకూడా ఎక్కువగా కనపడరు! ప్రేయసి ఏమీ చేసినా క్షమించి స్త్రీకి అత్యంత స్వేచ్ఛనిచ్చినవారీ నవ్యులు. ఆమెకు స్వాధీనలై పోయినారా అనిపిస్తుంది. 'కామ్యవాదిని' యగు మోహపుబొమ్మగా మెలగిన స్త్రీ నవ్యకవిత్వములో 'ప్రేమజీవన విభాతకైశికీగీతిగ' 'ఆశాపథాంతరాళపారిజాతముగా 'తపఃకల్పవల్లిగా' "పరిఢవించినది" (వంగల శ్రీరామావధాని, ఆంధ్రపత్రిక, 7-12-41) ఇది కొందరి అభిప్రాయము వీళ్ళలో కొందరిలో ప్రణయాన్ని త్రోసిపుచ్చి ప్రేయసి యితర స్థలాలకు వెళ్ళినా, కొన్నాళ్ళుండి మళ్ళీవచ్చినా క్షమించగల మనశ్శాంతి ఉన్నది. "ప్రేయసి అట్లాచేస్తే నేను మాత్రంచేస్తేయేమి" అనే వికల్పమూ మొదలైనవి కూడా కొందరిలో కపపడతై. భావోన్మాదులై "నాకుకూడా యెప్పుడైనా సౌఖ్యాన్నిస్తూంటే చాలనే" మనస్తత్వముకూడా కొందరిలో కనపడుతూ ఉంటుంది.

* " చంద్రికాశీతల మనోజ్ఞ జాలకముల"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిహ్నాలు అంతరానికి. కాబట్టి ఒక్కొక్కప్పుడు వీళ్ళ గీతాల్లో వీళ్ళు చెప్పిన దుఃఖమంతా తెచ్చిపెట్టుకున్నట్లు కనపడుతుంది!

దాని గానము నచ్చకపోయినా కోయిలనే తన గానవస్తువుగా గ్రహించినాడు మునిమాణిక్యం :

"మెక్కి మావిచిగుళ్ళను మిక్కుటము
పాతపాటలనే యేల పాడెదీవు ?
కొత్తపోకట నీకడ నుత్త దకట"

పాప మీాయనకు వసంత నవనవోన్మేషత్వము మనస్సుకు రాలేదో! పొడకట్టలేదో! ఈయనకు పొడకట్టకపోయినా యీాయన వ్రాతలలోమాత్రము పాఠకులు "క్షణక్షణనవ్యతాగోచరత్వం" మాత్రము అనుభవిస్తున్నారు? ఇక నోరి నరసింహశాస్త్రిగారు :

"బింబఫలముల బోలు నీ పెదవు లెపుడు
లీనమై పోతివీ దివ్యగానసుధను"
"రూపమాత్రపు పూలెన్నో రూపుమాసి"
"పచ్చనిబయళ్ళనడుమగా బయలుదొడలి"

ఈ విధముగా కొందరు ఈ వెనకటి సామగ్రినే గ్రహించినారు. "అనుతాపం" "ఆశ" "కాంక్ష" "ఉత్కంఠ" యిటువంటి శృంగారరససామగ్రిని, స్వాతిక సంచారభావాలనే తీసుకుని గీతాలను రచించినారు వేదుల మొదలైన అనేకులు. ములుగు చంద్రమౌళిగారు "చైత్రలక్ష్మి" అనీ, "చంద్రార్పణ" మని చింతా దీక్షితులుగారూ, "తరంగమాలిక"ని పూర్ణశర్మగారూ, "శరద్రాత్రి" అని చామర్తి రాజశేఖరరావుగారూ, "విప్రలబ్ధ" అని కొడాలి ఆంజనేయశర్మగారూ' "స్వాధీనపతిక" అని సుబ్బన్నాచార్యులుగారూ, యీ ప్రకారముగా పూర్వసామాగ్రినే గ్రహించి వ్రాసినారు. ఋతువులూ, వాటిలో కలిగే ప్రకృతిభిన్నతా, మొదలైనవి కొందరికి కవితాసామాగ్రి అయినవి.

---

* ఇప్పటికీ కొందరా సామగ్రిని అవలంబించినారు. వింజమూరి శివరాం ఒకడు. ఈయన వ్రాసిన వన్నీ రేడియోద్వారా కూడా ప్రచారము పొందినవి!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"సభాపతి"గారు "పుష్యపూర్ణిమ"ను గ్రహించివ్రాసినారు. కొందరి కీ ప్రణయము రతిగానో, భక్తిగానో, సఖ్యముగానో కన పడి ఆ విధముగా కీర్తించినారు. "ప్రేయసీ" అని దేవులపల్లివా రన్నారు! "తల్లిని" కీర్తించినారు నోరి నరసింహశాస్త్రి నాయనీ. "హరీంద్రకుమారుడ"నే శీర్షిక క్రింద మైత్రిని గానముచేసినాడు శివ శంకరశాస్త్రిగారు. ఈ సందర్భములో వారి యీమైత్రీ కీర్తన ములోనుంచి కొన్ని ఉదాహరణా లిస్తాను :

"ఏలనో గాని నిన్ను వీక్షించినంత
ప్రాణములు లేచివచ్చినపగిది నుండు"
"ఏమి యీ ప్రేమ తెలియదోయీ కుమార
ప్రాక్తనభవమ్ము నందలి బాంధవమ్మొ ?"
"కానగ వచ్చి స్వప్నముల గ్రమభవద్వదనారవిందమ
న్యూనముగా ముదంబొసగుచున్నది కొన్నిదినాలనుండియుగ"

తుది రెండు పాదాలూ కొడవటిగంటి వెంకటసుబ్బయ్యను గూర్చి చెప్పిన గీతములోవి! * ఈ విధముగా వీళ్ళసామగ్రి పూర్వ త్వాన్ని బొత్తుగా విడవలేదు. ఈ వస్తుసామగ్రి వెనకటివాళ్ళకు రసానికి సహకారైన సామగ్రిఅయితే, వీళ్ళకది "విషయ" రూపముగా మారినది. ఇది సమంజసమే! వెనకటితరములో మొత్తముమీద రసదృష్టేగాని, అంగాలమీద (అవయవాలు కావు) అంతగాదృష్టి

---

* సుబ్బారావు గారీసఖ్యాన్ని ప్రణయశిరస్సుగా గ్రహించినాడు. తృణ కంకణములో చివరభాగమంతా దీని కీర్తనమే!

"కనుల నొండొరులను చూచుకొనుటకన్న
మనసు లన్యోన్యరంజన గొనుటకన్న
కొసరి 'యేమోయి' యని పిలుచుకొనుటకన్న
చెలుల కిలమీద నేమి కావలయు సఖుడ ?

ఈసఖ్యము ఈయనకు అకారణము, అవ్యాజము, స్వార్థరహితము. కొందరు నవ్యుల ప్రణయానికీ ఈయన ప్రణయానికీ మాలిన్యమే భేదము. గురజాడ అప్పారావుగారుకూడా దీనిని తిలకించినాడు కొంతవరకు.

"మగడు వేల్పన పాతమాటది, ప్రాణమిత్రుడ నీకు" (కాసులు—గురజాడ)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడలేదు. ప్రకృతిని, సౌందర్యాన్ని, భావాలనువిడదీసి పరీక్షించే కాలములో ఇట్లా ఉండడము సహజమే!*

పదజాలము:

ఇక పదజాలాన్ని ఎత్తుకుంటే కొంత వెనకనే ఈ విషయము వచ్చినది. పదాలు లేకుండా కవితాసామగ్రి ఉంటుందా? పదాల చేత ప్రతి సామగ్రిని నిర్వచించవలసిన దేకదా! సందర్భోచితపద జాలమువీళ్ళ నాకర్షించినది. ఈ విధమైన వాక్చిత్రాలే వీళ్ళు నిర్మించినది. చక్కని నుడికారము. ఒక్కొక్కప్పుడు అర్థగాంభీర్యాదులు లేకపోయినా పదాలు చక్కగానూ, లలితముగానూ, ఉండి శ్రవణ సుఖాన్నిస్తవి. మళ్ళీ వెనకటి శ్రవణసుఖమే సేవ్యమైన దిక్కడ కూడా! ఈ కవుల వ్రాతలు చూస్తే—కొందరు— తెనుగు నుడికారాన్ని, జాను తెనుగుపదాలనూ, దేశ్యాలనూ ఎక్కువగా గ్రహించి వాడినట్లు కనపడుతుంది. ఇది భాషకు వీరిలో కొందరివలన కలిగిన గొప్ప ఉపకారము. కొందరీ శబ్దసమ్మేళనసందర్భములో కొంత నవ్యత కనపరచినారు. వెనక మనమానందబాష్పాలనో దుఃఖబాష్పాలనో యెరుగుదుముగాని 'విశ్వాసవిరక్తిబాష్పా'ల నంతగా ఎరగము.† ఎందుకంటే సుఖ దుఃఖాలనే వెనకటివాళ్ళు తలచినారు. కాని "సఖ్యా"న్ని అంత ఎక్కువగా వాళ్ళు కీర్తించలేదు. ఒకవేళ కీర్తించినా అన్నిరకాల బాష్పాలనూ "ఆనందాశ్రువుల" క్రిందికే తెచ్చి కీర్తించినారు. మరిన్నీ సువర్ణరజతకంకణాల నెరుగుదుమేగాని "తృణకంకణ" మెన్నడైనా విన్నామా?

---

* "నేటికవులు ఎపుడూ రసానికి ఆశ్రయములుగా ఉండే ప్రేమ - విరహము - హాసము - రోషము - మొదలైన విషయాలనే తీసుకుని కావ్యాలు వ్రాస్తున్నారు"
(ఇంద్రగంటి, భారతి 1939 మార్చి)

"సకియ! విశ్వాస బాష్పముల్ చాలు నాకు,
లేదు వేరాస ప్రణయవల్లీమతల్లి!"

† "మామకీన ప్రణయ మధుకణముల
విడిచెదు, విరక్తిబాష్పముల్ విడుచుపొల్క"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈయన తర్వాతవాళ్ళకు ఇటువంటివి యింకా సులభముగా కనపడ్డవి !* ఆ దోవలో కొన్ని నూతనాలుకూడా కనిపెట్టినారు ! వాటినికూడా గ్రహించినారు. ఆదిలో 'ప్రేమతపస్విని' ఒకరు వ్రాస్తే తర్వాత మరో ఆయన 'ప్రేమసన్యాసులు' అన్నాడు. ఒకాయన "తృణకంకణ" మంటే మరొకఆయన 'తృణశయ్య'ను పేర్కొన్నాడు. ‡ కొన్ని స్థలాలలో వీళ్ళ శబ్దజాలము చాలా హృదయంగమముగా ఉంటుంది. కాని విడదీసి అర్థము చెప్పబోతే చెయిజారిపోతుంది అర్థము ♦వీళ్ళ నుడికారాలలో ఒక విశేష మిది. 'పదముల అన్యోన్య మైత్రీ కల్పనము'లో అనగా 'శయ్య'లో వీళ్ళు చాలా ప్రవీణులు. వీళ్ళను వెనకటి రీతివాదులలో చేర్చవచ్చు ! కాని రీతి ఏకదేశమే గాని రసగోళము కాదు. మరి ఈరీతి రాయప్రోలువారి చేతులలో పరిణతి పొందినది. 'పేశలరాగలాలిత స్వాంతదళీపుటంబులు' 'అశ్రుకణికా వ్యాసంగము' 'ప్రాణప్రబంధాశ్వాసాంతము' † 'ఆశాభంగ కఠోర శస్త్రికలు' 'బాష్పజ్ఞాన విద్యార్థి' "ఘాలసంకెళ్ళు" మొదలైన అసంఖ్యాకాలైన పదబంధా లిట్టివే ! కొందరిలో యీపదబంధాలు కొంచె మింకా పొడుగై, జటిలాలైపోయినై. కృష్ణపక్షకర్తవి కొన్ని చాలా పొడుగైన, గాఢీపదబంధాలు. ఈయన వ్రాతలు ఆంధ్రమహామహుల హృదయాలలో 20 యేడ్లనించీ ఉన్నవి. అనేకయువకుల జిహ్వాగ్రాలమీద నటిస్తున్నవి ! మచ్చుకు రెండు అనువదిస్తాను:

---

* కృష్ణశాస్త్రిగారికి "వీక్షణపరిమళములు" వచ్చినై.
"నేత్రపానము" మొదలైనవి పాతవే !
"ప్రత్యూషహర్మ్యాంగణాంతము" (మల్లవరపు)

‡ "తృణనిశయ్య" అన్నాడు చాలా పూర్వమే భర్తృహరి.

♦ "చివరకు మాటలన్నీ అర్థమైన భావము గోచరించకుండా చెప్పే కవిత్వానికి కూడా వారే (రాయప్రోలువారు) అక్కడక్కడా దారి చూపించారు."
(నోరి నరిసింహశాస్త్రి

† "అంతిమాశ్వాసశాంతిసమాప్తి" (వేదుల)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"ప్రబల నీరంధ్రాభ్రజనిత గాఢధ్వాంత
నిబిడ హేమంతరాత్రీకుంతలములలో — చుక్కేలా ?"
"క్షుభితమృత్యుకఠోరవికట పాండురశుష్క
వదన దంష్ట్రాగ్నిలో — నవ్వేలా ?"

ఇంతమాత్రముచేత ఈయన సులభముగా వ్రాయ డనటానికి వీల్లేదు. వ్రాస్తాడు ! వ్రాసినాడు ! అయితే యిక్కడ ఇట్లా వ్రాసి నాడేమని ఒక ప్రశ్న ! పై రెండుదాహరణాలు చూస్తే అందులో పరస్పర విరుద్ధ విషయాలు ఏక కాలావచ్ఛేదకాలుగా ఉండటం పేర్కొనబడినది. ఈ విరుద్ధ విషయైక దేశవర్తిత్వము ప్రకృతిసిద్ధము. ఒకవంక దుఃఖము, అందులో క్వాచిత్కసుఖము ! దుఃఖము జటిలము ! సుఖము సరళము. అట్టి సందర్భాలలో కర్కశభావమూ, వస్తువూ కర్కశమైన పరుషాక్షరదీర్ఘ సమ్మేళనముతో వర్ణిస్తేతప్ప రసవత్తకలదు. సుఖాంశ ఆనందకరమూ, స్వల్పకాలవర్తిని. కాబట్టి

ఇటువంటి పదబంధాలు, చాలా మందిలో ఉన్నవి. దేవులపల్లి, వేదుల, మొదలైనవాళ్ళల్లో చాలా చూపించవచ్చు విశ్వనాథవారిలో ఇవి చాలా గంభీరాలు, క్లిష్టాలు, అయిపోయినవి.

• ఈపదబంధాల, మీద 'పారడీ' గా పిల్లలమఱ్ఱి కవికుమారుడు దేవులపల్లి మీద వ్రాసినది చూడండి :

అతడు— చటుల ఘోర గంభీర భీకర కుటిల
నిబిడధ్వాంతపటల ప్రకట
నిటలమ్ములో......
ఆమె— లులిత కల్లోలి నీ సలిల చలిత లలిత
దళిత కోమల నలినీ సమాన
నయనమ్ములకు
అపుడు — అనంతభావాంబరవీథీ
విహరణోద్రిక్త హృదయ
విన్యాసియై
అద్దుకొన్నాడు
నుద్దుపెన్నాడు. —ఆంధ్రవిశ్వవిద్యాలయ సంచిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హ్రస్వపదాలతో వివక్షితమైనది. "చుక్క" "నవ్వు" రెండూకూడా సరళ వస్తువులే! ఈ పరుససరళవస్తువుల వైధర్మ్యమూ, అయినప్పటికీ యేక దేశవర్తిత్వమూ, చక్కగా శబ్దజాలరూపముగా హృదయంగమముగా స్ఫురింపజేసినాడు కవి. కృష్ణశాస్త్రిగారు తమ అంతులేని దుఃఖాన్ని ఒక్కొక్కప్పుడు దీర్ఘసమాస భూయిష్టమైన శైలిలో ప్రతిబింబింప జేసినాడనుకుందాము. వేదులకూడా కొన్నిచోట్ల ఎందుకు దీర్ఘముగా వ్రాసినాడు? దానికి కారణ మడగటానికి వీలు లేదు. ఒక్కొకప్పుడు సరళభావాలుకూడా ధీర్ఘసమాసబంధాలలో వస్తవి.

"అరుణ రాగోదయోన్మీలితాంబుజమ్ము
చారుచంద్ర కరస్మేరకైరవమ్ము
పవన పరిరంభ పులకిత ప్రసవచయము"

ఈ పాదాలలో ఉల్లేఖించిన వస్తువులు చాలా సరళమైనవి. అందమైనవి. హృదయంగమమైనవి. "సూర్యుడు" "చంద్రుడు," "గాలి," వీటితో సహజమైత్రిగల "కమలం" "కలవ" "పుష్పం." చక్కని వస్తుసమూహము! అకారణ సహజమైత్రీ సమ్మిళితము! దీర్ఘ సమాసాలతో చెప్పడమెందుకూ—అనకూడదు! అట్లా అన టానికి మనకధికారము లేదు! వచ్చినె. కవికుమారు డేమిచేస్తాడు* వెనకటి కవికుమారులు పెద్ద సమాసాలు వ్రాసినప్పుడు మన నవ్యులు వాళ్ళనాక్షేపిస్తూ ఉంటారు. ఇతరుల ననడమేకానికవి భావ పూర్ణహృదయము మనము చెప్పినట్టు విరటుందా? అందుచేత దుఃఖ కాలములో "ఇటువంటి ద్రావిడప్రాణాయామములో యేడ్చాడా" అన డముచాలా తెలివితక్కువ! ♦ సహృదయు డనవలసిన మాటకాదు.

---

*జటిలంగాఉన్నా కర్కశత్వము లేదు! సరళపదాలలోనే వచ్చినవి!

♦"కవిత్వమందరికీ అర్థమయ్యేటట్లుగా వ్రాయాలంటే ఎవ్వరు వ్రాయలేరు. 'ఓచతురాన్య వంశ కలశోదధి పూర్ణశశాంక అని వ్రాయడ మెందుకు? 'ఓ బ్రాహ్మణుడా' అనినగాని, 'ఓ ప్రవరయ్యా' అనిగాని వ్రాస్తే చాలదా అంటే, శ్రీ శ్రీ చెప్పినట్టు ఆ 'mood' అనేది యిప్పటికవులకే గాక అప్పటి వాళ్ళకు కూడా ఉన్నది. 'ఆ పటీరాచల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైన వైధర్మ్యసహితముగా దుఃఖమెంత జటిలసమాసరూపముగా కవికుమారుడి హృదయగర్భములోనుంచి వచ్చినదో కృష్ణశాస్త్రి గారిర్వాత చూసినాము. ఈ సమాసము చూడండి. 'హతవిధిక్షుభిత ప్రథమానురాగ రేఖాపరిభూత యానననుఖ స్పృహాలన్' (వేదుల) ఇటువంటివి సహృదయులకే కొంచెము కష్టము కలిగిస్తవి. కాని వాళ్ళకూడా అసహజాలుగా కనపడవు 'మెల్లిన్ సుపుడ్ తత్వాలకు' కనపడవచ్చు! వాళ్ళకు నా సానుభూతిని అందజేస్తున్నాను!

కవిసమయాలు, అలంకారాలు:

వీళ్ళుపయోగించే కవిసమయాలనూ, అలంకారాలనూ కొంచెము పరామర్శిద్దాము. వీళ్ళకు కవిసమయాలంటేనూ, అలంకారాలంటేనూ, నైరాస్యమని మొదటమొదట చెప్పుకునేవాళ్ళు. ఇటువంటివి ఉపయోగించకపోవటమంటూ ఉండదు. ఎందుకంటే వాటి ఉపయోగము మానవప్రకృతిలోనే ఉన్నది. * ఒక కవికుమారుడంటాడు:

"స్తనభారమున నృత్యమొనరించు కౌనున
బంగరొడ్డాణంబు బహు చిత్రగతి గ్రాలన్"
"ఆశ్రోణిపర్యంతవిశ్రుతశిరోజరా
జితశోభనాంగియై........"

—సుబ్బన్నాచార్యులు

పై రెండలంకారాలు ఎంత ప్రాతవో చెప్పడానికి వీలు వేదు! అర్థమం వెయ్యేండ్ల వయస్సున్నది వీటికి? ఈక్రింది వేదులవారి గీతములో —

పశ్చిమాచల హిమాచల పూర్వ దిశాచలంబులన్' అని సిద్ధుడిచేత చెప్పించినాడంటే ఆపట్టున అట్లా వ్రాస్తేగాని ఆ అందము రానేరాదు. ఆసమాసము ఎందుకు వేసినాడో ఆ శిల్పాన్ని గ్రహించలేనంతమాత్రాన అది పనికిరాదనటము వివేకము కాదు.'

(విశ్వనాథ-ఆంధ్రపత్రిక 22-9-40)

* ఇప్పటి కావ్యాలలోనూ ఉపమాది అలంకారాలు లేకపోలేదు. కానివాటిని చెప్పేవిధానము కొత్తగా ఉండవచ్చు" (ఇంద్రగంటి' భారతి 1939 మార్చి)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'ఒంటిగా వేడి ని
ట్టూర్పు లెగబోయుచును,
జంట దొరగిన పడుచు
చక్రవాకి విధాన"

కని సమయము కూడా వాల్మీకి అంతప్రాతది !

'పెదవు లెడసేసి దంతకాముదులు పర్వ'
'బింబఫలములబోలు నీ పెదవులెపుడు'
'అబ్ధిగర్భోలద్బడబాగ్నిశిఖల'

చూచినారా కవిసమయాలంటే వీళ్ళకు యేవగింపు పైకే కాని, అసలు హృదయములో లేదని తేలుతున్నది.* ఇటువంటి దృష్టాంతాలు అనంతముగా చూపించవచ్చు. వెనకటి వాటిని గ్రహించడమే కాకుండా నూతన కవిసమయాలనూ, అలంకారాలనూ కొన్నిటిని సృష్టించినారు.

"పుడమిపడంతి కోడెతనపుంజిగినా మొలకెత్తు పచ్చికల్"
ఇది రాయప్రోలు వారి ఉత్ప్రేక్ష. కాని స్త్రీకి "కోడె" జిగి తెప్పించి నాడు ఆమాటకు 'యౌవనమునకు సంబంధించిన' అని అర్థము

"పగబట్టు పాములై" *

చెప్పుకోవలె. నండూరు; అన్నాడు వెంకి వెంబడివెళ్ళే ప్రియుణ్ణి ! ఎంత రసవంతమైన ఉపమానము ! భావములోనూ, ఆకారములోను కూడా సామ్యము ! లోతుకు దిగితే కొంచెము వైధర్మ్యము కనపడు

---

* 'వానలచ్చి మనిపించు నా యెంకి' అన్న నండూరివాక్యముకూడా యిట్టిదే ఇట్లాగే బ. అప్పారావులోనించీకూడా చూపవచ్చు !

'కలువరేకుల నీ కన్నుగవకరంగ' — మల్లవరపు

*'వదలు తెల్లనిత్రాచు పడగలావిరిసింది'
'ఏటికడుపునదాగి తోటనిదురోయింది'
'పతిగుట్ట మొగిలితోడున'
'భానుపో స్వచ్ఛమై తేరుకొన్న మనోహరుని ప్రేమపోలిక'
'తదుదాత్త సమాధి మృత్తికల్' —ఇవి మచ్చుకుమాత్రమే !

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తుంది! కాని అలంకారాలు ఆపాతతః విషయగ్రహణసాధకాలై ఆనందింపచేస్తై!

వేదులవారివి ఈ క్రిందిపాదాలు:

'కట్టుచీల్చిన ధారుణీగర్భమందె
కోమలాంకురములు నాటుకొనెనుగాదె'

ఈయన అర్థాంతరన్యాస ముపయోగిస్తున్నాననే భావ మున్నదో లేదో! పడిపోయినది!

'తొలకరిపాటపాటజడిఁతుంపరలకా పైపై గ్రసింపగా
దలచి బలాకలుఁ ... .'

కవి సమయసహితాలంకారము కూడాను, పైది! ఈవిధముగా ఉదాహరణ లియ్యవచ్చు. మొత్తమునిూద వీటి నన్నిటిని చూస్తే పిండితార్థముగా తేలే దేమిటి? 'వెనకటివాళ్ళు వీళ్ళను నిందించడమూ, వీళ్ళు వాళ్ళకంటె పొడిచి గెలిచామనీ' అనుకోడమే కాని దాదాపు వెనకటి వాళ్ళ సామగ్రిని, పదాలను, సమయాలను, అలంకారాలను ఉపయోగించినారు. కాని వాటి సమ్మేళనములోనూ, యేరుకోడములోనూ, దృక్పథములోనూ, భిన్నత్వముచూపి కొన్ని నూతన కల్పనలుచేసినారు. * ఈ కాలములో నూతనపదజాలము వచ్చి భాషను విశాలము చేసినది. నాగరకతతోకూడా నూతన భావాలు ఆవహిస్తున్నాయి. కాబట్టి ఆభాషను ఆభావాలను తెల్పడములో గ్రంథము నూతనమైనది! ఇదొకవిచారానికీ, నిరస

---

* నోరి నరసింహశాస్త్రిగారిట్లాగన్నాడు ఒకచోట: 'ఈ లోకములో చిత్రమేమంటే పాతదే మళ్ళీమళ్ళీ కొత్తగా కనపడుతూ ఉంటుంది. అటువంటి నూతనత్వమే ఈ కాలపు తెలుగుకవిత్వములో ఉన్నది.' ఇది సమంజసమే! 'క్షణేక్షణే యన్నవతాముపైతి' అన్నప్పుడు లాక్షణికునిదృష్టి యిదే!

'పూర్వాలంకారికులు చెప్పిన మార్గాలకు ఇప్పు డవలంబించే మార్గాలకు వివరాలలోనే భేదంగాని అసలు ప్రధానంలో లేదు. ఎప్పుడూ అట్లాంటి భేదములేదు. ఉండదుకూడాను.'

— విశ్వనాథ: ఆంధ్రపత్రిక, 27-9-40

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాసికీ పాత్రమెప్పటికీ కాదు! తిక్కనాదులకంటె శ్రీనాథాదులు నూతనత్వము చూపలేదా? అంతకంటె నూతనులు వీరేశలింగము పంతులుగారు! రాయప్రోలువారు ఈ నూతన సంఘర్షణయొక్క పరిణామము. ఆయనదోవకూడా పాతగిలుతున్నట్టు కనపడుతున్నది. ఈ నవ్యత సహజముగా మెల్లెక్కవచ్చినట్లై కనపడుతున్నదిగాని హఠాత్తుగా ఆకాశమునుంచి పడ్డదని అనుకోడానికి ఎంతమాత్రము వీలులేదు. ♦

గ్రథనము :

ఈ నవ్యతారహస్యాన్ని వెనకటి లాక్షణికుడు నిర్వచించనే నిర్వచించినాడు. చూడండి :

'తఏవ పదవిన్యాసాః తాఏవార్థ విభూతయః
తథాపి నవ్యంభవతి కావ్యగ్రథన కౌశలాత్'

వీళ్ళు నూతన పదాలను సృష్టించినారా? లేదు. కాకపోతే వ్యావహారికముగాఉన్న కొన్ని పదాలనూ మరికొన్ని పరభాషాపదాలను సారస్వతములోనికి చేర్చినారు. ఈపదాలకు వీళ్ళు సృష్టికర్తలు కారు. ఉన్నపదాలకు ఉన్న అర్థముకంటే భిన్నార్థాలు కల్పించినారా? లేదు. ప్రతీపదానికీ సహజమైన అభిధార్థమూ, అదిపట్టకపోతే ఉండే లక్షణార్థమూ, అట్లాగేఉన్నవి! * పోనీ వ్యంజన నేమైనా యెక్కువగా వాడి పదాలకూ పదబంధాలకూ నూతనరసవంతమైన అర్థాలను సహృదయులకు కలగ జేసినారా అంటేవీళ్ళలో వ్యంగ్యంకంటే వాచ్యమెక్కువ. అవే పదాలై అవే అర్థాలైతే యిక నవ్యత యెక్కడ

♦ 'కాబట్టి నేటికాలపుకవిత్వము కొందరన్నట్లు భావరాని అపండితుల అర్థములేని గోష్ఠి కాదని, కొందరన్నట్లు కేవలము పూర్వకవిత్వముతో సంబంధము లేకుండా పూర్తిగా యిప్పటివారి ప్రజ్ఞావిశేషమువల్ల సృష్టింపబడిన అపూర్వసంస్థయున్నూ కాదని తోస్తుంది.' —భారతి, 1939 మార్చి.

* ఇంద్రగంటివారన్న మాటలు చూడండి :
మాటలూ అర్థములూ పూర్వపువే అయినా. కూర్పు నేర్పువల్ల కావ్యాలను నవ్యములుగా చేయవచ్చునని సాహిత్యవేత్తలన్నారు.' —భారతి 1939 మార్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నది. వాటిగ్రంథనములో ఉన్నది ? విశేషమూ నవ్యతావు ఈగ్రంథము కావ్యానికిముఖ్యము. ఈగ్రంథనమువల్ల పదసమ్మేళనానికి ఒక అపూర్వతా, నవ్యతావస్తున్నది. ఆ నవ్యతే ఇప్పుడీ నవ్యుల నవ్యత! రెండుదాహరణాలిస్తాను. సూర్యాస్తమయవర్ణనము చూడండి.

'పశ్చిమాకాశానికషనువర్ణ రేఖ
లొకటొకటి చెరపుచు బోవుచుండె
గగనదుర్గపు తూర్పు బంగారు తలుపు
తెరవబడియె శేరాజరుదెంచునంచు'. — వేదుల

రెండు దిక్కుల రాగము. ఒకటి తగ్గుతున్నది. రెండవది క్రమాభివృద్ధి పొందుతున్నది. మొదటి క్రమక్షైణ్యాన్ని ఒక్కొక్క రేఖనే పొద్దు చెరుపుతూ పోతున్నదనీ, రెండవక్రమాభివృద్ధిని తలుపు తెరచేటప్పుడుండే క్రమముగ చిత్రించడమున్నూ దీనిలో ఉన్న నవ్యత! ఈమాటలు విడివిడిగా మన మెరిగినవే ! కాని వీటి సమ్మేళనము వల్ల ఎటువంటి నవ్యతవచ్చినదో చూడండి ! ఇంకొకటి :

'పక్షివలె నాకాశనిర్మల
పథవిహార స్వేచ్ఛకోరితి
పక్షములు లేవంచెరుంగక
ప్రాకులాడుచు పొగిలితిగ్' * — కృష్ణపక్షము

• 'తెరచుకొనె తూర్పుతల్పు బంగరు వెలుంగు
దెసలమసిమంప నొకవింత తేడకదలె'

— — — — — — — — —

'గములుగా జిమ్మకొనుచు చీకటుల పొగులు' —శివరామం

*దీనికి మాతృక 1906 ప్రాంతములో ఉన్నది చూడండి. పాల్ క్లీ (Paul klea) అనే ఒకచిత్రకారుడు "The hero with the wing', అనేది చిత్రించినాడు! దాన్ని గూర్చి విమర్శకుడంటాడు. 'The one-winged human being who yearns to fly and is for ever rising into the air and crashing, martyr, invalid,... and fool.' (Modern German Art) ఇందు ఒక్క రెక్క. మనదేవులపల్లికి రెక్కలే లేవు! అక్కడ ఎగరడానికి ప్రయత్నము, పడడము సకారణము, ఇక్కడ పక్షాలే లేకుండా ఎగరాలనుకోడము అజ్ఞానమో యేమిటో!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఎగరవలెననే కోరికా, రెక్కలులేవని జ్ఞాపకము లేకపోవడము జ్ఞాపకమువచ్చేటప్పటికి అయ్యో అని దుఃఖము! "ప్రాకులాడితి" అనే మాటచేత యత్నము; విఫలత్వము, దుఃఖము, స్ఫురిస్తున్నవి! ఈ గ్రథనమే కావ్యానికి రమణీయత నిచ్చేది. ఈనవ్యతే మన నవ్య కవులు సాధించినది! కాబట్టి వాటికి రమణీయత్వ మొచ్చినది! కావ్యత్వము సంపూర్ణముగా సిద్ధించినది!

పర్యవసానము:

వెనక వివరించిన పేర్ల వాళ్ళలో దాదాపు అందరిని స్పృశించి నాను. ఒకవేళ ఎవరైనా ఒకరిద్దరు మిగిలితే వెనకచెప్పినమాటలే వాళ్ళకుకూడా వర్తిస్తవి.

రాయప్రోలు, బసవరాజు, నండూర్ల కవితాస్రవంతి ప్రవహి స్తూనే ఉన్నది. రాయప్రోలు కావ్యాలు ఒకదానివెనుక ఒకటి వస్తూనే ఉన్నై. బసవరాజు "సెలయేటిగానం" అచ్చైనది. మిగిలినవి తయారౌతున్నవి. నండూరు ఎంకిపాటలు దేశమంతా యువకుల నోళ్ళల్లో మారుమ్రోగుతూ ఉన్నవి. అప్పారావుగారి "ముత్యాల సరాలూ" 'నీలగిరి పాటలు' దేశమంతటా పునఃపునః పఠనముచేసి కవికుమారులు వాటి ననుకరిస్తున్నారు. కృష్ణపక్షమచ్చైనది. దేశాన్ని దుఃఖములో ముంచేసినది. వేదులవారి కవితాధారను పత్రికలో చదివి దేశము ఆహ్లాదిస్తున్నది. దీపావళి తయారౌతున్నది. రామిరెడ్డిగారు తమ సహజ కవితా ధురీణాలైన కావ్యాలను రచించి అచ్చువేయించి ఆనందింపచేస్తున్నారు. కొందరు కీర్తిశేషులై దేశము తమ్ము స్మరించు కునేట్టు చేసిపోయినారు. సభాపతిగారు నూతన మార్గాల నన్వే షిస్తూ తాను స్వయముగా దారి చూపిస్తూ, హృదయేశ్వరీత్యాది రసవద్గ్రంథాలను రచిస్తూ, యీ నూతనోద్యమానికి క్రమక్రమ ముగా బలము చేకూరుస్తూ ఉన్నాడు. ఈకాలాంతానికి కొందరికప్పుడే కవితా జ్యోతి కొంచము తగ్గుతున్నట్టు కన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడుతున్నది. పైన పేర్కొన్న వాళ్ళలో 1930 తర్వాత కవితా సాధన చేసినవాళ్ళు తక్కువ! శివశంకర శాస్త్రిగారి జ్యోతి యిత్తోధికముగా వెలిగి, తర్వాత తరానికూడా తేజస్సు నిచ్చినది. పింగళి కాటూర్ల కవితాస్రవంతి "సౌందరనంద" కావ్యకర్తృత్వములో విని యోగ మాతున్నది. వీళ్ళకు ముట్నూరివారి ప్రోద్బలము ఉన్నది. ఈమార్గాన్ని సంపూర్ణముగా అవలంబించలేక బౌద్ధవాఙ్మయము మీదికి దృష్టి మరల్చినారు కొందరు. అరవిందుడి యోగసాధన దీనికి కొంచెము దోహదమిచ్చినది. జాషువా నక్షత్రం క్రమక్రమంగా తేజోవంత మాతున్నది, కొడాలి సుబ్బారావుగారు చిన్నతనం లోనే చాలా అభివృద్ధిని సూచించినాడు. కాని పరమేశ్వరు డాయు ర్భాగ్య మియ్యలేదు పింగళి నాగేంద్రరావు "నారాజు"ను సాహితి ద్వారానే పూర్తి చేసుకున్నాడు. యువకులు కొందరు లక్షణ శాస్త్రము చదివి యీ నూతన కావ్యాలను సానుభూతితో విమర్శిం చడము మొదలుపెట్టినారు, వీళ్ళ యీ పని యీ కవితా ప్రచారానికి చాలా సహాయము చేసినది.

సాహితీపత్రిక నెంత ఉత్సాహముతో నడిపినా, కవికుమారులు పోషించినా అంతరించటము విచారకరము. ఇంతలో బందరులో "శారద" లేవదీసి కవుతా శ్రీరామశాస్త్రిగారు ఈనవ్యసాహిత్య స్రవంతికి జాలు కల్పించినారు. అందులో వెనకటిచారిలో చాలా మంది సాధన చెయ్యటము మొదపెట్టినారు. పంచాగ్నులవారు సారస్వత రంగములో ప్రవేశించి క్రమముగా ఈ నవ్యసాహిత్యోద్యమానికి బలము చేకూరుస్తున్నారు. ఈనవ్యసాహిత్యానికి పండితాదరణ లేదనే లోటు చాలా తీర్చారు శాస్త్రిగారు. వీరి సహాయము నవ్యసాహిత్యానికి పెట్టనికోటై ప్రతి పక్షులను నిరాయుధులను చేసినది.

భావగద్య:

వీళ్ళలో కొందరు 'భావగద్యం'(Prose Poetry) వ్రాయడానికి ప్రయత్నించినారు. ఇట్లా ప్రయత్నించినవాళ్ళలో మునిమాణిక్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అడవి, విశ్వనాథ ముఖ్యులు. కాని మునిమాణిక్యం మాత్రము పద్యములో గాని యీ భావగద్యములో గాని యెట్టి అభ్యున్నతి పొందలేదు. కథనుగ్రహించి దానిలో సిద్ధహస్తుడైనాడు. మిగిలినయిద్దరూ తర్వాత పద్య గద్య వీథీసంచారము చక్కగా చేయడములో సిద్ధి పొందినారు! ఒకటి రెండుదాహరణ లిస్తాను. "కవి, ఆనంద" మనే పేరుతో మునిమాణిక్య మిట్లా వ్రాస్తున్నాడు. "పట్టణములు భగభగ మండిపోనీ! అక రాళజ్వాలామాలికాచయము, ఆదవాగ్నికీలలు, ఆదావానలోత్భూత ధూమశకలములు, ఆ కాలవహ్ని నన్నానందింపజేయును! నే నాడుదును! వీణాగాన మొనరింపను!" ఎంత భీభత్సము పట్టణాలు మండితే నష్టపడేవాళ్ళు వేరు అటువంటి దృశ్యము నిజముగా చూస్తే దుఃఖించక ఆనందముపొందేకవి రాక్షసిగాని మానవుడు కాడు! ఆదుఃఖించే నిజమైన కవివ్రాతలు చదివి ఆనందించేవాళ్ళము సహృదయులము మేము! ఇకేచాలు ఈయన ఈ మార్గములో సిద్ధుడు కాడని చెప్పడానికి తార్కాణము. దుఃఖదర్శనముచేత వాల్మీకికి "శోకః శ్లోకత్వమాగతః" కాని యీయనకు యితరులబాధతో కలిగిన "ఆనందః శోకత్వ మాగతః"! ఎందుకీ కృత్రిమ చిత్తవృత్తులు ఈయన పద్యము వ్రాయడము మానివేసినాడు! బ్రతికిపోయినాము! అంతేగాక స్వభావహాస్య ప్రకృతిఅయిన యీయన యిటువంటి ప్రకృతికి తగనివాడు! అడివి:—

'నాకు రెక్కలేయుండిన యడల గౌతమీవీచికా నఖశిరంబుల నంటీయంటనట్లు సూర్యకిరణపుంజెలిమి పుట్టు, ఇంద్రధనుస్సులలో నెగిరిపోవువాడ. నే మీనంబనైనచో గౌతమీ స్రవంతికానీల గభీరప్రదేశంబుల నీదుచు, క్రిందికి నింకివచ్చు నీరెండ వెలుగుల చెలగాటలాడుచు జలహిమస్పర్శలో పరవశుడనై యుండువాడ:—'

వెనకటి భీభత్సము లేకపోయినా, అంతకంటె లలితముగా ఉన్నా, మొత్తము మీద తెచ్చిపెట్టుకున్న భావనగా ఉన్నదిగాని

♦ జమ్మలమడక పూర్ణచంద్రరావనే ఒక సాధకుడు భావగద్యను వ్రాయడానికి ప్రయత్నిస్తున్నాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సహజముగా ఏదోదృశ్యము చూచి హృదయావేదన పొందినట్టు ఎంతమాత్రం కనపడటము లేదు! భాషకూడా మిట్టపల్లాలుగా ఉన్నది "చెలిమిపుట్టు" అనేచోట "చెలిమిచేతపుట్టు" అని అర్థముచేసుకోవలె! పీచికలకూ సూర్యకిరణాలకూ సంయోగమువల్లకదా ఇంద్రధనుస్సు పుడుతుంది! ఇక్కడో విప్రతిపత్తు! ఆకాశములో ఈ సంయోగము కలిగితేగాని ఇంద్రధనుస్సు పుట్టదు! ఇలా శాస్త్ర దృష్టానికి భిన్నముగా ఉండకూడదు వస్తువు! విశ్వనాథవారిని కొంచెము గమనించండి:

రంగము, కృష్ణానదీతీరము, ఒక యువకుడు; ఒక బిచ్చకత్తె వచ్చినది. 'ఒకబిచ్చపుది! ప్రౌఢవయః పరిపాక! మేని చినుగుపుట్టముదికి యెన్నేండ్లైనదో? డబ్బులడుగుకొనుచున్నది. ఇచ్చినవారిచ్చిరి! లేనివారులేరు! ఆమె దీనములైన కనులతో నతని కడకు వచ్చినది. ఆతడు కనులెత్తి చూచినాడు. ఇద్దరిచూపులు కలిసినవి. ఆమె వదనాంత మనోజ్ఞ రేఖాంతరమ్ముల మన్మథుడు నివాసమున్నాడు ఆ కనులయందము రతికి తలవంపు.'

కొంత ముచ్చటగా ఉందిది! ఒక విధమైన అవ్యక్తమధురమైన శ్రావ్యతే కాకుండా, హ్రస్వవాక్య పరంపరలో, వాటిలో సమానాంతాలలో ఒక మధురమైన లయ ఉన్నట్టు గోచరమౌతున్నది. "వదనాంత" "రేఖాంత" పదాలూ, "ఇచ్చినవారిచ్చిరి లేనివారు లేరు." మొదలైన వాటిలో ఒక అవ్యక్త మాధుర్యమున్నది. "మన్మథుడు నివాసమున్నాడు" "రతికి తలవంపు"- యీ నుడికారాలు పద్యాలలో ఉండవలసినవి. అందుచేత పద్యవాతావరణము కలగచేసినవి గద్యానికి. గణాలుగాని, మాత్రలుగాని, లేక పోయినా, ఒకవిధమైన శబ్దసామ్య ముండడమువలన ఆ పదసమ్మేళనానికి కొంత సౌందర్యమువచ్చినది. ఈయన యీశక్తితర్వాత యీయన వ్రాతలలో కంఠోక్తిగానూ, సహజముగానూ, హృదయంగమముగానూ, రసవంతముగానూ పాఠకులు చూస్తారు, అడివికూడా తర్వాత ఈ మార్గములో సిద్ధిపొందటము సులభసాధ్యముకాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనలో చేసిన కొన్ని మార్పులు:*

పద్యాలలోనూ గీతాలలోనూ కూడా కొన్ని మార్పులు
కనిపిస్తే! కొన్ని చూపిస్తాను. ముఖ్యముగా మార్పు కలగజేసిన
వాళ్ళలో సభాపతీ, కృష్ణపక్షుశర్మా, కూడా ఉన్నారు.

1. సమవృత్తాలలో నాలుగుపాదాలుకాకుండా రెండేసే వ్రాయడము

"ఈహామహాపగం దాడరి యీాదుచునుండ జలాంగనాస్వయం
గ్రాహనిబద్ధ దివ్యతరగాత్రుడవై వసియింతె లోతునక్

ఇది "అజ్ఞాతమిత్రము" నే ఖండకావ్యవైఖరి. రెండేసి పాదాల నొక
వృత్తముగా విభజించినాడు శివశంకరశాస్త్రిగారు. ప్రాస రెండేసికే
ఉంచినాడు. ఈ రెంటిలో మాత్రము యతి ప్రాసలను పాటించినాడు. ఈ
ఖండకావ్యశీర్షిక నాకు కొంచెముబాటుండలేదు! కాని కవిగారు బుద్ధి
పూర్వకము వైధర్మ్యము గల రెండు భావాలను కలపదలచుకున్నా
రేమో తెలియదు ఈ పద్ధతి గీతము మొదలైన దేశీయ ఛందస్సుల
కూడా వర్తింపజేసినాడు.* దానితో వారిఉద్దేశ్యము(ఛందోభంగం)
కనపడుతుంది, ఈ ఛందోభంగ మొక నూతనమార్గము.

2. ఇష్టమొచ్చినట్లు పాదాలను గణనియమముగాని, మాత్ర
నియమముగాని లేకుండా విభాగము చెయ్యడము చూడండీ క్రింది
గీతము ♦

'1. భయగర్జితములు
2. వినవచ్చుచున్నవి
3. ఆకాశమందహాసములు
4. కనవచ్చుచున్నవి.

* * *

---

* ఈ మార్పులు 1930 వరకు వర్తించేవి. తరవాత యింతకంటె చాలా ముఖ్యమైన మార్పులు కలిగినవి.

'పద్మావతీ చరణ చారణ చక్రవర్తి' చూడండి.

♦ ఇటువంటివిషయములో ఆల్డసుహక్స్లీ అనే ఒక ఆంగ్లవిమర్శకు డిట్లా అన్నాడు:

"Metres whose rhythms.........are strong, resistant and practically invariable offer the poet a kind of short-cut to musicality. They Provide him both a ready-made, reach-me-down music. He does not have to create a music appropriatey modulated to his meaning; all he has to do is to shovel the meaning into the moving stream of the mete and allow the current to carry it along—"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. నా హృదయవీణకు
6. ఒక్కటియె తీగ — 7. ఓసఖీ
8. నా కవితాదేవికి
9. ఒక్కటియె పాట — 10. ఓసఖీ
11. నాకు,
12. ఒక్కటియె వస్త్రము — 13. ఓసఖీ
14. నాకు,
15. ఒక్కడే శ్రోత — 16 ఓసఖీ

* * *

17. నీకటిగుహాలో — 24. కూర్చున్నాడు
18. నల్లనినది — 2 . సూర్యుడంతవృద్ధుడు
19. ఒక్కటి — 26. అంతకన్న వృద్ధుడు
20. పాకుచున్నది — 27. అతడు
21. దాని — 28. ఇంద్రధనురంబరముల
22. రాతిగట్టుపై — 29. నేయుచున్నాడు
23. ఒక్కడు

దీన్నేమనవలెనో నాకు తెలియకుండా ఉన్నది ! దీన్ని స్వామి శ్రీఆనంద ఆచార్య అనే ఆయన వ్రాసినాడు. ఈ విధమైన రచన యిప్పుడు కాలములో చాలా కనపడుతున్నది. ఇటువంటిదానికి పునాది 1923 సంవత్సరములో పడ్డదని దీనివలన తెలుస్తున్నది. ఇది ఇంగ్లాండులో యుద్ధానంతరము వచ్చినమార్పు. ఇదేగాక ఛందస్సునుపాటింపక పోవడము శబ్దసామ్యముమాత్రమే పాటించడము (Rhythm) గణవిభజనను మీద బొత్తుగా దృష్టిఉంచకపోవడము మొదలైనవన్నీ ఆచారమైపోయినై ఇంగ్లాండులో యుద్ధమైనతర్వాత ! ఈక్రింది వాక్యాన్ని గమనించండి :

" Poets juggled with new words and new forms. They tried new Rhythms in all kinds of combination possible and impossible."

" What is that mother?
That, bear, is a wood.
Can we go in?
Yes, if you like.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దీన్నిబట్టి పరీక్షచేస్తే సరిగా అట్లాగేఉన్నై పైపంక్తులు. పాద సమతను గనక ఆలోచిస్తే 2, 4పంక్తులు సమాలు 5, 6, 7 ళ్ళు 8, 9, 10 క్రమముగా సమాలుగాఉన్నై! 11, 12, 13 ళ్లు 14, 15, 16 లకు సమాలుగాఉన్నై? అక్కడనుంచీ అల్లరి మొదలుపెట్టినది. సమతకూడా, కొంచెంఉన్నది లేకపోతేలేదు. గీతమంతా యిట్లాగేఉంది అంత్యనియమాన్ని చూదాము. 1,3కలిగిఉన్నవి; 2, 4 లుకలిగిఉన్నై? "వీణకు" "దేవికి" విభక్తిసామాన్యము "తీగ" కూ "పాట"కూ అక్షర సంఖ్యాసామ్యము; తర్వాత శబ్దసామ్యము కొంతఉన్నది. "ఓసఖీ" 4మార్లు "నాకు" రెండుమార్లు వచ్చినవి. తర్వాత మళ్ళిఅడివి. ఈరచన నవ్యములో నవ్యము ఇదొక నూతన గీతమార్గము. ♦

3. దేశీయ ఛందస్సులను వాడటము: గేయాలలో బహుళముగా మాత్రా ఛందస్సునే వాడినారు. ఇతరాలలోకూడా దేశీయాలైన గీతము ముఖ్యమైనవాటికే ప్రాముఖ్యాన్ని ఇచ్చినారు. ఒక్కొక్కప్పుడీ ఛందస్సులు సంకరముగాకూడా ఉండటముకద్దు. భిన్న ఛందస్సులను సమవిషముగా ఉపయోగించడము ఉంటుంది. ఈవిధమైన వ్రాతలు చాలామంది వ్రాసినారు. ఆంగ్లములో కొన్ని ఛందస్సులున్నై ఇటువంటివి. వాటినిసనుసరించడము మొదలుపెట్టినారు వీళ్ళు.

"చిన్నిపూలేవాడెనా ?
తన
కన్నెవలపుల వీడెనా ?

What's this mother
That's is a tree, dear.
And this? And this? And this?
All trees dear.
And this?
That's is a tree, too, I think only it has run a little wild.
Oh mother, where's the wood gone to?
It is still here, dearest. We are in it;
but you can't see for the trees."

ఈ ఉదాహరణము ఛందస్సుకు మాత్రమే, పైఅనువాదములో "wood" కూ "trees" కీ భేదము చక్కగా తెల్పినాడు కవి.

♦ Metrical confusion

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన
చిన్నెలన్నియు వన్నెలన్నియు
మున్నులో గోల్పోయెనా?"

ఇది అసమమాత్రాఛందస్సు గల గేయము ! బాగానే ఉంది. తర్వాతది చూడండి.

"కాంతు నెరుగని కన్నెగాదా ?
సిగ్గువీడని మొగ్గగాదా ?
మొన్న మొన్న నె ముద్దువల్లిని
మోసలు దీరెనుగా !"

ఇది మరోకరము ! ఇలా ఛందస్సమ్మేళనము ! "కన్నీటి కెరటాలలో వెన్నెలేలా" అనే గీతములో ఎన్ని రకాల ఛందస్సున్నదో చదువరు లెరుగుదురు ! ఈక్రింది వేదులవారి గీతము తిలకించండి:

తూర్పువాకిటిగూట తొలిదివ్వె వెలిగించి
తొగరు పావడసంజ తొలగిపోయెడు వేళ,
"ఒంటిగా వేకి ని
ట్టూర్పు లెగబోయుచును,
జంటదొరగిన పడుచు
చక్రవాకి విధాన
ఈ సముద్రతటాన ఏ సఖునికోసమై
గాసిజెందుచునుంటివో సఖీ ! ప్రియసఖీ !"

ఈ క్రిందిదికూడాను :

"నాలోనె నేడు బృందావనము విరిసినది,
నాలోనె నేడె యమునాతటిని మెరసినది,
ఏ వసంతానిలమొ
ఏ గాన కలకలమొ
ఈ నా యెడదనిండా నిండిపోయినది
ఓ దివ్యగాయకా ?
ఓ ప్రాణనాయకా ?
ఏది యింకొక్కమా రూదరా నీ మురళి ?"

మనోహరమాత్రా చందోగానం ! ఈ విధముగా అసమపాదాలు గలా, ఒక్కొకప్పుడు సమతలేని, ఒక్కొకప్పుడు సమవిషమాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామ్యము గలిగి, సామాన్యముగా అంత్యనియమము ఉండేరచనకు ప్రారంభించినారీ కవికుమారులు. గురజాడవారి ముత్యాలసరాలు చాలా మంది అనుకరించినారు ఈ గీతరచనము సుబ్బారావుగారు కూడా అనుసరిస్తున్నారు ఇప్పుడు. ఈవిధమైన గీతీ వైవిధ్యము చాలా ఎక్కువైనది. లయప్రధాన మవడముచేత ఈమార్పు ప్రశంసనీయము.

4. చంపుసులను బొత్తుగా వదలడము. ఈ కవికుమారులు వెనకటివాళ్ళవలెగాక పద్యవాక్యాలలో గద్యను బొత్తిగా తీసివేసినారు. ఇది ఒక గొప్పమార్పు. మనకు మొదటనుంచీ చంపువులుగా ప్రబంధా లుండడ మలవాటు! దాన్ని ఏళ్ళు మార్చడము సమంజసము! ఇదికూడా ఇంగ్లీషు అనుకరణమే!

5, పద్యసంభాషణలు, పద్యకథలు: వెనక రామిరెడ్డిగారిని గూర్చి చెప్పినప్పుడు పద్యసంభాషణలనుగూర్చి చెప్పినాను. ఈకాలానికి దగ్గరగానే "కోకిలాకాకం" అనే శీర్షికతో ఒక కవికుమారుడు పద్యకథను వ్రాసినాడు. సభాపతిగారి దోవన చాలా సాధనచేసినాడు. ఆయన పద్యనాటిక లిప్పటికి దాదాపు 10 కి మించినై! పద్మావతీ చరణ చారణ చక్రవర్తి త్యాదులు ఆంధ్రదేశములో యువకులకందరికీ పరిచితాలే! వాక్కోవాక్యాలని పద్యసంభాషణలనే వేరే పేరుతో వాడినాడు అంబడిపూడి వెంకటరత్నం పద్యకథలు వ్రాసినాడు రజనీ కాంతరావు. పవ్వాల రంగనాధరావుగారలు గేయనాటికలనూ వ్రాసినారు. వావిలాల సోమయాజులుగారు "సౌగంధి కాపహరణము" అనే సంగీత రూపకాన్ని రచించినాడు. రేడియోద్వారా అనేక రూపకాలు పదర్శితాలౌతున్నవి కూడా.

6. పద్యపాదసంఖ్య కంతులేక పోవడము. ఇదేమితప్పు కాదుగాని, పాఠకుడిలో ఒక విధమైన విసుగును కలగచేస్తుంది కొంత చదివిన తర్వాత. ఇదికూడా ఆంగ్లసారస్వతము మనకిచ్చిన ఊహే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. గద్యనాటకాలు. ఒకవంక పద్యనాటకాలు సభాపతీత్యాదులు వ్రాస్తూఉంటే, యింకాకొందరు కేవలగద్యనాటకాలు వ్రాయటానికి పూనినారు. ఆంగ్లసారస్వతములో గద్యనాటకాలు రచిస్తున్నారు కవులీ కాలములో. వెనుక పానుగంటివారిసిగూర్చి చెప్పినప్పుడు యీవిషయము కొంచెము చెప్పినాను. గద్యపద్యనాటకాల పరస్పర గుణాగుణాలు చెప్పటమనవసరము రసపోషణ పద్యముంటేనే గాని జరగదనటానికి వీలులేదు. కాని భావము లయసహితముగా వెలువడడము సహజము. గద్యనాటకాలు సర్వజనము తెలుసుకోడానికి వీలుంటుంది. పద్యముకూడా భావ ప్రధానముగా ఉన్నస్థలములో ఎక్కడైనా ఉంటే నాటకములో రసపుష్టి గలుగచేస్తుంది. దీనికి దారిచూపినవాళ్ళు పూర్వయుగములోనే ఉన్నారు. కాని నవ్యులు ఈ విషయములో బహుళముగా కృషి మొదలుపెట్టినారు. చింతాదీక్షితులు మొదలైన వారికృషి చేసినారు. కాబట్టి యీకాలములో మూడు రకాల నాటకాలూ సాధించినారు సాధకులు. ఈనాటకాలలో వెనకటివలెగాకుండా చిన్నవి. ఏకాంకికలు వీళ్ళు సాధించటము మొదలు పెట్టినారు. ఇది సమంజసమే! ఎందుకంటె హ్రస్వకావ్యకాల మిది! పొడుగాటి పద్యకావ్యముగాని, గద్యకావ్యముగాని చదవటానికి పాఠకులకూ, వ్రాయటానికి కవులకూ కావలసిన ఓపిక లేదు ఖండకావ్యము, చిన్న కథ అభివృద్ధిపొందినకాలములో ఏకాంకికలూ, నాటికలూ కూడా లేచినవనడము చాలా సమంజసము! సాహితీసమితి సంచికలలో "వరూధిని" "కైలాసశిఖరము" అనేపకాంకికలున్నవి. వానిని ఆకాశముమీదనించీ భూమికి దింపినారీ కవులు?

వీళ్ళు-ఉపయోగించే కొన్ని ఉపమానాలూ, పదబంధాలూ అప్రయుక్తాలు. కొందరు తాము చెప్పదలచుకున్న భావాన్ని స్పష్టముగా చెప్పలేనివాళ్ళున్నారు. అందుచేత దాన్ని అపుష్టార్థమనవచ్చు. చ్యుతసంస్కారము చాలామందికి మతమే! అర్ధానుస్వారాలను కొందరు పాటించునారు. కొందరు లేదు. చాలామంది విసంధిని ఆమోదించి ఉపయోగించినారు, శకట రేఫను అవసరమైన స్థలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లలో — అనగా ద్విత్వాలలో వేస్తూనే వచ్చినారు. కాని, సామాన్యముగా భేదము చూపించలేదు. ఇక ఛందోభంగాలకు మితిలేదు. వెనక చూచినాము. ఈ ప్రకారముగా లాక్షణికులు చెప్పే కావ్యదోషాలున్నాయని ఒప్పుకోవలసినదే! కాని యివ్వన్నీ బుద్ధిపూర్వకముగా చేసేవాళ్ళ నేమంటాము? అంతేగాక కొన్ని యిందులో గతానుగతికముగా దోషాలనడమే కాని వీటిని అనేకులు పూర్వులే పాటించలేదు! మరిన్ని భాషా భావమూ, సులభమై నూతనమయ్యే దినాలలో అప్రయుక్తాలని కూచుంటే కావ్యమా? నన్నయాదులు వాడని యెన్ని మాటలూ, పదబంధాలూ భాషలోకి రాలేదు? కాబట్టి ఒక కాలానికి అప్రయుక్తమైనది, యింకొక కాలానికి ప్రయుక్తమౌతుంది. చ్యుతసంస్కారము గిడుగువారి భాషాసంస్కారవాదాంతర్భూతము. నియమ శృంఖలలను త్రెంచివేసే రోజులలో ఛందోభంగ మొక లోపమా? సభాపతి మొదలైన వాళ్ళ పట్టుదలచేత యింకా సాధకులు యతిప్రాసలను వదలలేదు! అందుకు వాళ్ళను అభినందించవలె! ఆధునికులు కొందరు ఈ యతిప్రాసలు పద్యానికిగాని, గీతానికిగాని, ఒక విధమైన గమనాన్నిస్తాయని వదలకపోవడమే నియమముగా కూడా పెట్టుకున్నారు. కొందరు వీరిలో ఎంతకాలము క్రిందో ఉపయోగింపబడి యిటీవల వదలిన పదాలనూ ప్రయోగాలనూ చేయడముకూడా కనపడుతుంది. * మచ్చుకు వేదులవారిలో ఒక ఉదాహరణనిస్తాను :

"నాకడనె నేర్చె ప్రణయ హేవాక కేళి !"

'హేవాక' శబ్దమీమధ్య యెవ్వరూ ఉపయోగించినది కాదు.

"పూజారివాడుగో పువ్వు బెత్తులను" అన్నాడు.

'వాడుగో' పదము మానివేసి చాలా దినాలైనది మన వాండ్లు. 'అడుగో' అనేది పూర్ణముగా వాడుకలో కెక్కిపోయినది. ఇది రామిరెడ్డిగారి నిర్దుష్టభాషకు సమంజసమే! ఈవిధముగా లోపాలను స్పృశించినతర్వాత కొన్ని గుణాభాసాలను స్పృశిస్తాడు.

* విశ్వనాథ ఈ పద్ధతికి పట్టుకొమ్మ అయినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. గద్యనాటకాలు. ఒకవంక పద్యనాటకాలు సభాపతీత్యాదులు వ్రాస్తూఉంటే, యింకాకొందరు కేవలగద్యనాటకాలు వ్రాయటానికి పూనినారు. ఆంగ్లసారస్వతములో గద్యనాటకాలు రచిస్తున్నారు కవులీ కాలములో. వెనుక పానుగంటివారినిగూర్చి చెప్పినప్పుడు యీవిషయము కొంచెము చెప్పినాను. గద్యపద్యనాటకాల పరస్పర గుణాగుణాలు చెప్పటమనవసరము రసపోషణ పద్యముంటేనే గాని జరగదనటానికి వీలులేదు. కాని భావము లయసహితముగా వెలువడడము సహజము. గద్యనాటకాలు సర్వజనము తెలుసుకోడానికి వీలుంటుంది. పద్యముకూడా భావ ప్రధానముగా ఉన్నస్థలములో ఎక్కడైనా ఉంటే నాటకములో రసపుష్టి గలుగచేస్తుంది. దీనికి దారిచూపినవాళ్ళు పూర్వయుగములోనే ఉన్నారు. కాని నవ్యులు ఈ విషయములో బహుళముగా కృషి మొదలుపెట్టినారు. చింతాదీక్షితులు మొదలైన వారీకృషి చేసినారు. కాబట్టి యీకాలములో మూడు రకాల నాటకాలూ సాధించినారు సాధకులు. ఈనాటకాలలో వెనకటివలెగాకుండా చిన్నవి. ఏకాంకికలు వీళ్ళు సాధించటము మొదలు పెట్టినారు. ఇది సమంజసమే! ఎందుకంటె ప్రాస్వకావ్యకాల మిది! పొడుగాటి పద్యకావ్యముగాని, గద్యకావ్యముగాని చదవటానికి పాఠకులకూ, వ్రాయటానికి కవులకూ కావలసిన ఓపిక లేదు ఖండకావ్యము, చిన్న కథ అభివృద్ధిపొందిన కాలములో ఏకాంకికలూ, నాటికలూ కూడా లేచినవనడము చాలా సమంజసము! సాహితీసమితి సంచికలలో "వరూధిని" "కైలాసశిఖరము" అనేఏకాంకికలున్నవి. వానిని ఆకాశముమీదనించీ భూమికి దింపినారీ కవులు?

వీళ్ళు-ఉపయోగించే కొన్ని ఉపమానాలూ, పదబంధాలూ అప్రయుక్తాలు. కొందరు తాము చెప్పదలచుకున్న భావాన్ని స్పష్టముగా చెప్పలేనివాళ్ళున్నారు. అందుచేత దాన్ని అపుష్టార్థమనవచ్చు. చ్యుతసంస్కారము చాలామందికి మతమే! అర్థానుస్వారాలను కొందరు పాటించినారు. కొందరు లేదు. చాలామంది విసంధిని ఆమోదించి ఉపయోగించినారు, శకట రేఫను అవసరమైన స్థలా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

లలో — అనగా ద్విత్వాలలో వేస్తూనే వచ్చినారు. కాని, సామాన్యముగా భేదము చూపిచలేదు. ఇక ఛందోభంగాలకు మితిలేదు. వెనక చూచినాము. ఈ ప్రకారముగా లాక్షణికులు చెప్పే కావ్యదోషా లున్నాయని ఒప్పుకోవలసినదే! కాని యివ్వన్నీ బుద్ధిపూర్వకముగా చేసేవాళ్ళ నేమంటాము? అంతేగాక కొన్ని యిందులో గతానుగతికముగా దోషా లనడమేకాని వీటిని అనేకులు పూర్వులే పాటించలేదు! మరిన్ని భాషా భావమూ, సులభమై నూతనమయ్యే దినాలలో అప్రయుక్తాలని కూచుంటే భావ్యమా? నన్నయాదులు వాడని యెన్ని మాటలూ, పదబంధాలూ భాషలోకి రాలేదు? కాబట్టి ఒక కాలాని కప్రయుక్తమైనది, యింకొక కాలానికి ప్రయుక్తమౌతుంది. చ్యుతసంస్కారము గిడుగువారి భాషాసంస్కారవాదాంతర్భూతము. నియమ శృంఖలలను త్రెంచివేసే రోజులలో ఛందోభంగ మొక లోపమా? సభాపతి మొదలైన వాళ్ళ పట్టుదలచేత యింకా సాధకులు యతిప్రాసలను వదలలేదు! అందుకు వాళ్ళను అభినందించవలె! ఆధునికులు కొందరు ఈ యతిప్రాసలు పద్యానికిగాని, గీతానికిగాని, ఒక విధమైన గమనాన్నిస్తాయని వదలకపోవడమే నియమముగాకూడా పెట్టుకున్నారు. కొందరు వీరిలో ఎంతకాలము క్రిందో ఉపయోగింపబడి యిటీవల వదలిన పదాలనూ ప్రయోగాలనూ చేయడముకూడా కనపడుతుంది.* మచ్చుకు వేదులవారిలో ఒక ఉదాహరణనిస్తాను:

"నాకడనె నేర్చె ప్రణయ హేవాకకేళి!"

'హేవాక' శబ్దమిీమధ్య యెవ్వరూ ఉపయోగించినదికాదు.

"పూజారివాఁడుగో పువ్వుబెత్తులను" అన్నాడు.

'వాఁడుగో' పదము మానివేసి చాలా దినాలైనది మన పాండ్లు. 'అడుగో' అనేది పూర్ణముగా వాడుకలో కెక్కిపోయినది. ఇది రామిరెడ్డిగారి నిర్దుష్టభావనకు సమంజసమే! ఈవిధముగా లోపాలను స్పృశించినతర్వాత కొన్ని గుణాభాసాలను స్పృశిస్తాడు.

* విశ్వనాథ ఈ పద్ధతికి పట్టుకొమ్మ అయినాడు.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గూఢత (మర్మకవిత : †

ఇది ఈయుగములో ముఖ్యమైనది. ఈ శతాబ్దములో దీనికి చాలా బలము వచ్చినది. ప్రకృతిశాస్త్రాలపారముగా పెరిగిపోవడము చేత ప్రతివాళ్ళు వస్తువుల అంతస్సును పరీక్షించటము మొదలు పెట్టినారు. అంతస్సు ఎంత వెదకినా అసలు కనపడలము లేదు. ఈ కనపడకపోవడము కవిత్వానికికూడా పట్టినది. పద్యములో భావమేమిటో తెలియకపోవడము! తెలియకపోయినా చదివితే ఒక అవ్యక్తార్థము స్ఫురించి ఆనందము కలగవచ్చు లేక పోవచ్చు! పైకి మాటలుమాత్రము సులభముగా ఉండడము? ఇట్లా వ్రాసే కవుల కందరికీ తాము చెప్పే విషయాన్ని లోతుదాకా దిగి పరిశీలనము చెయ్యడముతమలో ఉత్పత్తిఅయే అవ్యక్తభావాలనుకూడావర్ణించడం ఒకపని! బంగాళీ కవీంద్రుడగు రవీంద్రుడీ పద్ధతిలో దిట్ట! ఈయన భక్తుడు. ఆ భక్తిభావన్నీ, శేషశేషిభావాన్నీ, మిక్కిలి హృదయంగమముగానూ, గూఢంగానూ, వర్ణించినాడు! ఆయన కవిత్వాన్ని "ఈట్సు" అనే ఐర్లాండు కవిమహాశయుడు చదివి ఆనందించినాడు! ఇద్దరూ ఒకేరకము వాళ్ళవడముచేత ఆయన రవీంద్రుడి భావాలకు ముగ్ధుడై, ఆయన "గీతాంజలి"కి ఉపోద్ఘాతము వ్రాసినాడు. ఈట్సు మహాకవి ప్రపంచము కళ్లు తెరిచేటప్పటికి రవీంద్రకవనం ప్రపంచమంతా మెప్పుపొందినది. 1912—14 సంవత్సర ప్రాంతములో "గీతాంజలి" చేతిలో పట్టుకోనివాళ్ళు లేరు! అదివరలో ఆయన్ను కనిపెట్టలేని భారతీయులకుకూడా ఆయన ప్రవక్తఅయిపోయినాడు.

---

† Mysticism అనేమాటకు "భావయోగం" అనే మాట వాడినాడు భారతిలో, "జీవకళ" వ్యాసం వ్రాసిన "శాస్త్రి" అనే గూఢనామధేయుడు. కాని ఆ పదము వాడితే, వాడిన ప్రతిచోటా ప్రక్కనే ఇంగ్లీషుపదము వాడవలసివస్తుందని నేను వాడలేదు. ఈపదము బాగానే ఉంది. (భారతి— విక్రమాషాఢం) కాని నేను వాడినది "అన్యాపదేశం, విషయనిగరణం" అనే అర్థములో అర్థము కాకపోవడమే నవ్యులవ్రాతలలో ఉన్న mysticism. ఇది "భావయోగం" ఎప్పటికీ కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

“గూటి చిలకేదిరా ?
చిన్నన్న ?
గూడు చినబోయెరా !”

ఆయనకు నోబిల్ బహుమానము లభించినది! ఈగూఢత వెనకటి తరములో చాలాఉన్నతికి వచ్చినది! కాని యూరపుఖండములో యుద్ధమువచ్చి యీ గూఢతకు దెబ్బతగిలినది! బాహిరత్వము (ఉన్నదున్నట్టు చెప్పడం) కవిత్వానికి లక్షణమైనది యుద్ధానంతరము కాని యుద్ధము మన దేశానికంతగా దెబ్బకొట్టలేదు కాబట్టి యీగూఢత మనకు వ్యాపించినది! ఇది బొత్తుగా మనకు కొత్తదికాదు. దీన్ని మనవాళ్ళొక కాలములో “అన్యాపదేశమన్నారు” చెప్పదలచిన విషయాన్ని గూఢముగానూ, దేనిమీదో అప్రస్తుతముమీదపెట్టి చెప్పడము! వెనుకటి శతాబ్దములో మన దేశములో కొన్ని భక్తి సిద్ధాంతాలు బయలుదేరినై! వాటిలో “అచల” సిద్ధాంత మొకటి! ఈ “అచల” సిద్ధాంతము ఆంధ్ర దేశములో చాలా ప్రచారములో ఉండేది! ఈ సిద్ధాంత ప్రచారము కోసము కొన్ని పాటలుకూడా రచితాలైనవి.

గూడు దేహమూ, చిలక ఆత్మ, ఆత్మలేని దేహము చిన్నబోయినది! గూఢత అనగా ఇట్టిది! “తొమ్మిది ద్వారాల కొంప” అన్నారనుకోండి! నవరంధ్రాలూ, అవికల శరీరమూ అన్నమాట !* ఈగూఢత నీ నవ్యకవులు పట్టుకున్నారు; రాయప్రోలువారి దగ్గర్నించి దీనికి లోబడిపోయినారు! రవీంద్రాదులు భక్తికి దీన్ని† అన్వయింప

---

* “ఈ మూలము లేని బట్టబయలు యేమీ లేదు” వంటివెన్నో ఉన్నై దృష్టాంతాలు. పోతులూరు వీరబ్రహ్మమనే ప్రవక్తబహు శిష్యగణము కలిగి అనేక పాటలను రచించినాడు ఇటువంటి గుణముకలవాటిని.

† పవిత్రమైన శరీరాత్మ సంబంధానికీ, జీవేశ్వరి సంబంధానికీ, ఉపయోగించే నిజమైన గూఢత (mysticism) లో దీన్ని చేర్చటానికి వీలులేదు: ఇది “విషయ నిగరణం” ‘అన్యాపదేశం” వంటిది. కాబట్టి ఈ “గూఢత” శబ్దము ఈ సంకుచితార్థంలో వాడినాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జేస్తే యీ నవ్యులు దీన్ని ప్రణయానికి అన్వయింపజేసినారు! దీని కోసం కొంత పదసామగ్రినికూడా సేకరించినారు! కొందరిలో ఈ గూఢత మిన్నుముట్టిపోయినది! అస్పష్టతని మరొకటున్నది. అంటే కవి చెప్పదలచిన భావాన్ని స్పష్టముగా చెప్పలేకపోవడము. ఈ అస్పష్టతా గూఢతా అప్పచెల్లెండ్లు! ఇటువంటి వ్రాతలలో పదాలకు నిగూఢముగాఉన్న అర్థాలు తెలుసుకోడానికి, అటువంటి చిత్తవృత్తిలో ప్రవేసిస్తేగాని సాధ్యముకాదు. ఈ కవిహృదయప్రవేశానికి వెనుకటి లక్షణ శాస్త్రపఠన మొక అభ్యంతరముగా ఉంటుం దొకప్పుడు. పైపెచ్చు యీపద్ధతి అసహ్యముగా కనపడుతుంది కూడాను కొందఱికి. కాని కవిని సానుభూతితో చదివి, కవియొక్క భావసన్నివేశము గ్రహించి, కవిహృదయాన్ని గనక ప్రవేశిస్తే యిది అంత బొత్తుగా తెలియకపోదు. కాని ప్రతిపాఠకుడూ యింత శ్రమపడతాడా? శ్రమపడితేమాత్రము కొంత ఫలమున్నది. డుప్యాదుగారు "మర్మకవి" అనే శీర్షికతో ఒకఖండకావ్యము వ్రాసినాడు. దానిలో మర్మకవిత్వలక్షణాలు కొన్ని చెప్పినాడు. ఈయనకు మర్మకవిత్వమందు చాలప్రీతి ఈయన కవిత్వమంతా కాకపోయినా చాలా మట్టుకు యీరకానికి చేరినది ఉన్నది! ఒక్కొక్కప్పుడిట్టి కవిత్వము మాటలపోగుగా కనపడి, అర్థము పట్టుకుందామంటే దొరకదు.

"..........గగనంబునందు
యెగిరిపోయెదవోయి, యెటులబట్టినను"

నిజముగా పై దట యీ మర్మకవిత్వముయొక్క పునాది భూమిమీద ఉన్నట్టు కనపడదు. కాని అర్థము తెలిసిన తర్వాత—

"..........నీకావ్య
పుష్పకంపు రసార్ద్రి పులకితాత్మలను
జీవనయాథార్థ్యసీమలందుండి
కొనిపోవు నందనవన గంధవహము
వీతెంచుకల్పనా శీతసగంపు
కడపటశృంగంబు కడకొక్క త్రుటిని." అనిపిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యపుష్పకా న్నెక్కినవాళ్ళను ఈ ప్రపంచమునుంచీ కల్పనా హిమవంతముయొక్క మిక్కిలి యెత్తైన శిఖరా న్నధిష్ఠింపజేసి, అక్కడ నందనవన పరిమళా న్నాఘ్రాణించేటట్లు చేస్తుందట! మర్మ కవిత్వ ఫలాన్నిట్లా చెప్పాడు:—

'——యెన్నికష్టముల
మరచి సుఖింతు నీ మహిమంబువలన'

కావ్యానందము ప్రత్యనీకరహితమని పెద్దలు చెపుతారు. చూడండి కవికుమారు డేమంటాడో,

'కవికులాభరణ, నీ కావ్యమాధురికి
పనిమయంబుగనీయ విశ్వంబునందు
నేమియు గన్పట్టదీ దైనయటుల'

అసలు నిజమైనది పరనిర్వృతి! అది అసాధారణలభ్యము! కాబట్టి "యాసద్యః పరనిర్వృతే" అసలు "పరనిర్వృతికి" ప్రత్యామ్నాయము! ఇదే కావ్యానందము! దీనికి ప్రత్యామ్నాయ మింకే మున్నది? ఈపద్ధతిలో కొందరి వ్రాతలు సహృదయులకుకూడా అందనివై పోయినై. * కొన్ని గూఢత కుదాహరణాల నిస్తాను. "దీప నిర్వాణ" మనే శీర్షికతో రామిరెడ్డిగారి ఖండకావ్యం ఒకటి ఉన్నది. అందులో తానొక యెడారిలో ఒక ఒంటెనెక్కి వెళ్ళుతున్నట్టూ, అంతా అంధకారమైనట్టూ, చుక్కలుకూడా కనపడనట్టూ, అంతా నిశ్శబ్దమైనట్టూ చెప్పి దారి తెలియడము కోసము.

'పలుమారు నాచేతి బంగారుదివ్వె
వెలిగింతుగాలి, కంపిలియాని మేన
మండె, పర్యేరవీచి, యారిపోయెడిని.'

* ఆంగ్లములో Imagination (కార్యకారణసహితమైన హృదయంగమ భావము) Fancy (చిత్తవిభ్రమము) అని రెండు పదాలున్నవి: వీటిలో రెండవది చాల క్రిందిమెట్టుది. మన నవ్యులలో ఎక్కువగా కనపడేదిది. మొదటిది కొందరిలో అల్పసంఖ్యాకులలోనే కనపడుతున్నది Imagination లో స్పష్టత, నిర్దిష్టత, ఉన్నవి. Fancy లో సంకీర్ణత, అస్పష్టత ఎక్కువగా ఉన్నవి. Imagination లో పునాది ఉంటుంది. Fancy లో భ్రాంతి యెక్కువ అంశ Imagination లో భావము పనిచేస్తూఉంటుంది. Fancy కేవలము భ్రమ ఆధారముగా కలది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అన్నాడు. ఇచ్చట "తనలోనున్న జ్ఞానమువల్ల ఈ సంసారమనే ఎడారిని దాటాలని యత్నిస్తూ ఉంటే మాటిమాటికీ అజ్ఞానము ఆ జ్ఞానాన్ని ముంచేస్తున్నదని" అర్థము కావచ్చును. ఆ అజ్ఞానాన్నే 'విధి' అన్నాడని ఈక్రింది వాక్యాలవల్ల తెలుస్తున్నది.

'———విధియాడ్చు తెరగులనెల్ల
ధూళిబ్రుంగుచు నేడు త్రొక్కుచున్నాడ!'

జీవికి స్వతంత్రత లేదని సిద్ధాంతీకరించి, దీనికి అంతుఎప్పుడా అని ఆశిస్తున్నాడు కవికుమారుడు. ఒకనాడు తాను ఒక చెరువుగట్టున కూర్చుండగా ఒక స్వప్నమొచ్చినదని చెప్పినాడు. ఆస్వప్న మిట్లా ఉన్నదట !

'మావితోటను పర్ణమంటపమంచు
జనరంజకంబైన సభయొండు జరిగె'

*　　　*　　　*

రారాజు క్రొంబచ్చ ఠాగద్దెడిగ్గి
యందరితో బాటె యవనిగూర్చుండె.'

పూర్వ మొకప్పుడు యుద్ధముచేసి యిప్పుడు తుప్పుపట్టిన తుపాకితో ఒక సిపాయీ, బురదబట్టలు కట్టుకొన్న రైతూ, నిరుపేదా, రాజపరివారమూ, అంతా ఒకే సరిబంతిలో కూర్చున్నారట! *ఈ విధముగా ప్రపంచము ఇకముందు ఎట్టి మానవభేదము లేకుండా సర్వసమమైపోతుందని దీనిఅర్థమనుకుంటాను. తదనుగుణముగా 'భవిష్యద్దర్శన'మని దీనికి పేరుపెట్టినాడు, ఈవిధముగా అనేక గూఢతా

---

* ఆర్థర్ సిమ్మన్సు [Arthur Symons] అనే ఆంగ్లవిమర్శకుడు డిట్లా అన్నాడు 1893 లో.

"The most representative literature of the day, the writing which appeals to, which has done so much to form, the younger generation, is certainly not classic, nor has it any relation to that old antithesis of classic, the romantic. After a fashion it is no doubt a decadence; an intense self-conciousness, a restless curiosity in research; an over-subtilising refinement upon refinement, a spiritual and moral perversity-"

ఈ పరిస్థితులు క్రమముగా మన సాహిత్యములో వస్తున్నవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశిష్ట కావ్యాల నీ రామిరెడ్డిగారు రచించినారు. నోరి నరసింహ శాస్త్రిగారి కావ్యములో మృతకళేబరాన్ని గూర్చి యిట్లా ఉన్నది.

* * *

" తలపు ప్రాణము లీ రెండు తలగిపోయె,
కారుచీకటు లింటిలో గ్రమ్ముకొనియె,
కాంతి సుంతయు కిటికీల గానరాదు,
అన్నివేళల 'కిరుకిరు' మనెడి తలుపు
తెరచి యున్నట్టి చప్పుడే తెలియరాదు"

శరీర మిల్లు, కిటికీలు రంధ్రములు, కిరుకిరుశబ్ద ముచ్ఛ్వాస నిశ్వాసము. చూచినారా గూఢత! వేదుల తాను ప్రపంచములో మంచినే చూడలేదనీ, ప్రజలు వెనకటి ఔన్నత్యాన్ని స్మరించుకుంటూ నెమరువేసే పశువులవలె ఉన్నారనీ, రాజులు మత్తులై యున్నారనీ, దేవుడు విగ్రహాలలో చిక్కుకొనిపోయినాడనీ, ప్రజలకు దారిద్ర్యారకడము లేదనీ, కాబట్టి ఈ పూర్వనాగరికతనంతా నశింపజేయటానికి, ప్రయత్నించమని ఉద్బోధించి ఈనాశనములోనించీ సుందరమైన భవిష్యత్ప్రపంచము పుడుతుందనీ, మొదలైన భావాలలో వేదుల,

" వెలిగించు కాగడా వెలిగించవోయి
ప్రళయరుద్రుని ఫాలభాగమ్మునందు"*

అంటూ ఒక చక్కని గూఢార్థగీతాన్ని వ్రాసినాడు. కృష్ణశాస్త్రిగారి ఈక్రింది గీతి చూడండి :—

" నవవసంత శుభోదయానంద వశత
ప్రకృతి నూతన జీవలావణ్యమొంద,
రాయిరప్పయు కంఠస్వరంబుదాల్చి
నైజగుణము త్యజించి గానంబుచేయ
పికమ ! పాడకుమనుచు శపించినారు !

---

* అక్కడ నిప్పు ఉంటుంది. ఆయన సంహారకర్త కూడాను.

ఇట్టిది ఇంగ్లీషు సారస్వతములో కూడ ఉన్నది:—

The neleulosity of Shelly at its cloudiest is preferrable to the ruggedness of Wordsworth. —Swinburne

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పక్షినని పాడగలనని, ప్రణయవీధి
నిత్యలీలావిహారముల్ నెరపుదునని
పక్షములదూల్చి, బంధించి పంజరాన,
గానమును, ప్రాణమును హరింప బూనినారు"

ఇందులో కాలము మారినదనీ, కవికుమారుడనైన నేను గానము చేస్తానంటే, యీ పూర్వాచారపరాయణులు కవిత్వాన్ని లక్షణాలలో బంధించిపెట్టి, మాబోటి వ్రాయసగాళ్ళను తిట్టుతున్నారనీ, నామీద అధికారము కలవాళ్ళు బొత్తిగా నిషేధిస్తున్నారనీ, గూఢార్థమేమైనా ఉందేమో పాఠకులకు వదలుతున్నాను! క్రిందటి దశవర్షకాలములో యీ గూఢత సహృదయుల జుల్లులోనుంచి వెళ్ళిపోయినది. ఇప్పుడు కొందరు వ్రాస్తున్న కవిత్వము వాళ్ళకూ వాళ్ళ స్నేహితులకూ తప్ప యితరులకు తెలియకుండా ఉంది. * ఇక్కడ యీ గూఢతా సందర్భములో తుది సిద్ధాంతము మనవిచేస్తున్నాను. వెనక నేను "గూఢాలని" మనవిచేసిన అన్యాపదేశ సందర్భాలన్నీ కేవల భౌతిక ప్రపంచభావనా సంబద్ధాలుకాబట్టి, యివి నిజమైన "గూఢత" (mysticism) లో చేర్చడానికి వీలులేదు. ఆధ్యాత్మిక భావనకు సంబంధించినంతవరకే తన్నామానికర్హత! వీటికన్నిటికీ "అన్యాపదేశమ" నేనామకరణము సమంజసం! గూఢత అంటే నాయీ నిర్వచనము రవీంద్రకవీంద్రుని గ్రంథ మొక్కటి చదివితే తెల్లమౌతుంది. రాయప్రోలు ధ్యానగీతము చదవండి. ఆయనయొక్క భావనా ప్రపంచము తిరిగితిరిగి పరమాత్మ స్వరూపాన్ని చూడగోరితే తుదకు,

"వినబడియె నొక్కసూక్తి హృద్వివరమందు
స్మృతులుమూసి, ముక్కోటిదేవతల వదలి,
బ్రహ్మవిష్ణుపరంపర త్యజించి,
అగ్నిసుఖవుండె అమృతమ్మునందుమంచు"

"నియతం కురు కర్మత్వం" అనే శ్రీకృష్ణ వాక్యానికిది ప్రతిబింబమా? లేక "మోక్ష మీ జన్మలోనే లభ్య"మనియా? లేక

* Appeal to a limited circle

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"కష్టంలోనే సుఖమున్నద"నియా? లేక "ఈ కర్మలోనుంచీ అగ్ని పరీక్ష అయిపోయినతర్వాత అమరత్వము వస్తుంద"నా? ♦

క్లిష్టత:

పింగళి సూరన కవిత్వలక్షణము చెబుతూ "తలపెల్ల నక్లిష్టతను ప్రదీపితముగాఁ" అన్నాడు! ఈనూతన కవిత క్లిష్టమని చెప్పటములో ఎట్టి తప్పు లేదు. ప్రతి పాఠకుడికీ తెలియకపోవడమేగాక సహృదయుడిని కూడా తిప్పలు పెడుతుంది ఒక్కొక్కప్పుడు. ఇక్కడ రెండు కష్టాలున్నవి. అన్వయము దొరక్క ఒకకష్టమూ, భావ మంతు పట్టక రెండోకష్టమూ! ఇటువంటిదాన్నే నేను "క్లిష్టత" అన్నది. ఈక్లిష్టతా, వెనక చెప్పిన గూఢతా, అస్పష్టతా, యివన్నీ పరస్పర సంబద్ధాలే! కవి చెప్పదలచిన విషయాన్ని సహృదయుడికి తెలిసేటట్టు చెప్పటమే "అక్లిష్టత" అంటే! ఈ భావాన్వయక్లిష్టతలకు పరశ్శత దృష్టాంతాలియ్యవచ్చు! ఎవరో కొందరి వ్రాతలు తప్ప బహుళముగా యీదోషముకలవే! శివశంకరశాస్త్రిగారు స్వచ్ఛముగా ప్రకాశించే కవితాసామర్థ్యముకల సాధకుడు. ఈయనవ్రాతలలో ఎక్కడాక్లిష్టతకన పడదు. * మిగిలిన చాలామందిలో మాధురీ, రసమూ, లేదందామా ఎంతమాత్రమూ విలులేదు! కాని క్లిష్టత సామాన్యపాఠకుడిని విముఖుని చేస్తుంది. గూఢతా, అస్పష్టతాకూడా అంతే! ఇవన్నీ కలిసి పాఠక ప్రపంచాన్ని సంకుచితముచేస్తై! ఇప్పుడు నవ్యకవిత్వానికీ, కవులకూ, దేశములో అంతటా సంపూర్ణ సానుభూతి లేకపోవడానికిది

♦ "గూఢతయు జాటుతనంబును లేకయుండ చెప్పిన నదెపో కవిత్వమనిపించు" అన్నాడు పెద్దన్నగారు. ఇది అన్యాపదేశము అస్పష్టతలాంటిదే! ఈ గూఢత కేవల ప్రాపంచిక భావనాసమన్వితమవటముచేత అపకర్షాహేతువుగాకూడా ఉంది! మన నవ్యులనుకునే గూఢత అంటే 'చాటుతనానికి'' వ్యతిరేకమైనదని తోస్తుంది.

*మళ్ళీ పేలవత్వమూ లేదు. చక్కగా పెద్దన్నగారి పరీక్షకు తార్కాణభూతమైనదీన కవిత. భావనాశక్తికీ, ఔచితికి యెట్టిలోటూ లేదు. "శరదిసరిదాస్యాన పులినా"వలె స్వచ్ఛతాభాసురమై, పాఠకపిపాసను తీర్చి ఆనందింప జేస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకగొప్ప కారణము! అయితే వీటని గుణాలు అనుకోండి, దోషాలనుకోండి. ఇవే ఈ వ్రాతలకు విశిష్టతనిచ్చిన కొన్ని విషయాలు ? * అందుచేత వాళ్ళు దాన్ని వదలటాని కెంతమాత్రము వీలు లేకుండా ఉన్నది. వదలకూడదు కూడాను. ఈక్లిష్టత రాయప్రోలువారిలో కూడా కనపడుతుంది,

‘ హృదయమోహనమయి ప్రేమమృదులమైన
తావకీన లీలాదాన దళపుటంబు,
మామకీన ప్రణయభంగ మధుకణముల
విడిచెడు విరక్తిబాష్పముల్ విడుచుపోల్కి_’’

కొంతవ్రాసిన తర్వాత ఈ గూఢతాక్లిష్టతలు కవినే కష్టపెడతై! కవితాజ్యోతి త్వరలో ఆరిపోవడానికిగాని, తర్వాత కావ్యాలకు అపకర్ష కలగచెయ్యటానికిగాని, మార్గాలౌతై! శివశంకరశాస్త్రిగారి కవితాస్రవంతి స్వచ్ఛమై, సహజమై యిప్పటికీ, రసవత్ప్రమోదసదృశమై ప్రవహిస్తూ ఉండటానికీ, ఆయనకంటె చిన్నవాళ్ళైనా అనేకమంది కవితాస్రవంతులు (వేదులవారు, దేవులపల్లివారు, నండూరువారు మొదలైనవారివి) అంత ధారావాహికలుగా ప్రవహించకపోవడానికీ కారణము వీరి కవితాస్రవంతులు గూఢతాక్లిష్టతాసికతాతపాలలో ప్రవహించడమే! ‘శివశంకరశాస్త్రిగారి జీవితానికీ సాహిత్యానికీ, లంకె’ అన్నాడు విశ్వనాథ. దేవులపల్లి మొదలైనవాళ్ళేవో చిల్లరకావ్యాలు వ్రాసినా, వెనకటి భావౌన్నత్యము అంతగా కనపడటములేదు. చూచినా ఆ వయఃపరిపాకము రాకమునుపే వీళ్ళ కవితాజ్యోతికి తైక్ష్ణ్యము తగ్గిపోయినది.* ఏశక్తి అయినా అతిగా దాన్ని కష్టపెడితే కొంత కాలమైన తర్వాత ఎదురుతిరుగుతుంది! ఈజీవుడికీ, శరీరానికీ కూడా యింతని ఒక నిర్ణీతశక్తి ఉంది భౌతికముగా ఉపయోగించడానికి. శరీరానికి లేదుగాని జీవుడికి మాత్రము ఆధ్యాత్మికముగా కల శక్తి అనంతము! కాని అది భౌతి

*విశ్వనాథదిమాత్రం క్రమాభివృద్ధిపొంది తైక్ష్ణ్యం అభివృద్ధిపొందుతూవచ్చింది. ఇప్పుడు మధ్యాహ్నకాలం కావచ్చింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కము గా నిర్ణీతము. ఆనిర్ణీతాన్ని కష్టపెట్టి ఖర్చుఅయ్యేటట్టు చేస్తే అది యిక పనిచెయ్యదు! ఈసంగతి ఒక ముఖ్యముగా గమనించదగిన విషయము! ఈ క్రొత్తగాళ్ళలో కొందరు తమ చిత్తవృత్తులను కృత్రిమ పరిస్థితులలో పెట్టుకోటము మొదలుపెట్టినారు. సహజమైతే తప్ప, చిత్తవృత్తి కృత్రిమమైనప్పుడు అందులోఉండే సూక్ష్మాంశాలు అసహజాలవడముచేత నిష్కృష్టముగా చెప్పడానికి వీలులేకుండా ఉంటై! అందుచేత ఈ అపుష్టార్థ దోషము వస్తుంది. వెనకటి అస్పష్టతా, క్లిష్టతా కూడా ఒకొక్కప్పుడిట్టి కారణమువల్లనే కలగ వచ్చు కూడాను. కాబట్టి యివన్నీ చాలా సన్నిహితాలైన విషయాలు! మరొకటున్నది! ఈకవులు తమకు మనస్సులో పైకివచ్చే భావాలేగాక, వాటిక్రింద అవ్యక్తముగా ఉండి, కలగాని, మూర్ఛ గాని, వచ్చినప్పుడు వచ్చే పరోక్షానుభూతిని కూడా చెప్పడానికీ, వర్ణించడానికీ, ప్రయత్నించడములో కూడా వస్తుందీ అస్పష్టతా, అపుష్టార్థమూను! తమకే సంపూర్ణముగా అనుభవములేని భావాలను పాఠకుడికి విప్పిచెప్పడమెట్లా? కాని అవి అబద్ధాలందామా? కావు! స్పష్టాలూకావు! ఇటువంటి సందర్భములో వాళ్ళకున్నట్టీ, వచ్చినట్టీ, అనుభవముకాని దాన్ని చెప్పడములో ఈ విప్రతిపత్తి కలుగుతున్నది! ఇటువంటి పద్ధతిని ఉమాకాంతపండితుడు "అయోమయ"మని నామకరణము చేసినాడు! కాని ఆయన చేసిన హేళనానికి తగరీ కవికుమారులు. అప్పుడు వాళ్ళకుండే చిత్తవృత్తి, తద్భావాలూ, స్తనశల్యపరీక్ష కాగవు! వాటినే తదనురూప చిత్తవృత్తితో మనము పరీక్షిస్తే వాళ్ళతో మనము సానుభూతిని పొందుతాము! అట్లాగే గాకపోతే అపరిణతబుద్ధుల కందనట్టీ, మంత్రద్రష్టల కగపడనట్టీ, భావాలను మనముకూడా ఉమాకాంత పండితుడన్నట్టు అనవలసివస్తుంది! అది అకార్యకరణము! కాబట్టి అటువంటిదానికి పరీక్ష యాథార్థ్యముతో పోల్చటము కాదు! అటువంటి చిత్తవృత్తిని సాధించి పరీక్షించడము కర్తవ్యము!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్వేచ్ఛ:

ఇది నవ్యులు కొనియాడే ఒక గొప్పవిషయము. కాని స్వేచ్ఛకు అంతున్నది. ఇదికూడా జీవుడికీ, శరీరానికీ, పరిమితము! ఏటిచేత పరిమితము? అని అడుగుతారేమో! అనేక విషయాలచేతే గాక, తుదకు తమ ఉపాస్య దేవతైన ప్రకృతిచేతనే పరిమితము. వెనకన దేవులపల్లివారు రెక్కలు లేవని మరచి యెగరడానికి ప్రయత్నించి దుఃఖించడము చూచినాము! ప్రకృతిని దాటే స్వేచ్ఛ భౌతికముగా లేదు జీవికి! ఆధ్యాత్మికముగా శక్తి సంపాదించుకోవచ్చు! కాని ఈసాధకులలో బహుసంఖ్యాకులు ప్రకృతిని దాటడానికి ప్రయత్నించినవాళ్ళు లేరు. అటువంటి అప్పుడు తమశక్తికిమించిన స్వేచ్ఛను కలిగి ఉన్నామను కొనడము వట్టిభ్రమ. రెండోవిషయము సంఘము! సంఘోపద్రవమైన స్వేచ్ఛను గ్రహిస్తే సంఘమూరుకోదుసుమా! ఒక్క కవితావిషయాలలోనే కాదీపరిమితి! రాజకీయము గ్రహించండి! స్వాతంత్ర్యము కోరుతున్నాము మనము! ఎట్టిది స్వాతంత్ర్యము! మనయిష్టమొచ్చిన పని చెయ్యటాని కధికారముండడము కాదు స్వాతంత్ర్యమంటే! స్వేచ్ఛఅని, తినగల దానికంటె యెక్కువ తింటే కడుపు చెడుతుంది! కాబట్టి స్వేచ్ఛ పరిమితము! ఈసంగతి నీనవ్యులు గమనించినట్టు తోచదు. సంఘ నీతిఅనేది ఒకటుంది! ఆ నీతి మనస్వేచ్ఛ నరికట్టుతుంది. మన కిష్టము లేకపోయినా దానికి లోబడక తప్పదు. సంఘమే తప్పనుకుంటే దిద్దటానికి ప్రయత్నించవలె కవికుమారుడు! అంతేగాని సంఘములో అవినీతి

"Freedom can be obtained only through bonds of discipline and surrunder of personal inclination. To secure the freedom to acquire and to enjoy we have to trust ourselves and bind our will in certain ways....... In the interests of spiritual freedom Hindu Society regulated the most intimate details of daily life and they are the rules of Dharma."

[Hindu Review of Life]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉన్నదని దానిని ఎక్కువ చెయ్యటానికిగాని, కోమలయువక హృదయాలను ఆ దుర్నీతిలో మునగమని ప్రోత్సహించటముగానీ, సంఘోన్నతికొరకు పుట్టిన "కవిబ్రహ్మ"కు న్యాయముకాదు. అట్టిది స్వేచ్ఛ కాదు. విశృంఖలత ఇది దాదాపు చాలామంది నవ్య కవి కుమారులు గమనించవలసిన విషయము.

వాచ్యము:

మన లాక్షణికులు వ్యంగ్యప్రధానమైనది ఉత్తమకావ్యమని నిర్వచించినారు. ఈ ఉత్తమకావ్యాన్ని అనేకమంది అనేకవిధాలుగా పేరుపెట్టినారు. వైయాకరణులు దీన్ని స్ఫోటమన్నారు. రసవాదులు రసమన్నారు; ధ్వనివాదులు ధ్వనిఅన్నారు; కొందరు వ్యంగ్య మన్నారు. ఏ పేరుతో చెప్పినా తుదకు ఒక్కటే. 'జీవితము వ్యంగ్య వైభవము' అన్నాడు లాక్షణికుడు. ఇప్పుడు కొందరు నవ్యులు లక్షణశాస్త్రము బాగా అవలోడనముచేసి 'కావ్యాత్మ' ఏది అనే ప్రశ్నను చాలా చర్చిస్తున్నారు. "రసము" కావ్యాత్మఅని నిర్ధారణ చేసినారు కొందరు. వ్యంగ్యమూ, ధ్వనీ అని మరికొందరు. ఈ వ్యంగ్యము మొత్తమువిూద పురాతనాధునాతన లాక్షణికు లందరూ చాలా కొనియాడినారు. ఇదికూడా ఒక శబ్దశక్తిగా అంగీకరించినారు తర్కమూలముగా లాక్షణికులు. ధ్వనిఅన్నా వ్యంగ్య మన్నా ఒకటే! శబ్దానికి మూడుశక్తులున్నై! ఆ మూడు శక్తులవల్ల వచ్చే అర్థం కూడా మూడురకాలు! వాచ్య, లక్ష్య, వ్యంగ్యార్థాలని వాటి పేర్లు. దార్శనికులంతా వాచ్యలక్ష్యాలనే ఒప్పుకున్నారు కాని లాక్షణికులు వ్యగ్యాన్నికూడా ఒప్పుకోవడమే కాకుండా దానికి యెక్కడ లేని గౌరవ మిచ్చారు. ధ్వన్యర్థమే వ్యంగ్యార్థం! దీన్నే కావ్యాత్మార్థమనీకూడా అన్నారు! ఈధ్వన్యర్థాన్నీ విధముగా నిర్వచించినారు.

> "యత్రార్థశ్శబ్దోవా తమర్థముపసర్జనీ కృతస్వార్థౌ ?
> వ్యంక్తః కావ్యవిశేషః సః ధ్వనిరితిసూరిభిః కథితః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శబ్దాలూ, తత్సంబంధాలైన అర్థాలూ, తమస్వార్థాలను అణచి పెట్టుకుని, మరో హృదయంగమార్థాన్ని స్ఫురింపజేసినప్పుడు, ధ్వని అంటారు. కాబట్టి శబ్దాలకుండే సామాన్యార్థము కాదు ధ్వని అంటే. దానిమీద ఆధారపడే దూరాన ఉన్న ఒక హృదయంగమమైన అర్థము వ్యంగ్యము. దీన్నే యింగ్లీషు లక్షణశాస్త్రములో "Suggestion" అంటారు! ఈ శక్తి చాలా గొప్పది! ఇది ప్రతికవికీ ఉండదు. అందుకోసమే దాని ప్రాధాన్యా ప్రాధాన్యాలనుబట్టి లాక్షణికులు కవులనూ కావ్యాలనూ విభజించినారు. వ్యంగ్యప్రధానకావ్యాన్ని ఉత్తమకావ్యమన్నారు. వ్యంగ్య మక్కడక్కడా ఉండి యెక్కువగా వాచ్యమైతే దాన్ని మధ్యమకావ్యమన్నారు. కేవల వాచ్యాన్ని అధమకావ్యమన్నారు. లాక్షణికులు కాళిదాస భవభూతులను తారతమ్య చర్చ చేసి భవభూతి ఉత్తరరామచరిత్రను వాచ్యముక్రింద నెట్టేసినారు. భవభూతే వాచ్యప్రధానుడైన కవైతే మిగిలిన అనేకమంది గతిఏమిటి? ఈ విషయములో ఇటువంటి పట్టుదల చూపినారు మనపూర్వులు! అది సమంజసమే! సాక్షాత్తుగా చెప్పినదానికంటె ఎక్కువ అర్థము స్ఫురింపచేసే కవి గొప్పవాడా? ఉన్నదెంతో అంతే అర్థముతో తృప్తిపడే కవి గొప్పవాడా? మొదటిరకమువాడే గొప్పవాడనడములో ఏమైనా సందేహమున్నదా? కాబట్టి అది ఉత్తమలక్ష్యమనడములో ఎట్టి అభ్యంతరము లేదు. అంతా అట్లా ఉండేట్టు వ్రాయడము సామాన్యము కాదు. అట్లా ప్రతిపద్యము వ్యంగ్యముగా వ్రాసిన కవే లేడని చెప్పనచ్చు! * అందుచేతనే యిదిసగం అదిసగం వ్రాసినవాళ్ళను గొప్పకవులన్నారు! వ్యంగ్యమప్రధానము చేసి యెక్కువగా వాచ్యాన్ని గ్రహించినకవులు అంతకంటె యెక్కువ

---

*తుదకు విసికి లక్షణకూడా ధ్వని భేదముగానే అంగీకరించినారు.

• సాంకేతికముగా ఒకమాట కింకొక అర్థమౌతుంది. వెనక ఉదాహరణములో "గూడు" అంటే ఒకవస్తువుండే మూయబడ్డచోటు. చిలుక అంటే ఎగిరేవస్తువు! ఒకదానిలో ఒక టుంటుండడము సామ్యము. ఈసామ్యముచేత గూడంటే శరీరమూ, చిలుక అంటే ప్రాణముండేచోటూ అని సాంకేతికముగా అర్థము చేసుకోవలె.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఖ్యాకులు! ఇక మూడో రకం—అనగా వాచ్యాన్నే గ్రహించిన వారు—ముప్పాతికమంది వాళ్ళే! ఈ పరీక్షలో గనక ఒక్కమారు చూస్తే నవ్వులలో లెక్కకువచ్చేవాళ్ళెందరు? ఒక్క పొరబాటు పడకూడదు వెనుక గూఢత అన్నానే దాన్ని వ్యంగ్య మనకూడదు! అన్యాపదేశానికీ గూఢతకూ సమానర్థాలుగా వాడిన కొంచెము భేదమున్నది! గూఢతలో శబ్దాలకుండే అర్థాలకూ గూఢార్థాలకూ భేదముంటుంది. సామాన్యము గమ్యముగా ఉంటుంది. ఈసామ్యము గూఢార్థస్ఫోరకము ఇది రెండో రకము అన్యాపదేశములో ప్రస్తుతాలుంపై! ఒక ఉదాహరణము! "మాళవికాగ్నిమిత్రం"లో రాజు రాజు పండితకౌశికిని ఉభయ నాట్యాచార్యుల తారతమ్యపరీక్ష చెయ్యమన్నప్పుడు ఆమె "పట్టణముండగా పల్లెలోనా రత్నపరీక్ష?" అన్నది. అంటే 'రాజులగు తమరుండగా సన్యాసినిని నేనా నాట్య పరీక్షచేయటము;' అని అర్థము ఇక్కడ పట్టణ గ్రామాలూ, రత్నపరీక్షా అప్రస్తుతాలు! ఆ అప్రస్తుతాలమీద పెట్టి ప్రస్తుతాన్ని చెప్పటముచేత అది ఒకదాన్ని అపదేశించి మరొక దాన్ని చెప్పట మైనది!

వ్యంగ్యము:

ఇట్టిదానికీ వంగ్యానికీ చాలా భేదమున్నది. ఇక్కడ ప్రస్తుతా ప్రస్తుతాలు లేవు, ఔపమ్యమూ లేదు. వ్యంగ్యార్థము దూరముగా ఉంటుంది. ఆ అర్థమత్యంత రమణీయముగా ఉంటుంది. ముఖ్యార్థము అప్రధానమైపోతుంది. ఒక పెద్దరాయి యెత్తి చెరువులో పడవేసినారనుకోండి. పెద్దచప్పుడుతో నీళ్ళు పైకి లేచినై! ఈలేచిన నీళ్ళు పక్కఉన్న నీళ్ళలో ఒక్కతరంగాన్ని కలగజేసినవి! ప్రథమ తరంగము తర్వాత క్రమముగా గోళరూపముగా ఒక్కొక్క తరంగము పుట్టి గోళ్లవిస్తీర్ణ మెక్కువౌతూ తుదకు ఒడ్డుకువచ్చి తాకినపుడు ఆ తరంగము "జిలజిల"ని చక్కని హృదయంగమమైన చప్పుడుచేస్తూ, చూడటాని కానందము కల్గచేస్తూ, నీళ్ళలో కాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెడితే ఒక విధమైన స్పర్శసుఖాన్ని కలగచేస్తుంది! ఈతుదితరంగము ధ్వన్యర్థము అనగా వ్యంగ్యార్థము వంటిది! మొదటి ప్రథమసంక్షుభిత తరంగము వాచ్యార్థము! దానిమీదే అనుక్రమణికగా ఈ తుదితరంగము ఆధారపడి ఉంది! కాని దానిఘోషకంటె, భిన్నత్వముకంటె భిన్నమైన సౌందర్యమూ, శబ్దమూ, మృదుస్పర్శా, కలిగిఉంటుం దీ తుదికూలస్పర్శి తరంగము! జన్మస్థానము రెండర్థాలకూ ఒకే శబ్దము! ముఖ్యార్థము ఈ నూతనార్థాన్ని పుట్టించి తాను వెనక ఉంటుంది. ఈక్రింది ఉదాహరణము లాక్షణికు లిస్తారు!

> "గచ్ఛ గచ్ఛసి చేత్కాంత పంథాలస్సంతు తే శివాః
> మమాపి జన్మతత్రైవ యత్రభూయా గతి స్తవ"

ఇది దూర దేశ ప్రయాణోన్ముఖుడైన నాయకునితో నాయిక అంటున్నది. ప్రయాణమూ తప్పేటట్టు లేదు; తనకా యిష్టము లేదు! వద్దనీ చెప్పకూడదు! అది అపశకునము. కాబట్టి ఈవిధముగా చెప్పినది! "ఓ కాంతుడా! నీవుపొమ్ము! నీమార్గము మంగళప్రదము గుగాక! నీ వెక్కడికి వెళ్ళుచున్నావో నే నక్కడే పునర్జన్మము నొందుదును" అని దీనిఅర్థము. మొదటి రెండుపాదాలు వెళ్ళమని ఉన్నది. చూడండి తర్వాత రెండుపాదాలు! పునర్జన్మ మొందే దెప్పుడు? చచ్చినతర్వాత! కాబట్టి "నేను పునర్జన్మాన్ని పొందుతాను" అంటే "నీవు వెళ్ళితే నేను చచ్చిపోతాన"ని తాత్పర్యము. కాబట్టి "నీవు వెళ్ళవద్దు" అని మొత్తముమీద అర్థము! చూచినారా వెళ్ళమనేదానికి వెళ్ళవద్దనే అర్థము క్రిందికి దిగినది. ఇది వ్యంగ్యమంటే! ఇట్టి వ్యంగ్యార్థాన్ని లాక్షణికులు గౌరవించారంటే ఆశ్చర్యమేమున్నది. ఒక్కొక్కప్పుడు విపరీతార్థమే రావచ్చు! అల్లరిపిల్లవాడొక డున్నాడనుకోండి! వాడొకప్పుడు అల్లరి అమితముగా చేసినప్పుడు, "ఎంతబుద్ధిమంతుడివిరా! నాయనా!" అన్నామనుకోండి! మన అభిప్రాయము "బుద్ధిమంతుడని కాదు, బుద్ధిమంతుడు కాడని."

---

*"హనుమంతుడిముందు కుప్పిగంతులు" మొదలైన నవికూడా యిటువంటివే!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాబట్టి "బుద్ధిమంతుడు" అనే పదానికి "అల్లరివాడు" అనే విపరీతార్థము వస్తున్నది! ఇదికూడా ఒకవిధమైన వ్యంగ్యమే అన్నారు! ఈ విధమైన పరీక్షచేస్తే ఎటువంటి కావ్యముకూడా సంపూర్ణముగా ఆగదు! ఈక్రింది తిక్కనపద్యము చూడండి :

"నీవు సుభద్రకంటె కడు నెయ్యము గారవముం దలిర్ప సం
భావనసేయు దిట్టినను పంకజనాభ యొకండు రాజసూ
యావభృథంబునందు శుచియై పెనుపొందిన వేణిబట్టి యీ
యేరువుచూడగా సభకునీడ్చె కులాంగన నిట్లొనర్తురే!"*

ఇందులో "పంకజనాభ" అనే సంబోధనా, "ఒకండు" అనే సంఖ్యావాచక సర్వనామమూ చూడండి. సుభద్ర కృష్ణునికి చెల్లెలు సాక్షాత్తుగా! కృష్ణు డెవరు? మహావిష్ణువే! మహావిష్ణువు అవతారమైన శ్రీకృష్ణుడు తన స్వంత చెల్లెలైన సుభద్రకంటె ద్రౌపది కెక్కువ చనువూ గౌరవమూ యిస్తాడట! ఇది ద్రౌపది యొక్క గొప్పతనాన్ని చెప్పుతున్నది. ఆ గొప్పతనానికి అవధిలేదు. పరమేశ్వరుడే తన స్వంత సోదరికంటె యెక్కువ గౌరవిస్తాడన్నప్పుడామెయొక్క గొప్పతనము తలచినకొద్దీ యెక్కువౌతున్నది! "అట్టినను" అంత గొప్పదాన్నైన నన్ను! "ఒకడు" ఇక్కడ పేరు చెప్పకపోవడముచేత అశబ్దవాచ్యుడగు వ్యక్తి పేరుచెప్పదగిన నీచుడనీ, లెక్క సేయదగినవాడు కాడనీ, తుదకు ఫలానా అని నిర్దిష్టము చెయ్యగలవాడు కాడనీ, ద్రౌపది కవమానము కలగచేసిన వ్యక్తియొక్క నైచ్యాన్ని వెనక ద్రౌపదినిగూర్చి చెప్పిన గొప్పతనముతో వైధర్మ్యముచూపుతూ,ఒక్కమాటతో తిక్కననిర్వచించినాడు చూడండి "అట్టినను" అనేమాటకు సామాన్యముగా "పూర్వోక్తగుణవిశిష్టయైన నన్ను"అనిఅర్థంచెప్పుకోవచ్చు. "నను"లో ఉన్నగర్వం ఊరికే సర్వనామములోలేదు! వెనుకటి మాటలతో కూడేటప్పటికీ "నను"కు ద్రౌపదీ గర్వకోపద్యోతకత్వము కలిగినది.

---

*కులాంగన లిటులా చర్తురే! (పాఠాంతరము)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆగర్వ మెట్లా తుదకు పరిణమించినదో చూదాము! "అటువంటి గొప్పతనంగల నన్ను" యెవరు పరిభవించినది? "ఒకడు" నామ నిర్వాచ్యతకు తగని ఒక నీచుడు! ఎవడో ఒకడు, వెధవ! వాడిపే రెందుకులెండి" అన్నట్టున్నది. "ఈయేవురు చూడగా" అనేమాటలలో పాండవులయొక్క చేతగాని తనమూ, సంఖ్య ఉండీకూడా వాడినేమిచేయ లేకపోయినారనీ, సిగ్గులేక తలయెత్తుకు తిరుగుతున్నారనీ, ఆనాడు చూస్తూ పేరుకున్నవాళ్ళు ఏళ్ళేనని, ప్రగల్భాలే కాని వీళ్ళేమిచేయ లేరని, వాళ్ళయెదుట చూచినదానికి ప్రతీకారము చేయలేకపోయినారనీ, వీళ్ళుఏమైనా చెయ్యగలరని తనకు నమ్మకంపోయిందనీ, యీవిధముగా ఎన్నెన్నో హృదయంగమాలైన అర్థాలు స్ఫురిస్తున్నై!

"కులాంగన నిట్లొనర్తురే!" ఇక్కడ పాఠభేదాలలో నేను గ్రహించినదిది. ఇది నాకు ఒక శాపంగా ద్యోతక మాతున్నది. "పతివ్రతనైన నన్ను ఇట్లాచేసినాడుగా వాడు! చూడండి! నశిస్తాడు" అని నాకు అర్థమాతున్నది. ఇక్కడ వెనక "నేను"ను అన్వయించుకోండి. ఆమె తాను పతివ్రతననే గర్వమూ, కోపమూ పురస్కరించుకొని, "కులాంగన నగు నాకిట్టి పరాభవము చేసినవాడు నశించుగాక" అని శపించినట్టు కనపడుతున్నది! వ్యంగ్య మంటే యిట్లా ఉంటుంది.

గూఢతనూ, అన్యాపదేశాన్నీ, వ్యంగ్యమని భ్రమపడవద్దనీ, వ్యంగ్యమంటే యిట్టిదనీ, ఉదాహరణముతో చెప్పడముచేత, ఒకవేళ యీ నవ్యులలో అట్టిది ఉన్నట్టు చెపితే, పాఠకులు దాన్ని సంపూర్ణముగా పరీక్షించి నిర్ణయించటానికి శక్తి కలుగుతుందని,యింత వివరముగా చెప్పినాను.నాకు చదివినంతవరకు ఈ నవ్యులలో వ్యంగ్యముకంటె వాచ్యము బహుళముగా కనపడుతున్నది. ఉత్తరరామచరిత్రలో భవభూతి వ్రాసిన "శ్రితాసి చందనభ్రాంత్యా దుర్విపాకం విషద్రుమం" అనే మొదలైన చక్కని కల్పనలనుకూడా వాచ్యాల క్రింద లాక్షణికులు కొట్టివేసినప్పుడు వీళ్ళ వ్రాతలలో వ్యంగ్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్యంగ్యమని చెప్పడమే భావ్యమని నాకు తోస్తున్నది. ఇతరత్రా యెక్కడైనా వ్యంగ్యముగా ఉన్నదని యెవరైనా వ్రాస్తే అప్పుడు దాన్ని గూఢతాన్యాపదేశాలతో పరీక్షించి విమర్శిద్దాము.

సాదృశ్యబాహుళ్యము (ఉదాహరణపరంపర):

లలితకళలన్నిటిలోకూడా నిజమైన కళావేత్తఅయితే తనచిత్రాలను, కొద్ది గీతలతోనో, కొద్ది మాటలతోనో చిత్రిస్తాడు. కాని చెప్పినదే చెప్పిగాని, వ్రాసినదేవ్రాసిగాని భాషాచిత్రాన్నిగాని, ఆకృతిచిత్రాన్నిగాని, చిత్రించడానికి యత్నింపడు. మొదటి గీతలలో పోలికతేలేకపోతేగాని, మొదటవచ్చిన శబ్దజాలముతోనే భావచిత్రాన్ని కల్గించలేకపోతేగాని, తర్వాత యెన్నిమార్లు గీతలుగీచినా, యెన్ని శబ్దాలనుపయోగించినా యెంతమాత్రము ప్రయోజనములేదు. ఒకవేళ మొదటిదానిని స్వల్పముగా సర్దవలసివస్తే సర్దవచ్చు తర్వాత! రంగులు ఊరికే పామడముచేత ఆకృతి చిత్రము కల్పిస్తాడనటముగాని శబ్దజాలాన్ని ఎక్కువగా ఉపయోగించి భావచిత్రాన్ని కల్పిస్తాడనడముగాని పొరపాటు. ఇదొక విషయము. జ్ఞాతము ద్వారా అజ్ఞాతానికి వెళ్ళవలె! నిజమేకాని ఈ అజ్ఞాతవిషయాన్ని తెల్పడానికి ఉపయోగించే ఉదాహరణలూ, సాదృశ్యాలూ అసంఖ్యాలుగా యిస్తే ఒకప్పుడుకాదు-ఎల్లప్పుడు – (గారెలెక్కువగాతింటే వెగటైనట్టు) వెగటౌతుంది. చెప్పిన భావాన్నే చెప్పడము. ఉదాహరణాలను అంతులేకుండా యియ్యడము, ఈ నవ్యులకొక అలవాటు. ఇదేమి జామెట్రీప్రాబ్లెమా? లెక్కా? గట్టిగాచెప్పి బుర్రకెక్కించడానికి! కుంచెతో కొన్ని గీతలతో ఆకారము తేలేనివాడు తొట్టెలో ఉన్న రంగునంతా ఉపయోగించినా తీసుకునిరాలేడు. అట్లాగే కవికూడాను. ఈ విషయాన్నే ఉమాకాన్తపండితుడు "పులుముడు" అన్నది.

ఇలా నిరర్థక పదప్రయోగము, ఉదాహరణ పరంపరా, భావపౌనఃపున్యమూ, సామాన్యముగా చాలామంది నవ్యులరచన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లలో కన్పించుతై. శివశంకరశాస్త్రిగారి రచనలలో ఇవి కొంచెము తక్కువే అనవలె. మరీ భావపూర్ణ హృదయులైన వారిలో ఇది మితిమీరి పోయినది. నవ్యసాహిత్యానికిది అపకర్షాహేతువని చెప్ప వచ్చు. *

ముగింపు

నవ్యాంధ్ర సాహిత్యముగూర్చి ముచ్చటించుకునే సందర్భాన ఈ భాగములో రాజకీయోద్యమాల ప్రభావాన్నీ, పత్రికల దోహదాన్నీ, సంస్థల ప్రాబల్యాన్నీ ప్రసక్తానుప్రసక్తముగా ఆయా విశేషాల్ని (విపులముగానే) పరిశీలించినాము; అసహాయోద్యమము (Non-co-operation movement) యువకవుల హృదయాల్ని ఆవేశించి వాళ్ళచేత గేయాల్నీ పద్యాల్నీ, కావ్యాల్నీ ఎలా వ్రాయించినదో చూచినాముగదా! దీనివలన రాజకీయోద్యమములో కవులెంతగా ఉపయోగపడగలరో ఆసందర్భము ఋజువుచేసినదనవలె.

శారద - భారతి - జయంతి - సుజాత- వీణ-మహతి-ప్రతిభ మొదలైన పత్రికలు వర్ధిల్లి నవ్యాంధ్రసాహిత్య విస్తరణానికి ఎంతో తోడ్పడినా అనేక కవులను విమర్శకులను వెలుగులోకి తెచ్చిన విషయాలను గమనించినాము. వాటివెనక ఉన్న సంపాదకులు కవులకు భాషకుచేసిన ఉపకారము ఎంత చెప్పినా తీరనిదే! అలాగే "గృహలక్ష్మి" అనేక స్త్రీలను కవయిత్రులనుగా ఎలా తయారుచేసి యిచ్చినదో చూచినాము. పత్రికలలో ప్రాత పేర్లు అనువృత్తాలవుతూ వచ్చినా, క్రొత్తవాళ్ళ సాధనలను ప్రోత్సహిస్తూ ఉండడముచేత రాబోయే

* మన పూర్వలాక్షణికులు కూడా ఈవిధమైన కవిత్వాలనూ కవులనూ సూచించినారు. చూడండి కవులనెలా ఏడు విధాలవారినిగా విభజించినారో.

1. వాచకుడు=పదాడంబరము 2. ఆర్థుడు=మితశబ్దము, అర్థవిస్తారము 3. శిల్పకుడు=యమకాదులు. సుశబ్దము 4. రాచికుడు=కథారుచి 5. భూషణార్థి=అలంకారప్రియుడు 6. మార్దవానుగతుడు=సరళశబ్దములు, విరళార్థములు 7. వివేకి స్మృతి శాస్త్రాలంకారప్రియుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాలములో నవ్యసాహిత్యాని కొక చక్కని భవిష్యత్తు ఉన్నదనే ఆశ పొడముతున్నది. ప్రాతవాళ్లు సాహిత్యరంగములో కాలూనినిలువ ద్రొక్కుకొంటూ, రాబోయే రచయితల కుత్సాహము చేకూరుస్తూ ఉండడము గమనింపదగినది. ఆలాంటివారిలో సాహితీ సమితీయు లెన్నదగినవారు కూడాను. వీరు రసవాదులు. ఉక్తిలో – భావములో నవ్యత నుద్దేశించినవారు. విశ్వనాథ, నోరిగడుసుబారుతున్నారు.

కవితాసమితీయులు (విశాఖపట్నం) సాధనచేస్తూ ఆశ కల్పిస్తున్నారు. మారేపల్లివారి (కవిగారు) ప్రభావ మాసమితిలో యువకులను ప్రాచీన కవితామార్గమును దూషించే రచనలను చేయనీకుండా' చేసినది. శ్రీరంగం శ్రీనివాసరావు, పురిపండా అప్పలస్వామి, వరుగుల కాళిదాసు, పూడిపెద్ది వెంకట రమణయ్య. మొదలైన వారు వీరిలో కొందరు. నవ్యసాహిత్య పరిషత్తు వచ్చి స్వేచ్ఛకు చక్కని అవకాశమిచ్చినది అనవలె. మొదట్లో చాలకాలము శివశంకరశాస్త్రిగారి వంటి పండితుని చేతిలో ఉండి నవ్యసాహిత్య పరిషత్తు అమంగళ కరములు, జుగుప్సా కరములు కాని రసవద్రచనలను ప్రోత్సహిస్తూ వచ్చినట్లు కన్పిస్తుంది. తెలికిచెర్ల వారి కార్యనిర్వహణదీక్షా, తల్లావజ్ఝలవారి సహృదయత్వమూ, అనేక యువకుల్ని ఆకర్షించి నవ్యసాహిత్య పరిషత్సభ్యులను, అభిమానులను చేసినవి. వావిలాల సోమయాజులు, పిలకా గణపతిశాస్త్రి, శివరామం, పన్యాల రంగనాథరావు, పాప, రజని, మల్లవరపు, వట్టికొండ రంగయ్య, దేశిరాజు కృష్ణశర్మ, పిఠాపురం యువరాజా, మొదలైన వాళ్ళనేకులు సాధకులు బయలుదేరినారు. వీళ్ళవలన కొంత నవ్యసాహిత్యసృష్టి జరిగినది. తుమ్మల సీతారామమూర్తి చౌదరి, జాషువా, సన్నిధానము సూర్యనారాయణశాస్త్రి, దుర్భాక రాజశేఖరశతావధాని, సురవరం ప్రతాపరెడ్డి, గరికిపాటి మల్లావధానులు, పంగనామముల రామచంద్రరావు, దుర్భా సుబ్రహ్మణ్య శర్మ మొదలైన వారనేకులు ఏసంస్థలద్వారా కాక విడిగా కవితాసాధనచేస్తూ ఇతరులలో ఆయాప్రాంతాలలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉత్సాహాన్ని కల్పిస్తూ ఎంతో కృషిచేసి నవ్యసాహిత్య వృక్షాన్ని ఫలవంతము చేసినారు.

సాధన సమితీయులు (సికింద్రాబాదులో) సాధనచేస్తూ నవ్య చైతన్యాన్ని కల్పిస్తూ వచ్చినారు. వారిలో పిల్లలమఱ్ఱి వెంకట హనుమంతరావు, జమ్మలమడక సూర్యప్రకాశరావు, రాజలింగం, భాగీ నారాయణమూర్తి, భండారు చంద్రమౌళీశ్వరరావు, బూర్గుల రంగనాథరావు, నెల్లూరి కేశవస్వామి, దేవులపల్లి రామానుజరావు మొదలైన సాధకు లాశకల్పిస్తున్నారు.

అప్పుడే ఒకప్రక్క నుంచి రెండవ ప్రపంచయుద్ధ మేఘము దట్టముగా క్రమ్ముకొని వస్తున్నది; కాలవైపరీత్యమే సాహిత్యాల లోనూ, ప్రతిబింబిస్తుందన్నట్లు నవ్యాంధ్రసాహిత్యములో నూతన సూత్రాలపైన రచనల్ని సాగించడము ప్రారంభమైనది; కొంతవిప్లవ దృష్టిప్రబలడము మొదలు పెట్టినది; స్వేచ్ఛ-స్వాతంత్ర్యము నేపథ్యాలపై దృష్టి కేంద్రీకృతమైనది; శిష్ట్లా ఉమామహేశ్వరరావు, శ్రీరంగం శ్రీనివాసరావు గారల రచనలు వెనుకటి నవ్యమార్గానికి భిన్నాలై అతినవ్య చైతన్యాన్ని లోకములో కలుగజేస్తున్నవి. జలసూత్రము రుక్మిణీనాథశాస్త్రిగారు స్థిరపడిన నవ్యుల కవిత్వంపైనా, క్రొత్తగా వచ్చిన అతినవ్యుల ధోరణిపైనా పారడీలువ్రాస్తూ కొంతచైతన్యాన్ని కలుగజేస్తున్నాడు. వెనుకటిదానిపైన అసంతృప్తి, ముందును గూర్చిన అనిర్దిష్టతా, ఏర్పడినవి. సందిగ్ధ వాతావరణము పెరిగిపోతున్నది.

రాజకీయాలలోని విభిన్నమతాలు సాహిత్యములో కూడా ప్రతిబింబించడము ప్రారంభమైనవి. ఆ ప్రకారముగా నవ్యసాహిత్యము నవ్యాతినవ్య పథముల నడుస్తూ వచ్చినది.

ఏఏ నూతన మార్గాలు సాహిత్యములో ఏర్పడినవో వానికర్తలెవరో వానివాని ప్రభావము లెలాంటివో, అనుయాయులుగా ఎవరెవరెలా కృషి చేసినారో, సంప్రదాయ సంస్కృతుల నిలువద్రొక్కే ప్రయత్న మెలా ఒకప్రక్క జరుగుతూ వచ్చినదో, మొదలైన విషయాలను విపులముగా రాబోయే భాగములో పరిశీలిద్దాము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ కురుగంటి వారి కృతులు

*

- అలంకార తత్త్వ విచారము
- తంజా పురాంధ్ర నాయక రాజ చరిత్రము
- ఆదర్శ ప్రభువు
- నవ్యాంధ్ర సాహిత్య వీధులు (ప్రథమ ముద్రణము)
- కథాత్రయి
- కొందరు తంజావూరు కవులు - పండితులు
- వ్యాసలహరి - నాల్గుభాగములు
- షడ్దర్శనములు
- దాక్షిణాత్య దార్శనికులు
- A Hand Book of Telugu Literature
- Satavahanas
- Sanskritic Studies
- ఆంధ్ర సంస్కృతి చరిత్ర

శ్రీ పిల్లలమఱ్ఱి వారి కృతులు

*

- మధుకణములు
- రాగ రేఖలు
- వెలుగు నీడలు
- ప్రతిరూపాలు
- విషజ్వాలలు
- చిత్రి
- వత్సల
- దీపకళిక
- సాహిత్య సమీక్ష
- సాహిత్య సంపద
- మహోదయులు
- పంచవటి పర్యాలోకనము
- సాహిత్య సమాలోచనము

CHANDRIKA PRESS, GUNTUR.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar